# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము , సెప్టెంబర్ 29, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- II నంబరు --3

శక సంవత్సరము - 1925, ఆశ్వీజము - 7

**MONDAY, THE 29th SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- II No. - 3**
**7 - Asvin , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదకొండవ సమావేశము : ఏడవ రోజు )**

**సోమవారము, సెప్టెంబరు 29, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము – 1)

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 2)

5. సభా సమక్షములో ఉంచిన పత్రములు

6. లఘుచర్చ

కృష్ణానది జలాల గురించి (కొనసాగింపు)

7. ప్రభుత్వ తీర్మానము (పాస్డ్)

రాజ్యాంగ(99వ సవరణ) బిల్లుకు సంబంధించి ఆమోదము తెలుపుట గురించి

8. చట్టబద్ధ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) సవరణ – 2003 ఆర్డినెన్సు నిరాకరించుట గురించి

9. ప్రభుత్వ బిల్లు (పాస్డ్)

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు – 2003

10. చట్టబద్ధ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లుకు సంబంధించిన ఆర్డినెన్సు – 2003 నిరాకరణ గురించి

11. ప్రభుత్వ బిల్లు (పాస్డ్)

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు – 2003

12. రెండవ చట్టబద్ధ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాలు (రెండవ సవరణ) బిల్లు – 2003 కు సంబంధించి ఆర్డినెన్సు – 2003 నిరాకరించుట గురించి

13. ప్రభుత్వ బిల్లు (పాస్డ్)

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాలు (రెండవ సవరణ) బిల్లు – 2003

14. చట్టబద్ధ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు – 2003కి సంబంధించిన ఆర్డినెన్సు – 2003 నిరాకరణ గురించి

15. ప్రభుత్వ బిల్లు (పాస్డ్)

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు – 2003

16. ప్రభుత్వ బిల్లు (పాస్డ్)

ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు ఉద్యోగాలలో పిలుచుటపై పన్నులు (సవరణ) బిల్లు – 2003

-------------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి(మడకశిర)ః అధ్యక్షా ఎస్సిల మీద అట్రాసిటీస్ జరుగుతున్నాయి. ఈ రోజు వేలాది మంది సిటీకి వచ్చారు.

శ్రీ పి.శంకర్ రావు(షాద్‌నగర్)ఃఅధ్యక్షా, నెల్లూరు ఎస్పిగారు ఈ విధంగా సర్క్యులేషన్ పంపించారు.

(అంతరాయం)

(సాగర్ ఎడమ కాలువ ద్వారా త్రాగునీరు ఇవ్వండి, జూలకంటి రంగారెడ్డి ప్రాణాన్ని కాపాడండి. అనే ప్లకార్డ్స్‌ను శ్రీ ఎన్.నర్సింహయ్యగారు, శ్రీ ఎస్.రాజయ్యగారు సభలో ప్రదర్శించారు. )

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః నల్గొండ జిల్లాకు త్రాగునీరు ఇవ్వండి.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా .........

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః అధ్యక్షా...........

MADAM SPEAKER: Adjournment motion is given notice by Dr. Y.S.Rajasekhara Reddy and others regarding non-implementation of Justice Punnaiah Commission's recommendations as the atrocities on Dalits are continuing unabated.

There is another adjournment motion given notice by Dr.K.Haribabu and others regarding sale of spurious liquor resulting in the death of innocent people in the State.

There is also another adjournment motion given notice by Sri Nomula Narsimhaiah and another regarding shortage of 2.4 tmc of drinking water to Nalgonda district as decided by the District Review Committee and due to inaction of the Government in the matter Sri Julakanati Ranga Reddy, ex-MLA and others are on indefinite hunger strike for the last nine days resulting in the deterioration of their health and danger to their life.

All the adjournment motions are disallowed.

(అంతరాయం)

కృష్ణా జలాల మీద డిస్కషన్ ఉంది. మనం బిఎసిలో డిసైడ్ చేశాము. డిసైడ్ చేసిన ప్రకారం జరిగితే ఈ బాధలుండవు కదా. Let us go to Question Hour. After Question Hour we have to discuss Krishna Waters. మనకు రేపు డ్రౌట్ మీద డిస్కషన్ ఉంది.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః నెల్లూరు ఎస్పిగారు ఇన్‌స్ట్రక్షన్స్ ఒకసారి చూడండి. దీని మీద స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

శ్రీ పి.శంకర్‌రావుః నెల్లూరు ఎస్పిగారు ఈ విధంగా చేయడం ఏమిటి? దీని మీద స్పందించండి.

MADAM SPEAKER: Please cooperate with the Chair. Let us go to Question Hour.

SRI N.RAGHUVEERA REDDY: Let the Government give a statement.

శ్రీ పి.శంకర్ రావుః అధ్యక్షా, హరిజనులు, గిరిజనులు 30 శాతం మంది ఉన్నారు. స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఎస్పి గారి మీద చర్య తీసుకుంటారా, లేదా? చెప్పమనండి.

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి)ః కృష్ణా జలాల మీద చిత్తశుద్ధి లేదా? చిన్నారెడ్డిగారు మాట్లాడడం ఇష్టం లేదా?

(అంతరాయం)

శ్రీ పి. శంకర్ రావుః ఏమి మాట్లాడుతున్నావు కూర్చో.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్)ః కృష్ణా జలాలు చాలా ఇంపార్టెంట్. వద్దనడం లేదు. ఒక బాధ్యత గల వ్యక్తి ఇటువంటి ఆర్డర్స్ పాస్ చేస్తే ఎలా? ఇది చిన్న ఇష్యూ కాదు. ఇటీజ్ ఎ బర్నింగ్ ప్రాబ్లమ్.

MADAM SPEAKER: I will not allow anybody. Please cooperate with the Chair. Let us go to Question Hour.

శ్రీ పి.శంకర్‌రావుః అధ్యక్షా .........

(అంతరాయం)

శ్రీ గద్దె బాబురావుః ఏమి చేస్తున్నారో తెలియదు వారికి. క్వశ్చనవర్ వద్దా? ఏమిటండీ మీరు? కృష్ణా జలాల మీద మాట్లాడే అవసరం లేదా? మీరు పట్టిందే పట్టు. మీరు ఒక్కళ్లు మాట్లాడితే చాలు. ఇంకెవరు మాట్లాడవద్దు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ఃడిస్కషన్ కృష్ణా వాటర్ పైన ఉంది. ఆఫ్టర్ దట్ వి గో టు దట్ సబ్జక్ట్. వినండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః ఒక ఎస్పి లెవెల్ అధికారి ఇలా చేస్తే ఎలా? ఫిబ్రవరి నెలలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే వారి మీద చర్య తీసుకోలేదు. పున్నయ్య కమీషన్ రిపోర్టు ఏమిఅయింది?

శ్రీ డి. నాగేందర్ః స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. క్లారిఫికేషన్స్ అడగము.

మేడమ్ స్పీకర్ఃఆల్‌రెడీ పది నిమిషాలు అయిపోయింది. ఎజండాలో ఇష్యూస్ అవసరం లేదా?

ఉ.8.40

'' సాగర్ ఎడుమ కాలువ ద్వారా త్రాగు నీరివ్వండి ''

'' జూలకంటి రంగారెడ్డి ప్రాణాన్ని కాపాడండి ''

పై నినాదాలు రాసిన ప్లకార్డ్స్‌ను పట్టుకొని శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య మొదలైనవారు సభలో ప్రదర్శించసాగారు. ఇదే సమయంలో అధికార పార్టీకి చెందిన సభ్యులు ''కృష్ణా జలాలపై మీకు చిత్తశుద్ధి లేదా? '' అని ప్రతిగా అన్నారు.

డా. పి.శంకర్ రావు ః దాదాపు రెండు కోట్ల మందికి సంబంధించిన బర్నింగ్ ప్రాబ్లం ఇది.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)ః చీప్ లిక్కర్ వలన పేద వర్గాల ప్రాణం పోతుంది. ఆదాయం మొత్తం చీప్ లిక్కర్ దిగమింగడం వలన పేద వర్గాల ప్రాణాలు పోతున్నాయి. ఇది కోట్లాది రూపాయలకు సంబంధించినది కాబట్టి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రభుత్వం చేత దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఇది చాలా అన్యాయం.

MADAM SPEAKER: Please cooperate with the Chair. దయచేసి సహకరించండి. ఇప్పటికే పది నిముషాలవుతుంది.

శ్రీ డి. నాగేందర్ : మీరు అయినా డయాస్ మీద నుండి ఇవ్వండి. ఎస్.సి.,లు అంటే గౌరవం లేదా. వారి ఓట్లు తీసుకుంటారు. ఎలక్షన్స్ వచ్చినప్పుడు వారి ఓట్లు కావాలి. వారిమీద జరిగే అత్యాచారాలను అరికట్టండి. దీనిపై ప్రభుత్వం మౌనం పాటిస్తున్నది. ఒక స్టేట్‌మెంట్ అయినా ఇప్పించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అమ్మా, మీరు ఆ స్థానంలో వున్నప్పుడైనా మాకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాము. వేలాదిమంది వచ్చారు. వారికి న్యాయం జరిగేలా దీనిపై ఒక స్టేట్‌మెంట్ అయినా ఇప్పించండి.

మేడం స్పీకర్ : రేపు సీజనల్ కండిషన్స్ మీద చర్చ వుంది.

డా. పి. శంకర్ రావు : మీరు కూడా ఈ విధంగా చేస్తే ఎలా? ఇది చాలా అన్యాయం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : కనీసం ఈ రోజు ఈ ఇస్యూ మీద చర్చ జరిగేలా చూడండి.

శ్రీ డి. నాగేందర్ : జస్టిస్ పున్నయ్యగారు చాలా పెద్ద మనిషి, వారు ఇచ్చిన రిపోర్టుకు విలువ లేకుండా పోతుంది. మీ తండ్రిగారైన పున్నయ్యగారు మాకు కూడా తండ్రిలాంటి వారు.

డా. పి. శంకర్ రావు : మాకు న్యాయం చేయండి. వేలాది మంది జనం రాష్ట్రం మొత్తం నుండి ప్రొటెస్ట్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

( కాంగ్రెస్ శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి, గవర్నమెంట్‌చే స్టేట్‌మెంట్ ఇప్పించాలంటూ డిమాండ్ చేయసాగారు. )

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రిపోర్టు మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పండి.

మేడం స్పీకర్ : మీరు ఈ విధంగా చేస్తే ఎలా. As a Deputy Leader బిజినెస్ అడ్వయిజరీ కమిటీ మీటింగులో మీరు కూడా వుండి ఫలానా సబ్జెక్ట్స్ డిస్కస్ చేయాలని చెప్పారు. మీరు అప్పుడు అడిగారా. ఏమి మాట్లాడుతున్నారు మీరు? మీకు ఏవిధంగా అనుకూలంగా వుంటే ఆ విధంగా మాట్లాడితే ఎలాగండి. బి.ఏ.సి.లో ఏమి అనుకున్నారు. ఈ విధంగా చేస్తే ఎలాగండి? మీరు ఐడెంటిఫై చేసినవే కదా? శంకర్ రావు గారు మీరు కూడా అందులో వున్నారు. మీ మెంబర్లకు చెప్పవలసిన బాధ్యత మీకు వుంది. మీరు ఈ విధంగా చేస్తే ఎలా? మీ సభ్యులను మీరు కన్విన్స్ చేయాలి గాని లీడర్స్ ఈ విధంగా పోడియం వద్దకు వస్తే ఎలా? Is it good? Is it proper?

ఉ. 8.50

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు వినండి, సహకరించండి. ఏమి పద్ధతండి, మంచి పద్ధతా చెప్పండి?

(అంతరాయం)

మనం క్వశ్చన్ అవర్ తరువాత 304లు, జీరో అవర్, రూల్ 74లు అన్నీ వదిలిపెట్టుకున్నాము. క్వశ్చన్ అవర్ తరువాత మూడు ఇష్యూల మీద డిస్కస్ చేయాలని అనుకున్నాము. మళ్లీ ఈ విధంగా చేస్తే ఎట్లా అండి? You were there at that time. BACలో you were there. జగన్మోహన రావు గారు, వాళ్లు లేరంటే అనుకోవచ్చు. You were there at that time. ఎట్లా అండి?

(అంతరాయం)

కూర్చోండి, కూర్చోండి.

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలలోకి వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, సహజంగా ఇంతకు ముందు ఒకసారి, రెండుసార్లు కాకపోతే మూడు సార్లు అయినా చెబితే కొన్ని వినిపించుకుంటారనే ఉద్దేశ్యంతో ఎప్పుడూ లెగిసి చెప్పేవాళ్లం. ఇది అలవాటు అయిపోయింది. ఎందుకంటే రూల్స్ లేవు, బి.ఏ.సి డెసిషన్ ఉండదు, అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఏ విధంగా జరుగుతున్నాయో అక్కర లేదు. మనం బి.ఏ.సిలో చెప్పిన దాని ప్రకారంగా నాలుగు రోజులు దానికి కాలక్షేపం అయ్యింది.

(శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిచే అంతరాయం)

Yes, they people made. నేను అనకూడదని అనడం లేదు లేకపోతే, I can tell so many things. మనం దానిని ఫాలో కావడం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ రూల్స్ కాని, ట్రెడీషన్స్ కాని, సాంప్రదాయాలు కాని ఫాలో కావడం లేదు. నిన్న పెట్టినటువంటి డిబేట్ ఈరోజు కూడా జరగలేదు. రూల్ 69 చూడండి! రూల్ 69లో అడ్జర్నమెంట్ మోషన్ నోటీస్ ఇస్తే అది ఒకవేళ ఎప్పుడైనా అలవ్ చేస్తే ఉన్న బిజినెస్ అంతా పక్కన పెట్టుకొని హౌజ్ అడ్జర్న్ చేసి కొత్త ఇష్యూ తీసుకోవాలి. వీళ్ల ఉద్దేశ్యం ఏమిటంటే, కృష్ణా వాటర్ పైన డిస్కస్ చేయకుండా ఇంకొక ఇష్యూని తీసుకొని రావడానికి ఇదంతా ఒక కార్యక్రమంగా పెట్టుకోవడం తప్ప ఇంకొకటి కాదు. మనకు రెగ్యులర్‌గా జరుగుతున్న బిజినెస్ మీద కాన్సంట్రేట్ చేసి, దానిని కంప్లీట్ చేసుకొని మళ్లీ వేరొక బిజినెస్‌కి వెళ్లాలనే తాపత్రాయం, ఆలోచన వారికి లేదు. ఎప్పటికప్పుడు ఒక కొత్త ఇష్యూని తీసుకొచ్చి జరుగుతున్నటువంటి ప్రొసీడింగ్స్ అన్నీ కూడా స్టాల్ చేయడం అనే పద్ధతి మంచిది కాదు. వారిని వేరే నోటీస్ ఇవ్వమనండి, ఆ నోటీస్ క్రింద గవర్నమెంట్ ఆన్సర్ చెబుతుంది. అంతేకాని, ప్రతిసారి సాంప్రదాయం కానటువంటిది అడ్‌జర్న్‌మెంట్ మోషన్ తెచ్చి, మీరు స్టేట్‌మెంట్ ఇవ్వండి అనడం కరెక్ట్ కాదు. మేము స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం లేదు. వాళ్లను నోటీస్ ఇవ్వమనండి, నోటీస్ ఇస్తే తప్పకుండా ఆన్సర్ చెబుతాము.

డా.పి.శంకర రావు: అధ్యక్షా, ఎస్.సి కమీషన్ మీద పున్నయ్య గారు రిపోర్ట్‌కి ప్రభుత్వం స్పందించకుండా ...

మేడమ్ స్పీకర్: సబ్జెక్ట్‌లోకి వెళ్లవద్దండి.

డా.పి.శంకర రావు: ప్రభుత్వం స్పందించకుండా జి.ఒ. 33 ద్వారా 7.6.03నాడు కమీషన్ అమలులోకి వచ్చింది. ఇప్పటివరకు ఛైర్మన్‌ను కాని మెంబర్స్‌ని కాని అపాయింట్ చేయలేదు. రాష్ట్రంలో మొత్తం మీద వేలాది మంది దళితులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. నెల్లూరు ఎస్.పి. .............................

(మైక్ కట్ చేశారు)

MADAM SPEAKER: Minister wants to say something.

(అంతరాయం)

Minister for Social Welfare wants to say something.

(అంతరాయం)

సబ్జెక్ట్‌లోకి ఏ విధంగా వెళ్తారండి?

(అంతరాయం)

Let him go. Minister wants to speak.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, ప్రాపర్ షేప్‌లో నోటీస్ ఇస్తే సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎందుకంటే కమీషన ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952 ప్రకారం జస్టీస్ పున్నయ్య గారు కమీషన్ నియామకం చేయడం జరిగింది. ఆయన ఇచ్చినటువంటి సిఫార్సులను రాష్ట్రప్రభుత్వం కాంప్రహెన్సీవ్ జి.ఒలు ఇష్యూ చేయడం జరిగింది. దీనికిసంబంధించి వాళ్లు నాన్ ఇంప్లిమెంటేషన్ అంటున్నారు. యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఆల్‌రెడీ హౌజ్‌కి సబ్‌మిట్ చేశాము.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: Madam, I want to make it more clear. If they come under different notice, Government is prepared to answer. For every time they can't demand Statement from the Government. There is a procedure to be followed by Opposition. If they follow it, we will also come prepared to the House with necessary answer. This is not correct. మనకు ఆల్‌రెడీ అరగంట అయిపోయింది. క్వశ్చన్ అవర్‌కి ఒక అరగంటో, నలభై నిమిషాలో తీసుకోవడం తరువాత దాని మీద డిస్కషన్ లేకపోవడం, ప్రొసీడింగ్స్ అన్ని డీవియేట్ చేయడం ఇది మంచి సాంప్రదాయన్ని సృష్టించడం లేదు. అందుచేత, వారు ఏదైనా డిస్కస్ చేయాలన్నప్పుడు ప్రాపర్ ఫార్మ్‌లో రావాలి తప్ప ఈ విధంగా చేయకూడదు. ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే గవర్నమెంట్ ఆన్సర్ ఇస్తుంది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంట్ ఇవ్వనని చెప్పారు కదా.

(అంతరాయం)

మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. నోటీస్ ఇవ్వమని చెప్పారు కదా.

(అంతరాయం)

అరగంట అయిపోయింది, క్వశ్చన్ అవర్ వద్దా?

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మేడమ్, మంత్రి గారు చాలా అసందర్భంగా మాట్లాడారు. మా పార్టీ మీద అబాండాలు వేశారు.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ప్రొటస్ట్ చెబుతారా! చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మేడమ్, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు గత వారం రోజులుగా కాలక్షేపం చేశామని అన్నారు, ఎవరు చేశారో దేశం అంతా చూశారు. ఏ విధంగా ఇంత బాధ్యతారహితంగా ఈ ప్రవర్తించిందో, దోషులను రక్షించడానికి వాళ్లు పెట్టినటువంటి తంటాలు ఏమిటో అందరికీ తెలుసు. వారు మా మీద అబాండాలు వేయవచ్చా? వారు బాధ్యత కలిగినటువంటి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు కాదా. Is he not the Minister for Legislative Affairs? సభలో హుందాగా లేకుండా, ఈ విధంగా మాట్లాడితే ఎట్లా అండి? ఈరోజు మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, సబ్జెక్ట్‌లోకి కూడా పోదలచుకోలేదు. 20% ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించినది. వేలాది మంది రాష్ట్రం నలుమూలల నుండి హైదరాబాదుకి వస్తున్నారు.

మేడమ్ స్పీకర్: ఏమిటండీ మీరు?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: నేను సబ్జెక్ట్‌లోకి పోదలచుకోలేదు. మేము ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, తమరు దానిని రిజక్ట్ చేస్తారు, మా అప్పీల్ ఏమిటంటే అనేక సంధర్బాలలో ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన సంధర్బాలు కోకొల్లలు. ప్రభుత్వం ఇంత ఇన్ యాక్షన్‌గా ఉంటే ఎట్లా మేడమ్? ఇంత ముఖ్యమైన ఇష్యూ మీద తేలు కుట్టిన దొంగల మాదిరిగా ఉన్నారు. దీనిని మేము సహించడం లేదు. వాళ్లు కామ్‌గా కూర్చున్నారు. చివరకు ఒక నెల్లూరు ఎస్.పి గారు ............

(మైక్ కట్ చేశారు)

MADAM SPEAKER: I will not allow.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: నెల్లూరు ఎస్.పి గారు ఎస్.సి, ఎస్.టిల మీద తన అనుమతి లేకుండా కేసులు పెట్టవద్దని స్టేట్‌మెంట్‌లో ఇస్తే, హోమ్ మినిస్టర్ గారు, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు నిద్రపోతుంటే ఎట్లా అండి? దళితుల మీద వీరికి వివక్షత ఉంది దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నాము.

ఉ. 9.00

మరొకటి ఆలోచించాలి. ఈ రోజో, రేపో స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, మంత్రి గారు ఒక మాట అన్నారు. నోటీస్ ఇస్తే చూస్తామన్నారు. నోటీసు ఇచ్చాము. మా ఆందోళన తెలియచేశాము. సంబంధింత మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. కృష్ణా జలాలపై ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎడమ కాలువ అంశం లేదు. గతంలో కూడా చెప్పాము. డి.డి.ఆర్.సిలో మంత్రి విద్యాధరరావు గారు ఉన్నారు. చాలా మంది ఉన్నారు. వాస్తవాలు తెలుసు. ఏదో ఒక మాట చెప్పవలసినది పోయి, పైగా మమ్మల్ని అంటున్నారు. నోటీస్ ఇవ్వకుండా చెప్పమన్నారు. నోటీస్ ఇచ్చాము. గవర్నమెంట్ చెప్పడంలో విఫలం అవుతోంది. రంగారెడ్డి గారు చావు బ్రతుకుల మధ్య ఉన్నారు. నీరు ఇస్తారో, లేదో చెప్పండి. డి.డి.ఆర్.సిని విశ్వాసం లోకి తీసుకోవాలి.

శ్రీ వై. రామకృష్ణుడుః కృష్ణా వాటర్స్ మీద ఇప్పుడు డిబేట్ జరుగుతోంది. రిలేటెడ్ ఇష్యూ మీద ఇంతకు ముందు రైజ్ చేశారు. స్టేట్‌మెంట్ కావాలన్నారు. చర్చ జరుగుతోంది. ఈ రోజు కూడా జరుగుతుంది. మీరు పర్మిట్ చేస్తే, ఈ రోజు గవర్నమెంట్ రిప్లయ్ ఇస్తుంది. వారు రైజ్ చేసిన ఇష్యూస్‌కు సమాధానం చెప్పడానికి మంత్రిగారు రెడీగా ఉన్నారు. దాని రిప్లయ్ లేకుండా, ఏదీ లేకుండా క్రొత్త అంశాలు తెస్తున్నాడని అని నా ఆందోళన వ్యక్తం చేస్తున్నాను. రఘువీరా రెడ్డిగారు లేరు. నాలుగు రోజులుగా వేరే ఇష్యూలపై కాలక్షేపం చేశారు. వారికి ఆ సంగతి తెలియదు. కరంట్ బర్నింగ్ ఇష్యూకు ప్రయారిటీ ఉంది. జస్టిస్ పున్నయ్య కమిషన్ మీద ఆల్‌రెడీ మనం డిస్కస్ చేశాము. గవర్నమెంట్ అభిప్రాయం చెప్పింది. ఇది కరంట్ ఇష్యూ కాదు. ఈ రోజు కృష్ణా జలాల మీద కంప్లీట్ చేస్తే, రేపు డ్రాట్ ఉంది. ఈ మూడు బర్నింగ్ ఇష్యూస్ క్రింద బి.ఎ.సిలో అనుకున్నాము. ఇవి కంప్లీట్ చేసుకోవాల్సి ఉంది. అది కాకుండా, క్రొత్త ఇష్యూ తెచ్చి 40 నిమిషాలు సమయం వృధా చేశారు. క్వశ్చన్ అవర్ అయ్యేది. నిన్న కూడా కాలేదు. సింగిల్ సప్లిమెంటరీలతో కాలక్షేపం చేస్తున్నాము. ఈ రోజు కృష్ణా జలాల మీద డిస్కషన్ అయి గం. 1.30కు రిప్లయ్ కావాలి. మధ్యాహ్నం 5 బిల్స్ ఉన్నాయి. అది కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. తిరిగి సాయంత్రం 4 గంటలకు సమావేశం ఉంది. మధ్యాహ్నం గం. 1.30 కల్లా రిప్లయ్ కూడా కావాలి. ఇంత బిజినెస్ పెట్టుకుని క్రొత్త క్రొత్త మైనర్ ఇష్యూస్ తెస్తే ఎట్లా? కావాలంటే వేరే నోటీస్ ఇవ్వమనండి. మీరు పోస్ట్ చెయ్యండి. తప్పకుండా గవర్నమెంట్ ఆన్సర్ చేస్తుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అమ్మా, ఇది మంత్రిగారికి చాలా మైనర్ ఇష్యూగా ఉంది. కరంట్ ఇష్యూగా కనిపించనే కనిపించడం లేదు. నెల్లూరు ఎస్.పి ఇంత అన్యాయమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన తరువాత కూడా ఆయన గారికి కరంట్ ఇష్యూగా, ఇంపార్టెంట్ ఇష్యూగా కనిపించడం లేదు.

మేడమ్ స్పీకర్ః డిస్కషన్ ఇట్లాగే కంటిన్యూ చేద్దామా? సబ్జెక్ట్‌కు పోవద్దండీ.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నాలుగు సంవత్సరాలయింది కమిషన్ వేసి. అయినా ఇంత వరకూ ఛైర్మన్‌ను, మెంబర్స్‌ను వెయ్యలేదు. ఇది ఇంపార్టెంట్ కాదు, కరంట్ ఇష్యూ కాదు. ఎట్లాగమ్మా? వేలాది మంది బయట ఉన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల మందికి సంబంధించినది. ఇంత ప్రధానమై సమస్య కరంట్ ఇష్యూ కాదు, ఇంపార్టెంట్ కాదు. చాలా మైనర్ ఇష్యూ అనే మాట రికార్డ్‌లోకి పోయింది. ఇంత అన్యాయం ఏమిటి?

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కోఆపరేట్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేము మీకు పూర్తిగా సహకరిస్తాము. మేము అనేది రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన సమస్య పట్ల స్టేట్‌మెంట్ ఇవ్వమంటే, దానికి కూడా ఇంత జిడ్డుగా, మొండిగా వ్యవహరించడం, రిజిడ్‌గా ఉండడం బాగా లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, వారు ఇచ్చిన వాటి మీద మంత్రిగారు చెప్పారు. ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే తప్పకుండా చెప్పడానికి అభ్యంతరం లేదు. వారు రైజ్ చేశారు. ఎస్.పి నెల్లూరు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌ను ఒక కేసుకు సంబంధించి వచ్చినప్పుడు, మా నోటీసుకు రాగానే విత్‌డ్రా చెయ్యడం అయింది. ఆయన విత్‌డ్రా చేసుకున్నారు. కమిషన్ వేసి 4 సంవత్సరాలు అవుతోంది అన్నారు.

డా. పి. శంకర రావుః ఎస్.పి మీద ఏం చర్య తీసుకున్నారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇక్కడ చూసిన తరువాత కమిషన్‌కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపడం జరిగింది. దాని వల్ల కొంత డిలే అయింది. త్వరలోనే కమిషన్‌కు ఛైర్మన్‌ను వెయ్యడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః నేను అడిగిన దాని గురించి కూడా చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరిః సాగర్ ఎడమ కాలువ ద్వారా త్రాగునీటికి సంబంధించిన విషయం పోయిన శుక్రవారం ప్రస్తావనకు వచ్చింది.

మేడమ్ స్పీకర్ః సబ్జెక్ట్‌కు పోకుండా చెప్పండి. మీరు చెబితే, మళ్లీ ఆయన క్లారిఫికేషన్ అని లేస్తారు.

శ్రీ కడియం శ్రీహరిః అయితే కృష్ణా జలాల మీద రిప్లయ్ ఇచ్చేటప్పుడు చెబుతాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం)ః గుంటూరు జిల్లాలో మద్యంలో సైనేడ్ కలిసింది. ఎక్సైజ్ శాఖ మంత్రిగారు ప్రకటన ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం ః ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే చెబుతాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనును చెల్లించకుండుట

ప్రశ్న నెం. 31 ( 7625-జి )

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట), శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి), డా. కె. లక్ష్మణ్, డా. కె. హరిబాబు(విశాఖపట్నం), శ్రీ ఎం.ధర్మారావు(హన్మకొండ), అయ్యాజీ వేమ,మానేపల్లి కోట శ్రీనివాసరావు(విజయవాడ) – గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ పింఛనుదార్లు 2002 నవంబరు నుండి పింఛను పొందడం లేదన్న విషయం వాస్తవమేనా?
ఆ) రెగ్యులర్‌గా పింఛను చెల్లించకపోవడం వల్ల పింఛనుదార్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, 1960, ఆంధ్రప్రదేశ్ ప్రజా గ్రంధాలయాల చట్టంలో ప్రతిపాదించినట్లుగా శాశ్వత పింఛను నిధిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వర రావు)ః**

అ) ఆ) నెల్లూరు మరియు ఇతర జిల్లా గ్రంధాలయ సంస్థల పరిధిలోని పెన్షనర్లకు ఆగస్ట్ 2003 వరకు పెన్షన్ చెల్లించడం జరిగింది.
ఇ) అవునండీ.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లిః నెల్లూరు జిల్లాకు సంబంధించిన గ్రంధాలయ విషయంలో ఒక్క నెల్లూరులోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రంధాలయ సంస్థలలో పని చేసే ఉద్యోగస్తులు రిటైర్ అయిన తరువాత పెన్షన్ విషయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం విషయంలో జాప్యం జరగడం వల్ల వారికి చెల్లింపులో జాప్యం జరుగుతోంది. గతంలో ప్రభుత్వం 1994లో ఈ గ్రంధాలయ సంస్థలో పని చేసే ఉద్యోగస్తులను గవర్నమెంట్ ఎంప్లాయిస్‌గా ట్రీట్ చెయ్యాలని అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు సభలో హామీ ఇచ్చారు. అది నెరవేర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఉద్యోగస్తుల జీతం నుండి డి.ఎ, ఎ..డి.ఎ లలో తీసుకున్న దానిని తిరిగి వారికి చెల్లింపు చేసే ప్రతిపాదన తీసుకుంటుందా? నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ అర్హత గల ఉద్యోగస్తులు ఎంత మంది ఉన్నారు?

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః గౌరవ సభ్యులు కోరినట్లుగా నెల్లూరు జిల్లా విషయంలో కూడా ఆగస్ట్ వరకూ పెన్షన్ చెల్లించాము. ఒక దానిలో కొంచెం ఎరియర్స్, పెన్షన్ కాదు కానీ, రిటైర్ అయిన తరువాత ఇచ్చే బెనిఫిట్స్ సెటిల్‌మెంట్ డిలే అయింది. కారణం వారి రికార్డ్స్, ఎకౌంట్స్ సెటిల్‌మెంట్ వల్ల జరిగింది. ఏదయినా మొత్తం పేమెంట్ చెయ్యడానికి, గత సంవత్సరం కూడా ఎరియర్స్ క్రింద శాలరీ క్రింద రు. 5 లక్షల 81 వేలు ఇచ్చాము.
ఉ.9.10

అలాగే పెన్షన్ ఏరియర్స్ కింద 5 లక్షల 81 వేల రూ.లు రిలీజ్ చేయడం జరిగింది. అయితే లోకల్‌గా వారు తమ అకౌంట్స్‌ను సెటిల్ చేసుకొంటే, పేమెంట్స్ అన్నీ కూడ తొందరగా పే చేయడం జరుగుతుంది. అట్లాగే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పెన్షన్ పేమెంట్ విషయంలో గవర్నమెంట్ ఒక కమిటీని వేయడం జరిగింది. దాని యొక్క రిపోర్ట్సు అన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఏది ఏమైనా, సాలరీస్ గాని, పెన్షన్స్ గాని గవర్నమెంటే పే చేసే విధంగా కమిట్ అయ్యాం కాబట్టి, ఆ విధంగా పేమెంట్ జరుగుతున్నది. కాకపోతే ఏమిటంటే, ముందుగా లోకల్ బాడీస్ తమ వద్ద ఉన్న అమౌంట్స్ నుండి పే చేస్తున్నారు. ఆ తరువాత గవర్నమెంట్ రీఇంబర్స్ చేయడం జరుగుతుంది. ఇంకా ఏరియర్స్ ఏమైనా ఉంటే వాటన్నింటిని క్లియర్ చేయమని జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ వేమ ఎం .ఏ. : పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయడానికి ఎంత కాలం లోపల ప్రభుత్వ చర్యలు తీసుకొంటుంది? అదే విధంగా జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగస్తులను ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): నమస్కారమమ్మా ! ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ ఈ యొక్క ప్రశ్న ఉత్పన్నం అవుతుంటుంది....

మేడమ్ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అదే చెపుతున్నానమ్మా . దాదాపు ఎనిమిది సంవత్సరాలు ఎప్పుడూ పేమెంట్స్ పెండింగ్‌లో ఉంటుంది. గత రెండు సంవత్సరాలుగా జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పనిచేసే లైబ్రేరియన్స్‌కు కాని, అటెండర్స్‌కు కాని గ్రాట్యూటీ గాని, కమ్యూటేషన్ గాని ఇవ్వడం లేదు. ఈ వ్యవధిని తగ్గించే అవకాశం ఏమైనా ఉందా? అదే విధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నారు. ఎప్పటిలోగా వాటిని భర్తీ చేస్తారో తెలుపవలసిందిగా మీ ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . వేంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా, గతంలో పేమెంట్స్ కొంత ఏరియర్స్‌గా ఉండేవి. దానిని తగ్గించి, పూర్తి స్థాయిలో పేమెంట్ చేయడానికి గత రెండు, మూడు సంవత్సరాల నుండి కూడ దానికి సరిపోయే అమౌంట్స్‌ను రిలీజ్ చేయడం జరుగుతున్నది. 2001-02 సంవత్సరంలో 20 కోట్ల 62 లక్షల రూ.లు, 2002-03 సంవత్సరంలో 20 కోట్ల 15 లక్షల రూ.లు ఇచ్చాం. గతంలో ఉన్న ఏరియర్స్ కలుపుకొని అమౌంట్స్ రిలీజ్ చేస్తున్నాం . వారన్నట్లుగా కొంత గ్యాప్ ఉంది. ఆ గ్యాప్‌ను తగ్గించడానికి అదనంగా నిధులు రిలీజ్ చేస్తున్నాం . అయితే లోకల్‌గా అకౌంట్స్ సెటిల్ చేసుకొనే విధంగా ఆదేశాలివ్వడం జరుగుతున్నది.

## రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకులు

ప్రశ్న నెం. 32 (7624-క్యూ)

శ్రీ కె. రేవతిపతి (టెక్కలి)- గౌరవ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రిఫెరల్ హాస్పిటల్ సిస్టమ్స్ క్రింద గత మూడు సంవత్సరాలలో ఎన్ని బ్లడ్ బ్యాంకులను మంజూరు చేయడమయింది?
ఆ) మంజూరు చేసిన వాటిలో ఇప్పటి వరకు ఎన్ని బ్లడ్ బ్యాంకులను ప్రారంభించడమయింది?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.కోడెల శివప్రసాదరావు ):**

అ)ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రిఫెరల్ హాస్పిటల్ సిస్టమ్స్ కింద బ్లడ్ బ్యాంకులను గత మూడు సంవత్సరాలలో మంజూరు చేయలేదు.
ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.రేవతిపతి : మేడమ్ స్పీకర్, గౌ.మంత్రివర్యులు సమాధానం చెపుతూ, బ్లడ్ బ్యాంకులు ఏవీ మంజూరు కాలేదని ఒక మాట చెప్పారు. మీ ద్వారా గౌ.మంత్రివర్యులను ప్రశ్నిస్తున్నానమ్మా ! ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రిఫెరల్ హాస్పిటల్ సిస్టమ్స్ కింద 160

హాస్పిటల్స్‌ను ఆంధ్ర రాష్ట్రంలో స్టార్ట్ చేసి, సుమారు అయిదు వేల మంది డాక్టర్లను, పదిహేను వేల మంది ప్యారా మెడికల్ స్టాఫ్ మరియు నర్సులను మనం అపాయింట్ చేసుకొని, భారతదేశంలోనే ఒక రోల్డ్ మోడల్ స్టేట్‌గా గౌ.ముఖ్యమంత్రిగారు తీర్చిదిద్దినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 14 లక్షల యూనిట్ల బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్‌కు అవసరమవుతూ ఉంటుంది. But against to the need and demand -- మన రాష్ట్రంలో వివిధ సోర్సెస్ నుండి చూసుకొంటె, సంవత్సరానికి కేవలం 4 లక్షల యూనిట్ల బ్లడ్‌ను మాత్రమే మనం సప్లయ్ చేయగల్గుతున్నాం . అలాంటి పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రంలో ఏరియా హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కలుపుకొని ఏవయితే 160 ఉన్నాయో, వాటన్నింటిలో బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇదే శాసనసభలో మూడు సంవత్సరాల కిందట చర్చకు వచ్చినపుడు, అప్పటి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి అరుణగారు హామి ఇవ్వడం జరిగింది. మరి అవి ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాల గురించి అన్వేషించవలసి ఉంది. వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు తీసుకొంటున్నప్పటికీ, డ్రగ్స్ అథారిటీ వారు మాత్రం లెంథీ ప్రొసీజర్ పెట్టడం వల్ల, ఫ్రీక్వెంట్‌గా ప్రొఫార్మాలను మారుస్తూ ఉండటం వల్ల బ్లడ్ బ్యాంకులకు మంజూరు ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం . కాబట్టి చాల ఇబ్బంది పెడుతున్న ఈ లెంథీ ప్రొసీజర్‌ను సింప్లిఫై చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ఎక్విప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదనే నెపంతో వారు మంజూరు ఇవ్వడం లేదు. అదే విధంగా రాష్ట్రంలో ఇంకా 60 బ్లడ్ బ్యాంకులను ఇవ్వాలని ఏదయితే చెపుతున్నారో, వాటి కొరకు నిధులేమైనా కేటాయించారా? అదే విధంగా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ వల్ల నాలుగు శాతం ఏయిడ్స్ వచ్చే రిస్క్, ఉందని అంటున్నారు. కాబట్టి నేషనల్ ఏయిడ్స్ కంట్రోల్ అథారిటీ నుండి నిధులు కావాలని చెప్పి మీరేమైనా ప్రయత్నం చేశారా?

డా.కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రేవతిపతిగారు లేవనెత్తినట్లుగా, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కింద, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కాని, ఏరియా హాస్పిటల్స్ కాని చూసినట్లయితే మొత్తం 228 ఉన్నాయి. వాటిలో ఇప్పటి వరకు 55 సెంటర్స్‌లోనే వెల్ ఎస్టాబ్లిష్‌డ్ బ్లడ్ బ్యాంక్స్ ఉన్నాయి. దానితోపాటు ఇంకొక 54 హాస్పిటల్స్‌కు బ్లడ్ బ్యాంక్స్ కావాలని చెప్పి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. అవన్నీ కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. అయితే నేను మనవి చేస్తున్నాను, బ్లడ్ బ్యాంక్ అన్నది చాల అత్యవసరం . It is not only a drug but also a life saving and equal to life. అని చెప్పి మనవి చేస్తున్నాను. ఆ విధంగా ప్రతి ఏరియా హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం . అదే విధంగా నియోజకవర్గంలోని ఏరియా హాస్పిటల్ పరిధిలో కనీసం రెండు, మూడు బ్లడ్ స్టోరేజ్ సెంటర్స్ పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నది. దాని వల్ల ఎన్నో ప్రాణాల్ని కాపాడే అవకాశం ఉంటుంది. అదే విధంగా, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ వల్ల నాలుగు శాతం కాదు ఒక శాతం మాత్రమే ఏయిడ్స్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి నేషనల్ ఏయిడ్స్ కంట్రోల్ అథారిటీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిని అడగటం జరిగింది. అయితే వారు చెప్పింది ఏమిటంటే, డబ్బు అయితే ఇవ్వలేం కాని, రిఫ్రజిరేటర్స్ కిట్స్ రూపంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తామని చెప్పారు. వాటిని కూడ తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ సొసైటీ చాల యాక్టివ్‌గా పనిచేస్తున్నది, బ్లడ్ డొనేషన్స్ క్యాంప్స్ నిర్వహించడంలో కాని, బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయడంలో కాని. వారు దాదాపు 8 బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. ఇంకా ఎక్కువగా ఏర్పాటు చేయడానికి కూడ సిద్ధంగా ఉన్నారని గౌ.సభ్యులు తెలియచేస్తున్నాను. చాల చోట్ల రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు కూడ తమ నిధుల్లో నుండి కొంత మొత్తాలను దీని కొరకు కేటాయిస్తున్నారు. దానితోపాటు ప్రభుత్వ నిధులను, అదే విధంగా దాతలు ముందుకు వస్తే, వారి నుండి విరాళాలు సేకరించి, ఇంకా అదనంగా బ్లడ్ బ్యాంకుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. బ్లడ్ బ్యాంక్ పెట్టడం అంటే it is not only a mere structure but this structure should have standard guidelines. క్వాలిటీస్ లేకపోతే, బ్లడ్ బ్యాంక్ పెట్టడం వల్ల వచ్చే లాభం కన్నా, నష్టమే వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి కొన్ని స్టాండర్డ్ ప్రొఫార్మాలు పెట్టడం జరిగింది. అందులో భాగంగానే ప్రొఫార్మా 27(సి) అనే దాంట్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్విప్‌మెంట్ అన్నీ చూపించమని కోరుతున్నాం తప్ప, రిపీటెడ్‌గా ప్రొఫార్మాలను, గైడ్‌లైన్స్‌ను మార్చడం లేదు. బ్లడ్

బ్యాంక్ పెట్టడానికి పర్మిషన్ ఇవ్వడంతోపాటు, మూడు నెలలకు ఒకసారి దానిని ఇన్‌స్పెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే అందులో ఏ మాత్రం అవకతవకలు జరిగినా , క్వాలిటీ బాగోలేకపోయినా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టే స్టాండర్డ్ ప్రొఫార్మాలను మేయిన్‌టేయిన్ చేస్తున్నాం . అదే విధంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ కూడ ఎప్పటికప్పుడు ఇన్‌స్పెక్ట్ చేస్తున్నారు. కనీసం అయిదు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసుకొనే విధంగా ప్రొఫార్మాలను మేయిన్‌టేయిన్ చేస్తున్నాం .

శ్రీ వి. వేణుగోపాల్ రెడ్డి (కావలి); అధ్యక్షా, ఒంగోలు––నెల్లూరు మధ్య 140 కి.మీ మేరకు నేషనల్ హై వే నంబర్ 5 ఉంది. నేషనల్ హై వే వల్ల అనేక యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అయితే ఈ రెండు పట్టణాల మధ్య కావలిలో 100 పడకల ఆసుపత్రి ఉంది. అయితే అక్కడ బ్లడ్ బ్యాంక్ లేనందు వల్ల అనేకసార్లు ప్రమాదాలకు గురైన వారు మరణిస్తున్నారు. బ్లడ్ కావలసిన వారు అటు ఒంగోలుకు కాని, ఇటు నెల్లూరుకు కాని పోవలసి వస్తున్నది. దాని వల్ల కూడ మరణాల సంఖ్య పెరుగుతూ ఉంది. కాబట్టి కావలిలోని ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసే దానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారు?

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, గౌ. మంత్రిగారు సమాధానం ఇస్తూ, కొత్తగా బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. అధ్యక్షా, మేము కూడ అనేక సందర్భాల్లో బ్లడ్ డోనేట్ చేస్తుంటాం . అయితే గతంలో నిరుపేద రోగులకు బ్లడ్ కావలసి వచ్చినపుడు, బ్లడ్ డొనేట్ చేసే వారికి ఒక ఐడెంటిడీ కార్డు ఇచ్చేవారు. దానివల్ల దాతలకు ఎప్పుడైన బ్లడ్ అవసరం వచ్చినపుడు, ఈ కార్డు చూపిస్తే వారికి ఉచితంగా బ్లడ్ సప్లయ్ చేసేవారు. కాని ఇప్పుడు ఆ ఐడెంటిటీ కార్డులు ఇవ్వడం లేదని మా దగ్గర ఉన్న సమాచారం . కాబట్టి ఐడెంటిటీ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకొంటారా? రెండవది, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో తప్పనిసరిగా బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.
ఉ.9.20

ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ లేకపోవడం వల్ల వేరే చోటి నుండి తీసుకురమ్మంటున్నారు.

డాక్టర్ జి. ఉమ(తెనాలి): ఏరియా హాస్పిటల్స్‌లో లైసెన్స్డ్ బ్లడ్ బ్యాంక్స్ ప్రారంభించాలని వుందని మంత్రిగారు అన్నారు. గతంలో లైసెన్స్ వున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్స్ ఏవయితే వున్నాయో వాటిని మూసివేయడం జరిగింది. చాలా దూర ప్రాంతాలకు వెళ్లి బ్లడ్ తీసుకోవలసిన పరిస్థితి ఈనాడు వుంది. ఈనాడున్న బ్లడ్ బ్యాంక్స్‌లో డోనర్స్ నుండి బ్లడ్ తీసుకున్న తరువాత, ఎలిసా రీడర్ లేకపోవడం వల్ల , డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో ఎయిడ్స్ టెస్ట్ చేసిన తరువాత డోనర్స్ బ్లడ్‌ను పారవేయడం జరుగుతోంది. అందువల్ల ఎలిసా రీడర్‌ను ప్రతి బ్లడ్ బ్యాంక్‌కు యివ్వడం జరుగుతుందా? చాలా ప్రాంతాలలో ప్రాపర్ స్టోరేజ్ లేక శాంపుల్స్ పడేస్తున్నారు. ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబాబాద్ మొదలైన చోట్ల బ్లడ్ బ్యాంక్స్ ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించింది. కానీ ఇంతవరకు అందుకు సంబంధించి ఏరకమైన చర్యలు తీసుకోలేదు. తగిన ఎక్విప్‌మెంట్, డబ్బు శాంక్షన్ చేయకపోవడం వల్ల అవి మొదలుకాలేదు. ఈ విషయం తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లె): అధ్యక్షా, మదనపల్లి ఏరియా హాస్పిటల్‌లో ప్రతి రోజు వెయ్యిమంది కంటే ఎక్కువ పేషెంట్స్ యిన్‌ఫ్లో వుంది. రాష్ట్రం మొత్తం మీదనే యిది పెర్‌ఫార్మెన్స్‌లో మూడవ స్థానాన్ని కూడా అధిగమిస్తూ వుంది. చాలా డబ్బు వెచ్చించి బ్లడ్ బ్యాంక్ కోసం చక్కటి బిల్డింగ్ కట్టడం కూడా జరిగింది. కానీ యిప్పటివరకు బ్లడ్ బ్యాంక్ కొరకు ఎక్విప్‌మెంట్, స్టాఫ్ శాంక్షన్ కాలేదు. శాంక్షన్ చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ యం .యస్. పార్థసారధి(కదిరి) : కదిరి, నల్లమడ నియోజకవర్గాలకు సంబంధించిన 10 మండలాలకు ఉపయోగం చేకూరే విధంగా కదిరిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసే విషయం గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, ఏరియా హాస్పిటల్స్‌కు పేదవారిని తీసుకు వెళ్లినప్పుడు బ్లడ్ లేదని వేరే హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నారు. ముఖ్యంగా నేషనల్ హైవేలో వుండే హాస్పిటల్స్‌లో బ్లడ్ బ్యాంక్ చాలా అవసరం . విజయనగరం జిల్లాలోని నేషనల్ హైవే 5 లో వున్న భోగాపురం, శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల వద్దగల రణస్థలి హాస్పిటల్స్‌లో బ్లడ్ బ్యాంక్స్‌ను ఏర్పాటు చేస్తే యాక్సిడెంట్స్‌కు గురియైన వారిని రక్షించడానికి అవకాశం వుంటుంది. ఆ రెండు కేంద్రాలలో బ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటు చేస్తారా?

డాక్టర్ పి. శంకరరావు: అధ్యక్షా, 1992 సంవత్సరంలో పార్లమెంట్‌లో జగదీష్ టైట్లర్ యాక్సిడెంట్స్ గురించి మాట్లాడుతూ దేశం మొత్తంమీదనే నేషనల్ హైవే 7 మీద, పెబ్బేరు – షంషాబాద్ మధ్య యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నట్లుగా చెప్పారు. షాద్‌నగర్ హాస్పిటల్ నేషనల్ హైవే మీద వుంది. ఆ ప్రాంతంలో యాక్సిడెంట్స్ పాలైన వారు ఆ హాస్పిటల్‌కు వస్తూ వుంటారు. షాద్‌నగర్ హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గంలో300 కిలోమీటర్ల పరిధిలో ఏజన్సీ ప్రాంతం వుంది. అక్కడున్న చింతూరు, వెంకటాపురంలలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తారా?

డాక్టర్ డి. శివరాం(కందుకూరు): అధ్యక్షా, బ్లడ్ బ్యాంక్ పెట్టడమే కాకుండా స్టాఫ్‌కు ట్రైనింగ్ కూడా యివ్వవలసిన అవసరం వుంది. రెడ్ క్రాస్ హాస్పిటల్స్‌లో ట్రైన్డ్ స్టాఫ్ లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. స్టాఫ్‌కు ట్రైనింగ్ కూడా యిప్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు పదిమంది చాలా ముఖ్యమైన సప్లిమెంటరీస్ అడిగారు. ముఖ్యంగా నేషనల్ హైవేస్ మీద యింప్రూవ్డ్ క్వాలిటీతో, యింప్రూవ్డ్ ట్రాఫిక్‌తో, ఎక్కువగా స్పీడ్‌గా వెళ్లే ట్రాఫిక్‌తో వల్‌నెరబుల్ యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయి. ఎక్కువ మంది చనిపోవడం మనం చూస్తున్నాము. యాక్సిడెంట్ తరువాత మొదటి గంట పేషెంట్‌కు గోల్డెన్ అవర్. ఆగంటలోపు సరియైన ట్రీట్‌మెంట్ యివ్వగలుగుతే 30 శాతం మంది విక్టిమ్స్‌ను సేవ్ చేయవచ్చు. అందులో భాగంగా ప్రాపర్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చేయవలసి వుంటుంది. ఏరియా హాస్పిటల్స్‌లో బ్లడ్ బ్యాంక్స్ పెట్టాలనే ప్రపోజల్ ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఏరియా హాస్పిటల్స్ ఎక్కువ వున్నాయి కాబట్టి ప్రపోజల్స్ కూడా ఎక్కువగా వున్నాయి. కొన్ని సాంకేతిక సమస్యలవల్ల, కొన్ని ఆర్థిక సమస్యల వల్ల డిలే అవుతోందే తప్ప మరొకటి కాదు. ఈ మాసంలో వచ్చే మాసంలో accidental trauma care centre క్రింద ప్రైవేట్, పబ్లిక్ పార్టిసిపేషన్‌తో నెట్ వర్క్ ద్వారా బ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటు చేస్తున్నాము. ఏరియా హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్లడ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. డోనర్ బ్లడ్ యివ్వడాన్ని మేము ఎంకరేజ్ చేస్తున్నాము. వారికి ఐడెంటిటీకార్డు,రు. 25 వేల యిన్సూరెన్స్ పర్ యియర్ యిచ్చి ఎంకరేజ్ చేస్తున్నాము. అదేసమయంలో మేము ప్రొఫెషనల్ డోనర్స్‌ను డిస్కరేజ్ చేస్తున్నాము. లేనట్లయితే వ్యాధులు వచ్చే అవకాశం వుంది. ఎనీమియా మొదలైన వ్యాధులతో బాధపడే వారు బ్లడ్ యిస్తే యిచ్చే వారికి, తీసుకునేవారికి కూడా నష్టం వాటిల్లుతుంది. డాక్టర్ ఉమ గారు చెప్పినట్లుగా బ్లడ్ తీసుకునేటప్పుడు డోనర్‌కు ఎటువంటి వ్యాధులు లేకుండా చూడాలి. ఎయిడ్స్ లేకుండా చూడడం కోసం ఎయిడ్స్ కిట్స్ సప్లయ్ చేస్తాము. కొన్ని బ్లడ్ సెంటర్స్ క్లోజ్ చేశామని కొందరు సభ్యులు చెప్పారు. టెక్నికల్ పర్సన్స్ కాని, స్టోరేజ్ ఫెసిలిటీస్ గాని యింప్రోపర్‌గా వుంటే , దానివల్ల వాటిల్లే నష్టం ఎక్కువ కనుక తాత్కాలికంగా క్లోజ్ చేయడం

జరుగుతుంది. అల్టిమేట్‌గా రివైవ్ చేస్తాము. బ్లడ్ బ్యాంక్‌లోని టెక్నీషియన్స్‌కు యిన్ సర్వీస్ ట్రైనింగ్ యివ్వడం జరుగుతుంది. అందువల్ల వారిలో బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ పట్ల అవేర్‌నెస్ పెరుగుతుంది. ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## మూత్ర పిండాల విక్రయ కుంభకోణం

ప్రశ్న నెం.33( 8041)

సర్వశ్రీ, ఎం . వి. మైసూరారెడ్డి(కమలాపురం), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల), పి. రామచంద్రారెడ్డి(పీలేర్), యస్. చంద్రశేఖర్(పాలేర్), పి. శంకరరావు, పి. జగన్ మోహనరావు(బొబ్బిలి), డి. నాగేందర్, పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్), శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజేరి)– గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) నగర పోలీసులు నగరంలో కిడ్నీ విక్రయ రాకెట్‌ను కనుగొన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ రాకెట్‌లో ప్రమేయంగల ఆసుపత్రుల వివరాలు ఏమిటి?
ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొను చర్య ఏమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ( డాక్టర్ కోడెల శివప్రసాదరావు):**

అ) అవునండీ.
ఆ) ఈ క్రింది ఆసుపత్రులకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను నిర్వహించడానికి వైద్య, విద్యాశాఖ డైరెక్టర్ అనుమతినిచ్చారు. ఈ ఆసుపత్రులలో 2002–03 సంవత్సరంలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది.

| ఆసుపత్రిపేరు | ఆపరేషన్ల సంఖ్య |
|---|---|
| అపోలో ఆసుపత్రి | 1 |
| మెడ్విన్ ఆసుపత్రి | 3 |
| సత్యా కిడ్నీ సెంటర్ | 4 |
| యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి | 1 |
| సాయివాణి ఆసుపత్రి | 12 |
| | 21 |

పైన పేర్కొన్న ఆసుపత్రులలో నమోదైన ఈ 21 కేసులకు గాను, 9 మాత్రమే యదార్థమైనవి.

ఇ) హైదరాబాదులోని XXI మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఛార్జ్‌షీటును దాఖలు చేయడం అయింది.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మూత్రపిండాల విక్రయం పెద్ద కుంభకోణం . మంత్రిగారు సమాధానం చెబుతూ ఆయొక్క హాస్పిటల్స్‌ను ఆథరైజ్ చేసినట్లు, 21 కేసులు ఐడెంటిఫై చేసినట్లు, అందులో 9 మాత్రమే యదార్థమైనవని చెప్పారు. అంటే 12 కేసులు జెన్యూయిన్ కాదనే అర్థం వస్తుంది. ఏయే హాస్పిటల్స్‌లో జెన్యూయిన్ కాని ఆపరేషన్స్ చేశారు? అటువంటి హాస్పిటల్స్‌పై చర్య తీసుకోవడానికి అవకాశం వుందా? చట్టప్రకారం ఆయా డాక్టర్స్‌పై చర్య తీసుకోవడానికి అవకాశం వుందా? లేనట్లయితే చట్టం సవరిస్తారా? ఈ కేసులను టాస్క్‌ఫోర్స్ డిటెక్ట్ చేసినట్లుగా చెబుతున్నారు. సిసియస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశామని అన్నారు. సిసియస్‌కు, టాస్క్‌ఫోర్స్ కేసుకు ఒకే రకంగా వుందా, లేక వేరే రకంగా వుందా? ఈ సమస్య సిగ్గుపడవలసిన సమస్య . ఒకరిది ప్రాణం కాపాడుకోవాలనే ఆత్రత. మరొకరిది కడుపు నింపుకోవాలనే ఆత్రత. వీటిని ఆసరాగా చేసుకొని దళారులు, డాక్టర్లు హాస్పిటల్స్‌లో దోపిడీ చేస్తున్నారు. వీటన్నింటినీ కూలంకషంగా చర్చించే వీలులేకుండా మీరు అర్థరాత్రి బిల్ తెస్తారు. మేము యిబ్బందిపడుతున్నాము. ఇందులో ' సందులో సడేమియా' అన్నట్లుగా పోలీసుల పాత్ర కూడా వుంది. ఈ చట్టంలోని లోటుపాట్లను సవరించడానికి ప్రభుత్వం ఏమయినా ఆలోచన చేస్తుందా?
ఉ.9.30

మెడికల్ బోర్డు ఉంది. సర్టిఫై చేసిన అధికారులు ఎవరు? బోర్డు సర్టిఫై చేయకుండా కిడ్నీ డోనార్స్‌ని షార్ట్ మెథడ్‌లో ఏ యొక్క అధికారులు తీసుకున్నారో వారి మీద చర్యలు తీసుకుంటారా?

డా. కోడెల శివప్రసాద రావు:– మన రాష్ట్రంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ ఏ.పి ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యాక్ట్ 1995 ప్రకారం దానిలో ఏర్పడిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం ట్రాన్స్‌ప్లాంటేషన్స్ తీసుకున్నారు. ఈ ట్రాన్స్‌పాంట్లేషన్స్ రెండు రకాలు. బతికి ఉన్న వారి దగ్గర నుంచి కిడ్నీస్ తీసుకుని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం, మరణించిన వెంటనే వారి దగ్గర ఉన్నవారి నుంచి అనుమతి తీసుకుని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం బతికి ఉన్న వారి నుంచి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసే ఆర్గాన్స్ రెండు రకాలు. రక్త సంబంధీకులు అంటే రిలేటెడ్ 5 పర్సన్స్ దగ్గర నుంచి కిడ్నీ తీసుకోడం ఒకటి. అది సాధ్యం కాకపోతే దగ్గర బంధువులది ఫిట్ కాకపోతే అన్ రిలేటెడ్ పీపుల్ దగ్గర నుంచి కిడ్నీస్ తీసుకోవడం. అన్ రిలేటెడ్ కిడ్నీ డోనార్స్ ఎవరైనా సరే కమర్షియల్ యాటిట్యూడ్‌తో కాకుండా శాక్రిఫైస్ చేసే వాలంటీర్స్ దగ్గర నుంచి తీసుకోవడానికి చట్టం ఒప్పుకుంటుంది. దీనిలో లోటు పాట్లు అంటే రిలేటెడ్ డోనార్స్ ఎవరైనా ముందుకు వస్తే ఈ ట్రాన్స్‌ప్లాంటేషన్ కమిటీ ముందుకు రారు. ఏదైతే పర్మిషన్ ఇస్తున్నామో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసుకోవడానికి నేరుగా ఆ హాస్పిటల్ డాక్టర్స్ దగ్గరకు వెళ్లి సంబంధించిన సర్టిఫికెట్లు, ఆ వివరాలు చెబితే వారు ఆ డాక్యుమెంట్స్ సర్టిఫికెట్స్ చూసిన తరువాత నిజమని నమ్మితే they can go ahead straight away to the doctor for transplantation without going to the Committee. అన్‌రిలేటెడ్ కేసులు మాత్రం ఈ కమిటీ దగ్గరకు వెళతాయి. ఈ విధంగా జరిగిన దానిలో కూడా ఆరుగురు కిడ్నీ దళారులను గుర్తించడం జరిగింది. ఏడుగురుని కిడ్నీ డోనార్స్‌ని గుర్తించడం జరిగింది. ఇందులో కూడా కేవలం రెండు మాత్రం ఫోర్జరీ సర్టిఫికెట్స్‌తో డబ్బుల కోసం ఇచ్చారు. నలుగురు జెన్యుయిన్‌గా శాక్రిఫైస్ నేచర్‌తో ఇచ్చారు. ఒకరైతే డొనేట్ చేయలేదు కాని ప్రాస్పెక్టివ్ డోనార్ అనుకున్నారు కిడ్నీ డొనేట్ చేయలేదు.

అదే విధంగా ఈ రోజున మైసూరా రెడ్డి గారు చెప్పిన పాయింట్ కరక్టు. ఏదైనా వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి శాక్రిఫైస్ చేయాలి. ఆరోగ్యకరమైన మనిషి ముందుకు వచ్చి అతను కిడ్నీ డొనేట్ చేస్తె ఇబ్బంది లేకపోతే ఫర్వాలేదు కాని డబ్బు కోసం ఆశపడో లేకపోతే పేదరికానికి ఉపయోగించుకునే విధంగానో దళారులు అతనిని తీసుకువచ్చి కిడ్నీ ఇవ్వడం క్షమించరాని నేరం. చట్టం ప్రకారం ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు వెంటనే పోలీసు కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. చిక్కడపల్లి పోలీసు స్టేషన్ నుంచి నగర నేర విభాగానికి పంపించడం జరిగింది. ఇదంతా డిటెక్టివ్స్ పరిశోధన చేసిన తరువాత ఇవ్వాలి. ఈ దళారులను, డోనార్స్‌ను

గుర్తించడం జరిగింది.  పరిశోధన చేసిన తరువాత కోర్టులో ఛార్జిషీట్ చేయడం జరిగింది.  నిన్ననే పేపర్లో ఒక న్యూస్ వచ్చింది. ప్రాథమిక వాస్తవాలతో నిన్న వార్త వచ్చింది.  ఇవన్నీ కూడా జడ్జిమెంట్ తీసుకురావాలి. I am assuring Dr. Mysura Reddy that we will take care in future that there should not be any kidney racket.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– నేను అడిగిన ప్రశ్న వేరు.  ఎందుకంటే మంత్రి గారు సమాధానం చెప్పారు.  9 కేసులు మాత్రం జెన్యుయిన్ అన్నారు.  అంటే మిగతావి జెన్యుయిన్ కాదు.  21 కేసులు చేసినప్పుడు జెన్యుయిన్ కాని కేసులు చేసిన హాస్పిటల్స్ ఏవి?  డాక్టర్ల మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదు.  కాబట్టి లోటుపాట్లు సవరించడానికి చట్టానికి ఏమైనా సవరణ తెస్తారా?  ఈ సి.సి.ఎస్ కేసు కరక్టు కాదు.  ఎందుకంటే సి.ఐ.డికి  పంపించిన కేసులు ఏ విధంగా నీరు కారిపోతున్నాయో అదే విధంగా సి.సి.ఎస్‌కు పోతే నీరు కారిపోయే ప్రమాదం ఉంది.  ఇందులో మతలబులు జరిగాయా, లేదా అన్నది మంత్రి గారు విచారిస్తారా?  టాస్క్‌ఫోర్స్ వారు కేసు పెట్టారు.  కేసు పెట్టిన తరువాత సి.సి.ఎస్‌లో కేసు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.  సత్యం ఉందా?  దానిలో విచారణ చేయిస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, టెన్త్ అసెంబ్లీలో కిడ్నీస్ అమ్మకపు రాకెట్ కుంభకోణంలో ఆ రోజు చాలా పెద్ద గొడవ జరిగింది.  మా పల్నాడు ప్రాంతంలో అప్పుడున్న పరిస్థితిలో రైతుల ఆత్మహత్యల దృష్ట్యా కొన్ని వందల మంది రైతులు కిడ్నీలు అమ్ముకున్నారు.  ఒక రాకెట్ ఆంధ్ర రాష్ట్రం నుంచి ఢిల్లీ, ముంబాయి, మద్రాసు ఇక్కడ ఆంధ్ర రాష్ట్రం నుంచి రైతులను తీసుకుని వెళ్లి కిడ్నీల అమ్మకాలు జరిగినప్పుడు అసెంబ్లీలో గొడవ జరిగింది.  అప్పుడు సిబిసిఐడి చేత దర్యాప్తు చేసి వారి మీద యాక్షన్ తీసుకుంటాము అని ఇదే హౌస్‌లో అప్పటి హెల్త్ మినిస్టర్ గారు, ముఖ్యమంత్రి గారు కూడా రియాక్ట్ అయి అస్యూరెన్సు ఇచ్చారు. సిబిసిఐడి ఎంక్వయిరీ చేసిందా?  ఆ ఎంక్వయిరీ రిపోర్టు ప్రభుత్వానికి సబ్మిట్ చేసిందా?  ఎంతమంది పైన యాక్షన్ తీసుకున్నారు. ఎందుకంటే అప్పుడే యాక్షన్ తీసుకుని ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదు.

డా. జి. కుతూహలమ్మ:–  అధ్యక్షా, వైద్య విద్యా శాఖ డైరెక్టర్ గారు 5 కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి అనుమతి ఇచ్చారని పేర్కొనడం జరిగింది.  మంత్రి గారు ఒప్పుకున్నారు.  5 హాస్పిటల్స్‌లో 21 ఆపరేషన్స్ చేస్తే 9 సక్సెస్ అయ్యాయి అన్నారు.  12 ఫెయిల్యూర్ అన్నారు.  12 ఫెయిల్యూర్ అయిన కేసులు చేసిన హాస్పిటల్స్ ఏవి?  ఈ 5 హాస్పిటల్స్ ఏవి?  కిడ్ని రాకెట్ కేసులలో టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులకు ఎప్పుడు కేసు వారికి అప్పచెప్పారు?  ఎన్ని కేసులు రిజిస్టర్ చేశారు?  ఎంతమందిని అరెస్టు చేశారు?  నిన్న పేపర్లో వచ్చిందని మంత్రి గారు చెప్పారు.  అరెస్టు చేసిన వారిలో కొంతమంది నిర్దోషులు ఉన్నారని పేర్కొనడం జరిగింది.  ఆ నిర్దోషులు ఎవరు?  కిడ్నీ రాకెట్ కేసులో కుంభకోణాలలో మహిళలు ఎవరైనా ఉన్నారా?

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్):–  అధ్యక్షా, ఏవైతే అలోపతి హాస్పిటల్స్ ఉన్నాయో దానిలో హోమియోపతి డాక్టర్లను వేసినందువల్ల అలోపతి ట్రీట్‌మెంట్ చేస్తున్నారు.  శ్రవణా నర్సింగ్ హోమ్ నా కాన్‌స్టిట్యుయన్సీలో మొజంజాహి మార్కెట్ దగ్గర ఉంది.  13 సంవత్సరాలు కలిగిన మానస అనే అమ్మాయి 103 డిగ్రీల జ్వరంతో రాత్రి 4.30 గంటలకు వెళితే ఉదయానికి 100 డిగ్రీలకు వచ్చి జ్వరం తగ్గింది.  అక్కడ కృష్ణమూర్తి అనే హోమియో డాక్టరు క్లోరోక్విన్  టాబ్లెట్స్, ఇంజక్షన్ డైజీపామ్, ఇంజక్షన్ డెకోడ్రమ్, కాంపోజ్ ఇచ్చి చంపేశారు.  ఆమె చని పోయింది.  ఇటువంటి హాస్పిటల్స్‌తో ప్రమాదం ఉంది.  వీరి లైసెన్సు తీసి వేయమని అడిగాము మూడు నెలలు అయింది.  ఇటువంటి వారిపైన చర్య తీసుకుంటారా?

డా. కోడెల శివప్రసాదరావు:– మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు 12 కేసులలో ఫ్రాడ్ ఉంది, మిస్చీఫ్ ఉంది అని మనవి చేస్తున్నాను.  శాయివాణిలో 10 కేసులు, సత్యాకిడ్నీ సెంటర్‌లో రెండు కేసులు చేయడం జరిగింది.  ఇవి కాకుండా హాస్పిటల్స్

మీద, డాక్టర్ల మీద చర్య అంటున్నారు. మామూలుగా అయితే రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ దానిలో వారు ఇచ్చిన డాక్యుమెంట్స్, వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ డాక్టర్లు వెరిఫై చేసుకుని నమ్మినట్లయితే కమిటీకి వెళ్లవలసిన అవసరం లేదు. కాబట్టి డాక్యుమెంట్స్ కరక్టుగా ఉన్నందువల్ల హాస్పిటల్స్ పైన కాని, డాక్టర్లపైన కాని చర్య తీసుకోవలసిన అవకాశం లేదని మనవి చేస్తున్నాను. సిబిసిఐడి గురించి లక్ష్మీనారాయణ గారు చెప్పారు. ఈ కేసులు పిడుగురాళ్ల, పల్నాడు ప్రాంతంలో ఒక డోనార్ ఉన్నారు. సిబిసిఐడి రిపోర్టు గురించి గతంలో జరిగింది నా దృష్టికి వచ్చింది. అది ఇంకా ఎంక్వయిరీలో ఉంది. రిపోర్టు రాలేదు. రిపోర్టు రాగానే వారి మీద చర్య తీసుకుంటాము. కుతూహలమ్మ గారు చెప్పినట్లు కేసులు ఫెయిల్యూర్ అని చెప్పాను తప్ప ఇందులో ప్రాణాలు కోల్పోయిన వారు లేరు. దీసీజ్ ఓన్లీ టెక్నికల్ ఫ్రాడ్ అని చెప్పాను. కేసులు ఫెయిల్యూర్ కాదు. రాథోడ్ గారు చెప్పిన సబ్జెక్ట్ సంబంధం లేదు కాని అలోపతిలో అలోపతి డాక్టరు, ఇండియన్ మెడిసిన్‌లో ఇండియన్ మెడిసిన్ డాక్టర్లు ఉంటున్నారు కాని వేరే వారిని నాకు తెలిసినంతవరకు పోస్ట్ చేయడానికి లేదు.

డా.ఎమ్. వి. మైసూరా రెడ్డి:- మంత్రి గారు సమాధానం చెప్పినప్పుడు శాయివాణి హాస్పిటల్‌లో, సత్యా కిడ్నీ సెంటర్‌లో జెన్యుయిన్ కేసులు కాకుండా డోనార్స్‌వి ఎక్కువ కేసులు ఎవరైతే చేశారో ఈ రెండు హాస్పిటల్స్ మీద పేరు వచ్చింది.
ఉ. 9.40

ఆ విధంగా వాళ్లు ఎలాంటి సర్టిఫికేట్ లేకుండా ఈ ఆసుపత్రులలో ఆపరేషన్సు చేశారు. ఈ సర్టిఫికెట్సు ఇచ్చిన అధికారుల పైన, ఆసుపత్రుల పైన చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదని మంత్రి గారు చెబుతున్నారు. చట్టంలో లోపం ఉంది. ఆ లోపాన్ని, లోటుపాట్లను సవరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఈ కుంభకోణం ఈ రెండు ఆసుపత్రులలో కనిపిస్తున్నది. ఈ రెండు ఆసుపత్రులలో ఇవి చేశారని ఆరోపణలు వచ్చాయి. అది మంత్రి గారు ఒప్పుకుంటున్నారు. వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశాలు లేవంటున్నారు కాబట్టి, చట్టాన్ని సవరిస్తారా? లేకపోతే వాళ్లను డీరికగ్నయిజు చేస్తారా?

డా. కె. శివప్రసాదరావు : అధ్యక్షా, మైసురారెడ్డి గారు చెప్పింది కరెక్టు పాయింటు. ఎందుకంటే it is not a fraud played by Doctors of the hospital. It is the fraud played by the Kidney Agents. ఎందుకంటే, రిలేటడ్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ తేలిగ్గా చేయవచ్చు. దళారులు 'అవుట్‌సైడర్సు' ను అనగా రక్త సంబంధీకులు కాని వారిని ఆ రకంగా చూపించడానికి ఎమ్మార్వో గాని, ఆర్డీవో గాని నేటివిటీ సర్టిఫికెట్ ఫ్యామిలీ స్ట్రక్చర్ గాని తయారు చేసి ఐడెంటిటీ కార్డులో రక్త సంబంధీకుడుగా చూపించడానికి ఆ విధంగా కోట్ చేశారు. అది నిజం అనుకుని డాక్టర్సు ఆపరేట్ చేయడం జరిగింది. అటువంటి వాళ్లు, it is not the fault of the RDO or the MRO. Their signatures and stamps were forged and duplicated. ఆ విధంగా ఉంది. దళారుల మీద చర్య తీసుకుంటున్నాము. వారు చెప్పినట్లు భవిష్యత్తులో ఇటువంటి ఫ్రాడ్ జరగకుండా, ఎక్స్‌ప్లాయిటేషన్, హార్స్‌ట్రేడింగ్ వంటివి జరగకుండా చట్టంలో మార్పులు తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటాము.

MADAM SPEAKER: Now onwards single supplementary.

## ఫార్ములా వన్ రేసింగ్ కోర్సు

ప్రశ్న నెం.34 (7738)

శ్రీ టి.జి. వెంకటేశ్(కర్నూల్), డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి, పి. శంకరరావు, డి. నాగేందర్, శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హైదరాబాదు సమీపంలో కారు రేసుల కోసం '' ఫార్ములా వన్ రేసింగ్ కోర్సు'' ను ఏర్పాటు చేయడం జరుగుతుందా?
ఆ) సదరు రేసింగు కోర్సును ప్రభుత్వం లేదా ప్రయివేటు ఏజెన్సీలు ఏర్పాటు చేస్తాయా?
ఇ) ప్రస్తుతం కారు రేసింగ్ కోర్సులను మన దేశంలోని ఏఏ ప్రదేశాలలో ఏర్పాటు చేయడమయింది?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు) :**

అ) అవునండీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫార్ములా వన్ మేనేజిమెంటుతో చర్చలు జరుపుతున్నది.
ఆ) ఫార్ములా వన్ రేస్‌ను ప్రభుత్వ మద్దతుతో ప్రయివేటు డెవలపరు ద్వారా అమలు పరచాలని ప్రతిపాదించడమయింది.
ఇ) ఏమీ లేవు.

శ్రీ టి.జి. వెంకటేశ్ : అధ్యక్షా, మంత్రి గారు ఈ స్థలాన్ని ఎక్కడ గుర్తించారో తెలియజేయాలి. కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్న ఈ 'ఫార్ములా వన్' ను ఏ విధంగానైనా విజయవంతం చేసుకోవాలి. కమ్యూనిస్టు దేశం అయిన చైనా కూడా ఈ పోటీలలో పాల్గొని అభివృద్ధి కోసం పోరాడుతున్నది. కాబట్టి ఇటువంటి ప్రాజెక్టును ఎలాగైనా సాధించుకోవాలి.

ఒక రిక్వెస్టు కూడా ఉంది దీనిలో. కర్నూలు రాష్ట్ర రాజధానిగా ఉండేది గతంలో. తర్వాత దానిని హైదరాబాదుకు మార్చారు. కర్నూలు ప్రజలు చేసిన ఈ త్యాగానికి ప్రతిఫలంగా ఇటువంటి ప్రాజెక్టులను కర్నూలులో కూడా పెడితే, అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు వచ్చి, 'రాయలసీమ రతనాల సీమ' గా కావడానికి అవకాశాలుంటాయి. అన్ని ప్రాజెక్టులూ హైదరాబాదులోనే ఏర్పాటు చేస్తే మిగిలిన ప్రాంతాలు ఏ విధంగా అభివృద్ధి జరుగుతాయో నాకు అర్థం కావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఇటీవల నేషనల్ గేమ్సు వచ్చినపుడు హైదరాబాదు, విశాఖపట్నాలలో మాత్రమే వాటిని నిర్వహించారు. అప్పుడు కూడా రాయలసీమ అయిన కర్నూలును నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇపుడైనా దానిని దృష్టిలో ఉంచుకుని, ఈ మంచి ప్రాజెక్టును కర్నూలు చుట్టుపక్కల ప్రాంతాలలో వచ్చే అవకాశాలను చూడాలని కోరుతున్నాను.

అలాగే ఇటువంటి ప్రాజెక్టులకు ల్యాండ్ ఎక్వయిర్ చేసినపుడు, ల్యాండ్ ఇచ్చినవారు తక్కువ ధరకు ఇస్తారు. తర్వాత, ఈ ప్రాజెక్టు అభివృద్ధి చెందేక చుట్టుపక్కల మంచి రేటు వచ్చే అవకాశాలుంటాయి. అందుచేత ఇటువంటి ప్రాజెక్టుకు 1000 ఎకరాలు అవసరమైతే 2000 ఎకరాలు ఎక్వయిర్ చేసి, అవసరమైన 1000 ఎకరాలను తీసుకుని, మిగిలిన 50 శాతం ల్యాండును ల్యాండును ఇచ్చిన వారు అభాగ్యులు కాకుండా వారికి ఇచ్చే అవకాశాలు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కర్నూలు నుంచి రాజధానిని హైదరాబాదుకు షిఫ్ట్ చేశారని, ఈనాడు కర్నూలు అభివృద్ధి చెందాలంటే ఫార్ములా వన్ వంటి మేజర్ ప్రాజెక్టును అక్కడకు తరలిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. రాయలసీమ రతనాల సీమ అవుతుందని వారు చెప్పడం జరిగింది. కాని వచ్చే ఇబ్బంది ఏమిటంటే, ముఖ్యమైన మౌలిక సదుపాయాలు కావాలి. అంతర్జాతీయ విమానాశ్రయం వంటివే కాకుండా, 3 స్టార్, 4 స్టార్, 5 స్టార్ స్థాయి కలవి దాదాపు 3 వేల రూముల వసతి కావాలి. ఇతరత్రా అనేక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అవసరం అవుతాయి. ప్రపంచంలో ఇప్పటికి 16 ట్రాక్స్ ఉన్నాయి. 17వది చైనాలోని షాంఘైలో రాబోతోంది. ఆ స్థాయిలో వచ్చేవి, పరిశ్రమలు విస్తరింపచేయడానికి ఇటువంటి

భారీ ప్రాజెక్టులు ముఖ్యమైన కేంద్రాలలో కాక చిన్న చిన్న పట్టణాలలో తీసుకురావడానికి అవకాశాలుండవు. కాబట్టి హైదరాబాదు పట్టణంలో ఈ ప్రాజెక్టు కోసం కృషి చేయడం జరుగుతోంది.

అదే విధంగా ల్యాండ్ ఎక్విజిషన్ గురించి కూడా చెప్పారు. వెయ్యి ఎకరాలు ఎక్వయిర్ చేస్తే పక్క వాళ్లకు లాభం వచ్చి, వీళ్లు నష్టపోతారని, కాబట్టి 2 వేల ఎకరాలను తీసుకుని మిగిలిన వెయ్యి ఎకరాలను ఒరిజినల్ ల్యాండ్ హోల్డర్సుకు ఇస్తే బాగుంటుందని ప్రతిపాదన చేశారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా.

మేడమ్ స్పీకర్ : ఇక నుంచి సింగిల్ సప్లిమెంటరీస్ అన్నాము. మీకు కావాలంటే పోస్టుపోన్ చేద్దాము. ఫస్టు సిగేటరీస్‌కు కాకుండా తక్కిన వారెవరికీ ఇచ్చే అవకాశం లేదు. 8.30 గంటలకి క్వశ్చనవరును స్టార్టు చేసి ఉంటే బాగుండేది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అట్లాగయితే చిన్న క్లారిఫికేషనుకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : రాజశేఖరరెడ్డి గారూ, మీరు లీడరాఫ్‌ద అపోజిషన్. నేను మీకు చెప్పాల్సిన అవసరం లేదు. మనం సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్నాక మీరు దానిని డీవియేట్ చేస్తే ఎట్లా? ఇది మళ్లీ ప్రిసీడెంట్ అవుతుంది. Please cooperate with the chair.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : సింగిల్ సప్లిమెంటరీస్‌లో కూడా లీడరాఫ్‌ద అపోజిషనుకు గతంలో అవకాశాలిచ్చిన సందర్భాలున్నాయి.

MADAM SPEAKER: Please listen. Co-operate with the Chair.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : మినిస్టరు గారి సమాధానం క్లియర్‌గా లేదు.

మేడమ్ స్పీకర్ : ఏం చేయమంటారు? I will not allow.
ఉ 9 .50

మేడమ్ స్పీకర్ ః ఎందుకు ఇచ్చామండీ ? ఇది కరక్టు కాదు . సింగిల్ సప్లిమెంటరీ ఎందుకు తీసుకున్నాము ? నేను చెప్పేది వినండి . మనం సింగిల్ సప్లిమెంటరీ 9 . 30 తరువాత అనుకుంటే, మీరు ఇది ఒక ప్రిసిడెంట్ అనుకుంటే ఎట్లా ? దయచేసి వినండి . నో, నేను ఎలా చేయను .

( ఇంటరప్షన్స్ )

ఇట్లా చేస్తే ఎట్లాగండీ . నో నేను దీనికి అంగీకరించను .

శ్రీ కెఆర్ సురేష్ రెడ్డి(బాలకొండ)ః మీరు ఇవ్వను అంటే ఎట్లా మేడమ్ ?

మేడమ్ స్పీకర్ ః 8 . 30 కి స్టార్ట్ చేస్తే 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అనుకున్నాము . ఇట్లా చేస్తే ఎట్లా ? What is the use? I am very sorry, I will not allow anybody.

డా ఎం వి మైసూరా రెడ్డి : మేడమ్, నేను సబ్జక్టులోకి పోను .

మేడమ్ స్పీకర్ : కూర్చోండి మైసూరా రెడ్డిగారూ, దయచేసి వినండి . ప్లీజ్ కోపరేట్ .

డా ఎం వి మైసూరా రెడ్డి : మేడమ్, నేను ప్రశ్న లోకి పోను . సందేహ నివృత్తి చేయాలని అంటున్నాము . సమాధానంలో క్లారిటీ లేదు . నా పేరు కూడా ఇందులో లేదు కాబట్టి నేను అడగదలచుకోలేదు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : మేడమ్, లీడర్ ఆఫ్ అపోజిషన్ అడిగినా కూడా ఇవ్వరా ?

డా పి శంకర రావు : మేడమ్, ప్రభుత్వ ప్రయారిటీ ప్రజలకు తెలియాలి కదా .

మేడమ్ స్పీకర్ : కూర్చోండి . ప్రశ్న నెం . 72, మినిస్టర్ ఫర్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ . ఆన్సర్ చెప్పండి .

కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ డి నాగేందర్, పాటిల్ వేణుగోపాల రెడ్డి, పి లక్ష్మయ్య తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తమ నాయకుడికి అవకాశం ఇవ్వవలసిందిగా అడుగసాగారు )

మేడమ్ స్పీకర్ : మీకు రూల్స్ అవసరం లేదు . రెగ్యులేషన్స్ అవసరం లేదు . రీజన్ ఉండాలి . ఏమిటండీ ఇది ? ఆయన కన్విన్స్ అయినా మీరు పోడియం దగ్గరకు వచ్చి కన్విన్స్ చేయనివ్వడంలేదు . ఇది ప్రాపర్ కాదు . 35 నిముషాలు ఫస్టవర్‌లో పోయింది . 25 నిముషాలు ఉంది . మీకు సింగిల్ సప్లిమెంటరీ ఇస్తామంటే ఇదేమిటండీ ? ఎజెండాలో ప్రతిదీ ముఖ్యమే . ఇట్లా అయితే రిమైనింగ్ క్వశ్చన్స్ రావు .

( పోడియంలో ఉన్న గౌరవసభ్యులు కనీసం క్లారిఫికేషన్ అడగడానికయినా అవకాశం ఇవ్వాలని కోరసాగారు )

సింగిల్ సప్లిమెంటరీ ఎందుకు పెట్టుకున్నాము . తీసివేద్దాము, అదీ కావాలి, ఇదీ కావాలి అంటే ఎట్లా ? సింగిల్ సప్లిమెంటరీ అసరం లేదు . అర్థం ఉండాలి కదా ?

డా పి శంకర రావు : అపోజిషన్ లీడర్ అడిగితే ఇవ్వాలి కదమ్మా .

మేడమ్ స్పీకర్ : సింగిల్ సప్లిమెంటరీకి అర్థం ఏమిటి ? అవసరం ఏమిటి ? ప్రతిసారీ ఇట్లా వయొలేట్ చేస్తుంటే ఎట్లాగండీ .

శ్రీ కె విద్యాధర రావు : అధ్యక్షా, వాళ్లు ఏమన్నా అనుబంధ ప్రశ్న వేయాలి అనే ఆలోచన వున్నప్పుడు ఎప్పుడో జరిగిన సంఘటన గురించి 40 నిముషాలు వేస్ట్ చేశారు . వాళ్లు ప్లాన్ చేసుకోవాలి . చేసుకోకుండా, ఈ విధంగా వచ్చి మీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరించితే ఎట్లా ? మీరు ఆదేశించితే సమాధానం చెబుతాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః స్పీకర్‌గారూ, మా సబ్మిషన్ ......

డా డి శివరాం ః పాయింటాఫర్ ఆర్డర్ .

మేడమ్ స్పీకర్ ః రూల్ పొజీషన్ చెప్పండి .

డా డి శివరాం ః మాకు కూడా అవకాశం ఇస్తామని అన్నారు .

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డిగారూ, మాట్లాడండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః హౌస్ ఆర్డరులో లేకుండా మాట్లాడమంటే ఎట్లా ? కూర్చోమని చెప్పండి . హౌస్‌లో మీ పర్మిషన్‌తో ఒక సబ్మిషన్ చేసుకోడానికి వీలులేకుండా అధికార పార్టీకి సంబంధించి సభ్యులు సభను taking for ransom. ప్రజాస్వామ్యంలో ఈ పద్ధతి సరైనదా మీరు చెప్పండి . వారు ప్రవర్తించే పద్ధతి బాగాలేదు . హౌస్ ఆర్డరులో లేకుండా ఎట్లా మాట్లాడుతాము . They are behaving as they like. I request the Hon'ble Speaker to kindly bring the House into Order.
ఉ.10.00

(అంతరాయం)

Madam Speaker, I don't seek either a clarification నేనైతే ఉప ప్రశ్న వేయడానికి కూడా లేచి నిలబడలేదు. కాని గవర్నమెంట్ ఇచ్చిన రిప్లయ్ చూడండి. In answer to (b) "Formula 1 Race is proposed to be implemented by a Private Developer with the Government support" ఇంత యాంబిగ్యువస్‌గా వున్న ఆన్సర్ కరెక్టేనా ? గవర్నమెంట్ ఉద్దేశ్యం ఏమిటి ? ఎన్ని వేల కోట్ల రూపాయలు ఇస్తున్నారు, ఏమేమి ఇస్తున్నారు అనే విషయాలలో మాకు చాలా అనుమానాలు వున్నాయి. ఇది చాలా ముఖ్యమైన సమస్య. మీరు ఇంకొక విధంగా ఎందుకు తీసుకు రాలేదు అని అడిగితే, హౌజ్‌లో గడచిన 5, 6 రోజులుగా ఎంతో ముఖ్యమైన సమస్యల మీద ఎన్ని రకాలుగా మాట్లాడామనేది మీకు తెలుసు, మీరు చూసారు.

ఇప్పటికైనా మాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. మాకు క్లారిఫికేషన్లకు కూడా అవకాశం ఇవ్వవద్దు. మేము ఉప ప్రశ్నలు కూడా అడగము. కనీసం ఈ ప్రశ్నను రేపటికి వాయిదా వేసినా నాకు అభ్యంతరం లేదు. ఈ వాళ వాయిదా వేసి రేపు మొదటి క్వశ్చన్‌గా తీసుకువచ్చినా అభ్యంతరం లేదు. అట్లా కూడా కాదంటే మా కోటాలో వచ్చే షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గా తీసుకురండి. ఏదో ఒక విధంగా తీసుకు రండి. రేపైనా షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గా అయినా దీని మీద డిస్కస్ చేసే అవకాశం ఇవ్వండి.

శ్రీ కె.విద్యాధర రావు ః అధ్యక్షా, 'బి' ప్రశ్నకు గౌరవ ప్రతిపక్ష నాయకులు "Whether the said Racing Course is going to be established by the Government or by Private Organisations" అదీ ప్రశ్న.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి ః ఈ క్వశ్చన్‌ను రేపటికి వాయిదా వేస్తున్నారా లేదా అనేది చెప్పండి.

SRI K. VIDYADHARA RAO: What is it Madam Speaker, they don't want answer and they are going on talking something else. I am absolutely going by the questions posed by the Members. It is for them to follow.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వెల్‌లోకి వచ్చి స్పీకర్‌గారిని బ్లాక్‌మెయిల్ చేయడం మంచిది కాదు. ప్రొసీడింగ్స్ జరుపుకోడానికి మనకు కొన్ని ప్రొసీజర్స్ వున్నాయి.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

I am coming to the point. ఎందుకంటే, క్వశ్చన్ అవర్ అనేది 8.30 నుంచి 9.30 వరకూ వుంటుంది. మన ప్రొసీజర్ ప్రకారం అనుకోండి, బి.ఎ.సి.లో మనం అనుకున్న ప్రకారం అనుకోండి, 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్నాము. సింగిల్ సప్లిమెంటరీస్‌లో ఏమైనా ఇంపార్టెంట్‌వి వున్నట్లయితే, సభ్యుల కోరిక మీదకు వాటిని స్పీకర్‌గారు పోస్ట్‌పోన్ చేయవచ్చు, వాటిని తిరిగి ఎప్పటికి పోస్ట్ చేస్తే అప్పుడు ఆన్సర్ చేయడం జరుగుతుంది. అంతే కానీ, ప్రతిదానికీ వారు లేచి హౌజ్‌ను స్టాల్ చేస్తాము, పోడియం దగ్గర కూర్చుంటము అంటే చాలా కష్టం.

ఏదైనా అవసరం వుంటే రాజశేఖర రెడ్డిగారు లేచి స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేయవచ్చు. మీరు ఏమి చెప్పినా వారైనా, మేమైనా దానికి కట్టుబడి వుండాలి. స్పీకర్‌గారు ఎప్పుడు పోస్ట్ చేస్తే మేము అప్పుడు ఆన్సర్ చేస్తాము. ప్రొద్దున్న 8.30 గంటల నుంచి ఇక్కడ మనం ప్రొసీడింగ్స్ సక్రమంగా నడుపుకుంటున్నామా ? 8.30 గంటల నుంచి 9.05 వరకూ వారు కాలక్షేపం చేసారు. ఈ పావుగంట ఇంకొక రకంగా కాలక్షేపం చేసి, దీని తరువాత కృష్ణా వాటర్స్ రావాలంటారు. మీకు ఏమైనా కావాలంటే స్పీకర్ గారిని అడగాలి తప్ప మాట్లాడితే వెల్ లోకి వచ్చి ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం కరెక్ట్ కాదు.

శ్రీ కె. విద్యాధర రావు : అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు ఊరికే కంగారు పడ్డారు కాని, I don't think that they would press for everything what they feel. As the Chair directs, I am ready to reply either to-day or tomorrow.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, వీలైనంత వరకూ మనం సిస్టమ్స్‌ని డీవియేట్ అవకుండా వుంటే బాగుంటుంది. మీరు ఆదేశిస్తే తప్పకుండా గవర్నమెంట్ ఆన్సర్ చెప్పడానికి రెడీగా వుంది. ప్రతిసారీ వెల్ లోకి వచ్చినపుడు మనం సిస్టమ్‌ను డీవియేట్ చేసుకుంటూ పోతే దానికి లిమిట్ వుండదు. మనకు ఒక ప్రొసీజర్ వుంది. కావాలంటే రేపటికి పోస్ట్‌పోన్ చేయండి, రేపు ఆన్సర్ చేస్తాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైెయిర్స్ మినిస్టర్ గారు చెప్పేది, మేము ప్రశ్న అడగవచ్చు, మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు. కాని నా దగ్గర ఇంతే సమాధానం వుంది అని చెప్పడం భావ్యం కాదు. మంత్రిగారు సరిగ్గా సమాధానం చెబితే మేము వెల్‌లోకి వచ్చే అవసరమే లేదు. మేము వారు అడిగిన ప్రశ్నపై వివరణ అడిగాము. మంత్రిగారి చేత మీరు వివరణ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్ : ఈ క్వశ్చన్‌కు సంబంధించి ఫస్ట్ సిగ్నేటరీ అయిన టి.జి.వెంకటేష్ గారు అడిగారు, ఆయన మంత్రిగారు ఇచ్చిన సమాధానంతో శాటిస్‌ఫై అయిపోయారు. మనం ఇంతకు ముందు నుంచీ ఎక్కడా సెకండ్ సిగ్నెటరీకి అవకాశం ఇవ్వడం లేదు. అప్పుడప్పుడు రాజశేఖర రెడ్డిగారు ఇంటర్వీన్ అవుతున్నారు. అందుకే అటువంటి ప్రిసిడెంట్స్ వద్దని చెబుతున్నాను. మనం 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్న తరువాత దానిని మనం ఫాలో అవ్వాలి కాని మళ్లీ

ఆపర్ట్యూనిటీ తీసుకుందాం అనుకుంటే అది మంచిది కాదు.  మనం 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అని అనుకుని మళ్లీ దానిని డీవియేట్ చేస్తే ఎట్లా ?

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు ః  అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ రాజశేఖర రెడ్డిగారు క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయమని అన్నారు. మీరు  పోస్ట్‌పోన్ చేసినట్లయితే , the Government is ready to reply. దానిని రేపు ఆన్సర్ చేస్తాము.

శ్రీ కె. విద్యాధర రావు ః  మైసూరా రెడ్డిగారు ఒక ఆరోపణ చేసే ముందు, being a senior most legislator and being an ex-minister, he is very much aware of the procedure of giving answers and the way in which the business is being transacted on the Floor of the House. అనేది ఆయన ఒకసారి గుర్తు చేసుకోవలసిన బాధ్యత వుంది.  Generally speaking , there is an allegation against me that I should give much more information than what is asked by the Members. ఈ-వాళ మీరు అడిగిన ప్రశ్న ఏమిటో ఒకసారి చూడండి.  క్లియర్‌కట్‌గా I have stated that if you can come up with supplementaries, I will give you a detailed reply. నేను అందుకనే చెప్పాను.  Are you postponing this question for tomorrow?

MADAM SPEAKER: Yes, I am postponing this Question.

**(INTERRUPTIONS)**

SRI K. VIDYADHARA RAO:  He should aware that I am here with all the relevant information.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  స్పీకర్ మేడమ్, నేను లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే, సాంప్రదాయాలకు విరుద్ధంగా ఏమీ మాట్లాడవద్దని ఆయన అంటున్నారు.  ఇందాక ఒక క్వశ్చన్ వచ్చింది.

మేడమ్ స్పీకర్  ః  ఎప్పుడంటారు ?

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  ఇప్పుడే.  క్వశ్చన్ నెం.7624 ఒక్కరి పేరుతోనే వుంది.  కాని వేరే వారికి కూడా సప్లిమెంటరీ ఇచ్చేటపుడు లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్‌గారు అభ్యంతరం చెప్పి వుండాల్సింది.  పేర్లు లేని వారికి అవకాశాలు ఇచ్చారు.  క్వశ్చన్ నెం.7624 బ్లడ్ బ్యాంకులకు సంబంధించింది, డా.కె.రేవతీపతిగారు వేస్తే, మీరు చాలా మందికి  అవకాశాలు ఇచ్చారు.  అలాగని నేను చెయిర్‌కు ఏమీ యాస్పర్షన్స్ ఆపాదించడం లేదు.  అది మీ ఇష్టం.

మేడమ్ స్పీకర్ ః  సింగిల్ సిగ్నేటరీ క్వశ్చన్ అయినప్పటికీ కూడా, ఉదయం 9.30 లోపల ఏ పార్టీకి చెందిన శాసన సభ్యులు అడిగినా కూడా స్పీకర్ అవకాశాలు ఇవ్వవచ్చు.  మాకు అట్లా కూడా వద్దు, ఉదయం 9.30 లోపల కూడా సింగిల్ సిగ్నెటరీ వుండే క్వశ్చన్స్ విషయంలో ఒక్కరికే అవకాశం ఇవ్వండి అంటే నాకు అభ్యంతరం లేదు, తొందరగా ముగించుకోవచ్చు.  చాలా కాలం నుంచీ మీరూ ఈ హౌజ్‌లో సభ్యులుగా వున్నారు.  1983 నుంచీ  నేనూ వున్నాను, లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్ గారూ వున్నారు. ఎప్పుడైనా కాని, 8.30 నుంచీ 9.30 మధ్యలో అన్ని పొలిటికల్ పార్టీలకు సంబంధించిన శాసన సభ్యులకు, వారు సిగ్నేటరీస్ కాకపోయినప్పటికీ, అవకాశాలు ఇస్తున్నాము.

ఉ.10.10

9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరి అనుకుంటున్నాము కాబట్టి ఫస్ట్ సిగ్నిటరికి మనం ఆపర్చునిటి ఇస్తున్నాము. మళ్లీ అది కాకుండా దయచేసి డీవియేట్ చేయవద్దని సభ్యులందరికి తెలియచేస్తున్నాను. ఏదయినప్పటికీ ఈ క్వశ్చన్‌ని నేను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

SRI K.R.SURESH REDDY: One small clarification Madam Speaker.

(INTERRUPTIONS)

One small submission.

MADAM SPEAKER: I will not listen to your submission.

## కూకట్‌పల్లి మునిసిపాలిటీలో అవకతవకలు

ప్రశ్న నెం.35( 7631-ఇ)

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) (1) కూకట్‌పల్లి, భాగ్యనగర్, బోరబండ ప్రాంతాలలో ఎఫ్.ఎస్.ఐ. రెగ్యులేషన్లలో తీవ్ర అసమానతలను అనుమతిస్తూ ప్రయివేటు హుడా లే అవట్ల అభివృద్ధి కోసం మునిసిపలు నిధిలను మళ్లిస్తున్న విషయం వాస్తవమేనా?

(2) అక్రమదారులను హెచ్.ఏ.ఎల్ ప్రహరి నుండి ఎన్.ఆర్.ఎస్.ఎ., వరకు రోడ్డును ఆక్రమించుకోవడానికి అనుమతిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

మునిసిపల్ శాఖామాత్యులు ( శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి ):

అ) 1) లేదండి.

2) అవునండి. హెచ్.ఏ.ఎల్ ప్రహరి నుండి ఎన్.ఆర్.ఎస్.ఎ., వరకు రోడ్డు ప్రక్కన కొన్ని ఆక్రమణలు ఉన్నాయి. వారు మునిసిపాలిటి ఏర్పడడానికి ముందు నుంచే అంటే 19 ఫిబ్రవరి 1987 నుండే అక్కడ ఉంటున్నారు.

ఆ) రోడ్లు, భవనాల శాఖలోను, రంగారెడ్డి జిల్లా కలెక్టరులోను సంప్రదించి గుర్తించిన 69 ఆక్రమణలను తొలగించేందుకు చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ గుమ్మడి నరసయ్య: ఈ హైదరాబాదు నగరానికి సమీపంలో ఉన్నటువంటి మున్సిపాలిటికి సంబంధించిన విషయం. ఎ -1 ప్రశ్నకు సమాధానం లేదన్నారు, ఎ -2 కి అవునన్నారు. ఇప్పటికి 14 సంవత్సరాల నుండి అక్కడ కాపురం ఉంటున్నారని అన్నారు. తమ ద్వారా మంత్రిగారిని నాలుగు ప్రశ్నలు అడగదలచాను. హైదరాబాదు ప్రక్కనున్న కుకట్‌పల్లి మున్సిపాలిటీలో ప్రజలు నివసిస్తున్న జవహర్‌నగర్ కాలనీ మొదలగు 30 కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి సౌకర్యాలు ఏర్పరచకుండా ఉన్నది

వాస్తవమా? ప్రజలు లేక, ప్రైవేట్ హుడా లేఅవుట్‌తో 36 కాలనీలలో రు.4.8 కోట్లతో వాటర్ లైన్స్, విద్యుత్ వైర్స్ మున్సిపాలిటి నిధుల నుండి ఖర్చు పెట్టిన విషయం వాస్తవమా? అలాగే ఇలా ఖర్చు చేసిన ప్రైవేట్ లేవుట్స్ అందరూ ఇవి రియల్ ఎస్టేట్‌దారులకు మున్సిపాలిటి నిధులు పెట్టించే అధికారం మున్సిపాలిటికి ఉందా, లేనట్లయితే ఇప్పటికి ఖర్చు చేసిన నిధులను రికవరి చేస్తారా? అలాగే ఇప్పటికి 36 కాలనీలలో ఎఫ్.ఎస్.ఐ నిబంధనలు పాటించలేదని 339 కేసులు బుక్ చేశారని 2001 -02 లో పేర్కొన్నారు. వీటన్నింటి మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతోంది?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డిః మున్సిపల్ పన్నులో ఎప్పుడూ కూడా ప్రైవేట్ లేఅవుట్, హుడా లేఅవుట్ వేయరు. వారి ఫండ్‌తోనే ఈ లేఅవుట్‌ని అభివృద్ధి చేసుకుంటారు. గౌరవసభ్యులు అడుగుతున్నదేమంటే, ఎఫ్.ఎస్.ఐ., నిబంధనలను అతిక్రమించి కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. అట్టి పరిస్థితి లేదు. దాదాపు ఈ కుకట్‌పల్లి మున్సిపాలిటిలో మూడు సంవత్సరాల్లో 26 బిల్డింగ్స్ వరకూ కూలగొట్టడం జరిగింది. ఎఫ్.ఎస్.ఐ.కి విరుద్ధంగా ఉన్నవి కూలగొట్టడం జరిగింది. అదే విధంగా రోడ్డు ప్రక్కన ఆక్రమించుకున్న షుమారు 225 ఆక్రమణలు తొలగించడం జరిగింది. అదే విధంగా, అనధికార లేఅవుట్ 175 కట్టడాలు కూల్చడం జరిగింది. మున్సిపల్ ఆఫీస్ హుడా లేఅవుట్స్‌కి క్లియర్‌కట్‌గా ఉంది. అయితే ఏ విధంగా హెచ్.ఎ.ఎల్ కాంపౌండ్ ఉంది. ఎన్.ఆర్.ఎస్.ఎ వరకూ 69 ఆక్రమణలు గుర్తించడం జరిగింది. ఇది ఆర్ అండ్ బి రోడ్డుకి సంబంధించింది. వారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలిసి చేస్తున్నారు. త్వరలో ఇది జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## సైబర్ నేరాల పరిశోధనలో శిక్షణ

ప్రశ్న నెం. 36 (8340)

సర్వశ్రీ ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట), ఆనం వివేకానంద రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సైబర్ నేరాలను కనుగొనడంలోను, అభియోగం మోపడంలోను జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సైబర్ నేరాలను నివారించడానికి, దర్యాప్తు చేయడానికి వైజ్ఞానికంగా నేరాలను కనుగొనే విధానాలలో సిబ్బందికి శిక్షణ ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**హోం శాఖామాత్యులు ( శ్రీ టి. దేవేందర్ గౌడ్ )ః**

అ) లేదండి

ఆ) సైబర్ నేరాలను దర్యాప్తు చేయడంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ, జాతీయ పోలీసు అకాడమీ శిక్షణా కోర్సులను ప్రారంభించాయి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఈ సైబర్ క్రైమ్స్ ఇప్పటివరకూ మనకు టెలిఫోన్‌లలో ఇబ్బందులు పెడుతున్నాయి. టెలిఫోన్స్ పంపించే ఇన్‌ఫర్మేషన్ ద్వారా వాటిని మారుస్తున్నారు. డిజిటల్ ఇక్విప్‌మెంట్ వచ్చిన తరువాత ఆ ఇబ్బందులను చేరుకున్నామనేలోపు ఇప్పుడు ఇంటర్‌నెట్ వాటి ద్వారా ఈ క్రైమ్స్ వస్తున్నాయి. ఒక రకంగా చూసినట్లయితే, ఆర్థిక నేరాలు కానివ్వండి, తీవ్ర వాదం కానివ్వండి, నకిలీ కరెన్సీలు కానివ్వండి, నకిలీ పాస్‌పోర్ట్స్ కానివ్వండి సామాన్యుడి శాంతియుత జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి. చట్టాలు చాలా ఉన్నాయి. హైటెక్ నేరగాళ్లను గుర్తించి వారికి శిక్ష పడేలాగా మనం చేసినప్పుడే ఈ చట్టాల్లో సార్థకత ఏర్పడుతుంది. ఈ హైటెక్ నేరాలు,హైటెక్ నేరగాళ్లను నిరోధించకపోతే మన ఆర్థిక వ్యవస్థ నష్టపోయే అవకాశం

ఉంది. ఈ పోలీస్ మాన్యుల్‌ని ఎన్నో కమీషన్స్, కమిటీలను వేసి సరయిన రూపకల్పన చేయడం జరిగింది. ఎందుకు వాటిని ఇంకా ఇంప్లిమెంటేషన్ స్టేజ్‌కి తీసుకురాని పరిస్థితి ఏర్పడింది? అదే విధంగా, మహిళలపైన అత్యాచారాలు తీవ్రవాదంతోబాటు సైబర్ నేరాలు పోలీసులకు ఒక సవాలుగా మారాయి. దీనిలో ఎక్కువగా విదేశీ వారు కూడా ఇంటర్‌నెట్ ద్వారా వచ్చి మహిళలపై కొన్ని కొన్ని నేరాలు చేసే అవకాశం ఉంది. వారిచ్చిన సబ్జెక్ట్‌ని డిలీట్ చేసినా కూడా పిశాచాల మాదిరిగా గాలిలో ఆ సబ్జెక్ట్స్ తిరుగుతూ ఉంటాయి. వీటిని వెంటనే క్యాచ్ చేసే పరిస్థితి ఉండాలి. అలా లేకుంటే it is also certain time అయిన తరువాత అవి డిలీట్ అయ్యే అవకాశం ఉంది. అదే విధంగా పోలీసులతో ఈ స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌లో, ఎమోషనల్ ఇంటలిజెన్స్‌లో టీమ్ వర్క్ మీద సైబర్ నేరాలను అరికట్టడంలోకంప్యూటర్ ద్వారా సాంకేతిక శిక్షణ అనేది చాలా అవసరం. ఇటువంటివి అన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఉన్న పోలీసులలో ఇప్పటివరకూ ఈసైబర్ నేరాలను అరికట్టే శిక్షణ ఎంతవరకూ ఇవ్వడం జరిగిందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా, ఈ సైబర్ నేరాలలో ఉన్న విదేశీ వ్యక్తులు సైబర్ నేరాలలో ఉంటే ఆ విదేశీయులను ఈ క్రైమ్ క్రిందకు ఏ విధంగా తీసుకువస్తారని తమ ద్వారా వారిని కోరుతున్నాను. ఈ సైబర్ నేరాలలో ఎన్ని కేసులు బుక్ అయినాయి. దీనికి సంబంధించి అవగాహన సదస్సుల ద్వారా ప్రజలకు అవగాహన ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రజలకు దీని మీద సరయిన అవగాహన లేకుంటే దాని ఖర్మ, కాండ ఇంకా భరించే పరిస్థితి ఉంది. కాబట్టి సరయిన అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: టెక్నాలజీ వచ్చిన తరువాత ఎన్నో లాభాలు ఉంటాయి. అదే విధంగా నష్టాలు ఉంటాయి. అయితే టెక్నాలజీని నే రస్థులు వాడుకొని రకరకాల సమస్యలను క్రియేట్ చేస్తారు. దానికి అనుగుణంగా ఈ చట్టాలను మార్చకుండా వెళుతున్నాము. ఐ.టి.యాక్ట్ 2000 వచ్చిన తరువాత మన దేశంలో మొట్టమొదట సారి మన రాష్ట్రంలో ఒక పోలీస్ స్టేషన్‌ని వీటి కోసం ఎస్టాబ్లిష్ చేశాము. అదే విధంగా, ఇంతవరకూ 11 కేసులు రిజిస్టర్ అయినాయి. మూడు కేసులు ఆల్‌మోస్ట్ ఛార్జ్‌షీట్ వేసే దశలో ఉన్నాము. దీనిలో పోలీసులకు ప్రత్యేకమయిన శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేశాము. కొత్తగా ఇప్పుడు రిక్రూట్‌మెంట్‌లో వారికి ట్రైనింగ్‌లో పార్ట్‌గా కూడా చేశాము. ఇన్‌సర్వీస్ కోర్స్‌లో మనం వారందరికి చేయడం జరిగింది. దాని ప్రకారంగా 820 మందికి ఈపాటికే కోర్సులలో ట్రైనింగ్ ఇచ్చామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## సహకార ఋణాల రీ షెడ్యూలు

ప్రశ్న నెం.37( 7628-ఎల్)

సర్వశ్రీ జె. వెంకట అప్పారావు,శీతంశెట్టి వెంకటేశ్వరరావు – గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని తీవ్ర కరువు పరిస్థితులున్న దృష్ట్యా, స్వల్పకాలిక, మధ్య కాలిక, దీర్ఘకాలిక రుణాలను రీషెడ్యూలు చేస్తారా?
ఆ) అయితే, దీనిని ఎప్పటి నుండి అమలు పరుస్తారు?

**సహకార శాఖామంత్రి (శ్రీ చిక్కాల రామచంద్రారావు )ః**

అ మరియు ఆ) అవునండీ, దీర్ఘకాలిక రుణాలను రీషెడ్యూలు చేయడమయింది. అనావృష్టి పీడిత ప్రాంతాలలో స్వల్పకాలిక రుణాల క్రింద ఇచ్చిన 2002 ఖరీఫ్ పంట రుణాలపై వడ్డీని రద్దు చేయడమయింది. పైన తెలిపిన సహాయ చర్యలను అమలు చేయడమవుతున్నది.

( నో సప్లిమెంటరీస్ )

**మహిళలకు పక్కా గృహాల నిర్మాణం**

ప్రశ్న నెం.38 (7836)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర), డి. శివరాం – గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పొదుపు మొత్తాలను సమీకరించడంలో గణనీయమైన అనుభవం గల పొదుపు సంఘాలకు చెందిన మహిళల కోసం 20,435 పక్కా ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా?

ఆ) మొదటిదశలో రూ.81.75 కోట్ల వ్యయంతో ఆ ఇండ్లను నిర్మించబోతున్న విషయం కూడా నిజమేనా?

ఇ) అయితే, ఈ ఇండ్లను ఆ మహిళల కోసం ఎప్పుడు నిర్మిస్తారు?

**గృహ నిర్మాణ శాఖామంత్రి (శ్రీ పి. రామసుబ్బారెడ్డి )ః**

అ) అవునండి, గృహిణి పథకకింద 2003-2004 సంవత్సరంలో మహిళా స్వయం సహాయ గ్రూపులు/పొదుపు సంఘాల కోసం 36,452 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించడమయినది.

ఆ) 36,452 ఇండ్ల నిర్మాణ ప్రాజెక్టు వ్యయం రు.145.808 కోట్లు

ఇ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఇండ్లనన్నింటిని పూర్తి చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

ఉ.10.20

శ్రీ కొండబాల కోటేశ్వరరావు :- అధ్యక్షా, మహిళ స్వయం సహాయక అంశాలు, ప్రత్యేకంగా గృహనిర్మాణ కార్యక్రమం పెద్దఎత్తున చేపడుతున్నట్లు మంత్రి గారు చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఇండ్ల నన్నింటిని పూర్తి చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు, కాబట్టి లబ్దిదారులను ఎంపిక చేశారా? చేస్తే జిల్లాల వారిగా ఇప్పటి వరకు ఎంత మందిని గుర్తించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నిధులును ఆ జిల్లాలకు ఇవ్వడం జరిగిందా? హౌసింగ్ కార్యక్రమంలో రిజర్వేషన్‌ని పాటిస్తున్న మాదిరిగానే ఈ కార్యక్రమంలో కూడా రిజర్వేషన్ పాటిస్తున్నారా? రిజర్వేషన్స్ ఎట్లా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అనుకొన్న విధంగా పూర్తి చేస్తారా?

శ్రీ పి. రామసుబ్బారెడ్డి :- అధ్యక్షా, జిల్లాల వారిగా అలాట్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 23,362 మంది లబ్ది దారులను అయిడెంటిఫై చేయడం జరిగింది. పది వేల రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. మిగతా అమౌంట్ బ్యాంకుల నుండి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ నుండి లోన్ తీసుకోవాల్సి ఉంటుంది. సబ్సిడీ అమౌంట్ విషయంలో ప్రాబ్లమ్స్ ఏమీ లేవు. డబ్బు రిలీజ్ చేయడం జరిగింది.

**జిల్లా ప్రాథమిక విద్యా పథకం క్రింద ఆసరా వైద్య శిబిరాలు**

ప్రశ్న నెం. 39(7929)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) జిల్లా ప్రాథమిక విద్యా పథకం క్రింద వికలాంగ బాల బాలికలకు వైద్య సహాయం అదించేందుకోసం ప్రభుత్వం ఆసరావైద్య శిబిరాలను అందుబాటులోకి తీసుకొస్తుందా?
ఆ) కర్నూలు జిల్లాలో చెవిటి, మూగ, అంధ, బుద్ధిమాద్యం వంటి శారీరిక వికలాంగుల సంఖ్య మొత్తం ఎంత ?
ఇ) ఆసరా వైద్య శిబిరాలలో వికలాంగ బాలబాలికలు పొందుతున్న ప్రయోజనాలు ఏమిటి?
ఈ ) అసరా వైద్య శిబిరాలు అందరికి అందుబాటులో వుండేట్లు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు):**

అ) వికలాంగ ంపిల్లలకు సహాయమందించేందు కోసం 5 – 14 సంవత్సరాల వయోగ్రూపులోని వికలాంగ బాలబాలికలకు కర్నూలులోని డిపిఇపి ఆసరా అనే పేరుతో శిబిరాలను నిర్వహించడం జరిగింది.
ఆ) 5 – 14 సంవత్సరాల వయో గ్రూపులో కర్నూలు జిల్లాలో వికలాంగ పిల్లల కేటగిరీ సంఖ్య ఇలా వుంది.

| | |
|---|---|
| 1) బుద్ధి మాద్యం కలవారు | 2316 |
| 2) ఆర్థోపెడికల్లీ వికలాంగులు, లోకోమోటరు డీజేబుల్డ్ | 5639 |
| 3) అంధులు | 1954 |
| 4) చెవిటివారు | 2250 |
| | ------ |
| | 12159 |
| | ------- |

ఇ) అసరా శిబిరాల ద్వారా పిల్లలను ఐఇడి పాఠశాలల్లో లేదా సందర్భం బట్టి ప్రత్యేక పాఠశాలల్లో చేరేందు కోసం, నిర్ధారణ బృందం సిఫారసుల ప్రకారం సహాయ పరికరాలు, సాధనాలు అందచేసేందు కోసం, పిల్లలను మదింపు చేయడమయింది.
ఈ ) రెగ్యులర్, వికలాంగ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ సహాయ పరికరాలు, సాధనాలను సమకుర్చేందుకు డిపిఇపి ప్రణాళిక రూపొందించింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :– అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా ఒక 5 ప్రశ్నలను అడుగుతాను. ప్రాథమిక విద్యా పథకాల్లో భాగంగా వికలాంగ బాలబాలికలకు ప్రత్యేకంగా 'ఆసరా పథకం' చేపట్టారు. దీని ద్వారా మీరు అనుకొన్న లక్ష్యం చేరుకోగలిగారా? కర్నూలు జిల్లాలోని మూడు డివిజన్స్‌లోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారా? ఈ శిబిరాలను, జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చేకరకపోవడం వల్ల, చాలా మంది పిల్లలు హాజరుకాని మాట వాస్తవమా? మంత్రి గారి సమాధానంలో కర్నూలు జిల్లాలో 12,159 మంది వికలాంగ బాల బాలికలు ఉన్నారని చెప్పారు. వారిలో ఎంత మందిని 'ఆసరా పథకం' ద్వారా ఆదుకోగలిగారు? 5 – 14 సంవత్సరాల వయస్సులో ఉన్న చెవిటి, మూగ, ఆర్థోపెడిక్ వికలాంగులకు ప్రత్యామ్నాయ విద్యా విధానానికి గాను అవసరమైన చర్యలు తీసుకొన్నారా? ' ఆసరా' శిబిరాల ద్వారా అధికారులు కృత్రిమ అవయవాలను అందిస్తున్నామన్నారు, అందించారా?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లు, రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులందరకు న్యాయం చేయాలనే ఈ పథకం చేపట్టడం జరుగుతోంది. గతంలో ఈ కార్యక్రమం తీసుకొన్న మొదట్లో కొన్ని కార్యక్రమాలను

చేసుకోవడం జరిగింది. 2001-02వ సంవత్సరంలో 82 లక్షల రుపాయలను మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2002 - 03వ సంవత్సరంలో ఒక కోటి పది లక్షల రూపాయలను కేటాయించడం జరిగంది. 2003-04వ సంవత్సరానికి గాను రూ.8కోట్ల 99లక్షల చిల్లర కేటాయించాము. కార్యక్రమాలు జరుగుతున్నాయి. లక్ష్యాన్ని తప్పకుండా చేరుకొంటామని తెలియజేస్తున్నాను. వికలాంగులను గుర్తించడంతోబాటు రాష్ట్ర వ్యాప్తముగా దాదాపు 2002 సంవత్సరంలో 75 క్యాంపులు, 2001లో 50 క్యాంపులు, ఈసారి అన్ని జిల్లాల్లో కాంపులను నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 54వేల638 మంది వికలాంగ పిల్లలు పాఠశాలల్లో ఉన్నారని గుర్తించడం జరిగింది. వీరే కాక ఇంకా 57 వేల మంది బయట ఉన్నారు. జనాభా ప్రాతిపదికపై వికలాంగుల సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువ.. ఇంకా అయిడెంటిఫై చేసి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కర్నూలు జిల్లాలో రూరల్ 54, అర్బన్ మూడు మండలాలను కలిపి మొత్తం 57 మండలాలలకు గాను 52 మండలాలను మాత్రమే మేము చేశాము. మిగతావి చేయాల్సి ఉంది. సర్వే చేయడంలో ఆలస్యం జరిగింది. మిగతా వాటిని కుడా సర్వే చేసి అందరికి న్యాయం జరిగేట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఆ జిల్లాలో మూడు చక్రాల సెకిళ్లు 303, చక్రాల కుర్చీలు 26, బ్రెయిలీ పలకలు 170, చేతి కర్రలు 170, కాళ్లు లేని వారు నడవడానికి కావాల్సిని పరికరాలు 175, చేతి మిషన్లు 999, బస్ మరియు ట్రెయిన్ పాస్‌లు 6389, 3402 మందిని ఆసుపత్రికి పంపించి సపోర్టు చేయడం జరిగింది. మిగతా ప్రాంతాలకు కూడా ఈ చర్యలను విస్తరించడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉన్న వారికి ప్రత్యేక పథకాన్ని చేస్తే బాగుటుందని ట్రెయినింగ్ అయిన వారిని అప్పాయింట్‌మెంట్ చేయడం జరుగుతోంది. వీరందరి ద్వారా విస్తరించడం చేసి అందరికి సపోర్టు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

## ఏ.పి. ట్రాన్స్‌కో, ఏ.పి. జెన్‌కోల ఆదాయ నష్టం

ప్రశ్న నెం.40 (7955)

శ్రీమతి పి. వరలక్ష్మీ(విశాఖపట్నం), శ్రీమతి ఆర్. శోభ, శ్రీమతి పి. సాయికల్పన(గిద్దలూరు) - గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఎ.పి. ట్రాన్స్‌కో, ఏ.పి. జన్‌కో లోని ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయాల వలన ప్రతి సంవత్సరం, సుమారు రూ. వంద కోట్ల పన్ను రాబడులు కోల్పోతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిన విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**ఇంధన శాఖ మంత్రి ( శ్రీ కె. సుబ్బరాయుడు ):**

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పి. వరలక్ష్మి :- అధ్యక్షా, ట్రాన్స్‌కో, జన్‌కో వారు వారి వారి సంస్థకై కావాల్సిన పరికరాల కొనుగోలు చేయడానికి సుమారు వెయి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. దీనిపై ట్యాక్స్ వసూలు చేయాల్సిన అవసరం ఉంది. వారి నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రతి సంవత్సరం ప్రభుత్వం భారీగా నష్టపోతోందన్న విషయం తెలిసిందే. ఇది ఎంత వరకు వాస్తవమని మంత్రి గార్ని అడుగుతున్నాను. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇటీవల ఒక సర్వే నిర్వహించారు. దీంట్లో ట్యాక్స్ డిడక్టెడ్ అట్ సోర్స్ జరగలేదని తెలిసింది. ఇది ఎంతవరకు వాస్తవమని మంత్రి గార్ని అడుగుతున్నాను. గతంలో ఎ.పి.ఎస్.ఇ.బి. కొనుగోలు

చేసినప్పుడు అమ్మకందారు వద్ద 5 శాతం వారికి రాయితీ ఇస్తూ, 12 శాతం ట్యాక్స్ కలక్ట్ చేసే వారు. ఎప్పుడైతే 1999వ సంవత్సరంలో ఎ.పి.ఎస్.ఇ.బి. కార్పోరేషన్స్‌గా విభజింపబడిన తరువాత అమ్మకందారుకి 5శాతం రాయితీ ఇవ్వడం మానేశారని కొత్త నిబంధన అమలులోకి వచ్చిందని తెలిసింది. ఇది ఎంత వరకు వాస్తవం అని అడుగుతున్నాను. ఇప్పటికి కూడా ఈ 5 శాతం రిబేట్ కొనసాగుతుందని, దీనిని కొనసాగించడానికి కారకులు ఎవరో మీ ద్వారా తెలుసుకోగోరుతున్నాను.
ఉ.10.30

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, ఎపి జెన్కో, ట్రాన్స్‌కో మొత్తం డిస్కమ్స్ అన్నీ కూడా లాస్ట్ ఇయర్ రూ. 11.25 కోట్ల మేరకు కొనుగోలు చేయడం జరిగింది. దీనికి సేల్స్ టాక్స్ ప్రత్యేకంగా, 4 శాతం మేరకు రూ. 45 కోట్లు కూడా ఎవరి వద్ద మనం కొన్నామో వారు చెల్లించడం జరిగింది. ముఖ్యంగా ఎపిఎస్ఇబి ఉన్నపుడు 5 శాతం కాకుండా 7 శాతం టాక్స్ మనకు ఉండేది. తర్వాత, ప్రభుత్వం తేదీ 1.4.2001 న దీనిని 4 శాతంగా నిర్ణయం తీసుకోవడం మూలంగా 7 శాతం నుంచి ఈ రోజు 4 శాతానికి వచ్చిందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఎంట్రీ టాక్స్ మొత్తం మీద రూ. 146.28 కోట్లు ఖరీదు చేసే వస్తువులను మనం కొనడం జరిగింది అయితే దానికి ఎంట్రీ టాక్స్ విషయంలో తేదీ 16.10.2001 రాష్ట్రంలో ఎంట్రీ టాక్స్ రావడం జరిగింది. అయితే ఆ నాడు కొన్ని పరమితమైన వస్తువుల మీద ఎంట్రీ టాక్స్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తర్వాత తేదీ 22.6.2002 న ప్రభుత్వం ఈ ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వస్తువులపై కూడా ఎంట్రీ టాక్స్ వేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి ముందే మేము ఆర్డర్సు వేయడం మూలంగా ముందు వచ్చిన దానికి ఈ ఎంట్రీ టాక్స్ నిబంధనలు రావన్న విధంగా ముందుకు వెళుతున్నాను. అదే విధంగా కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌తో మా అధికారులు కలసి ఒక జాయింట్ కమిటీ వేసుకుని నిర్ణయం తీసుకుంటారు. అదే విధంగా సిఎమ్‌డి ట్రాన్స్‌కో, సిఎమ్‌డి జెన్కో వారు కూడా ప్రభుత్వాన్ని ఒక రిక్వెస్ట్ చేశారు. ఎంట్రీ టాక్స్ గతంలో మాదిరిగా ఈ నాడు ఈ ట్రాన్స్‌కో, జెన్కోలకు సంబంధం లేకుండా ఉండే విధంగా సహకరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈస్టు గోదావరికి సంబంధించి సూపరింటెండింట్ విజిలెన్స్ అధికారి వెరిఫై చేశారు. వారు చెప్పిన విధంగా , అదే విధంగా మా డిపార్టుమెంట్ పరంగా మా వద్ద గల సమాచారం ప్రకారం వీటిని వెరిఫై చేస్తున్నామని మీద్వారా మనవి చేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నల్గొండ జిల్లాలోని ఫణిగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న 40-ఎ (8802-డి)

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు(తుంగతుర్తి) - గౌ. పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) నల్గొండ జిల్లా, తిరుమలగిరి మండలం, పనిగిరి గ్రామంలో రెండు వేల సంవత్సరాల పూర్వానికి చెందిన బౌద్ధ అవశేషాలను కనుగొన్న విషయం వాస్తవమేనా?
ఆ) పనిగిరిని ఒక గొప్ప బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం వద్ద ఏదేనా ప్రతిపాదన ఉందా?
ఇ) ఐతే, ఈ ప్రతిపాదన ఎప్పటికి కార్యరూపంలోకి వస్తుంది?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ( శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ ) :**

అ) అవునండీ. నల్గొండ జిల్లా, తిరుమలగిరి మండలం, పనిగిరి గ్రామంలోని బౌద్ధ స్థలాలలో జరిపిన త్రవ్వకాలలో క్రీస్తుకు పూర్వం మొదటి శతాబ్దం నుండి క్రీస్తు శకం మూడవ శతాబ్ద కాలం నాటి బౌద్ధులకు సంబంధించిన ఒక భవన సముదాయం బయటపడింది.

ఆ) అవునండీ. త్రవ్వకాలు , అన్ని కట్టడాల ప్రదర్శన పూర్తయిన పిదప, ఈ ప్రాంతాన్ని బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి సంరక్షణ/పునరుద్ధరణ పనులను చేపట్టడమవుతుంది.

ఇ) త్రవ్వకాలను మరో రెండు క్షేత్రాలలో చేపట్టవలసి ఉంది త్రవ్వకాలు పూర్తయిన పిదప ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి తదుపరి చర్యలు తీసుకోవడమవుతుంది.

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, నా నియోజకవర్గంలో తిరుమలగిరి మండలం, పనిగిరి గ్రామంలో 16 ఎకరాల స్థలం గుట్ట మీద ఉంది. అందులో రెండువేల సంవత్సరాల పూర్వం బౌద్ధ మతానికి చెందిన అవశేషాలు లభించాయి. అక్కడ 5 శాతం త్రవ్వకాలు జరిపారు. ఈ నెల 15 వ తారీకున జరిపిన ఆ త్రవ్వకాలలో అత్యంత విలువైన బౌద్ధ కళాఖండాలు లభించాయి. వాటిని దొంగలు ఎత్తుకు పోయారు . దానిపై పోలీసుల పరిశోధన ఎంతవరకు వచ్చింది? అదీకాకుండా రెండు , మూడు రోజుల క్రితం అక్కడ జరిగిన త్రవ్వకాలలో బౌద్ధ మతానికి సంబంధించి లభించిన అవశేషాలను హైదరాబాదుకు తరలిస్తున్నట్లుగా మాకు తెలిసింది. వాటిని అక్కడే ఉంచి ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పనులు చేపడతారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే ఆ త్రవ్వకాలలో లభించిన అవశేషాలను హైదరాబాదుకు తరలించ వద్దని కోరుతున్నాను. రెండు వేల సంవత్సరాల పూర్వం బౌద్ధ మతానికి సంబంధించిన అవశేషాలు ఇంకా బయటపడే అవకాశం ఉంది. కాబట్టి ఆ నియోజక వర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, సుమారు 16 ఎకరాల స్థలంలో ఈ త్రవ్వకాలు చేపట్టడం జరుగుతోంది. ఇప్పటి వరకు 6 ఎకరాల స్థలంలో త్రవ్వకాలు జరిగాయి. మిగిలిన 10 ఎకరాల భూమిలో త్రవ్వకాలు సాగించవలసి ఉంది. సాధారణంగా వింటర్ సీజనులో త్రవ్వకాలను చేపట్టడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ నెల 15 వ తేదీన దొంగతనం జరిగింది అని వారు చెప్పిన విషయం వాస్తవం . సంబంధిత పోలీసు స్టేషన్, అదే విధంగా ఎస్పి గారి దృష్టికి ఈ విషయం తీసుకు పోవడం జరిగింది. అదేగాకుండా పోలీసు డిపార్ట్‌మెంట్ కూడా ఈ దొంగతనం విషయంలో చాలా సీరియస్‌గా ఆలోచన చేయడం జరుగుతోంది. అదే విధంగా ఆర్‌టిఎ , కస్టమ్స్ అఫిషియల్స్, డిఐజి చెక్ పోస్ట్‌లకు త్రవ్వకాలలో లభించిన అవశేషాల దొంగతనానికి సంబంధించిన మెసేజ్ ఇవ్వడం జరిగింది. వీలైనంత తొందరలో మిగిలిన త్రవ్వకాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. త్రవ్వకాలు నిర్వహించిన చోటునే బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అలాగే హైదరాబాదుకు ఆ త్రవ్వకాలలో లభించిన వస్తువులను తీసుకు వచ్చే ప్రసక్తి లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. విదేశాల నుంచి , మన దేశం నుంచి అనేక మంది బుద్ధిస్ట్‌లు ఆ ప్రాంతానికి రావడం జరుగుతోంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో వ్యాధుల కారణంగా గొర్రెలు మరణించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న . నెం .40 – బి (8801– హెచ్)

శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్య – గౌ. పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బ్లూటంగ్ ( సోర్ మౌత్ ) వ్యాధి, ఇతర వ్యాధుల వల్ల వందలాది గొర్రెలు చనిపోతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రభుత్వం ఆ వ్యాధుల చికిత్స కోసం ఏదేని వైద్య సహాయాన్ని సమకూరుస్తున్నదా? ఆ సహాయాన్ని ఏ విధంగా సమకూర్చడ మవుతున్నది ?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల కిష్టప్ప) :**

అ) లేదండీ. ఈ సంవత్సరంలో బ్లూటంగ్ లేదా ఇతర వ్యాధుల వల్ల గొర్రెల మరణాలు అంత ఎక్కువగా లేవు.
ఆ) అవునండీ. రాష్ట్రంలో గొర్రెలకు వచ్చే వ్యాధుల నివారణ, చికిత్స కోసం ప్రభుత్వం సాధ్యమయినంత సహాయాన్ని అందిస్తున్నది. బ్లూ టంగ్ వ్యాధి మినహా అన్ని ఇతర ప్రధాన వ్యాధులను నివారించడానికి వాక్సినేషన్లు, డీ వార్మింగు కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడమవుతున్నది. బ్లూ టంగ్ వ్యాధి కోసం మన దేశంలో ఎట్టి వ్యాక్సిన్ అందుబాటులో లేదు.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం కొంత విచిత్రంగా ఉందమ్మా. వారు ఏమంటారంటే మరణాలు అంత ఎక్కువగా లేవు అని. అంటే కొంత ఉన్నాయనే కదా? నిన్న 22 వ తారీకున నల్గొండ జిల్లా కలెక్టరు ఆఫీసు ముందు చచ్చిపోయిన 50 గొర్రెలను, వందలాది చనిపోయేందుకు సిద్ధంగా ఉన్న వాటిని తెచ్చి ప్రదర్శించారు. అంటే మంత్రి గారికి ఎంత అవగాహన ఉందో ఈ లెక్కన మనకు అర్థం అవుతోంది. మరో విషయం, వారు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదు అన్నారు. బాగుంది. యాంటీబయాటిక్స్ ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధకత సాధ్యపడుతుందని అందరూ చెబుతున్నారు. నేను ఒక విషయం ప్రత్యేకంగా చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అయ్యా, మీరు నల్గొండకు ఎన్ని లక్షల రూపాయల విలువ చేసే యాంటీబయాటిక్ మెడిసిన్స్ పంపించారు? ఆ వ్యాధి వచ్చినట్లయితే , అది వేరే గొర్రెలకు సోకకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్న అవగాహన కలిగే విధమైన ప్రజా సదస్సులు ఏవైనా ఏర్పాటు చేశారా? ఎందుకంటే దోమల వల్ల ఈ వ్యాధి సోకుతుంది. ఒక గొర్రెకు ఇది వచ్చినట్లయితే, ఆ గొర్రెను ఇతర గొర్రెల నుంచి దూరంగా ఉంచాలి. లేకపోతే ఇతర గొర్రెలన్నిటికీ ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఆ విధమైన అవగాహనా సదస్సులను ఏవైనా మీరు నిర్వహించారా?

తర్వాత బ్లూ టంగ్ కు తప్ప మిగతా వ్యాధులకు వ్యాక్సిన్ ఇచ్చామని వారన్నారు. అయ్యా, ఎన్ని రకాల వాక్సిన్స్ ఇచ్చారు? దయచేసి చెప్పండి. నేను తమరి ద్వారా మనవి చేసేది ఏమంటే ఈ లెక్కలు అన్నీ వారి దగ్గర ఉన్నాయి. యాంటీబయాటిక్స్ లేవు అన్నారు. అన్నిటికీ డీ వార్మింగ్ ఇస్తారు. అదీ 6 నెలలకు ఒకసారి ఇస్తారు. కక్కుకూ, చావు కూ రెండింటికీ అదే చేస్తారు. పెళ్లికి, తద్దినానికీ ఒకే మంత్రం వారు చెబుతున్నారు తప్ప మరొకటి లేదు. అన్నిటికీ డీ వార్మింగ్ ఇస్తారు. ( కం )
ఉ.10.40

అన్ని రకాలుగా చేశామని చెబుతున్నారు. చచ్చి పోయిన వేలాది గొర్రెలను భావుల్లో వేస్తున్నారు, నేను అడిగిన వివరాలు స్ట్రైట్‌గా చెప్పండి.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి: అధ్యక్షా: డి వార్మింగ్ వ్యాక్సినేషన్ ఇవ్వకుండా గొర్రెలు చనిపోతున్న సమస్య ఒకటి. ప్రభుత్వమే 6 నెలలు క్రితం వ్యాక్సినేషన్ ఇచ్చిన తరువాత ఆ వ్యాక్సినేషన్‌లో ఉన్న లోపంవల్ల రాష్ట్రంలో 20 వేల గొర్రెలు చనిపోయినట్లు రిపోర్టు అయినది, అది వాస్తవమా? అది మీ నోటీసుకు వచ్చిందా? ఎంక్వైరీ చేశారా? ఏ ఏ ప్రాంతాలో చనిపోయాయి. ఈ నకిలీ వ్యాక్సిన్ సరఫరా చేసిన కంపెనీల పైన ఏమి చర్యలు తీసుకున్నారు చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.జైపాల్‌యాదవ్: అధ్యక్షా, గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాధి బాగా సోకింది. దాని వల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో గొర్రెలు విపరీతంగా చనిపోయాయి. గొర్రెల కాపురులకు కూడా పెద్ద నష్టం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ వ్యాధి సోకి చాలా నష్టం జరిగింది. నేను మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికి మందులు సకాలంలో అందచేయక ప్రభుత్వం స్పందించినప్పటికి ఆ వ్యాధిని అరికట్టలేక కొంత బాగా నష్టం జరిగిపోయింది. దానికి ఏ విధంగా ట్రీట్‌మెంటు చేయాలనే విషయంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినందువల్ల కొంతవరకు కొంట్రోల్ అయినది. భవిష్యత్తులో కేవలం గొర్రెల మీద ఆధారపడి దానినే వృత్తిగా చేపట్టి జీవిస్తున్నటువంటి గొర్రెల కాపరులకు నష్టం కల్గకుండా ముందు జాగ్రత్త చర్యగా వచ్చే రోగాలను గుర్తించడానికి సరైన మందులు ఇప్పించడానికి ప్రభుత్వ పరంగా చర్యలు చేపటితే బాగుంటుందని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:అధ్యక్షా, మంత్రిగారి సమాధానం అస్పష్టంగా వుంది. నా భద్రాచలంలో నియోజకవర్గంలోని గంపన్నగూడెం, దానవాయిపేట, రామంజపురం, దోషులపల్లి, ఈ నాలుగు గ్రామాల్లో వెయ్యి గొర్రెలు చనిపోయాయి. దాదాపు 4 రోజుల నుంచి మా ఖమ్మం జిల్లాలో గొర్రెలు మేత మేస్తూనే చనిపోయాయి, గొర్రెల కాపురులు ఆంధోళన చెందుతున్నారు. జాయింట్ డైరక్టర్, రాష్ట్ర అధికారులు దృష్టికి తీసుకొని వచ్చినా వారికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. అక్కడే కాకుండా 20, 30 గ్రామాల్లో మొత్తం మేకలు, గొర్రెలు చనిపోయాయి. నా నియోజకవర్గంలో 7, 8 ఆసుపత్రులల్లో వెటర్నరీ డాక్టర్సు లేరు. విజయవాడ, గుంటూరు నుంచి నకిలీ మందులు తీసుకురావడం, సరైన డాక్టర్సు లేకపోవడంవల్ల వేలాది గొర్రెలు, మేకలు చనిపోయాయి, వాటికి ఏమైన నష్టపరిహారం ఇస్తారా? ఇప్పటికే గాలికుంటు వ్యాధివల్ల ఇబ్బడిముబ్బడిగా మండలానికి రెండు, మూడు వేలు గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి. నా నియోజకవర్గంలో అందరు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆ వ్యాధిని కంట్రోల్ చేయడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారా? చనిపోయిన గొర్రెలు, మేకలు యజమానులకు నష్టపరిహారం ఇస్తారా? విజయవాడలో బోగస్ కంపెనీలు ఉన్నాయని మా జిల్లా జాయంట్ డైరక్టర్‌గారికి చెప్పినా ఏ మాత్రం పట్టించుకోలేదు. తక్షణం నకిలీ కంపెనీల మీద చర్య తీసుకుంటారా? గొర్రెల యజమానులకు నష్టపరిహారం ఇస్తారా? లేదా? మీ ద్వారా గట్టిగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. క్రిష్టప్ప:అధ్యక్షా , నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ బ్లూ టంగ్ వ్యాధి ఎక్కువగా వుందని చెప్పారు. ప్రతి క్వార్టర్‌కు బడ్జెట్ రిలీజ్ చేయడం జరుగుతోంది. ఇప్పటివరకు నల్గొండ జిల్లాకు 11లక్షల 54 వేల రూపాయలు విడుదల చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. దోమకాటు వస్తుందని చెబుతున్నారు. అటువంటి సందర్భంలో ఎవేర్‌నెస్ క్యాంప్సు ఏమైనా కండక్టు చేశారా అని అడిగారు. నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 244 ఎవేర్‌నెస్ క్యాంప్సు కండెక్టు చేయడం జరిగింది. ఆ విధంగా బ్లూ టంగ్ వ్యాధి రాకుండా చాలావరకు కండక్టు చేయడం జరిగింది. అధికంగా వర్షాలు కురిసిన చోట ఈ దోమకాటు వ్యాధి ఎక్కువ ప్రబులతావుంది అనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా నల్గొండ జిల్లాకు 10 లక్షలరూపాయలు కేటాయించడం జరిగింది. వ్యాక్సినేషన్ లోపంవల్ల 20 వేల గొర్రెలు చనిపోయాయని రఘువీరారెడ్డిగారు చెప్పారు. అది వాస్తవం కాదు. కేవలం కడప జిల్లాలో వ్యాక్సినేషన్ సక్రమంగా చేయకపోవడంవల్ల ఆ రోజు 600 చిల్లర గొర్రెలు చనిపోయాయని ఇదే అసెంబ్లీలో సమాధానం చెప్పడం జరిగింది. వెంటనే వాళ్లకి నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగింది. జయపాల్‌యాదవ్ మాట్లాడుతూ వాళ్ల జిల్లాలో బ్లూ టంగ్ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుందని చెప్పారు. అక్కడ కూడా అవగాహన సదస్సులు ఏర్పాటు

చేసి ప్రత్యేకంగా కలెక్టర్‌గారు లక్షా 50 వేల రూపాయలు అదనంగా కేటాయించడం జరిగిందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాజయ్యగారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ఇతరత్రా వ్యాధుల వల్ల కొన్ని గొర్రెలు చనిపోయాయని చెప్పారు. దానికి కావలసిన వ్యాక్సినేషన్ ఆల్‌రెడీ సప్లయి చేశాము. ఇంకా కొరత ఏమైనావుంటే సప్లయి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు 11 లక్షల రూపాయలు విడుదల చేశామని చెబుతున్నారు. ఎంతకలిపినా కాని రెండు జేబుల్లోకి సరిపోయే మందులు వస్తాయి అని వారికి తెలుసు. అందుకని మంత్రిగారి దగ్గర సమాచారం లేదు. తగిన మందులు ఇవ్వడంలేదు. అందుకోసం వారి డిపార్టుమెంటుకు సంబంధించిన నిర్లక్ష్యం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మేము ప్రొటస్టు చేస్తున్నాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

MADAM SPEAKER: Question-Hour is over. The Paper is deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రాలు

"A copy of the Notification isssued in G.O Ms. No. 252, Industries and Commerce (TEX) Department dated 07.04.2003, as required under Section 3 of the Andhra Pradesh Relief Undertakings (Special Provision) Act, 1971."

## ప్రభుత్వ లెక్కల సమితి నివేదికలు సమర్పణ

SRI P. KISTA REDDY: Madam, I beg to present the following reports of the Committee on Public Accccounts:

1. Seventeenth Report on the Report of the Comptroller & Auditor-General of India (Revenue Receipts) for the year 1995-1996 pertaining to Land Revenue Wing of Revenue Department.

2) Eighteenth Report on the Report of the Comptroller & Auditor-General of India (Civil) and Appropriation Accounts for the year 1996-97 pertaining to Revenue Department.

3) Ninteenth Report on the Report of the Comptroller & Auditor-General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 1997-98 pertaining to Health, Medical and Family Welfare Department.

4) Twentieth Report on the Report of the Comptroller & Auditor-General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 1998-1999 pertaining to Panchayat Raj and Rural Development Department.

5) Twenty- first Report on the Report of the Comptroller & Auditor-General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 2000-2001 pertaining to Revenue Department.

MADAM SPEAKER: Reports presented.

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 10.48 A.M for Tea break)

(తేనీటి విరామానంతరం సభ ఉదయం 11.02 నిమిషములకు తిరిగి సమావేశమైనది. గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## లఘుచర్చ

## కృష్ణానదీజలాలపై చర్చ ( కొనసాగింపు)

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, కృష్ణానదీజలాలమీద రెండు రోజులుగా చర్చ కొనసాగుతున్నది. ఎంతో ముఖ్యమైన ఈ సమస్య మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి, సభా నాయకులు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు. కృష్ణానదీ పరీవాహక ప్రాంతమై ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో సాగునీటికి కూడా నోచుకోని వెనుకబడిన జిల్లా నల్గొండకు నేను ప్రాతినిధ్యం వహిస్తున్నాను. అందుకే ఈ విషయంపై తప్పనిసరిగా మాట్లాడవలసిన అవసరమున్నదని నేను భావిస్తున్నాను. కృష్ణానది నీటి కోసం ఇప్పుడు పడుతున్న తిప్పలన్నింటికీ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే బీజాలు పడ్డాయి. బచావత్ అవార్డ్‌ను అమలుచేసేందుకై ఒక రివర్ వేలీ అథారిటీని వారు కోరి ఉంటే బాగుండేది. దానివల్ల ఎగువ రాష్ట్రాలు దొంగల్లాగా అక్రమ ప్రాజెక్ట్‌లు కట్టకుండా నిరోధించే వీలుండేది. నిర్దేశించిన పంపిణీ ప్రకారం నీటిపారుదల జరిగి ఉండేది. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్‌ముందు సమర్థంగా మన వాదనను విన్పించలేదు. మన అవసరాలను, ప్రాధాన్యతలను గుర్తించడంలో వైఫల్యం చెందటమే దానికి కారణం. ప్రపంచంలో ఎన్నో దేశాలమధ్యన నదీజలాల పంపకం మీద ఒప్పందాలు ఉన్నాయి. యూరప్‌లోని డేనియం నది 7 దేశాలగుండా ప్రవహిస్తోంది. సాగునీరు, త్రాగునీటికేకాక నౌకామార్గంగా, రవాణామార్గంగా కూడా ఇది ఉపయోగపడుతోంది. అవన్నీ స్వతంత్ర్య దేశాలైనప్పటికీ ఒప్పందాలు చేసుకుని ఆ ఒప్పందాలను చక్కగా అమలుచేసుకుంటున్నాయి. బద్ధ శత్రువులైన మనము, పాకిస్తాన్‌ల మధ్య ప్రవహించే సింధునది, దాని ఉపనదులకు సంబంధించి చేసుకున్న నీటి పంపిణీ ఒప్పందాలు చక్కగా అమలవుతున్నాయి. మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్తాన్‌ల మధ్య ప్రవహించే నర్మదా

నదికి సంబంధించిని నీటిని పంచుకుంటున్నాయి. అమెరికా, కెనడాలమధ్య లోకల్‌గా కొన్ని ఒప్పందాలు ఉన్నాయి. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి ఒప్పందాలు వందలో సంఖ్యలో ఉన్నాయి. ఈ ఒప్పందాలన్నీ సక్రమంగా అమలవుతున్నా కృష్ణా నదీజలాల పంపిణీకి ఇంత పంచాయితీ ఎందుకు? అందుకు కారణం ఒక్కటే. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వమే దీనికి కారణం. ఒక జాతీయపార్టీ అయి ఉండి అటు తమిళనాడులోను, ఇటు మన రాష్ట్రంలోనూ జల రాజకీయాలకు కాంగ్రెస్‌పార్టీ పాల్పడుతున్నది. ఎగువ రాష్ట్రం అయినందున నీటినిల్వలను అక్రమంగా పెంచి దిగువ రాష్ట్రాల్లోని రైతుల గొంతుకోతకు, కడుపుమంటకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమౌతున్నది.

బచావత్ అవార్డ్ ప్రకారం మిగులు జలాలపై మనకు అధికారం ఉన్నది. మనం ఉపయోగించుకోకపోతే అవి సముద్రంలో కలసిపోతాయి. అందుకే ఎన్.టి. రామారావుగారు తెలుగుగంగకు రూపకల్పనచేసి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు నీరందించాలనే ఉద్దేశ్యంతో ఆ దిశలో ప్రయత్నిస్తే ఆ ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులు గేలిచేశారు. ఇది తెలుగుగంగ కాదు, తెలుగుబొంద అన్నారు. 1989 ముందు కాంగ్రెస్ నాయకులు రాయలసీమలో జల ఉద్యమాలు నడిపారు. 1989 ఎన్నికలముందు సూర్యాపేటలో ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ కట్టాలని నిరసన సభను నిర్వహించారు. 1989లో వారు అధికారంలోకి రాగానే అవన్నీ మర్చిపోయి రాయలసీమలో ఫ్యాక్షన్ హత్యాకాండకు తెరలేపారు. కోస్తాలో కుల కుమ్ములాటలు మొదలుపెట్టారు. తదనంతరం ముఖ్యమంత్రి మార్పిడి కార్యక్రమాల్లో మునిగితేలారు. ఒక్క ప్రాజెక్ట్ పనిని కూడా చేపట్టలేదు. నల్గొండ జిల్లాలో రూపకల్పన చేసిన ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1989 నుండి 1994 వరకు కేవలం ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం మాత్రమే ఖర్చుపెట్టటం జరిగింది. వాస్తవాలను ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది.

శ్రీ కె. వెంకటరెడ్డి(నల్గొండ): అధ్యక్షా, ............

(అంతరాయం)

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు: ఈరోజు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఈ సభలో మాట్లాడుతున్నారు. ఈనాడు వారు తమది జాతీయపార్టీ అని, తాము జాతీయవాదులమని చెప్పుకుంటున్నారు. రాయలసీమలో ఒక తీరుగా, కృష్ణాడెల్టాలో ఒక తీరుగా, నల్గొండలో ఒక తీరుగా కాంగ్రెస్‌పార్టీవారు మాట్లాడుతున్నారు. ఈ దేశంలో ఎక్కడా లేనివిధంగా 9 సంవత్సరాల్లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 2,70,000 క్యూసెక్కుల నీటిని రైతాంగానికి సాగునీటి సమస్య పరిష్కరించేందుకై విడుదలచేయటం జరిగింది. వాస్తవంగా 1983 నుండి 1989 వరకు రూ.42.56 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుచేయగా 1989 నుండి 1994 వరకు కాంగ్రెస్ కేవలం రూ.23 కోట్లు మాత్రమే ఖర్చుచేయటం జరిగింది. 1989 నుండి 1994 వరకు 5 సంవత్సరాలపాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. అందులోనూ తెలంగాణాకు సంబంధించిన పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈరోజు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. నల్గొండపార్టీకి సంబంధించిన కాంగ్రెస్ శాసనసభ్యులు వెంకటరెడ్డిగారు, శ్రీనివాస్‌గారు మాట్లాడారు. 1989 నుండి 1994 వరకు అధికారంలో ఉన్నప్పటికీ ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్‌గురించి పట్టించుకోకుండా, కేవలం రూ.23 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. ఈనాడు కాంగ్రెస్‌పార్టీ వారు ఒక్కసారి పునఃపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది. వాస్తవానికి ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్ డివిజనల్ కార్యాలయం కూడా ఎత్తివేయటానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశిస్తే కీర్తిశేషులు మాధవరెడ్డిగారు, రఘుమారెడ్డిగారు ఈ శాసనసభలో ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్‌గురించి లేవనెత్తి ఆ డివిజనల్ కేంద్రాలను ఎత్తివేయకుండా ప్రయత్నంచేశారు. నల్గొండజిల్లా ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించటానికి కాంగ్రెస్‌పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఒక్కటి గమనించాలి. నేను వాస్తవాలే చెబుతున్నాను. ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బులన్నీ ప్రాజెక్ట్‌లకు ఖర్చుచేస్తున్నదని చెబుతున్నాను. ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్‌కు ఎ.ఐ.బి.పి. క్రింద, వరల్డ్‌బ్యాంక్ నిధులక్రింద ఖర్చుపెట్టటం జరిగింది.

ఉ.11.10

అధ్యక్షా, కాంగ్రెస్ హయాములో ఏ ఎమ్ ఆర్ ప్రాజెక్టుకు 1990 నుండి 1995 వరకు కేవలం రు.23 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే తెలుగుదేశం ప్రభుత్వం 1995 నుండి 2001 వరకు రు.344కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా2001 నుండి 2003 వరకు రు.475 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రభుత్వం 2002-03 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కోసం రు.90 కోట్లు స్టేట్‌ఫండ్స్ నుండి ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా 2003-04 సంవత్సరంలో రు.80 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలో వున్న ఐదు సంవత్సరాలసమయంలో కేవలం రు.23 కోట్ల 45 లక్షలు మాత్రమే ఖర్చు చేయగా తెలుగుదేశం తొమ్మిది సంవత్సరాల కాలంలో 1995 నుండి ఇప్పటివరకు రు.645 కోట్లు, అంటే వారు ఖర్చు పెట్టిన రు. 23 కోట్ల కంటే రు.622 కోట్లు అదనంగా మన గౌ.ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు స్టేట్ ఫండ్స్ నుండి ఖర్చు పెట్టి తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడ్డ నల్గొండ జిల్లాకు ఏఎమ్ ఆర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడమే కాకుండా దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ చేపట్టనివిధంగా నబార్డు నిధులతో రు.147 కోట్లు ఖర్చు పెట్టి 604 ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలను రక్షించడం కోసం శాశ్వతంగా రక్షిత మంచినీటి సరఫరా అందించడానికి చర్యలు తీసుకున్న ఘనత శ్రీ చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. కాని కాంగ్రెస్‌పార్టీవారు రాష్ట్రంలో ఎప్పుడూ అతివృష్టి లేక అనావృష్టి వుండాలనే ఆలోచిస్తుంటారు తప్ప వారు అధికారంలో వున్నప్పుడు ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదన్న విషయాన్ని ఈసందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏఎమ్ ఆర్ ప్రాజెక్టు ద్వారా రు.147 కోట్ల నబార్డు నిధులతో 604 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు నీరందించే వుద్దేశంతో శంఖుస్థాపన చేసి పనులు జరుగుతున్నప్పటికీ శాసన సభ్యులు శ్రీ వెంకటరెడ్డి గారు తదితర కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ లబ్ది కోసం నల్గొండ జిల్లాలో ధర్నాలు, రాస్తా రోకోలు చేయడం, ఆమరణ నిరాహాం దీక్షలకు పూనుకోవడం వారి నీచ సంస్కృతికి నిదర్శనమని తెలియజేస్తున్నాను.

## (అంతరాయం)

నిన్న క్రిష్ణా డెల్టా గురించి శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ చెప్పిన విషయాలను గమనించినట్లయితే క్రిష్ణా జలాలపై కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి ఏవిధంగా వుందో ఆలోచించవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. వారు మాట్లాడుతూ 150 సంవత్సరాల నుండి మాకు హక్కు వుందని మాకు 181 టిఎమ్‌సీ నీరు విడుదల చేయాలని కోరారు. మరి కొంతమంది సభ్యులు ఇదే సభలో పులిచింతల ప్రాజెక్టు గురించి మాట్లాడారు. నాగార్జునసాగర్‌కు నీరు రాలేదు. అదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రాలేదు. పైగా గత రెండు సంవత్సరాలుగా సగటు వర్షపాతం పడిపోయింది. మాప్రాంతంలోని రైతాంగానికి సాగునీరు లేకుండా కనీస సగటు వర్షపాతం కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులో కొంతమంది కాంగ్రెస్ నాయకులు పులిచింతల ప్రాజెక్టు కోసం పట్టుపడుతున్నారు. కాని ఈ రోజు క్రిష్ణా డెల్టా క్రింద మున్నేరు నుండి కాని నాగార్జున సాగర్ నుండి కాని ప్రకాశం బ్యారేజ్ వరకు వున్న ఆయకట్టు ఏరియాలో దాదాపుగా ఆరేడు సెంటిమీటర్ల వర్షం కురిసి ప్రకాశం బ్యారేజి నిండిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో పులిచింతల ప్రాజెక్టు కావాలని క్రిష్ణా డెల్టాలోని ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు అంటుంటే నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పులిచింతల ప్రాజెక్టును రాకుండా అడ్డుకుంటూ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఎస్టిమేట్స్‌ను తగలబెట్టడం జరిగింది. ఈ విధంగా ఒకే పార్టీకి చెందిన నాయకుల వైఖరి ఒకే ప్రాజెక్టు విషయంలో ఏవిధంగా వుందో గమనించాలని కోరుతున్నాను. రాయలసీమ కాంగ్రెస్ నాయకులు ప్రకాశం బ్యారేజీకి నీరు వదలాలని మాట్లాడుతున్నారు. నల్గొండ జిల్లాకాంగ్రెస్ నాయకులు మాత్రం నాగార్జున సాగర్ నుండి ఒక్క చుక్క నీరు వదిలితే ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నారు. ఈ రోజు రాయలసీమ కాంగ్రెస్ నాయకులు 854 అడుగుల ఎత్తు వుంటే మాత్రమే శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్‌కు నీరు వదలాలని మైసూరా రెడ్డి లాంటి నాయకులు మాట్లాడుతున్నారంటే కాంగ్రెస్ వారికి క్రిష్ణా జలాల మీద ఏ రకమైన వైఖరి వుందో అర్థమౌతున్నది. ఈ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతూవుంటే రాజకీయ లబ్ది

పొందడం ద్వారా నెగటివ్ వేవ్‌తో అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్ వారికి ఈ క్రిష్ణా జలాల మీద వున్న స్టాండ్ ఏమిటో చెప్పాలని అడుగుతున్నాను. అదేవిధంగా తెలంగాణా రాష్ట్ర సమితి అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ ఆలమట్టిని 519 అడుగుల నుండి 524 అడుగులకు పెంచడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా నీరిచ్చి ఆ జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలంటున్నారు. చంద్రశేఖర్ రావు గారంటే నాకెంతో గౌరవం. వారు ఒకప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కేబినెట్‌లో మంత్రిగా వున్నప్పుడు మాకు శిక్షణా శిబిరాలలో పొలిటికల్ క్లాసెస్ ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంలో చంద్రబాబు నాయుడు గారిలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా దొరకడం మన అదృష్టం. దేశంలోనే కాదు ప్రపంచంలో వున్న అన్ని వర్గాల ప్రజలు మేధావులు, అన్ని రాజకీయ పార్టీలు నాయకులు ఆయన వైపు చూస్తున్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు ఆకర్షితులై చంద్రబాబు నాయుడు గారి విధానాలను అవలంబిస్తున్నారని చెప్పడం జరిగింది. వారిని మంత్రి పదవి నుండి తొలగించగానే ఈ రోజు మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, రంగారెడ్డి అంటూ తెలంగాణాలోని పది జిల్లాల గురించి మాట్లాడుతున్నారు. వాస్తవంగా మంత్రి పదవిలో వున్నప్పుడు వెనుకబడిన ప్రాంతాల గురించి ఏ ఒక్కనాడూ గుర్తుకు రాని వ్యక్తి ఈ రోజు క్రిష్ణా జలాల గురించి, గోదావరి జలాల గురించి రకరకాలుగా మాట్లాడుతూ రాజకీయ లబ్ది పొందాలని చంద్ర శేఖర్ రావు గారు ప్రయత్నిస్తున్నారు. నేను మా నల్గొండ జిల్లా ప్రజల పక్షాన వారికి రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఆల్‌మట్టి ఎత్తును వాస్తవంగా 519 అడుగుల నుండి 524 అడుగులకు పెంచినట్లయితే అందులో 350 టిఎమ్‌సిల నీరు మాత్రమే నిల్వ వుంటుందని వారు సుప్రీమ్ కోర్టులో క్లెయిమ్ చేసుకుంటే ఆ విషయాన్ని ఆధారంగా చేసుకొని క్రిందనున్న మహబూబ్‌నగర్ జిల్లాను రాజకీయంగా వుపయోగించుకోవాలని చూస్తున్నారు. ఆ ప్రాజెక్టును ఒకసారి పరిశీలించినట్లయితే ఆలమట్టి కింద కర్నాటక వారు 18 సుగర్ ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇవ్వడమే కాకుండా కెనాల్ ద్వారా రైతాంగానికి నీరివ్వడానికి కూడా ప్లాన్ చేసుకోవడం జరిగింది. ఈ రోజు లెఫ్ట్ కెనాల్ కింద నాగార్జున సాగర్ ద్వారా నల్గొండ జిల్లాకు మూడున్నర లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాకు నాలుగు లక్షల ఎకరాలు, అదేవిధంగా నల్గొండ జిల్లాలో ఎ ఎమ్ ఆర్ ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల 70 వేల ఎకరాలకు సాగు నీరు మరియు 604 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకురు.147 కోట్ల నబార్డు నిధుల ద్వారా రక్షిత మంచి నీరు ఇవ్వడం ద్వారా ఆ జిల్లా ప్రజలను కాపాడ్డానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని దాన్ని అమలు జరుపుతున్నది. ఈ ప్రభుత్వం ఈ రోజు తెలంగాణా లోని నల్గొండ, ఖమ్మం జిల్లాలలో పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటుండగా చంద్రశేఖర్ రావు గారు ఈ శాసన సభలో మాట్లాడుతూ అభ్యంతర పెట్టడం వల్ల ఈ రోజు ఆ జిల్లాలు స్మశానంగా మారిపోయే ప్రమాదముంది. కాబట్టి నల్గొండ, ఖమ్మం జిల్లాలకు సాగు నీరు అందించవద్దని వ్యాఖ్యానించిన చంద్రశేఖర్ రావు గారు మళ్ళీ ఇదే శాసన సభలో తమ వ్యాఖ్యలను విరమించుకోవాలని, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు సాగు నీరు త్రాగు నీరు అందించడానికి సహకరించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.11.20

అధ్యక్షా, ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా కేబినెట్‌లో ఉన్న పుడు ఆలమట్టి డ్యాము ఎత్తు పెంచడానికి వీలు లేదని మాట్లాడిన వ్యక్తి ఈరోజు మంత్రి పదవి దొరకకుంటే తెలంగాణా రాష్ట్ర సమితి అనే పార్టీని పెట్టి తెలంగాణాలో ఉన్న ప్రజలనుద్దేశించి మోసపూరితమైన మాటలు మాట్లాడి దాని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు చంద్రశేఖర్‌రావుగారు. ఈరోజు వాస్తవాలు ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. ఇలాంటి మోసపూరితమైన మాటలు మాట్లాడి తెలంగాణాలో ఉన్న ప్రజలకు అన్యాయం చేయకూడదని, అటు ఖమ్మం, నల్గొండ జిల్లా ప్రజలకు ద్రోహం చేయకూడదని కోరుతున్నాను. వారు ఆవిధంగా మాట్లాడినందుకు తెలంగాణా ప్రజలకు క్షమాపణ చెప్పవ లసిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు కమ్యూనిస్ట్ పార్టీ వారు మాట్లాడుతున్నారు . నరసింహయ్యగారు మాట్లాడుతూ, మాకు సీట్లు కాదు, మాకు ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని మాట్లాడుతూనే తెలంగాణాలో దారుణ రాజకీయాలు చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ దగ్గర కూర్చున్నపుడు ఒక మాట, నల్గొండలో కూర్చున్నపుడు మరొక మాట, రాయలసీమకు సంబంధించి ఇంకొక మాట మాట్లాడే ఈ కమ్యూనిస్ట్ నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని విమర్శించే నైతిక హక్కే లేదని తెలియజేస్తు న్నాను. మొన్న నరసింహయ్యగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదనే విధంగా నరసింహయ్యగారు మొన్న మాట్లాడారు. వారికి ఈవిధంగా సత్యదూరమైన మాటలు మాట్లాడానికి ఏవిధంగా నోరు వస్తోందో నాకు అర్థం కావడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల ఈరోజు తెలంగాణాలో ఎఎంఆర్ ప్రాజెక్టు ద్వారా 2.70 లక్షల ఎకరాలు, ఎస్ఆర్ఎస్పి – 2 ద్వారా 4.40 లక్షల ఎకరాలు సాగు కావడానికి అవకాశం ఏర్పడింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వెంకటేశ్వరరావుగారూ, ఇంకా ఇరభై మంది సభ్యులు మాట్లాడవలసి ఉంది. దానికి ప్రభుత్వం జవాబు చెప్పాలి, అంతేగాకుండా సాయంత్రం బిల్స్ ఉన్నాయి. మీరు పదిహేను నిముషాల నుంచి మాట్లాడుతు న్నారు. దయచేసి ముగించండి. ఇంకొక ఐదు నిముషాల కంటె ఎక్కువ మీరు మాట్లాడకండి, దయచేసి కన్క్లూడ్ చేయండి.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావుః అధ్యక్షా, ఆరోజు నరసింహయ్య గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్ట లేదని చెప్పడం జరిగింది. వారికి కళ్లుండి కూడా కళ్లు లేని వారి మాదిరిగా ప్రవర్తిస్తున్నారు, చెవులుండి కూడా చెవులు లేని వారిలా ప్రవర్తిస్తున్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు సంబంధించి చెబుతున్నాను . ఉదాహరణకు ఎస్ఆర్ఎస్పి ఫేజు-2 రూ. 11 కోట్లకు సంబంధించిన ప్రాజెక్టు . 62 కిలోమీటర్ల ప్రధాన కాలువను పూర్తి చేసి గ్రావిటీ మీద నీరు ఇవ్వాలని, 284 కిలీమీటరు నుంచి 346 కిలో మీటరువరకు ఈరోజు పనులు పూర్తి చేయడం వల్ల 4.40 లక్షల ఎకరాలకు నీరిచ్చే ప్రాజెక్టు ఇది. నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, పాలేరు, నకిరేకల్, కోదాడ, రామన్నపేట తదితర ప్రాంతాలలో 2.57 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించడమే గాకుండా త్రాగునీటి సమ స్యను కూడా పరిష్కరించడానికి రూ. 140 కోట్ల ప్రతిపాదనలు బడ్జెటులో పెట్టారు. రూ. 70 కోట్లు కేటాయించి ఈరోజు ఎఎంఆర్ ప్రాజెక్టును పూర్తి చేయడమేగాకుండా దేవాదుల ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వెంకటేశ్వరరావుగారూ, త్వరగా కన్క్లూడ్ చేయండి. ఇంతసేపు మాట్లాడితే ఎలా? మాట్లాడ వలసిన వాళ్లు చాలా మంది ఉన్నారు. ఇంకా ప్రభుత్వం దీనిపై రిప్లై ఇవ్వవలసి ఉంది. ప్లీజ్ కన్క్లూడ్.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావుః ఈరోజు తెలంగాణాప్రాంతంలో ప్రాజెక్టులు రాలేదని చెబుతున్నారు. తాము అధికా రంలో ఉన్నపుడు తెలంగాణా ప్రాంతం, తెలంగాణా ప్రజలు గుర్తుకు రాని వాళ్లు, ఎఎంఆర్ ప్రాజెక్టు గుర్తుకు రాని వాళ్లు ( కాంగ్రె స్)ఈరోజు ఈ ప్రభుత్వాన్ని ఏవిధంగానూ తప్పు పట్టలేరు. మాదగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డిగారి శిష్యుడు పదిహేను సంవత్సరాల పాటు శాసనసభ్యులుగా ఉన్నారు, అదే విధంగా 18 మాసాలు మంత్రిగా కూడా ఉన్నారు, అయితే ఆరోజు ఎస్ఆర్ఎస్పి ఫేజు-2 కు బడ్జెటులో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఈరోజు అలాంటి వ్యక్తులు కృష్ణా జలాల మీద , గోదావరి జలాల మీద , తెలంగాణా వెనుకబడిన తనం గురించి మాట్లాడుతున్నారు, అలాంటి కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు వాస్తవంగా తెలంగాణా ప్రాంతంలోని ప్రాజెక్టులకు సంబంధించి పనులు జరుగుతుంటే అక్కడ ఉండే ప్రజలు వీటిని ఎంతో సంతోషిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల వారికి లాభం జరిగితే వచ్చే ఎన్ని

కలలో తమకు పుట్టగతులుండవని, డిపాజిట్స్ కూడా రావనే అక్కసుతో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల వాళ్లు ఈవిధంగా మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. అందుకే వాస్తవాలను గమనించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః 20 మంది సభ్యులకు ఐదు నిముషాల చొప్పున టైము ఇవ్వవలసి ఉంది. చర్చకు సంబంధించి ఇంకా ప్రభుత్వం జవాబు ఇవ్వాలి . అంతేగాకుండా సాయంత్రం బిల్స్ టేకప్ చేస్తున్నాం . 20 మంది సభ్యులు మాట్లాడతామని పేర్లు ఇచ్చారు. దయచేసి అందరూ దీన్ని గమనించాలని కోరుతున్నాను. జానారెడ్డిగారు, ఇక మీరు మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి(చలకుర్తి)ః అధ్యక్షా, కృష్ణా జలాల విషయమై రైతులు ప్రతిసారీ ఎలా ఎదురుచూస్తున్నారో, మేము కూడా చర్చలో పాల్గొనడానికి ఆవిధంగా ఎదురు చూడవలసి వచ్చింది. ముందుగా ఈ సబ్జెక్ట్ కు సంబంధించి మొత్తం డీవియేషన్ వచ్చిందేమోనన్నది నా భావన, నా అభిప్రాయం . ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రకటన గాని, లేక తీసుకున్నటువంటి సబ్జెక్టు గాని పరిమితమైనదన్నదే నా ఉద్దేశ్యం . నేడున్న పరిస్థితులల్లో కృష్ణా జలాశయాల పరిస్థితి ఏమిటి? డెల్టా, నాగార్జునసాగర్ ఎడవ కాలువకు నీరు వదలే పరిస్థితి, కె.సి. కెనాలుకు నీరిచ్చే పరిస్థితి ఏమిటి? వేసిన పంటల రక్షణ విషయమేమిటి? వచ్చే రబీలో జరిగే పరిస్థితి ఏమిటి? ఈ విషయంలో జరిగిన వైఫల్యమేమిటి? ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఎలాంటిది? రైతాంగం గోడు ఏమిటి? తదితర విషయాలను స్పృశించాలన్నదే ఉదేశ్యం మొదటగా. ప్రభుత్వం అయినా సరే దీనికి నిర్దిష్టంగా ఆన్సర్ ఇది అని చెప్పి ఉండలేదు గాని ప్రకటన ఇచ్చారు. అదే విధంగా డిబేట్ జరుగుతున్నపుడు ఎక్కడకి పర్మిట్ చేయాలన్న దానిపై అధ్యక్ష స్థానం నుంచి కూడా నిర్ణయించలేకపోతున్నాం . ఎంతో వైడ్ సబ్జెక్ట్ అయిన కృష్ణా జలాల మీద గత 20, 30 సంవత్సరాలుగా ఇదే శాసనసభలో అనేక సందర్భాలు మాట్లాడిన సభ్యులు ఇక్కడ ఉన్నారు. క్యాచ్‌మెంటు ఏరియాలో తెలంగాణాకు అన్యాయం, రాయలసీమకు అన్యాయం, డెల్టా పరిరక్షణ అనే విషయాలపై మాట్లాడారు. కాని నేటి సబ్జెక్ట్ అవధి ఏమిటనే విషయం నాకు అవగతం కాలేదు. గవర్నమెంటు సైడ్ నుంచైనా సరే పరిమితమైన సబ్జెక్ట్ ఇది అని గత రెండు, మూడు రోజుల్లో ఒక్కసారైనా చెప్పలేదు. కృష్ణా జలాల పరిస్థితిని పరిష్కరించడంలో లేక నేడున్నటువంటి పరిస్థితిని పరిష్కరించడానికి ఏవిధంగా చేయాలో................

ఉ.11.30

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ సభ్యులుఈ చర్చకు సంబంధించిన ప్రధానమైన అంశాన్ని లేవనెత్తారు. ఈ చర్చ ఏ మేరకు పరిమితం చేయాలన్న విషయంలో స్పష్టత ఉండాలని వారి అభిప్రాయం . ప్రధానంగా ప్రభుత్వానికి సంబంధించినంత వరకు నేను ఇచ్చిన నోట్‌లో చాలా స్పష్టంగా ఉంది. కృష్ణా నదిలో ఇప్పుడున్న అవైలబుల్ వాటర్‌ను ఏ విధంగా ప్రయారటైజ్ చేయాలనే చర్చకు మనం పరిమితం అవుతున్నాము. దీనిని దృష్టిలో ఉంచుకొని మీరు డైరెక్షన్ ఇస్తే బాగుంటుంది.

శ్రీకె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ నోట్ విషయంలో ఇప్పటికైన మంత్రిగారు స్పష్టం చేసినందుకు చాలా సంతోషం . గత మూడు రోజుల నుండి స్పష్టత చేయకపోవడం విచారకరం . కృష్ణాజలాల గురించి అనేక ప్రాంతాలలో అనేక రకాలైన ధర్నాలు ఆందోళనలు, సత్యాగ్రహాలు జరుగుతున్నాయి. ఇది విచారించవలసిన విషయం . సబ్జక్ట్ కన్‌ఫైన్ అయి మాట్లాడాలని అన్ని పక్షాల సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణా జలాల పునఃపంపిణీ ఎలా పరిష్కారం అవుతుంది? క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న అవకతవకలను ఏ విధంగా సరిదిద్దుతారు? ట్రిబ్యునల్ అవార్డును ఏ విధంగా విభజిస్తారు? వచ్చే ట్రిబ్యునల్ అవార్డులో ఏమి సాధిస్తారు? ఆంధ్ర దేశ సమీకృతికి ఎలా అనే అంశంపై పరస్పరం సలహాలు ఇచ్చి ఒక ఆలోచన రాబట్టే విధంగా చర్చ జరుగుతున్నట్టుగా లేదు. దీనిని మనందరం గమనించాలి. పరస్పరం ఎవరి పార్టీని వాళ్లు డిఫెండ్ చేసుకుంటూ మాట్లాడడం, పరస్పరం ఆరోపించుకోవడం, హర్ట్ చేసుకోవడం జరుగుతున్నది. ఆ విధంగా మాట్లాడడం వల్ల సమస్య పరిష్కారం కాకుండా

పోతున్నందుకు మనం విచారించాలి. ఆంధ్ర ప్రదేశ్ సమగ్రాభివృద్ధికి సంబంధించి ఏమి జరిగినా ఏ ఏ ప్రభుత్వాలు ఏమి చేసినా, ఉన్నటువంటి ప్రభుత్వాలు వాటిని సరిచేయాలని, రాబో యే ప్రభుత్వాలు ఏ విధంగా ఉండాలనే అంశాన్ని ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడితే బాగుంటుంది. అన్ని విషయాలలో నాకు అవగాహన ఉన్నప్పటికి తెలంగాణాకు జరిగిన నష్టం , డెల్టాకు కావలసిన పరిస్థితి, రాయలసీమకు ఉన్న అత్యవసర పరిస్థితి నాకు తెలిసినప్పటికి సబ్జక్టుకు పరిమితమై జానారెడ్డిగారు ఈ విషయం గురించి చర్చించలేదనకుండా 1,2 విషయాలు అడుగుతాను. ఎ.ఎమ్.ఆర్ ప్రాజెక్టుకు శ్రీశైలం ప్రాజెక్టు గురించి తెలియ చేస్తున్నప్పుడు దానిని సాధించడానికి ఎవరు ప్రయత్నం చేశారనే విషయం ప్రస్తావించలేదు. శ్రీశైలం ఎడమ కాలువ శంకుస్థాపన చేసిన నాడు ఆ ప్లాంక్ మీద నా పేరు ఉన్న విషయాన్ని మరచిపోయారు. ఆనాడు మేము తెలుగు గంగతోపాటు శ్రీశైలం ఎడమ కాలువ శంకుస్థాపన జరగాలని, తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరగాలని, రెండు ప్రాంతాల సమానత్వాన్ని కాపాడాలని పోరాటం చేశాము. ఆనాటి ముఖ్యమంత్రిగారు, పెద్దలు, గౌరవనీయులు, పూజ్యులు ఎన్.టి.రామారావుగారు శంకుస్థాపన చేశారు. ఆ ఫలకం మీద మా ఇద్దరి పేర్లున్నాయి. ఎవరైనా వెళ్లినప్పుడు చూసుకొని రండి.

శ్రీ కడియం శ్రీహరిః సీనియర్ శాసనసభ్యులు జానారెడ్డిగారు అప్పుడు ఎస్ఎల్బిసి, ఇప్పటి ఎ.ఎమ్.ఆర్ శంకుస్థాపన కార్యక్రమాలు నేను నల్గొండ జిల్లాలో ఉన్నప్పుడే శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. పుట్టంగండికి నేను కూడా వెళ్లాను. ఆ ఫలకం మీద వారి పేరు కూడా ఉంది. ఆనాడు జానారెడ్డిగారు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మాత్రమే ఎస్ఎల్బిసి శంకుస్థాపన చేయడం జరిగింది. 1989-94 మధ్య కాలంలో జానా రెడ్డిగారు కాంగ్రెసు ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఒక్క నయాపైసా కూడా ఖర్చు చేయలేదు.

(అంతరాయం)

కోమటి రెడ్డిగారు మీకు తెలియదు కూర్చోండి. 1994లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మాధవ రెడ్డిగారు నల్గొండకు ప్రాతినిధ్యం వహిస్తున్న పుటి నుండి ఇప్పటి వరకు రు.600 కోట్లు ఖర్చు చేసి నాలుగు మోటర్లను ఫిక్స్ చేసి ట్రయల్ రన్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ప్రభుత్వానికి కృష్ణా జలాల విషయంలో స్పష్టత లేదని జానారెడ్డిగారన్నారు. నేను ఆ వివరాలలోకి వెళ్లను. రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయను. కృష్ణా జలాల వినియోగం విషయంలో కాంగ్రెసు పార్టీ విధానం ఏమిటో తెలుసుకోవాలని ఆశ. కృ ష్ణా జలాల వినియోగం గురించి కాంగ్రెసు పార్టీ నుండి విజ్ఞత కలిగిన మీరు అన్నీ తెలిసిన మీరైనా మీ ప్లాన్ ఏమిటో, మీ పార్టీ స్టాండ్ ఏమిటో తెలియచెస్తే బాగుంటుంది. ప్రభుత్వం తప్పకుండా మీసూచనలను పరిగణనలోకి తీసుకుంటుంది. మీ పార్టీలో ఉన్న వారు ఏరకంగా రాజకీయాలు చేస్తున్నారో మీకు తెలుసు. రాయలసీమలో ఏమి చేశారు? తెలంగాణాకు ఏమి చేశారు. కృ ష్ణా జలాల విషయంలో మీ పార్టీ యొక్క స్టాండ్ చెబితే, దానిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె. జానారెడ్డి ః గుడ్ ఫ్రెండ్ , ఇరిగేషన్ మంత్రిగారు మరల రాజకీయం వద్దు అంటూనే రాజకీయం మొదలు పెట్టారు. పరిధి దాటకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాను. అది ఎందుకు మొదలు పెట్టలేదంటే అది మరల ఒక డిబేటు అవుతుంది. దీనికి సంబంధించి పరిష్కారం చేస్తారా? టన్నెల్ కావాలన్నారు. మరల మా గవర్నమెంట్ వస్తే టన్నెల్‌తో చేస్తామని అన్నారు.
ఉ.11.40

ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నటువంటి నీటి వనరులను సద్వినియోగం చేసుకొని సక్రమమైన అభివృద్ధిని సాధించడానికి ఐదు, పది సంవత్సరాలలో ఏ గవర్నమెంటుగాని, వున్న గవర్నమెంటు గాని, వచ్చే గవర్నమెంట్స్ గాని తెలంగాణా వెనుకబడినతనాన్ని రూపుమాపడానికి అన్ని ప్రాంతాల యొక్క అభివృద్ధిని సాధించడానికి ఏమి చేస్తున్నాం. విషయాలను ప్రజలకు

తెలియజేయడానికి ఇచ్చినటువంటి సూచనలను స్వీకరించడానికి ఆలోచనలు, అవగాహనలు వుండాలి తప్ప ఇంకా విషయాలన్నిటినీ రోజూ మీరు చేశారు, మీరు చేశారు అనేటటువంటి విధానం నిరంతరంగా కొనసాగుతుంది. గత 15,20 సంవత్సరాలుగా అసెంబ్లీలో ఎప్పుడూ కొనసాగుతూనే వుంది. అన్ని పార్టీల యొక్క గౌరవసభ్యులకు నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే సమగ్రంగా ఆలోచించి చేయవలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అందుకు అవసరమయితే ప్రభుత్వాల నిపుణుల కమిటీని, అఖిలపక్షంను ఏర్పాటుచేసి అందరం కలసి వున్నటువంటి లోపాలను సరిదిద్ది అభివృద్ధిని ఎట్లా సాధిస్తాం అనేటటువంటి అంశాన్ని, కావలసినటువంటి అవసరాన్ని మీరు గమనించాలని నేను మనవి చేస్తున్నాను. అయితే నేను సబ్జెక్ట్‌కే పరిమితం అవుతాను. ఇది వైడ్ సబ్జెక్ట్ కాబట్టి మరలా అఖిలపక్షంలో డిబేట్ చేస్తే రెండు, మూడు గంటలసేపు మాట్లాడి నా సూచనలు యిచ్చి సహాయ పడడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఈ నీరు నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు గాని, డెల్టాకు గాని, కె.సి. కెనాల్‌కు గాని వున్నటువంటి ప్రాజెక్టుల ద్వారానే నీటిని విడుదల చేసి ఈ సాగునీటిని అందజేసి ఈ ప్రాంతంయొక్క అభివృద్ధికి లోపం రాకుండా చూసేదానిలో, సర్వీసులో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందింది అనేది నా అభిప్రాయం. కారణమేమిటంటే 2001,2002,2003 సంవత్సరాల నుండి వెంకటేశ్వరరావు గారు మినిష్టరుగా వున్నప్పటి నుంచి అఖిలపక్ష సమావేశంలో లేక ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కి నేను, నాతోపాటు చాలా మంది ఆ ప్రాంత సభ్యులు సలహాలిస్తున్నారు. రాను,రాను వర్షపాతం తగ్గిపోతున్న దృష్ట్యా, ఆల్మట్టి నారాయణపురం డ్యాం దృష్ట్యా అక్కడ నీరు ఎక్కువ నిల్వ అవుతున్నది. ఇక్కడ ఈ జలాశయాలలో నీటి మట్టాలను మనం సక్రమంగా నిర్వహించి విడుదల చేయాలి, లేకపోతే ప్రమాదం వస్తుందని చెప్పాను. అప్పుడు వెంకటేశ్వరరావు గారు హామీ ఇచ్చారు. ప్రకటన ఇచ్చారు. నాగార్జునసాగర్‌లో 530 వరకు జలాశయాల నీటిని వుంచేటట్లుగా ఏప్రియల్, మే మాసాలలో ఆ విధంగా వున్నటువంటి నీటిని జూన్, జూలైలో వదిలే పరిస్థితి కలుగజేస్తామని చెప్పి హామి ఇచ్చారు. కాని 2001లో ఈ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోలేదు. తిరిగి 2002లో ఆ ప్రమాదం జరిగింది. మరలా 2002 సంవత్సరంలో కూడా అఖిలపక్ష సమావేశం అయినప్పటి నుంచి నీళ్లు నిలువబెట్టని కారణం వల్లనే ఈ రోజు ఈ ప్రమాదం జరిగిందని మరలా మేము చెప్పాము. ఈ ఏటికైనా నీరు నిల్వబెట్టలేదంటే కొంతదూరమైనా ఇవ్వాలి. ప్రభుత్వం ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకొని ఇటు, అటు మొత్తం నల్గొండ జిల్లా, గుంటూరు జిల్లాలకు నీరు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొని ఆ తరువాత 15,20 రోజులలో నీరు ఆపుచేయడం మూలాన లక్షలాది ఎకరాలలో వేసినటువంటి పంట నష్టమై, కోట్లాది రూపాయలు నష్టపోయి రైతాంగం నష్టపోయి ఎన్నో ఇబ్బందులు పడినటువంటి పరిస్థితులు వచ్చాయి. ఆ తరువాత ఆరుదలలని, ఆరుతళ్లని ఇచ్చి నీరు వృధాచేసినటువంటి సంఘటన ఇది. ఇది ప్రభుత్వానికి ముందుచూపు లేనటువంటి విధానమా లేక పరిష్కరించడానికి డీప్‌గా ఆలోచిస్తున్న పరిస్థితా లేక నిపుణుల అఖిలపక్షాలతో ఆలోచించి చేస్తున్నటువంటి పరిస్థితి వుందా? ప్రభుత్వం కేవలం నిర్లక్షంగా లేకపోతే ఏదో దానికి అది జరిగే విధంగా దానిమీద మనసు పెట్టి ఆలోచించే పరిస్థితి లేదా అనేదానికి ఇది నిర్లక్ష్యం, ముందుచూపు లేనటువంటి కారణం, ఘోరవైఫల్యం వుంది అనడానికి వీలుంది. దీని వలన ప్రజలు బాధపడుతున్నారు. రైతాంగం ఎంతో నష్టపడుతుంది. ఆ తరువాత వచ్చేటటువంటి రియాక్షన్‌లకు ఆందోళనలు, సత్యాగ్రహాలు,ధర్నాలు, ప్రాంతీయతత్వాలనే పరిస్థితులు పెరిగాయి. వాటిని సరిచేయడమనేది ప్రభుత్వ ఉద్దేశ్యమా, కాదా? ఈ రోజున కూడా చెబుతున్నాను. దీనిని మీకు గుర్తు చేస్తున్నా ను. అంటే మినిమం డ్రా లెవెల్ ఏదైతే వుందో, నిపుణుల కమిటీ ఒకటి 834 శ్రీశైలంలో, 510 విధిగా నాగార్జునసాగర్‌లో వుంచాలని చెప్పి 1996లో మీరు గవర్నమెంట్‌లో వున్నప్పుడే నిర్ణయించారు. కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ లెవెల్స్‌ను మెయింటెయిన్ చేయలేదు. దానికి ఇబ్బంది ఏమిటనేటటువంటిది మీకు చెప్పాను. ఆ తరువాత ఈ రోజు కూడా క్రిష్ణా డెల్టాలోగాని, ఇక్కడ గాని పెంచలేకపోవడానికి కారణం ఏమిటి? దానికి ముందు ఒక విషయం చెప్పదలచుకున్నాను. క్రిష్ణా డెల్టా వరకు గాని, మొత్తం ఆంధ్ర దేశం వరకు గాని అప్పుడప్పుడు రైపేరియన్ రైట్స్ అని చెప్పి ఇటు వాళ్ల మీద, వీళ్ల వారి మీద గాని అందరికీ రైట్ వున్న సంగతి మొత్తం డెల్టా ప్రాంతం వారందరూ ఆలోచించవలసిన సంగతి. After hearing all the three states, the Krishna Waters Disputes Tribunal has declared that we are satisfied prima facie the reasonable requirements of all projects in operation or under construction as on September, 1960 should be preferred to contemplated uses and

should be protected. అంటే నాగార్జునసాగర్ కుడి, ఎడమల కాలువలకు ఎంత రైట్స్ వున్నాయో, డెల్టాకు కూడా అంతే రైట్స్ వున్నాయి. డెల్టాకు ప్రత్యేకమైనటువంటి రైట్ లేదు, ప్రత్యేకమైన ఆలోచన వున్నదని వాళ్లు ఆందోళన పడుతున్నారు. మీకు ప్రత్యేకముంటే మాకేమిటని చెప్పి తెలంగాణా ప్రాంతం ఆందోళన పడుతున్నది. ఈ విధంగా ఒక ప్రాంతం నుంచి సమగ్రమైన అవగాహన ఇవ్వడానికి ప్రభుత్వం ఎప్పుడైనా ప్రయత్నం చేస్తే రైపేరియన్ రైట్స్ అని కృష్ణా డెల్టా వారు అంటుంటే నాగార్జునసాగర్ వాళ్లు కూడా రైపేరియన్ రైట్స్ అని ఎప్పుడైనా అన్నారా? మంత్రిగారు అఖిలపక్షంలో ఎప్పుడైనా చెప్పారా? Is it not correct? అనే విషయం మీరు గమనించండి. ఈ రోజున మంత్రిగారికి ఇంకొక విషయం చెప్పాలి. మొన్న ఒక సభ్యుడు మాట్లాడుతూ తెలంగాణా పక్షపాతి అన్నారు. తెలంగాణా పక్షపాతి కాదు అని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ఆయన ఒకసారి తెలంగాణా విషయమే మాట్లాడడం మరచిపోయారు. నదిలోకి అధిక ప్రవాహాలు వచ్చి చేరినట్లయితే శ్రీశైలం రిజర్వాయరు నుండి యస్.ఆర్.బి.సి.టి.జి.పి. ఆయకట్టుకు సాగునీరు, కె.సి. కెనాల్‌కు అదనపు నీటిని విడుదల చేస్తామని అన్నారు. తెలంగాణాకు ఏమి చేయాలి? అంటే అదనపు నీరు వస్తే తెలంగాణాకు కూడా చేయాలి కదా. ఆ మాట కూడా రాస్తే ఏమి పోయింది. ఇదే నిర్లక్ష్యం అంటే. తెలంగాణాలో ఆందోళన తక్కువ వున్నదనా లేక తెలంగాణా అంటే భయంలేదనా ప్రభుత్వానికి. అంటే రాయలసీమ డెల్టా అంటే భయమా అనేటటువంటిది అనిపిస్తుంది. నేను కాదు అనేది. వారిని ఆపాలంటే మరి ఎలా చెప్పండి?

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : నేను ఏప్రాంత పక్షపాతిని కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా ........

శ్రీ కడియం శ్రీహరి : '' ఏయ్ నోర్మూసుకో, ఏం మాట్లాడుతున్నావు. కూర్చో. ''

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, శ్రీహరి గారు మా గౌరవసభ్యుడిని పట్టుకొని నోరుమూసుకోమనడం చాలా అన్యాయంగా వుంది. దయచేసి -- Please withdraw it. It is not correct.

శ్రీ కడియం శ్రీహరి : సార్, నేను వై.యస్. రాజశేఖరరెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా ను. ఈ శాసనసభలో వారు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు.

ఉ. 11.50

అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు ఈ శాసనసభలో సి.ఎల్.పి లీడర్. ప్రతిపక్ష నాయకుడు. ఆ కాంగ్రెస్ లెజిస్లేటర్స్ ఎవరెవరు, ఏమేమి మాట్లాడుతున్నారో మోనిటరింగ్ చేయవలసిన అవసరం బాధ్యత ఆయన పైన ఉంది. వాళ్లు శాసనసభలో ఏమేమి మాట్లాడుతున్నారో, పార్టీ స్టాండ్‌కి లోబడి మాట్లాడుతున్నారా లేకపోతే పార్టీకి నష్టం జరిగే విధంగా మాట్లాడుతున్నారా, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారా, జిల్లా, ప్రాంతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారా అనే విషయాన్ని అనలైజ్ చేసి as an elderly man he has to guide his Members. ఆ బాధ్యత నుండి వారు తప్పుకున్నారు, మేము చాలా రోజుల నుండి చూస్తున్నాము. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు, వాళ్ల ఇండిపెండెంట్ వ్యూస్ చేబుతున్నారో లేక ఏ రకమైన వ్యూస్ చెబుతున్నారో మాకు అర్థం కావడం లేదు. మొన్న ఒక శాసనసభ్యుడు మాట్లాడుతూ, తెలంగాణా పక్షపాతం వహిస్తున్నారా అని అడిగాడు, అదే పార్టీకి చెందిన ఇంకొక శాసనసభ్యుడు

లెగిసి తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారని మాట్లాడారు. తెలంగాణాకు అన్యాయం చేసేది వాళ్లే. తెలంగాణా పట్ల పక్షపాతం చూపించేది కూడా కాంగ్రెస్ పార్టీ వారే. తెలంగాణాకు అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. నేను భారీ నీటిపారుదల శాఖామంత్రిగా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూడాలని, అన్ని ప్రాంతాలకు సరైన న్యాయం చేయాలని, వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో నేను, ప్రభుత్వం ముందుకు వెళ్తున్నాము. నేను సి.ఎల్.పి లీడరు గారిని కోరేదేమిటంటే, ఈనాడు జరుగుతున్న చర్చపైన వాళ్ల మెంబర్లను గైడ్ చేయమని అడుగుతున్నాను. వాళ్ల పార్టీ స్టాండ్ బయటకి వచ్చే లాగా చూడమని అడుగుతున్నాను. అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ఉందని, వారి వైపు నుండి కన్స్ట్రక్టివ్‌గా సూచనలు చేస్తే తప్పకుండా దానిని రిసీవ్ చేసుకోడానికి మేము సిద్ధముగా ఉన్నాము. అలా కాకుండా ఎవరు పడితే వాళ్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు. అది కాంగ్రెస్ పార్టీకి మంచిది కాదు.

(శ్రీ పాల్వాయి గోవర్ధన రెడ్డిచే అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇది మీరు గమనిస్తున్నారు కదా! మా సభ్యుడు ఏదో ఇంటరప్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తే మైక్ దగ్గర శ్రీహరి గారు నోరుమూసుకోమని మా సభ్యుడిని ఉద్దేశించి మాట్లాడారు. అది విత్‌డ్రా చేసుకోమంటే, అది తప్ప మిగిలిన విషయాలు మాట్లాడారు. నా బాధ్యతల గురించి మాట్లాడారు కాని నోరుమూసుకునే మాట విత్‌డ్రా చేసుకునే ఆలోచన ఆయనకు రావడం లేదు. ఇది న్యాయమేమో గమనించండి. కాంగ్రెస్ శాసనసభా నాయకుడు వాళ్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుకోడానికి పూర్తిగా అవకాశాలు ఇస్తున్నారని శ్రీహరి గారు నా బాధ్యతల గురించి చెప్పారు. ఇటువంటి సంధర్భాలు రావడానికి నూటికి నూరు పాళ్లు ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క విధానం తప్ప మరొకటి కారణం కాదు కదా! ఏ ఏ ప్రాంతాలకు సంబంధించిన అవసరాలుంటాయో, ఏ ఏ ప్రాంతాలకు సంబంధించిన ఇబ్బందులుంటాయో మొన్న సెప్టెంబర్ రెండవ తేదీన అఖిలపక్ష సమావేశానికి పిలిచారు. ఆ సమావేశంలో వారు ఏమి చెప్పారో, ఇవ్వాళ మాకు ఇచ్చిన నోట్‌లో ఏమి ఇచ్చారో గుర్తుచేసుకోమనండి. ఆ సమావేశంలో మేము చాలా క్లియర్‌గా చెప్పాము. First let the Government come out with the Policy Statement. ఉన్న పరిస్థితులు ఏమిటి? వారు ఏమి చెబుతున్నారు అనే విషయాన్ని గురించి, వారు అడిగినప్పుడు మేము ఒకే మాటకు ఒప్పుకున్నాను. ఎక్కడైనా కూడా ఉన్న అవైలబుల్ వాటర్‌లో డ్రింకింగ్ వాటర్‌కు మొట్టమొదటి ప్రిఫరెన్స్ ఇవ్వాలి, డ్రింకింగ్ వాటర్ తరువాత స్టాండింగ్ క్రాప్‌ను రక్షించడానికి రెండవ ప్రిఫరెన్స్ ఇవ్వాలి. దాంట్లో ఏ కొంచం కూడా తప్పు పట్టడం లేదు. కాని వారు ఇచ్చిన నోట్‌లో ఆ రోజు ఏమి చెప్పారంటే, స్టాండింగ్ క్రాప్ కృష్ణా డెల్టా లోనే ఉంది నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌లో కాని లెఫ్ట్ కెనాల్‌లో లేదు, వారి దగ్గర నుండి క్రాప్స్ కోసం ఇవ్వాలని చెప్పి డిమాండ్ లేదు, వాళ్లు ఆల్‌రెడీ ఐ.డి క్రాప్స్ వేసుకున్నారు అనే పద్ధతిలో మాట్లాడారు. మేము దీనికి ఒప్పుకున్నాము. డ్రింకింగ్ వాటర్‌కు మొట్టమొదటి ప్రిఫరెన్స్ , స్టాండింగ్ క్రాప్ ఎక్కడ ఉన్నా కూడా దానిని సేవ్ చేయడానికి రెండవ ప్రిఫరెన్స్ ఇవ్వడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదని చెప్పాము. కాని దానిని డిస్ట్రాయ్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. ఆ రోజు మేము క్లియర్‌గా ఒక్కటి అన్నాము. ఏ ఏ ప్రాంతాలకు సంబంధించిన హక్కులు ఏమిటి? ఏ ఏ ప్రాంతాలకు సంబంధించిన అవసరాలు ఏమిటి అనే విషయాన్ని come with a white paper అని అడిగాము. ఈ మాట మేము అడిగామా,లేదా అండి! వారు ఆ విధంగా ఒక వైట్ పేపర్ ఇచ్చి, ఈ ప్రాంతానికి సంబంధించిన హక్కు ఇది, ఈ ప్రాంతానికి సంబంధించిన అవసరం ఇది, హక్కు ఉన్న ప్రాంతాలకు సంబంధించి రైటో, రైపేరియన్ రైటో, లోయర్ రైపేరియన్ రైటో ఇవన్నీ కూడా ఇరిగేషన్ కోసమైనా కూడా, ఇరిగేషన్ కంటే కూడా ఎక్కువ అవసరం ఏమిటి? డ్రింకింగ్ వాటర్ కదా. ఇవన్నీ కూడా వారు ముందు పెట్టి, ఒక వైట్ పేపర్ తీసుకొని వస్తే బాగుంటుంది. ఆ పేపర్ తీసుకొచ్చిన తరువాత మమ్మల్ని చర్చకు పిలిస్తే తప్పకుండా మా అభిప్రాయం చెబుతామని చెప్పడం జరిగింది. కాని, వారు చేసింది ఏమిటి? రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన వాళ్లు మీ పార్టీ వాళ్లు మా పార్టీ వాళ్లందరూ మీదగ్గరకు వచ్చి శ్రీశైలం మినిమమ్ డ్రాయల్ లెవల్ 854 ఉండాలని చెప్పి శ్రీశైలం ప్రాజెక్ట్ కన్సీవ్ చేసినప్పుడు చెప్పారు. ఎట్టి పరిస్థితులలో 854 నిలబెట్టండి, 854 మెయిన్‌టెయిన్ చేయండని వాళ్లు అడిగితే తప్పకుండా మెయిన్‌టెయిన్ చేయడానికి సాయాశక్తులా కృషి చేస్తామన్నారు.

నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ వాళ్లు వెళ్లి మాకు కావలసిన 530 కావాలని చెబితే తప్పకుండా ఆ కార్యక్రమం చేస్తామని వాళ్లతో అంటారు. రైట్ కెనాల్‌కి సంబంధించిన వాళ్లు వెళ్లి అక్కడ కావాలని చెబితే వాళ్లకు చెబుతారు. కృష్ణా డెల్టాకి సంబంధించి రైపేరియన్ రైట్స్ అంటే ఖచ్చితంగా మీకు రైపేరియన్ రైట్స్ ఉన్నాయి, మిమ్మల్ని ప్రొటెక్ట్ చేస్తామని అంటారు. ప్రతిఒక్కరికీ హక్కులు ఉన్నాయి, అవసరాలు ఉన్నాయి, హక్కులు ఏమిటి? అవసరాలు ఏమిటి? ఉన్న పరిస్థితులలో మీరు ఏ మేరకు ప్రొటెక్ట్ చేస్తారు అనే విషయం చెప్పండి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వాళ్లు, తెలంగాణా ప్రాంతాలకు సంబంధించిన వాళ్లు మాట్లాడతారని అంటున్నారు. మాకు మాట్లాడే హక్కు తప్పనిసరిగా ఉంది. మా ప్రాంతాలకు సంబంధించి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆయా ప్రాంతాలకు సంబంధించి ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతాలకు సంబంధించిన అవసరాలను ఆ ప్రాంతాలకు సంబంధించిన ఇబ్బందులను గురించి మాట్లాడకపోడానికి మేము ఏమైనా ప్రజల చేత ఎన్నుకోబడని వాళ్లమా, లేకపోతే ప్రజలకు సంబంధం లేని వాళ్లమా. మీ పార్టీకి సంబంధించిన వాళ్లు కూడా మాట్లాడుతున్నారా లేదా. రాయలసీమకు సంబంధించిన భూమా నాగిరెడ్డి రాజీనామా చేస్తున్నానని చెప్పారా లేదా. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి మిర్యాలగూడ శాసనసభ్యులు తన రాజీనామా పత్రం పంపించారా లేదా. వారి కంటే ప్రతిపక్షంలో ఉన్న మాకు మాట్లాడవలసిన అవసరం ఎక్కువ ఉంది. ప్రభుత్వ పరంగా ఏ ఏ మేరకు చేస్తారో చెప్పండి. వారు ఇచ్చిన నోటులో తప్పుడు సమాచారం చెబుతున్నారు, అక్కడ జరిగింది ఒకటైతే మీరు మరొకటి రాస్తున్నారు. వారు గవర్నమెంట్ ముందు రెస్పాన్సిబులిటీ తెలిసి వ్యవహరించండి. ఉన్న పరిస్థితి ఏమిటో let them come with a white paper with a detailed note. ఏమేమి చేయగల్గుతారు, ఏమి చేయలేము, మినిమమ్ డ్రాయల్ లెవల్స్ ఏ మేరకు పెట్టవలసిన అవసరం ఉంది, పెడతారా లేదా? ఇవన్నీ కావాలి. అన్నింటి కంటే ముఖ్యంగా పోయిన సంవత్సరం ఆగష్టు 15న క్వాలిటీ పవర్ అన్ని గ్రామాలకు ఇస్తామని చెప్పారు. గ్రామాలలో సామాన్య గృహస్తులు 24 గంటలు కరెంట్ కావాలని ఎవరైనా ఏడ్చారా? గ్రామంలోని వాళ్లు సాయంత్రం 6 నుండి 10 వరకు కరెంట్ ఉంటే చాలని కోరుకుంటున్నారు. ఆగష్టులో పెద్ద వేసవి కూడా కాదు. క్వాలిటీ పవర్ ఇవ్వాలని చెప్పి అంతకు ముందు పాత ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మంత్రి గారు ఫోటోలు తీయించుకున్నారు కొత్తగా 24 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ముగించండి, చాలా మంది సభ్యులున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఉన్న నీళ్లు మొత్తానికి మొత్తం వదిలేసి మళ్లీ ప్రాజెక్టులలో నీళ్లు లేక ఆల్మట్టి కట్టాలని మరచిపోతారు. వర్షాలు తక్కువ పడితే ఏమి చేయాలో అనే ఆలోచన మీరు మరచిపోతారు. పూర్తి స్థాయి నెగ్లిజెన్స్‌లో మిమ్మల్ని మించిన వారు మరొకరు లేరు. ప్రపంచం మొత్తం మీద సర్టిఫికేట్ ఇవ్వాలి, ఇంత పెద్దఎత్తున నెగ్లిజెన్స్ మీరు చేయగలిగారు. ఈ భూప్రపంచంలో ఏ ప్రభుత్వం చేయనంత నెగ్లిజెన్స్ మీరు చేయడం వల్లే రాష్ట్రంలో ప్రతిఒక్కరికి సమస్య వస్తుంది. కృష్ణా డెల్టాకి, లెఫ్ట్ కెనాల్‌కి, రైట్ కెనాల్‌కి, రాయలసీమ, కె.సి.కెనాల్‌కి సమస్యలు వచ్చాయి. అన్ని సమస్యలకు ప్రధాన కారణం మీరు తప్ప మరొకరు కాదు. ఇప్పటికీ కూడా you come with a white paper. ఫలానా విధంగా మేము చేస్తాము, మేము చేయలేము అనే విషయం చెప్పాలి.

మ. 12.00

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, సోదరులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు నాకు మంచి మిత్రులు. వారిని ఉద్దేశించి ఒక మాట మాట్లాడాను. దానిని విత్‌డ్రా చేసుకుంటున్నాను. అధ్యక్షా, ప్రభుత్వానికి బాధ్యత ఉంది, ప్రతిపక్షానికి బాధ్యత లేదు అనే విధంగా సి.ఎల్.పి నాయకులు వారి ప్రసంగంలో అనడం జరిగింది. నేను సూటిగా జానా రెడ్డిగారిని అడిగాను. అంతే సూటిగా వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారిని అడుగుతున్నాను. అయ్యా, కృష్ణా నదిలో నీటికే పరిమితం ఇది, ఈ రోజు పరిస్థితి ఇది, దీని పైన మీ పార్టీ పరంగా నీటిని ఏ విధంగా వినియోగించుకోవాలి అనేది చెబితే, ఆ సూచనలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మీ సూచనలు పరిగణనలోకి తీసుకుని నీటి వినియోగానికి పోతాము అని స్పష్టంగా చెప్పాము. సెప్టెంబర్ 2వ తేదీన అఖిల పక్ష

సమావేశం జరిగింది. దానికి డి. శ్రీనివాస్ గారు, రాజశేఖర రెడ్డిగారు, రోశయ్య గారు వచ్చారు. ఆ రోజున వారు ఇంతకు ముందు చెప్పిన విధంగానే రెండు ముఖ్యమైన విషయాల మీద ఏకాభిప్రాయం కుదిరింది. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధానంగా కృష్ణ మీద ఆధారపడి త్రాగు నీటి అవసరాలు గల మహబూబ్ నగర్, ఖమ్మం, గుంటూరు, ప్రకాశం, నల్గొండ,కృష్ణ ఆరు జిల్లాలు, శ్రీశైలం ప్రాజెక్టు మీద ఆధారపడిన శ్రీశైలం దేవస్థానం, పట్టణం, వాటికి అవసరమైన మేరకు త్రాగు నీరును నిలువ ఉంచుకుని, మిగతాది కృష్ణా డెల్టాలో స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడడానికి నిర్ణయం తీసుకుని, కృష్ణా డెల్టా స్టాండింగ్ క్రాప్స్‌కి అఖిల పక్ష సమావేశంలో మీరు చేసిన సూచనల ప్రకారమే చేశాము. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారమే డ్రింకింగ్ వాటర్‌కు ఒక వైపున నీరు నిలువ చేసుకుంటూ, మరొక వైపున కృష్ణా డెల్టాలో స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నాము. అయిత ప్రభుత్వానిది నిర్లక్ష్య వైఖరి, బాధ్యత లేదు, నిర్వహణలో ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని చెప్పిన రాజశేఖర రెడ్డిగారూ, మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ రెండు మీ దృష్టికి తెస్తున్నాను. వారు ఈ మధ్యన అవనిగడ్డకు వెళ్లారు. అక్కడ నుంచి మచిలీపట్నం వెళ్లి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. డెల్టాకు సాగు నీరు ఇవ్వకపోతే ఎట్లా? 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వకపోతే ఎట్లా? నీరు ఇవ్వాలి అని అక్కడ మాట్లాడారు. అక్కడే పులిచింతలకు మేము వ్యతిరేకం కాదు. ఒకరిద్దరు కాంగ్రెస్ సభ్యులు మాట్లాడినా, ప్రభుత్వం దానిని పరిగణనలోకి తీసుకునే అవసరం లేదు, అది కాంగ్రెస్ పార్టీ స్టాండ్ కానే కాదు, పులిచింతల చేపట్టలేక ప్రభుత్వం అనవసరమైన మాటలు మాట్లాడుతున్నది అని ఈ రకంగా రెండు రకాల స్టేట్‌మెంట్స్ చేశారు. ఆ తరువాత వారు 11 సెప్టెంబరున కర్నూలుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జనజాగరణలో వారు పార్టిసిపేట్ చేశారు. అక్కడన్నారు. శ్రీశైలం రిజర్వాయరులో 854 అడుగుల ఎం.డి.డి.ఎల్ మెయిన్‌టెయిన్ చెయ్యాలి, 854 అడుగులకు దిగువన శ్రీశైలం రిజర్వాయరు నుంచి నీరు తీసుకుపోరాదు అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఓ.కె. నేను రాజశేఖర రెడ్డిగారిని అడుగుతున్నాను. 854 అడుగుల లెవెల్‌ని శ్రీశైలంలో మెయిన్‌టెయిన్ చేసి, ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా డెల్టాకు నీరు తీసుకుపోవడం ఎట్లాగో అర్థం కావడం లేదు. వారు కొంచెం వివరించాలని కోరుతున్నాను. ప్రతిపక్షంలో గల పార్టీ, ఆ పార్టీ రాష్ట్ర ప్రతిపక్ష నేత గా వ్యవహరిస్తున్న పెద్ద మనిషి రెండు ప్రాంతాలలో రెండు విభిన్నమైన ప్రకటనలు చేసి, ప్రభుత్వానిది బాధ్యత, మాకు మాత్రం బాధ్యత లేదు అని తప్పించుకునే ప్రయత్నం చెయ్యడం, ఈ స్టేట్‌మెంట్స్ మీద కనీసం వివరణ ఇవ్వకపోవడం అంటే మేము ఏం అర్థం చేసుకోవాలి? కాంగ్రెస్ పార్టీకి ప్రాంతీయ విబేధాలు రెచ్చగొడుతోందా, లేక తెలుగుదేశం పార్టీ రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నం చేస్తోందా దయ చేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణా నది జలాల పంపిణీ, వినియోగం విషయంలో మనందరం కూర్చుని మాట్లాడుకుందాము.ట్రిబ్యునల్‌కు పోయే ముందు అఖిల పక్షం ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. దానిపై నిపుణుల కమిటీ వేశాము. రాజకీయ పార్టీలన్నిటినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని ట్రిబ్యునల్‌కు పోయే ముందు అందరి అభిప్రాయాలు తీసుకుని, స్పష్టమైన అవగాహనతో, ఏకాభిప్రాయంతో ట్రిబ్యునల్ ముందుకు వెళ్లాలనీ, రాష్ట్ర ప్రజలకు గండి కొట్టరాదని, దెబ్బ రాకూడదనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం కృష్ణా నదిలో గల నీటిని ఏ విధంగా వినియోగించుకోవాలి అనే విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటి, దానికి వారు ఇచ్చే డైరెక్షన్ ఏమిటి అనేదానిలో స్పష్టత ఉండాలి. ఆ స్పష్టతతో ఇప్పుడయినా రాజశేఖర రెడ్డిగారు బయటకు రావాలి. దాని వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగం ఉంటుంది. రైతాంగానికి ఉపయోగం ఉంటుంది. అట్లా కాకుండా ఎవరి ప్రాంతానికి సంబంధించి వారు, ఏ జిల్లాకు సంబంధించిన వారు ఆ జిల్లా ప్రయోజనాలు, ఏ నియోజక వర్గానికి చెందిన వారు ఆ నియోజక వర్గ ప్రయోజనాల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవచ్చు అంటే అది వారి విజ్ఞత అనుకుంటే మాట్లాడేదేం లేదు. ఇప్పటికయినా వారు స్పష్టతతో బయటకు రావాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రతిపక్షానికీ బాధ్యత ఉంది. పరిపాలిస్తున్న వారు ఏ విధంగా మెయిన్‌టెయిన్ చెయ్యాలి నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలను అనేది బాధ్యత వహించాలి. తరువాత ప్రతిపక్షాల వారు ఏవయినా తప్పులుంటే అడుగుతారు. కానీ ఇక్కడ మీరు ఈ సంవత్సరానికి వచ్చి, అంతా అయిపోయిన తరువాత 'చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు' గా ఏం చెబుతారు? లాస్ట్ ఇయర్ శ్రీశైలం జలాశయం మంత్లీ రెవ్యూ

చెయ్యమనండి. 2001-02లో జూన్ 1వ తేదీన 801 అడుగుల నీటి మట్టం ఉంది కదా? తరువాత 800 అడుగులు ఉంది. తరువాత మళ్లీ 800 అడుగులు ఉంది. జులై 16కి 794 అడుగులు ఉంది. అంటే నీరు విడుదల చేసినట్లే కదా శ్రీశైలం నుంచి? మినిమం డ్రాయల్ లెవెల్ ప్రభుత్వం జి.వొ ఇచ్చిన ప్రకారం 834 అడుగులు ఉండాలి. దానిని కూడా ఖాతరు చెయ్యకుండా వారు ఇచ్చిన జి.వొనే వారు వయెలేట్ చేసి 2000-01లో జూన్ 1వ తేదీకి మినిమం డ్రాయల్ లెవెల్ 801 అడుగులు తీసుకున్నారు. సరే అక్కడికయినా ఉంచారా అంటే అదీ లేదు. జులై 16న మళ్లీ 794 అడుగులు ఉందంటే దాదాపు 16 అడుగులు తీశారు. మళ్లీ ఆగస్ట్ 1వ తేదీకి 753 అడుగులకు తీశారు. ఆగస్ట్ 16వ తేదీకి 770 అడుగులకు పెరిగింది ఇన్‌ఫ్లోస్ వచ్చి. సెప్టెంబర్ 1వ తేదీకి 837 అడుగులకి పెరిగింది. అంటే మినిమం డ్రాయల్ లెవెల్ కంటే క్రిందకు తీసుకోకపోతే అప్పుడే 834 అడుగులు 2002-03లోనే మెయిన్‌టెయిన్ అయ్యేది. సెప్టెంబర్ 16న 837 అడుగుల నుంచి 738 అడుగులకు తెచ్చారు.
మ.12.10

అక్టోబర్ 1 వతేదికి 799 అడుగులకు తీసుకువెళ్లారు. అక్టోబర్ 16కి 815 అడుగులు ఇన్‌ఫ్లోస్ వచ్చాయి. మళ్లీ నవంబర్ ఫస్ట్‌కి 839 అడుగులు పెరిగింది. మళ్లీ నవంబర్ 16కి 819 అడుగులకు తీసుకు వెళ్లారు. డిసెంబక్ 18కి 806 అడుగులు, డిసెంబర్ 16కి 808 అడుగులు. జూన్ ఒకటికి 807 అడుగులు . అంటే జూన్ 2003 సంవత్సరానికి 760 అడుగుల నీటి మట్టానికి డెడ్ స్టోరేజ్ లెవెల్‌కి తీసుకువెళ్లారు. మేమైతే ముఖ్యమంత్రిని ఈ సంవత్సరం కలిశాము. ఆ రోజున సెప్టెంబర్ 15 వరకు పవర్ జనరేట్ చేయకుండా నిలుపుతామని చెప్పి కాంగ్రెసు వారు తెలుగుదేశం వారు అందరూ కలిసి రిప్రజెంట్ చేసినప్పుడు చెప్పారు. ఆ రోజు వరకు నిలిపి ఉంటే 854 అడుగులకు వచ్చి ఉండేది. 854 అడుగుల నుంచి మీరు క్రిందకు నీళ్లు తీసుకుపోయినా కాని, రాయలసీమ కాని అటు తెలంగాణా లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కాని ఏ తగాదాలు లేకుండా నాగార్జున సాగర్‌లో కూడా 510 అడుగులకి మెయిన్‌టెయిన్ అయి ఉండేది. ఇక్కడ కూడా 854 అడుగులు మెయిన్‌టెయిన్ అయి ఉండేది. అంటే దాదాపు 2000-01 సంవత్సరంలో 300 టిఎమ్‌సిల నీరు డ్రా చేసి ఉండే వారు. డ్రా చేయకుండా మెయిన్‌టెయిన్ చేసి ఉంటే - పది పదిహేను సంవత్సరాల క్రింద ఎమ్‌డిడిఎల్ క్రింద డ్రా చేశారని మీరు మమ్ములను అనవచ్చు. ఆ రోజులలో పరిస్థితులు వేరు. అప్పటికి ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణం కాలేదు. మహారాష్ట్ర లో ప్రాజెక్టు నిర్మాణంకాలేదు. నీళ్లు వస్తున్నాయి కాబట్టి ఎఫ్‌ఆర్‌ఎల్‌కి డ్రా అయ్యాయి. మీరు నాలుగు సంవత్సరాల వరకు నిద్ర మేల్కొనకుండా, వాటి మీద దృష్టి సారించకుండా వైఫల్యం చెంది, మీరు చెప్పండి, సిపిఎమ్ వారిని చెప్పండి అని అంటున్నారు. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం అంటారు. ఆంధ్ర మాట్లాడతారు, తెలంగాణా మాట్లాడాతారు అంటే ఇది అసందర్భంగా ఉంది. నూటికి నూరు పాళ్లు ప్రభుత్వం ఎమ్‌డిడిఎల్ మెయిన్‌టెయిన్ చేయకపోవడం వల్ల ఈ దౌర్భాగ్య పరిస్థితి ఉందని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. వైఫల్యాలు మీ వైపు పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను అడిగితే ప్రయోజనం ఏమి ఉంటుంది? డే టు డే యాక్టివిటీస్ చేయవలసింది మీరు. మీరు వైఫల్యం చెందారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఆ రోజు మా పార్టీ వారు వచ్చారు. ఇంకా మైసూరా రెడ్డి గారు వచ్చారు. ఆ రోజు వారు జి.ఓ 69 గురించి చెప్పారు. అదే మాదిరిగా లెవల్స్ పెంచండి, లెవల్స్ పెంచితే నీళ్లు ఉపయోగపడతాయి, పైన ఉంటే మీకు కూడా ఉపయోగం - ఎందుకంటే ఒకవేళ లెవల్స్ పెరిగి సెప్టెంబర్ 15 లోపల వర్షం పడితే ఆ నీళ్లు వచ్చిన తరువాత అక్కడ మీకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. పైన నీళ్లు ఉన్నప్పుడు నాగార్జునసాగర్ ఏదైతే కృష్ణా డెల్టాని కాపాడుకోవచ్చు అని చెప్పారు. ఇప్పుడు కూడా ఆలోచిస్తే కృష్ణా డెల్టాలో ఆ రోజు నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆల్ పార్టీ మీటింగ్‌లో కూడా చెప్పాను. క్యాచ్‌మెంట్ ఏరియాలో ఏదైతే మనం ఇప్పటికి వాడింది కృష్ణా డెల్టాకు 29.56 టి.ఎమ్.సి లు వాడితే ఇందులో 21 టిఎమ్‌సిలు నాగార్జునసాగర్‌కి ప్రకాశం బ్యారేజ్‌కి మధ్యలో వచ్చిన నీళ్లు మున్నేరు పై నుంచి వాటర్ వచ్చాయి. 8.54 మాత్రమే నాగార్జునసాగర్ నుంచి రిలీజ్ చేశాము. ఈ రోజు చెబుతారు. ఈ రోజు చెప్పడం కాదు. ఆ రోజు కూడా నేను చాలా స్పష్టంగా చెప్పాను. మొదటి రోజే చెప్పాను. ఈ సంవత్సరం కరవు ఉంది. వర్షాలు రావడం లేదు. వర్షాలు వచ్చి ఉంటే సక్రమంగా జరిగేది. ఈ

పరిస్థితి ఉన్నప్పుడు ఎక్కడ నీలుంటే అక్కడ మెట్ట పైర్లు వేయమని రెయిన్‌ఫెడ్‌కు వెళ్లమని పదే పదే రిక్వెస్ట్ చేయడం కాకుండా యాభై శాతం సీడ్ సబ్సిడీకి ఇచ్చాము. ఎక్కడ వీలైతే అక్కడ వర్షాల మీద ఆధారపడకుండా వెళ్లమన్నాను. నాగార్జున సాగర్ లెఫ్ట్‌లో కాని రైట్‌లో కాని ముందుకు వెళ్లాము. ఒక కృష్ణా డెల్టాలో మాత్రం వాటర్ లాగింగ్ ఏరియా ఉండడం వల్ల భూమి కూడా ఏ మాత్రం మెట్ట పైర్లు వేయలేరు. ఆ విధంగా కరవులో కొంతమంది మాత్రం కొంత వర్షపు నీరు వచ్చి కొద్ది మంది మాత్రం దాని పైన నారుమళ్లు వేశారు. ఆ విషయాలు ఆల్‌పార్టీ మీటింగ్‌లో చెప్పాను. మైసూరా రెడ్డిగారు వచ్చినప్పుడు మా పార్టీ వారు వచ్చినప్పుడు చాలా స్పష్టంగా చెబుతూ నేను తప్పకుండా సెప్టెంబర్ 15 వరకు ప్రయత్నం చేస్తానని చెప్పాను. మైసూరా రెడ్డిగారు 69 జి.ఒ. గురించి అడిగారు. 15వరకు వెయిట్ చేయండన్నారు. ఒకవేళ నీళ్లు వస్తే 854 టిఎమ్‌సి నీరు వచ్చిందంటే అక్కడి నుండి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెబితే నేను తప్పకుండా ప్రయత్నం చేస్తాను, ఈ రోజు పవర్ జనరేషన్ స్టాప్ చేస్తాము, అయితే కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోతే నారుమళ్లు ఎండిపోతే మేము కాపాడలేమని ఆ రోజు చెప్పాను. యస్ డెఫినెట్‌గా చెప్పాను. నేను మీకు ఎప్పుడూ కూడా హామీ ఇవ్వలేదు. ఆల్‌పార్టీ మీటింగులో కూడా చెప్పాను. ఎక్కడా కూడా అస్పష్టత లేదు. మిస్సింగ్ మ్యాటర్స్ లేవు. ఆల్‌పార్టీ మీటింగ్‌లో కూడా రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నారు. ఇంకా మిగిలిన వారు వచ్చారు. కనీసం అక్కడ వేసిన పంటలకు కొన్ని నీళ్లు ఇస్తే సప్లిమెంట్ చేస్తే , కొన్ని నీళ్లు క్రింద జనరేట్ అయినప్పుడు ఏది భావ్యమో మీరే ఆలోచించమని ఆరోజు కూడా చెప్పాను. మీ దగ్గర మొహమాటం లేదు. మీరు ఆల్‌పార్టీకి రాలేదు. ఈ రోజు టిడిపి రాజకీయం చేయడం లేదు. ప్రభుత్వం రాజకీయం చేయడం లేదు. మీరు కావాలని ఆ జిల్లాకు , ఆ ప్రాంతానికి రాజకీయం చేస్తూ తిరిగి మమ్ములను మాట్లాడమంటే భావ్యం కాదు. రాష్ట్ర ప్రజానీకం మొత్తం వాచ్ చేస్తున్నారు. వాస్తవాలు చూస్తున్నారు. అన్నీ చూసిన తరువాత కృష్ణా జిల్లాలో నీళ్లు ఇవ్వలేదని , ప్రకాశం జిల్లాకు వెళ్లి ఆందోళన చేస్తారు. అదే మాదిరిగా నల్గొండకు పోతే పెద్ద బంద్ కాలఫర్ చేస్తారు. రాయలసీమకు వెళ్లి ఇక్కడి నుండి నీళ్లు వదల కూడదని ఇది ఎటు తిరిగి మీ పార్టీ అని, మా మీద మాట్లాడడం భావ్యం కాదు. మాకు చాలా స్పష్టత ఉంది. ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ఉంది. ఏదైనా ఉంటే మీలో అనైక్యతతో , మీలో రాజకీయాలతో రాష్ట్రాన్ని దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టాలని అనుకుంటున్నారు. జిల్లా, జిల్లాకు రాజకీయాలు చేస్తున్నారు. ఇది మంచిది కాదు. మీరు గట్టిగా అరిస్తే ఏదో అయిపోతుందని కాదు. దయచేసి అర్థం చేసుకోండి. దటీజ్ రికార్డెడ్. ఈ క్రైసిస్ వచ్చిన తరువాత నేను ఒక్కోసారికి మిమ్మల్ని పిలిపించడమే కాదు. జిల్లాల్లో జరిగింది కాని, కర్నాటకకు పోవడం కాని మేము ఒకటే ఆలోచించాము. కృష్ణా జిల్లాలో ఆ డెల్టాను కాపాడుకొని త్రాగడానికి నీళ్లు ఇచ్చి అక్కడి నుండి నీళ్లు వస్తే నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కాని, రైట్ కెనాల్ కాని అదేమాదిరిగా శ్రీశైలం వెలుగోడుకి ఏ విధంగా నీళ్లు తీసుకుపోవాలో ఆలోచిస్తున్నాము. మేము అన్నీ ఆలోచిస్తున్నాము. అందుకే, అధ్యక్షా, ఈ రోజు కూడా మీరు చూస్తే ఎంత నీళ్లు అవసరమైతే కృష్ణా డెల్టాకు అంతే నీళ్లు పంటలు కాపాడుకోవడానికి ఇస్తాము. రెండు రోజుల ముందు వర్షాలు పడ్డాయి. పదిహేను వేల క్యూసెక్కుల నీరు వచ్చాయి. ఆ నీరు సముద్రానికి పోకుండా అన్ని కాలువలలోకి పాస్ చేశాము. ఆ విధంగా నాగార్జున సాగర్ నీళ్లు స్టాప్ చేశాము. శ్రీశైలం కంట్రోల్ చేస్తున్నాము. ఆ విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆలోచిస్తుంటే ఇది కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. ఇప్పటికైనా మీ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉంటే చెప్పండి. మేము దానిని కూడా ఆలోచన చేస్తాము. సాధ్యాసాధ్యాలను ఆలోచించి ఆ విధంగా చేస్తాము. జిల్లాకు ఒక పార్టీ, ప్రాంతానికి ఒక పార్టీ మనిషికి ఒక పార్టీ పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే పరిస్థితి తీసుకురావద్దని మరొక సారి కాంగ్రెసు పార్టీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః నేనైతే గట్టిగా మాట్లాడలేదు. నేను ఎవరిని ఏమి మాట్లాడలేదు. ఉన్న విషయం దానిలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులున్నారు. మంత్రులున్నారు. మేము కూడా ఉన్నాము . ఇంకా ఇతర రాజకీయ నాయకులు, రైతు సంఘాలు ఉన్నారు. సెప్టెంబర్ 15 వరకు విద్యుచ్ఛక్తి జనరేట్ చేయకుండా నిలుపుతామన్నారు. నీళ్లు వదలము అన్నారు. సెప్టెంబర్ 15 వరకు ఉన్నారా, లేరా? కాని లేరు. లేనప్పుడు మమ్ములను అడగడం దేనికి? నేను అడుగుతున్నది బచావత్ ట్రిబ్యునల్‌లో కూడా ఎక్కడా కూడా నాగార్జున సాగర్, శ్రీశైలం కంబైన్డ్ టేబుల్సున్నాయి. దానికి ఒక విధానం ఉంది. ఆ విధానాన్ని

అమలు జరపకుండా ఉండక పోవడం వల్ల గత నాలుగు సంవత్సరాలుగా నష్టం జరిగింది. వైఫల్యాలు జరిగాయి. ఈ రోజు చెబుతున్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఏ విధంగా నాగార్జున సాగర్, శ్రీశైలం లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేశారు? ఏ విధంగా అమలు పరిచారో చెప్పండి. అవన్నీ చెప్పమంటే , చెప్పకపోతే ఎట్లా. సెప్టెంబర్ 15 వరకు నీళ్లు నిలుపుతామని అన్నారు. ఒకచోట పంటలు ఎండి పోతున్నాయి. ఇంకొ చోట పంటలు ఎండిపోతున్నాయంటే ఎలా?

ఒక విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పుడు ఇక్కడ రికార్డులు పరిశీలించండి. సర్ ప్రభుత్వం అంటే ఏమిటి? ప్రభుత్వం అంటే ప్రభుత్వమే. ప్రభుత్వం అందరికి. ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క ప్రభుత్వం ఉండదు. ముఖ్యమంత్రి ఈ ఫ్లోర్‌కి లీడర్. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రిగా, ప్రభుత్వపరంగా వారు సమాధానం చెప్పాలి. తెలుగుదేశం పార్టీ తరపున వారికి చెప్పే అవకాశం లేదు. తెలుగుదేశం పార్టీ తరపున మాట్లాడే వారు వేరే ఉంటారు. కాంగ్రెసు పార్టీ తరపున మాట్లాడే వారు, సిపిఎమ్ పార్టీ తరపున మాట్లాడే వారు, ఏరాజకీయ పక్షాల తరపున ఆ శాసనసభ్యులు మాట్లాడుతూ ఉంటారు. ప్రభుత్వం అంటే ముఖ్యమంత్రి. ఈ ఫ్లోర్‌కి లీడర్. సమాధానం చెప్పేటప్పుడు ప్రభుత్వం తరపున చెబుతారు. మీరు రికార్డులు చూడండి. వారు మాట్లాడారో లేదో.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః– వారు మాట్లాడలేదు. ఇంకా చాలా మంది శాసనసభ్యులు మాట్లాడేవారున్నారు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః గత నాలుగు సంవత్సరాలుగా టేబుల్స్ మెయింటెయిన్ చేయకుండా 15 వరకు నీళ్లు ఆపుతామని ఆపకుండా చేసి ఇప్పుడు రాజకీయం, రాజకీయం అంటే ఎట్లా? ప్రభుత్వం వైఫల్యం చెందిందా, లేదా? రాజకీయం మాట్లాడేది మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః జానారెడ్డిగారు మీరు కంక్లూడ్ చేయండి.
మ.12.20

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి. 5 నిముషాల్లో ముగించండని చెప్పినా చాలామంది చాలాసేపు మాట్లాడారు. ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడవలసి వుంది. ఈరోజే జవాబు కూడా యివ్వవలసి వుంది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి కన్‌స్ట్రక్టివ్ సజెషన్ కావాలని అడిగారు. కన్‌స్ట్రక్టివ్ సజెషన్ యివ్వడంకోసం నేను మాట్లాడడం మొదలుపెట్టినప్పుడే సభ డీవియేట్ అయింది. దాన్ని ప్రభుత్వం పరిమితం చేయలేదు. పరిమితం చేయండని మీకు గుర్తు చేస్తున్నాను. సభ్యులకు విజ్ఞప్తి చేసి ఆ వైపు మళ్లించడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి నా ప్రయత్నాన్ని, సలహాను మీరు రిసీవ్ చేసి సభకు అందేటట్లు చేయడంలేదు. కానీ యింటరప్షన్స్‌కు మాత్రం ఎలా చేసే పరిస్థితి విచారకరమైనది. సభ్యులందరికీ నేను చాలాసార్లు విజ్ఞప్తి చేశాను. నేను మాట్లాడుతున్న తరుణంలో కూడా చెప్పాను. ఒకటి, రెండు, మూడు విషయాలు వుంటే, ఏసభ్యులు చెప్పిన విషయాలైనా సరే మంత్రులు నోట్ చేసి అందరికీ సమాధానం చెప్పే విధానం వుంటే గందరగోళం వుండదు. ప్రతిసారి, సభ్యులు మాట్లాడినప్పుడల్లా మీకు వచ్చిన ఆలోచన వెంటనే చెప్పడం, చెప్పిన దానికి తిరిగి క్లారిఫికేషన్ మరొకరు అడగడం, క్లారిఫికేషన్ సరిగా లేదని మరలా లేవడం, ఇదంతా ఏమిటి? సభలో డిబేట్‌కు ఈ విధానంలో న్యాయం జరుగుతుందా? సభకు న్యాయం జరగడంలేదని నేను చెబుతున్నాను. మా సభ్యులందరి సమయాన్ని తలా రెండు నిముషాలు తగ్గించి , ఆ సమయాన్ని తీసుకొని తమకు సహకరించే ప్రయత్నం చేస్తాను. ఈ సబ్జెక్ట్‌పై అరగంట కాదు, కనీసం

మూడు గంటలు యిచ్చినా ఈ సబ్జెక్ట్‌కు సరిపోదు. కృష్ణా వాటర్ సమస్యను, కేవలం రిలీజియన్‌కు సంబంధించిన దాన్ని మొత్తం డిబేట్ చేసింది. ప్రభుత్వం దీన్ని రిసీవ్ చేసుకొని పరిష్కారం చేయడానికి తయారుగా వుందో, లేదో ప్రభుత్వానికే తెలియదు. మనం మాట్లాడుతున్న విషయం వారికి తెలియదు. రెండు వైపులా అట్లాగే వుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: పెద్ద మనిషిగా మాట్లాడుతున్నప్పుడు, గడచిన రెండు నెలల్లో జరిగిన వాస్తవాలను ఎనలైజ్ చేసుకొని, ఎవరెవరు దీన్ని రాజకీయం చేస్తున్నారో చెప్పగలుగుతే నేను సంతోషపడేవాడిని. ఇద్దరినీ ఒకే గాట కట్టి పెద్దమనిషిగా మాట్లాడడం కరెక్ట్ కాదు. పేపర్లలో అన్ని విషయాలు వస్తున్నాయి. మీరు చూసి చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి: ముఖ్యమంత్రిగారూ, రాజకీయాలకు పోవద్దు. నేను చెప్పింది ఏమంటే కెసి కెనాల్, డెల్టా మరియు నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వల నీటి పరిస్థితి, జల సమస్య విషయం ఏమిటి? నీరు యిస్తారా లేక యివ్వరా? ఇవ్వకపోతే రైతులకు ఏమి చెబుతారు? వారి ఆందోళన విషయం ఏమిటి? నోట్ అంతవరకే పరిమితం అయింది. కానీ యిక్కడ మాట్లాడిన వారందరు కృష్ణా బేసిన్, క్యాచ్‌మెంట్ ఏరియా, తెలంగాణాకు అన్యాయం, రాయలసీమయొక్క అవసరాలు, ఇవన్నీ మాట్లాడితే ఆ సబ్జెక్ట్ అంతా మీరు స్వీకరించడానికి సిద్ధంగా వున్నారా? ఈ డిబేట్ అంతా స్వీకరించడానికి సిద్ధంగా వున్నారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం సబ్జెక్ట్‌ను పరిమితం చేసి సభ్యులకు తెలియపరచవలసివుండగా ఆ విధంగా తెలియపరచకుండా అంతా ఎలా చేసి సభ్యులను గరదరగోళంలోకి నెట్టారనేది నా భావన. ఆరోపణ అంటే భావ్యంగా వుండదని భావన అంటున్నాను. ఈవిషయం దీనికే పరిమితం అవుతుందా? ఇంతమంది యిన్ని మాట్లాడిన తరువాత యిక్కడ జరిగింది న్యాయమో , అన్యాయమో అనే అంశం ఒక్కమాటతో చెబితే సరిపోదు. ఈ లోపల యింటరప్షన్స్ జరిగాయి. ప్రభుత్వం యిచ్చిన నోట్ చూశాము. అదనపు జలాలు వస్తే రాయలసీమకు వొదులుతాము, డెల్టాకు వొదులుతాము అన్నారు కాని తెలంగాణా కుడి, ఎడమ కాల్వలకు ముందుచూపు లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వం జాగ్రత్తగా వుండాలని చెప్పడానికి చెప్పాను. పక్షపాతి అనేది కాదు. ఇటువంటి పాయింట్స్ మీద రెయిజ్ అవుతూ వుంటుంది ప్రాంతీయ దురభిమానం, వివక్ష, పక్షపాతం అనే అంశాలు. ప్రభుత్వం కేర్‌ఫుల్‌గా వుండాలని చెప్పడానికి చెప్పాను. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. డైరెక్షన్ చేయగలుగుతారా, లేదా అనేది ఆలోచన చేయాలి. ప్రభుత్వంలో వున్న వారు పరిష్కారానికి బాధ్యత వహించవలసి వుంటుంది. అది ప్రభుత్వ ప్రధాన బాధ్యత. కానీ ప్రతిపక్షం కూడా సహకరించవలసి వుంటుంది. అందువల్ల మీరు ఏమి బాధ్యత వహించదలచుకున్నారో, ప్రభుత్వం ఏమి సహకారం కోరుతుందనే విషయం స్పష్టంగా అర్థం కావాలి. అది అర్థం అవుతే వారి సహకారం ఎలా వుంటుందో వారి పార్టీ తరఫున వారు చెబుతారు. ఈనాడు ఎన్ని నీరు వున్నాయండీ? రివైజ్డ్ టేబుల్ ప్రకారం 833 టియంసి వున్నాయి. అందులో 91 టియంసి వాటర్ శ్రీశైలంలో వున్నది. 91 టియంసిలో 834 నుండి 755 వరకు యంయఫ్‌టియల్ క్రిందకు దించవలసిందే రాయలసీమలో త్రాగునీటి కొరకైనా. 755 వరకు యంయఫ్‌టియల్ క్రిందికి దించుతారు. అక్కడి నుండి లాభం లేదు కదా. కానీ ఈనాడు 65 టియంసి వాటర్ మాత్రమే వుంది – ఇది రివైజ్డ్ టేబుల్ ప్రకారం, కరెక్ట్ చేసుకోవాలి – శ్రీశైలంలో. పేపర్‌లో వచ్చేది వెనుకటి డిజైన్ ప్రకారం వున్నది. అది 113, 114 యంయఫ్‌టియల్ అని అంటున్నారు. ఈమారిన పరిస్థితుల్లో 91 టియంసి వుంది, కరెక్ట్ చేసుకోమనండి. 26 టియంసి అందులో నుండి బయటకు రాదు. ఇక 65 టియంసి వుంది. 50 టియంసి నీటిని తప్పకుండా త్రాగునీటి అవసరాల కోసం, డెల్టాకు, కుడి , ఎడమ కాల్వలకు, రాయలసీమకు యిస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. 50 టియంసి నుండి నీటిని తీయడానికి వీలులేదు. మిగిలిన 15 టియంసి నీటిలో నల్గొండ జిల్లాకు డ్రింకింగ్ వాటర్ యివ్వాలంటే 510 యంయఫ్‌టియల్ ఎక్కాలి. ఈనాడు 495 వున్నది. 500 లెవెల్ మెయిన్‌టెయిన్ చేస్తేనే త్రాగునీరు వస్తుంది. 500 లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలంటే 8 నుండి 9 టియంసి నీరు బిల్డప్ చేయాలి. ఆ విధంగా బిల్డప్ చేస్తే 15 టియంసిలో 9 టియంసి పోగా 6 టియంసి నీటితో ఏమి రక్షణ చేయగలరో వారే చెప్పాలి. జాగ్రత్తగా వుండండి, యిష్టం వచ్చినట్లు నాట్లు వేయకండి అని చెప్పాలి. నారు పోశారు. నీళ్లు వొదలగానే ఆందోళన కొద్దీ మళ్లీ నాట్లు వేస్తారు. పరిరక్షణ కావాలంటారు. ప్రజలకు, ప్రభుత్వానికి, మనందరికీ అదే బాధ . చాలా స్పష్టంగా చెప్పాలి. ఎంఎల్ఏలు,

మంత్రులు తప్పక నీరు వస్తుందని అంటారు. ప్రభుత్వం పరిరక్షిస్తామని అంటుంది. కుడి, ఎడమ కాల్వల క్రింద పంట వేసిన వారు మా పరిరక్షణ సంగతి ఏమిటని ఆందోళన చేస్తున్నారు. వారిని కూర్చోబెట్టి చెప్పవలసిన అవసరం వుందా, లేదా అనేది ఆలోచించాలి. ఈనాడు కేవలం పైనుండి ఎంత నీరు వస్తుందంటే, జూరాల నుండి శ్రీశైలానికి 1000 టియంసి కంటే ఎక్కువ రావడం లేదు. 700, 800 టియంసి వస్తోంది. ఎక్కువ వస్తుందనే నమ్మకం కూడా లేదు. కర్ణాటక ముఖ్యమంత్రి మీకు యిచ్చిన హామీని పూర్తి చేస్తే తప్ప నీరు వస్తుందనే నమ్మకం లేదు. సాధ్యమైతే అందరం కలిసి తెచ్చుకుందాము.
మ.12.30

అయితే ఈ విషయాన్ని మీరు గమనించినపుడు, 50 టిఎంసిల నీటిని అక్కడ ఉంచితే, ఈవేళ కృష్ణా డెల్టాలో వేసిన పంట బ్రతుకుందా లేదా అనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది మళ్లీ మరో ప్రమాదానికి దారి తీస్తుంది. నేను ఏ ప్రమాదం చెపుతున్నాను అంటే కృష్ణా డెల్టాలో వేసిన మొత్తం పంటను రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో వాళ్లకు ఇచ్చేస్తే, ఇటు చిలకలూరిపేట నుండి అటు ఒంగోలు దాకా, ఇటు ఖమ్మం దాకా తాగునీటికి కూడ చాల ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంటుంది. ఆ ప్రమాదం నుండి తప్పించండి. అదే సమయంలో కృష్ణా డెల్టా రైతాంగానికి ఏ సలహా ఇవ్వాలో ఆ సలహా ఇవ్వండి. వాళ్లకు ఏమి చెప్పాలో మా అందరి సలహా తీసుకోండి. అట్లాగే ఇవ్వాళ నల్గొండ జిల్లాకు సంబంధించి మీరు ఇచ్చిన నోట్‌లో చెప్పారు. 36 వేల ఎకరాల్లో వరి పంట వేశారని చెప్పారు. 36 వేలు కాదు, 60,70 వేల ఎకరాల వరకు వరి పంట వేశారు. కృష్ణా డెల్టా రైతాంగం ఏ విధంగా అయితే పై నుండి నీళ్లు వస్తాయని ఊహించి నాలుగు లక్షల ఎకరాల్లో పంట వేసుకున్నారో, అదే విధంగా ఎప్పుడూ వచ్చినట్లుగానే ఈ సంవత్సరం కూడ నీళ్లు వస్తాయనే ఉద్దేశ్యంతో నల్గొండ జిల్లాల్లో కూడ 36 వేల ఎకరాలు కాదు, చెరువులు, కుంటలు, వంకలు, వాగుల కింద 60,70 వేల ఎకరాల్లో వరి పంట వేసుకున్నారు. కాబట్టి ఏ విధంగా అయితే కృష్ణా డెల్టాలో వేసిన పంటకు న్యాయం చేకూర్చాలని ఆలోచిస్తున్నారో, అదే విధంగా నల్గొండ జిల్లాలో వేసిన 60,70 వేల ఎకరాల పంటను పరిరక్షించబడితేనే, వివక్షతకు తావు ఉండదు. లేకపోతే ప్రాంతీయతత్త్వం తలెత్తే ప్రమాదం ఉంటుంది. కాబట్టి నల్గొండ జిల్లాలో వేసిన ఆ 60,70 వేల ఎకరాల పంటను రక్షించడానికి వెంటనే ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అత్యవసరం ఉంది. అట్లాగే డ్రికింగ్ వాటర్ కూడ ఇవ్వాలని మీకు నేను మనవి చేస్తున్నాను. ఇంకొక సలహా ఏమిటంటే, నల్గొండ జిల్లాకు సాగు, తాగునీరు ఇవ్వాలంటే నాగర్జునసాగర్‌లో 510 అడుగుల మేరకు నీటి నిల్వలను మేయిన్‌టేయిన్ చేయాలి. అలా మేయిన్‌టేయిన్ చేయలేకపోతే, ఎస్ఎల్‌బిసి నుండి సాగునీరు సంగతి దేవుడెరుగు త్రాగునీరు కూడ లభించదు. 600 గ్రామాలకు మీరు తాగునీరు ఇస్తామంటున్నారు. ఆ 600 గ్రామాలతోబాటు, కెనాల్ వెంబడి ఉన్న గ్రామాలకూ నీరు ఇవ్వాలి, అదే విధంగా హైదరాబాద్ సిటీకి కూడ డ్రికింగ్ వాటర్ ఇవ్వవలసి ఉంది. ఇవన్నీ చేయాలంటే, నాగార్జునసాగర్ వద్ద 510 అడుగులను మేయిన్‌టేయిన్ చేయవలసిందే. అది చేయకపోతే, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టు లిఫ్ట్ పనిచేయదు. లిఫ్ట్ పనిచేయకపోతే మొత్తం ప్రాజెక్టే వేస్ట్ అవుతుంది. దానివల్ల సాగునీరు కాకపోయినా కనీసం తాగునీరు కూడ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని 510 అడుగులను మేయిన్‌టేయిన్ చేయవలసిన అత్యవసరం ఉంది. అదే విధంగా 50 టిఎంసిల నీటిని తాగునీరుకు రిజర్వ్ చేయవలసిన అవసరం ఉంది. అదనంగా ఉన్న నీటిని మాత్రమే ప్రస్తుతం వేసిన పంటల పరిరక్షణకు వాడుకోవలసిన అవసరం ఉంది. అందుకని ఉన్న వాటర్‌ను కాలిక్యులేట్ చేసి, ఆ ప్రాంత రైతాంగానికి, ఆందోళన చేస్తున్న ప్రజా ప్రతినిధులకు, అన్ని పక్షాలకు వివరించి, ఈ ప్రకృతి వైపరీత్యం, వర్షాభావ పరిస్థితులను అర్థం చేసుకోవలసిందిగా చెప్పవలసిన అవసరం ఉంది. అది చెప్పకుండా , మేము అక్కడ రక్షిస్తాం, ఇక్కడ రక్షిస్తాం, ఇక్కడ ఆలోచిస్తాం అంటే , అక్కడ ఇస్తారేమో, ఇక్కడ ఇవ్వరేమో అనే అనుమానం కల్గుతున్నది. మా దగ్గర చాల మంది ఆందోళన పడుతున్నారు. అక్కడ కోడెల శివప్రసాదరావు ఉన్నారు, ఆయన నీటిని లాక్కోపోతాడేమో అని, మరో చోట వడ్డే శోభనాద్రీశ్వరరావు ఉన్నాడు, ఆయన లాక్కోపోతాడేమో అని అనుమానం పడుతున్నారు. ఎవరూ ఎక్కడకి లాక్కోపోరు, ఇందులో లాక్కోడానికి వీల్లేదని నేను చెపుతుంటే, నా మాట ఎవరూ వినడం లేదు, ఎందుకంటే మీరు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి మీ మీద అటువంటి నమ్మకం పెట్టుకున్నారు ప్రజలు . నేను వారికి ధైర్యం చెప్పాను. ఒంగోలులో తాగునీటికి చాల ఇబ్బంది ఉంది. కాబట్టి అక్కడ ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను నింపడానికే నీటిని వదులుతున్నారు తప్ప సాగునీరు కాదు అని చెప్పాను.

లేదూ, కోడెల శివప్రసాదరావు సాగునీరు ఇస్తాం, పంటలు వేసుకోమని చెప్పారంటా, అందుకని పంటలు వేసుకొని, నీటిని తీసుకొంటున్నారని నాకు చెపితే, అటువంటిది ఏమి లేదు, వీలు కూడ కాదు, అయినప్పటికీ, గుంటూరు జిల్లాకు సాగునీరు వచ్చిదంటే, నల్గొండ జిల్లాకు సాగునీరు రాకపోతే, మొత్తం అసెంబ్లీని స్టాల్ చేస్తానని చెప్పాను. అయితే ప్రభుత్వం ఇచ్చేటటువంటి సమాధానం అపోహలకు దారితీసి, ఈ ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నది కదా ! అనుమానాలకు తావు ఇస్తున్నారు కదా ! అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

ఏది ఏమైనప్పటికీ, నల్గొండ టౌన్‌కు, మిర్యాలగూడ టౌన్‌కు అదే విధంగా ఖమ్మం టౌన్‌కు త్రాగునీరు ఇవ్వాలంటే, కనీసం రెండు, మూడు టి.ఎం .సి.ల నీరు అయినా కేటాయించవలసి ఉంటుంది. దాని వల్ల మంచినీటి చెరువులన్నీ నిండుతాయి. అక్కడ కమ్యూనిస్టు పార్టీకి చెందిన మాజీ శాశనసభ్యులు తొమ్మిది రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు. సరే ప్రజల యొక్క బాధను ప్రభుత్వానికి విన్నవించమన్నారు. మేము ఆయన యొక్క బాధతోపాటు, ప్రజల యొక్క బాధను కూడ విన్నవిస్తున్నాం . మీరు ఎట్లాగూ సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదు. కనీసం వేసిన 60,70 వేల ఎకరాల పంటను అయినా పరిరక్షించండి. చెరువులు నింపితే, నీళ్లు నిలిచి, భూగర్భ జలాలు కాస్త పైకి వస్తాయి. దాంతో ఆ 60,70 వేల ఎకరాల పంట బ్రతుకుతుంది, ఆందోళన పరిష్కారమవుతుంది. వెంటనే దానిని చేయండి. అది ఇవ్వాళ కాకపోయినా, ఇంకో మూడు, నాలుగు రోజులకైనా తప్పకుండా చేయవలసి వస్తుంది. కాబట్టి మీరు ఆ రకంగా హామి ఇచ్చి, ఈ ఆందోళనకు ఫుల్‌స్టాప్ పెట్టండి. ఆ విధంగా ప్రజలకు సహకరించండి, ఆ విధంగా ఈ ప్రాంతానికి న్యాయం చేయండని విజ్ఞప్తి చేస్తున్నాను.

వాస్తవానికి, అనేక సక్సిసివ్ గవర్నమెంట్‌లలో తెలంగాణ ప్రాంతానికి కొంత నష్టం జరుగుతూ ఉంది. స్టేట్స్ రీఆర్గనైజేషన్‌లో కాని, ఇంకొక విషయంలో కాని అన్యాయం జరిగిన మాట వాస్తవం . దాని గురించి మనం అనేకసార్లు చెప్పుకున్నాం . అయితే ఊరికే ఇక్కడ చర్చించుకుంటే సమస్య పరిష్కారం కాదు. గతంలో ఒకటి, రెండు సార్లు పరిష్కార మార్గాలు ఇచ్చాం . కాని వాటిని ఇప్పటివరకు అమలుపరచలేదు. నేను ఆఖరుగా ఒక మాట చెపుతున్నాను. తెలంగాణా ప్రాంతంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువను పూర్తి చేస్తూ, ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ, వరద కాలువ పనులను, అదే విధంగా ఈ ప్రాంతంలో ఉన్న మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని టేకోవర్ చేసుకోవాలి, అదే విధంగా ఇప్పుడు మీరు చెప్పినట్లుగా గోదావరి నది మీద తలపెట్టిన దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పాలి. వీటన్నిటిని పూర్తి చేయాలంటే, అయిదు, పది సంవత్సరాల ప్రణాళికను తీసుకొని, ఏ ప్రభుత్వం అయినా సరే, ప్రాజెక్టులను పూర్తి చేయాలి. ఊరికే సమస్యల గురించి చర్చించుకునే బదులు, సమస్యను పరిష్కరించే దిశగా, నీటివనరుల నిపుణులతోనూ, అఖిల పక్షంతోనూ ఒక కమిటీని వేసి, సమస్య పరిష్కారానికి ముందు పోవాలి అని మనవి చేస్తున్నాను. ఆఖరుగా, మీరు నాగార్జునసాగర్‌లో ఎం .డి.ఎల్.ను మేయిన్‌టేయిన్ చేసి, తాగునీటి అవసరాల కొరకు 50 టిఎంసిల నీటిని రిజర్వ్ చేయాలి. అదే విధంగా అటు వంశధార నుండి ఇక్కడి వరకు మొత్తం రాష్ట్రంలో జరుగుతున్న, జరపతలబెట్టిన అన్ని ప్రాజెక్టులను ఎప్పటిలోగా, ఏ విధంగా పూర్తి చేస్తారో ప్రభుత్వం చెప్పగలిగితే, అది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. అంతే తప్ప, మీరు చేయలేదు, మేము చేశాం, మీరు ఇక చేయలేరు, ఇక మేమే చేస్తామనే పద్ధతిలో మాట్లాడకుండా ఉండాలి. లేకపోతే, ప్రజల్లో ఒక రకమైనటువంటి గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదం నుండి రాష్ట్రాన్ని రక్షించాలి. అందరం కలిసి రక్షించుకొందామని మీకు సలహా ఇస్తూ, నేను ముగిస్తున్నాను.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, కృష్ణా జలాల పంపిణీ గురించి గౌ.ప్రతిపక్షనాయకులు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఒక మాట చెప్పడం జరిగింది. రాయలసీమ నాయకులు ముఖ్యమంత్రిగారిని కలిసినపుడు, శ్రీశైలంలో 854 అడుగుల వరకు నీటి నిల్వలు మేయిన్‌టేయిన్ చేస్తామని ముఖ్యమంత్రిగారు రాయలసీమ నాయకులకు ఖచ్చితమైన హామి ఇచ్చారని చెప్పారు. నేను ఈ సభ ద్వారా వారికి తెలియచేస్తున్నాను, ఆ రోజున రాయలసీమ నాయకులు ముఖ్యమంత్రిని కలిసినపుడు, మైసూరారెడ్డిగారు కూడ ఉన్నారు. 854 అడుగులు మేయిన్‌టేయిన్ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఆ రోజున

చెప్పలేదు. ఎందుకంటే మేయిన్‌టేయిన్ చేసే పరిస్థితి కూడ లేదు. కాబట్టి ఆ రోజున ముఖ్యమంత్రిగారిని మేము కోరింది 854 అడుగులు మేయిన్‌టేయిన్ చేయమని కాదు. సెప్టెంబరు 15వ తేదీ వరకు టైమ్ ఇవ్వండి,ఆ టైమ్ లోపల ఏమైన నీటి లెవల్స్ ఇన్‌క్రీజ్ అవుతుందేమోనని చెప్పి మేము కోరడం జరిగింది.
మ.12.40

దానికి నేను విచారించిన తర్వాత కనుక్కుని చెబుతాను అని వారు చెప్పారు. అంతే తప్ప ఖచ్చితమైన హామీ ముఖ్యమంత్రి గారు ఇవ్వలేదని ఈ సభ వారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ..

( '' రేపు మంత్రి వర్గ విస్తరణ ఉందిలెండి!'' అని కాంగ్రెసు పక్షం వైపు నుంచి ఒక సభ్యుడు గట్టిగా అన్నారు.)

పదవుల కోసం రాజకీయాలు ఎవరూ చేయడం లేదు. అటువంటి అభిప్రాయంతో మాట్లాడటం కరెక్టు కాదు. అటువంటి ఆలోచనలు ఎవరికి ఉంటే వారే ఆ విధంగా మాట్లాడతారు. దయచేసి వ్యక్తులను గురించి మాట్లాడటం మంచిది కాదని నేర్చుకోండి. ఆ విధంగా కామెంట్ చేయడం కరెక్టు కాదు.

ఈ రోజు కృష్ణా నీటిని గురించి మాట్లాడేటప్పుడు ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతం కర్నూలు గాని, కడప గాని ఆ ప్రాంతాలకు కృష్ణా నీటిని గురించి మాట్లాడేటప్పుడు వారు కృష్ణా నీటి మీద ఆధారపడి ఈ రోజు అంతో ఇంతో పచ్చగా ఉండగలుగుతున్నామంటే ఈ కృష్ణా నదీ జలాలు మా ప్రాంతంలో ప్రవహించడం వల్లనే. కొంత అయినా వ్యవసాయ రంగంలో ఆశాజనకమైన పరిస్థితి మా ప్రాంతంలో ఉంది. ముఖ్యంగా ఈ కృష్ణా వాటర్సుపై మాట్లాడేటప్పుడు కీర్తిశేషులు సుందరాచార్య గారి గేయం గుర్తుకు వస్తుంది.

'' బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను, బంగారు పంటలే పండుతాయి..''

అయితే ఈ రోజు ఆ కృష్ణమ్మ పరుగులు ఆగిపోయాయి. అందువల్లనే ఈ రకమైన ఆందోళనకరమైన చర్చలు సాగుతున్నాయి ఇక్కడ . ఈరోజు ఈ పరిస్థితి కేవలం ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే ఉన్నది కాదు. మొత్తం దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు అన్ని రాష్ట్రాలలో ఉండటం వల్ల ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ఈరోజు అధిక వర్షపాతం ఉండే కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యంగా బాగన్ జిల్లాలో మైనస్ 67 శాతం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయంటే, ఇక మన రాష్ట్రంలో పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. ఇటువంటి వర్షాభావ పరిస్థితులలో ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతంలో అనంతపురం, కర్నూలు, కడప ప్రాంతంలో మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మైనస్ 45 శాతం వర్షాభావ పరిస్థితులున్నాయి. మా ప్రాంతంలో ఈ సంవత్సరమే కాదు, గత 3 సంవత్సరాలుగా మా జిల్లాలు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. సాగునీరును పక్కన పెడితే కనీసం త్రాగడానికి కూడా నీరు లేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఈ రోజు ఆ 3 జిల్లాలలో త్రాగునీటి సమస్య చాలా అధికంగా ఉంది. మరో పక్క పశువులకు మేత దొరకడం లేదు. తాగడానికి మంచి నీటి సమస్య నెలకొన్న పరిస్థితి ఉంది. పశువులపై ఆధారపడి ఉన్న కుటుంబాలలో కూడా పశువులను శ్లాటర్ హౌసులకు తరలిస్తున్న పరిస్థితి రాయలసీమలో ఉంది.

ఇటువంటి పరిస్థితులలో బాధ్యత కలిగిన రాజకీయ నాయకులైన మనం ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేసి, జాగ్రత్తగా పరిస్థితులను అదుపు చేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. అంతే తప్ప, రాజకీయాలు చేస్తే ప్రజలలో ఆందోళనలు వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు ఈ నీటి సమస్యలు ప్రాంతీయ భేదాలను తీసుకువస్తున్నాయి. వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రలో ' నీటికోసం యుద్ధాలు జరుగుతా' యని చెప్పినట్లు, రాష్ట్రాలు కాదు, పక్క పక్క జిల్లాల వారు నీటి కోసం

కొట్లాడుకుంటున్నాయి. ఉదాహరణకు – మహబూబునగరు, కర్నూలు ఆర్డీఎస్ గొడవలలో ఈ రెండు జిల్లాల ప్రజలు చాలా బాధలు పడిన పరిస్థితి ఉంది. రాజకీయాలలో ఉన్నపుడు రాజకీయ నాయకులు అన్ని ప్రాంతాల పరిస్థితిని సమీక్షించుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. ఎవరి జిల్లాను వారు రెచ్చగొట్టుకుంటూ పోతే ప్రజలలో భేదాభిప్రాయాలు ఏర్పడి అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. రాయలసీమ వెనుకబాటుతనానికి ఎవరి మీదనో నెపం వేయడం లేదు. రాయలసీమ వెనుకబడిపోవడానికి మా రాయలసీమ నాయకులే కారణం. ఎందుకంటే ఒకప్పుడు కర్నూలు–పెన్నార్ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కలిసి ఉన్నపుడు రాయలసీమ సస్యశ్యామలంగా ఉండేది. కర్నూలు, కడప, అనంతపూరు, చిత్తూరు అన్ని ప్రాంతాలూ సస్యశ్యామలంగా ఉన్నపుడు ఆ రోజు ఆంధ్రరాష్ట్రం కోసం ఏ రకమైన పోరాటం చేశారో ఆ పోరాటంలో ఎటువంటి స్వార్థమూ లేకుండా, విడిపోతే రాయలసీమకు అన్యాయం జరుగుతుందన్న భావం లేకుండా, మనమంతా ఒకటిగా ఉండాలని, ఈ రాష్ట్రం కోసం రాయలసీమ ప్రాంత నాయకులు ఆంధ్రరాష్ట్రం కోసం ఆ ఉద్యమంలో పాల్గొన్న సంఘటనను ఈ సభ దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం వచ్చేక ముఖ్యంగా అప్పుడున్న రాయలసీమ ప్రాంతం నాయకులు ముఖ్యమంత్రులైనప్పటికీ, మొదటగా రాష్ట్ర విభజన జరిగి, ముఖ్యమంత్రుల పదవులు వచ్చిన ఆ రాయలసీమ నాయకులే రాయలసీమకు అన్యాయం చేయడం చాలా బాధాకరమైన సంఘటన.

( " ఇప్పుడు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నది రాయలసీమ వాడే." అంటూ ఒక గౌరవ ప్రతిపక్ష సభ్యుడి నుంచి అంతరాయం. )

ఇప్పుడు కాదు అప్పుడు జరిగింది అన్యాయం. రన్నింగ్ కామెంటరీ ఆపండి. లేకపోతే దయచేసి తర్వాత మాట్లాడండి.

అదే విధంగా ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతంలో ఉన్న కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు గురించి కూడా ఒకసారి ఆలోచిస్తే, ఏదయితే 854 అడుగుల లెవెల్అని చెప్పారో అది ఎప్పుడూ మాకు అందని ద్రాక్షగానే ఊరిస్తోంది తప్ప, ఎప్పుడూ దాని ప్రయోజనం వచ్చే అవకాశం లేదు. ఈరోజు ముఖ్యంగా కర్నూలు జిల్లా గురించి ఆలోచిస్తే, అక్కడ నుంచి ముఖ్యమంత్రులు కాంగ్రెసు పార్టీ నుంచి వచ్చారు. ప్రధానమంత్రి నంద్యాల నుంచి ఉన్నప్పటికీ వారి హయాములో ఇరిగేషనులో అభివృద్ధి ఎన్నడూ చేయలేదు.

ఈరోజు మా నంద్యాల ప్రాం తానికి ఆనాటి ముఖ్యమంత్రి గారైన నందమూరి తారక రామారావు గారు సాక్షాత్తు భగవంతుడుగా వచ్చి, తెలుగు గంగను తీసుకువచ్చి మా ప్రాంతంలో సాగునీటి వసతులను కల్పించి ఆ ప్రాజెక్టు ద్వారా 2లక్షల 70 వేల ఎకరాలను సాగులోకి తీసుకు రావడం నిజంగా మాప్రాంత రైతాంగం ఎప్పటికీ మరచిపోలేరు. అలాగే కెసి కెనాల్ మోడర్నయిజేషన్‌కు టెయిలెండ్‌కు నీరు రాక చాలా ఇబ్బందులు పడుతున్న మా ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం గవర్నమెంటు రూ.1.33 కోట్ల ను ఖర్చు చేసి, మోడర్నయిజేషను చేసి, టెయిలెండ్‌కు నీరు తేవడానికి అన్ని చర్యలూ చేపట్టడం జరిగింది. ఇటు ఎస్ఆర్‌బిసి గాని, అవుకు రిజర్వాయరు గాని, అలుగు రిజర్వాయరు గాని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేకనే కర్నూలు జిల్లాలో చేపట్టడం, వాటి ద్వారా ఇరిగేషను పనులు చేసుకోవడం జరిగింది. దురదృష్టవశాత్తు మాకు నీటి షార్టేజి రావడం వల్ల వాటి లబ్ధి పొందలేకపోయాం. నిజంగా శ్రీశైలం ఇన్‌ఫ్లోస్ ఉంటే కర్నూలు జిల్లా వ్యవసాయరంగంలో అభివృద్ధి చెంది ఉండేది.

మ 12 . 50

ఈ రోజు కొంతమంది శ్రీశైలంలోని డ్యాములపై కె సి కెనాల్‌కు హక్కు లేదని కొంతమంది మాట్లాడుతున్నారు. ఇది చాలా దురదృష్టకరం . ఎందుకంటే ఆ డ్యాముల నిర్మాణాంలో ముంపుకు గురైనది కర్నూలు జిల్లా, అన్ని విధాలుగా

నష్టపోయిన ఆ జిల్లా వాసులకు శ్రీశైలం డ్యాం నీటిమీద హక్కు లేదని అనడం చాలా బాధ కలిగించే విషయం . నాకు పెద్ద అవగాహన లేదు గానీ టిబి డ్యాంలో ఎక్సెస్ వాటర్ శ్రీశైలం ప్రాజెక్టుకు పోయినప్పుడు మాకు శ్రీశైలం నీటిమీద హక్కు లేకుండా ఏ విధంగా పోతుంది అని అడుగుతున్నాను . అదేవిధంగా మేమంతా, కెసి కెనాల్ టైల్ ఎండ్ ఆళ్లగడ్డ, కడప జిల్లాలో మైదుకూరు నియోజకవర్గాలలోని కొన్ని భూములకు టిబి డ్యాం ద్వారా వచ్చే నీటిని టైయిలెండ్‌కు రాలేని పరిస్థితిని ఎదుర్కొంటూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా రైతాంగం అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మీ దృష్టికి తెస్తున్నాను . ఈ రోజు మనం హక్కుల గురించి కాకుండా ఏ ప్రాంతం అయితే పూర్తిగా వెనుకబడి పోయిందో దానిని ఏ విధంగా ముందుకు తేవాలనే విధంగా ఆలోచన చేయాలని గౌరవసభ్యులను కోరుతున్నాను . ఈ రోజు రాయలసీమలో వెనుకబాటుతనం, ఫ్యాక్షన్లతో అన్ని విధాలుగా నష్టపోతూ ఉంటే, దానికి ప్రధాన కారణం వ్యవసాయ రంగం వెనుకబడి పోవడమే . ఆ పరిస్థితిని ఎదుర్కునే అవకాశం వస్తుంది కాబట్టి మీతోపాటు అభివృద్ధి చెందే అవకాశం రాయలసీమ ప్రజలకు కల్పించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను . ఈ రోజు మొత్తం రాయలసీమకు మొత్తం కలిపి తెలుగుగంగ ద్వారా 29, ఎస్ఆర్‌బిసి ద్వారా 19, కెసి కెనాల్ సప్లిమెంటరీ తీసుకుంటే 9 టిఎంసి వాటర్ కంటే ఎక్కువ వాడుకునే అవకాశం లేదు . చెన్నైకు వాటర్ తీసుకుని పోయే దానిద్వారా రాయలసీమకు మొత్తం 60 టిఎంసి విడుదల చేస్తే సస్యశ్యామలం అయే పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నాను . నేను ప్రతిపక్ష నాయకులను కోరేది, ఈ రోజు ప్రభుత్వానికి మాత్రమే బాధ్యత ఉంది, ప్రతిపక్షానికి లేదని అనడం కరక్టు కాదు . అందరం రాష్ట్ర ప్రయోజనాల కోసం , కర్ణాటక ప్రభుత్వం అధికంగా ప్రాజెక్టులు నిర్మించితే, ట్రిబ్యునల్ అనుమతించని ప్రాజెక్టులు ఏదయితే ఉన్నాయో, వాటిని నిలుపుదల చేయడంలో మనం కలసికట్టుగా పోరాడవలసిన అవసరం ఉందని మీద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను . రాష్ట్రంలో ఏదన్నా చిన్న సమస్య జరిగితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకులు గవర్నరుగారిని కలుస్తున్నారు . ఇప్పుడు రాష్ట్రానికి ఇంత నష్టం జరుగుతున్నది, పక్కనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నపుడు ఏ ఒక్క రోజయినా పోయి రాష్ట్రప్రయోజనాల కోసం కర్ణాటక ప్రభుత్వాన్ని కోరడం జరిగిందా అని మీద్వారా అడుగుతున్నాను . ఈ రోజు ప్రతి జిల్లాకు కూడా ఒక రాజకీయం చేస్తున్నారు . నంద్యాలలో 854 అడుగులు ఉండాలని నిరాహార దీక్ష చేస్తున్నారు . కృష్ణా జిల్లాలో క్రిందకు నీళ్లు రావాలని నిరాహారదీక్ష చేస్తున్నారు . ప్రతి జిల్లాకు ఒక రాజకీయం చేస్తూ, ప్రజలను రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను . ఎవరయితే నిరాహారదీక్ష చేస్తున్నారో వారి శిబిరాలకు నాయకులు వెళ్లి ఎవరికి చెప్పాల్సింది వారికి చెబుతున్నారు . కృష్ణా ప్రాంతం వారికి క్రిందికి కృష్ణాజలాలు రావాలని అంటారు . నంద్యాల వస్తే మీరు చేసేది కరక్టు అంటారు . ప్రజలకు అయోమయ పరిస్థితి కల్పించడం ప్రధాన ప్రతిపక్షమయిన మీకు భావ్యం కాదని తెలియజేస్తున్నాను . ట్రిబ్యునల్ మన రాష్ట్రానికి వస్తే మన వాటా కోసం ఎటువంటి బేధాభిప్రాయం లేకుండా అన్ని రాజకీయపార్టీలు ముక్తకంఠంతో మనకు రావలసిన వాటాను సాధించాలి, అన్ని పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుపోయే ఆలోచనతో వచ్చే వాటర్‌ను సద్వినియోగం చేసుకునే ఆలోచన చేస్తే బాగుంటుంది తప్ప ప్రాంతాల వారీగా ఒక్కొక్కరు ఒక అభిప్రాయం వ్యక్తం చేస్తే రాష్ట్రప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉంది కాబట్టి అంతా కలసికట్టుగా పనిచేయవలసి ఉంటుంది . దీనికి గౌరవ ప్రతిపక్షం వారు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మీద్వారా కోరుతున్నాను . ముఖ్యంగా తెలుగుగంగ ప్రాంతంలో ఉన్న రైతాంగం తరఫున ఈ సభలో ప్రభుత్వదృష్టికి తెచ్చేది, ఏదయితే ఇప్పటికి రు 16 వందల కోట్లు తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా నిధులు ఖర్చుచేయడం జరిగింది . ఇంకా వందల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాము . ఈ ప్రాజెక్టుకు ఎస్యూర్డ్ వాటర్ లేకపోవడం వలన భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన అయోమయ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి , ప్రభుత్వాన్ని కోరేది రేపు ట్రిబ్యునల్ అయిన తరువాత వచ్చే నీటిలో తెలుగుగంగ ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను . ఆ విధంగా వస్తే శ్రీ ఎన్ టి రామారావుగారి ఉద్దేశ్యం, వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుని పోవాలనే వారి ఆశయం నెరవేరుతుంది కాబట్టి, ఎస్యూర్డ్ వాటర్‌కు ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను . ఇప్పుడున్న పరిస్థితులలో మా ప్రాంతానికి కెసి కెనాల్ ద్వారా వరి వేసే రైతాంగం మెట్ట పైర్లకు పోతున్నారు . టిబి డ్యాంలో కనీసం 5 టిఎంసి రెండు సార్లు ఆరుతడి పంటలకు ఇస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు . మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారు వాగ్దానం చేసిన

విధంగా ఇచ్చి మా రైతాంగాన్ని కాపాడాలని ముఖమంత్రిగారిని కోరుకుంటూ, మా ప్రాంతంలో కెసి కెనాల్ క్రింద వున్న రైతాంగానికి ముఖ్యమంత్రిగారు 90 శాతం సబ్సిడీ మీద ఐ డి క్రాప్స్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు . దానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్నవాదాలు తెలుపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

డా జి చిన్నా రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధానంగా వ్యావసాయక రాష్ట్రం . వ్యవసాయానికి సాగునీరు అతి ముఖ్యమైనది . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలను ఒకసారి చూస్తే ఈ ప్రాంతానికయితే , సాగునీరు అందిందో ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందడం జరిగింది . ఆనాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉండే ఆంధ్రప్రాంతం బ్రిటిషు పరిపాలన ఉండే సందర్భంలో, ఆనాడు ఆర్థర్ కాటన్ అనే ఒక ప్రఖ్యాత ఇంజనీరు రూపకల్పన చేసిన ప్రకాశం బ్యారేజి గానీ, గోదావరి బ్యారేజి లాంటి ప్రాజెక్టులు ఆనాడు రావడం వలన ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించడం జరిగింది . మరీ ముఖ్యంగా 1960 లో ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్న సందర్భంలో భారతదేశంలో గ్రీన్ రివల్యూషన్ చేశాము . దాని ద్వారా సాగునీటి వసతి ఉండే కృష్ణా, గోదావరి డెల్టాలు చాలా పెద్ద ఎత్తున అభివృద్ధిలోకి రావడం జరిగింది . ఆనాడు వ్యవసాయం లాభసాటిగా ఉండడం వలన , నీటి పారుదల సౌకర్యం ఉండడం, హరిత విప్లవం ద్వారా వ్యవసాయం పైన వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంతవాసులు అనేక రంగాలలో మదుపు చేయడం జరిగింది . రాష్ట్రవ్యాప్తంగా వారి ప్రభావం మనం చూస్తున్న విషయం తమద్వారా సభదృష్టికి తెస్తున్నాను .

మ. 1.00

ఈనాడు జరుగుతున్న చర్చ కృష్ణా జలాలపైన. ప్రధానంగా తమ దృష్టికి తీసుకువచ్చే విషయం ఏమిటంటే, కృష్ణా జలాల పంపిణీ విషయంలో తెలంగాణా ప్రాంతానికి చాలా పెద్దఎత్తున అన్యాయం జరిగింది. పరీవాహక ప్రాంతం కనుక మనం చూస్తే, దాదాపుగా 68.5 శాతం తెలంగాణా ప్రాంతానికి చాలా గొప్ప ఎత్తున అన్యాయం జరిగి, చాలా తక్కువ నీటి కేటయింపు జరిగింది. కృష్ణా నదీ జలాలలో మొత్తం జలాలు 2060 టి.ఎం.సి.లు గా లెక్క కడితే, అందులో మహారాష్ట్రకు 560 టి.ఎం.సి.లు, కర్ణాటకకు 700 టి.ఎం.సి.లు, ఆంధ్ర ప్రదేశ్‌కు 800 టి.ఎం.సి.లు,, దాని తరువాత రీజనరేటెడ్ వాటర్‌తో కలుపుకుంటే 811 టి.ఎం.సి.లు, కేటాయించడం జరిగింది.

పరీవాహక ప్రాంత నిష్పత్తి కనుక చూసుకుంటే, దాదాపుగా 560 టి.ఎం.సి.లు రావలసిన ఈ ప్రాంతానికి కేవలం 266 టి.ఎం.సి.లు మాత్రమే కేటాయించడం జరిగింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన తరువాత, 25 సంవత్సరాలు అమలులో వున్నా కూడా కేటాయింపే తక్కువగా వుండి, ఆ ఇచ్చిన కేటాయింపులో కూడా 266 టి.ఎం.సి.లే వుంటే, కనీసం 100, 110 టి.ఎం.సి.లు నీరు వాడుకునే ప్రాజక్టులను కూడా మనం కట్టుకోలేకపోయామని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆనాడు నిజాం పరిపాలనలో వుండే హైదరాబాదు రాష్ట్రంలో మేమందరం కూడా వున్నాము. కృష్ణా నదీ జలాలలో దాదాపుగా 560 టి.ఎం.సి.లకు సరిపోయే విధంగా ప్రాజక్టను ప్రతిపాదించడం జరిగింది. కాని తరువాత భాషా ప్రాతిపదిక పేరుతో హైదరాబాదు రాష్ట్రాన్ని 3 భాగాలుగా విడగొట్టి తెలుగు మాట్లాడే తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతంతో కలిపిన తరువాత ఆనాడు నిజాం పరిపాలనలో ఏవైతే ప్రాజక్టులు ప్రతిపాదించారో, ఏ ఒక్క ప్రాజక్ట్ కూడా ఆచరణకు నోచుకోకుండా పోయిందనే విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను కోరేదేమంటే, ఆనాడు జరిగిన అన్యాయం జరిగిపోయింది, ఈనాటికీ కూడా ఆ బాధను మనమందరం అనుభవిస్తున్నాము.

ఈనాడు ప్రాంతీయ తత్వం రానీ, తెలంగాణా ప్రాంతం ప్రత్యేక రాష్ట్రం కావాలనే కోరిక వుండనీ, ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురి కాబడింది, మా ప్రాంతానికి అవకాశం వున్నా సాగునీరు ఇవ్వలేకపోయారనే భావన ప్రజలలో మనం ఏదైతే చూస్తున్నామో, కనీసం రేపు ఏదైతే కృష్ణా జలాల పునఃపంపిణీకి మనం పోతున్నామో, అందులోనైనా ఈ ప్రాంతానికి పరీవాహక ప్రాంత నిష్పత్తితో సమానంగా నీటి పంపిణీ జరిగే విధంగా ప్రాజక్ట్ వారీగా, ప్రాంతం వారీగా పంపిణీ చేస్తేనే ఈ ప్రాంతం మిగిలిన ప్రాంతాలతో సమానంగా ముందుకు పోవడానికి అవకాశం వుంటుందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అదే విధంగా కృష్ణానది దాదాపుగా మన రాష్ట్రంలో 592 కి.మీ. మేరకు పారుతూ వుంది. కర్ణాటక దాటిన తరువాత మొట్టమొదటగా మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ప్రవేశిస్తూ వుంది. మహబూబ్‌నగర్ జిల్లా ఈనాడు ఏ మాదిరిగా వుందో మీకు కొత్తగా నేను చెప్పవలసిన అవసరం లేదు. కరువులకు నిలయమై ప్రతి సంవత్సరమూ వర్షంపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు కాని, రైతు కూలీలు కాని, వ్యవసాయం గిట్టుబాటు కాక, చేసిన అప్పులు తీర్చలేక ఈనాడు పెద్దఎత్తున వలసలు పోవడం జరుగుతోంది.

అధ్యక్షా, ఆనాడు నిజాం పరిపాలన వుండేటపుడు ఈ జిల్లాలో బీమా ప్రాజక్ట్ కట్టి 100 టి.ఎం.సి.ల నీటిని ఈ జిల్లాకు ఇవ్వాలని అనుకున్నారు. ఈనాడు మనం ఆల్‌మట్టి ప్రాజక్ట్‌గా పిలుచుకునే ప్రాజక్ట్ గతంలో అప్పర్ కృష్ణాగా పిలువబడేది. వారు దాని ద్వారా 54 టి.ఎం.సి.లు, తుంగభద్ర ప్రాజక్ట్ ఎడమ కాల్వ ద్వారా 20 టి.ఎం.సి.లు బీమా ప్రాజక్ట్ ద్వారా 100 టి.ఎం.సి.లు మొత్తం 174 టి.ఎం.సి.లు ఈ జిల్లాకు రావలసి వున్నపుడు భాష ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగిన తరువాత ఆ 174 టి.ఎం.సి.లు ఈ జిల్లాకు రావడం లేదు. నేను ఆల్‌మట్టి హైట్‌ను పెంచమని అడగడం లేదు.

నేను కోరేది, అప్పర్ కృష్ణాగా పిలువబడే ఆల్‌మట్టి ప్రాజక్ట్ నుంచి గతంలో ఏదైతే 54 టి.ఎం.సి.ల నీరు ఈ జిల్లాకు రావాలని అనుకున్నామో, ఆ విధంగా ఆ నీటిని ఇప్పించడానికి కనీసం ఇప్పుడైనా ప్రయత్నం జరగవలసిన అవసరం వుందని తమరి ద్వారా సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికీ తీసుకువస్తున్నాను. తుంగభద్ర ఎడమ కాలువ నుంచి రావలసిన 20 టి.ఎం.సి.లు ఇవ్వవలసి వుంది. ఇంటర్ స్టేట్ ప్రాజక్ట్‌గా బీమా ప్రాజక్ట్‌ను కట్టవలసిన అవసరం వుంది, దాని ద్వారా100 టి.ఎం.సి.ల నీటిని ఈ ప్రాంతానికి ఇవ్వవలసిన అవసరం వుంది. 'స్టేట్స్ రీ-ఆర్గనైజేషన్ కమిషన్ యాక్ట్' ప్రకారంగా యాక్ట్ నెం.107, 108 ప్రకారం రాష్ట్రాల పునర్విభజన జరగడానికి ముందే ప్రతిపాదించిన ప్రాజక్ట్‌లు కాని, ఎగ్జిస్టెన్స్‌లో వుండే ప్రాజక్ట్‌లు కాని, వాటి యొక్క నీటి పంపకం కాని, ఎలక్ట్రిసిటీ పంపకం కాని తప్పకుండా ఈ యాక్ట్ పరిధిలోకి వచ్చి తీరాలి అనే నిబంధన వున్నా కూడా గతంలో వుండే ప్రభుత్వాలు ఏవీ వాటిని పట్టించుకోకపోవడం వల్ల, వాటిని పర్స్యూ చేయకపోవడం వల్ల, ఈనాడు వుండే ప్రభుత్వం కూడా మహబూబ్‌నగర్ మా దత్తత జిల్లా అని చెప్పుకున్న ముఖ్యమంత్రి గారు ఈ జిల్లాకు న్యాయం చేద్దాము, ఈ జిల్లాలో వుండే కరువును పారద్రోలుదాము, దానికి శాశ్వత పరిష్కారం ఈ కృష్ణా జలాలే తప్ప ఇంకొకటి సాధ్యం కాదు అనే ఆలోచన చేయకపోవడం చాలా శోచనీయం.

ఈ కృష్ణా జిల్లాల పునఃపంపకంలో కొత్త ట్రిబ్యునల్ ఏదైతే రాబోతోందో, అందులో ఏవైతే ప్రాజక్ట్‌ల గురించి నేను మనవి చేసానో -- బీమా కాని, ఆల్‌మట్టి కాని, దాని తరువాత తుంగభద్ర లెఫ్ట్ కెనాల్ కాని - వీటి విషయంలో కొంచం దృష్టి సారించవలసిన అవసరం వుంది. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో అతి పురాతనమైన ప్రాజక్ట్ ఆర్.డి.ఎస్. దాని పరిస్థితి ఏ విధంగా వుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 16 టి.ఎం.సి.ల నీరు రావలసిన ఈ ప్రాజక్ట్‌కు 6 టి.ఎం.సి.లు కూడా రావడం లేదు. కాని దాని దిగువన వుండే కె.సి. కెనాల్ రైతులు ప్రతి సంవత్సరమూ కూడా వారికి వుండే కేటాయింపు .....

డా. ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి మహబూబ్‌నగర్ జిల్లాలో వుండే పేదల గురించి కాని, సాగునీటి గురించి కాని మాట్లాడే హక్కు లేదు. ఎందుకు లేదంటే, వారే ఒప్పుకుంటున్నారు. స్టేట్స్ రీ-ఆర్గనైజ్ అయ్యేటపుడు మా జిల్లా

యొక్క వ్యవసాయదారులను కాని, మా జిల్లా అభివృద్ధిని కాని దృష్టిలో వుంచుకోకుండా ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ వ్యవహరించింది. ఆనాడు కర్నాటక రాష్ట్రంలోని గుల్బర్గ జిల్లాలో తంగిడి దగ్గర బీమా ప్రాజక్ట్ కట్టాలని అనుకున్నారు. స్టేట్స్ రీ–ఆర్గనైజ్ చేసినపుడు ఎందుకు నీరు ఆలోచించలేదని అడుగుతున్నాను. నీరు తుంగభద్ర గురించి కూడా అడుగుతున్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ వారు ఆ రోజు ఎందుకు అడగలేదు ? ఆర్.డి.ఎస్. గురించి మాట్లాడుతున్నారు. మాన్వి తాలుకా వుంది. అక్కడ తెలుగువాడే అధ్యక్షుడిగా వున్నారు. అలంపూర్ తాలుకాలో కాని, గద్వాల తాలూకాలో కాని, అక్కడ వారికి నీరు ఇవ్వడానికి ఈ ప్రాజక్ట్ కట్టాల్సి వుండగా దానిని మాన్వి తాలూకాలో కట్టారు, ఆ తాలూకాను కర్ణాటకలో కలిపారు.

మ.1.10

ఈ రోజు కాంగ్రెస్‌వారు ఈ జిల్లాకు అన్యాయం చేసి మహబూబ్‌నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి శ్రద్ధ చూపడం లేదని చెబుతున్నారు. నేను వారిని తమ ద్వారా సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు భీమా ప్రాజెక్ట్‌కి 20 టి.యం.సి.నీరు ఎలోకేట్ చేసింది ఎవరు? ఈనాడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత సి.డబ్ల్యు.సి అనుమతి కూడా తీసుకోవడం జరిగింది. జ్యూరాల ప్రాజెక్ట్‌కి రు.550 కోట్లు 8 సంవత్సరాలలో వెచ్చించి 1 లక్ష ఎకరాలలో 32,000 ఎకరాలు ఈనాడు ఆర్.డి.ఎస్‌లో ఉన్న భూములకు నీరు అందించడం ఈ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. అంతేకాదు, రు.189 కోట్లు కేటాయించి కల్వకుర్తి, భీమాకి టెండర్లు పిలిచి పనులు వెంటనే ప్రారంభిస్తోంది కూడా చంద్రబాబునాయుడి ప్రభుత్వమే. నెట్టెంపాడు , కోయిల్‌సాగర్ ఈనాడు అనుమతి తీసుకువచ్చింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. ఈనాడు ఆర్‌డిఎస్‌లో 1991లో ఒక కమిటి వేశారు. దానిలో ఆర్‌డిఎస్‌కి మొత్తం భూములు తెరవాలని సంతకం పెట్టింది ఎవరు? చిన్నారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి కాదా? ఏ విధంగా వారు ఈనాడు ఈ జిల్లా ప్రయోజనాలు కాపాడడానికి ప్రయత్నాలు చేశారు? ఈనాడు ఎవరు అన్యాయం చేశారు, నేను చేయలేదని వారు మాట్లాడుతున్నారు. చిన్నారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిగార్లు ఈ జిల్లా రైతులకు నష్టం చేసిన దానిలో వీరికీ ఆ పాపంలో భాగం ఉంది. నిజాం కాలంలో ఆనాడు కట్టిన చెఱువులు, ఆయకట్టు తప్పిస్తే కాంగ్రెస్‌వారు 40 సంవత్సరాల అధికారంలో ఉండి ఒక్క ఎకరానికి కూడా అదనంగా నీరు ఇచ్చిన పాపాన పోయారాఅని కాంగ్రెస్‌పార్టీ వారిని సూటిగా అడుగుతున్నాను. ఈ రోజు సంగంబండ రు.100 కోట్లపాజెక్ట్ భీమా అంతర్భాగంలో ఆ ప్రాజెక్ట్‌లను చేపట్టింది చంద్రబాబునాయుడి ప్రభుత్వమేఅని మనవిచేస్తున్నాను. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. మా జిల్లాను వెనకబడిన తనం నుండి పారద్రోలి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందించి, వ్యవసాయంలో కూడా బాగా శ్రద్ధ తీసుకుంటోంది. మా ప్రభుత్వం ఇరిగేషన్‌కి కూడా అధిక కేటాయింపులు చేస్తోందని వారికి తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డిః మా మంత్రిగారు ముఖ్యమంత్రిగారు సభలో కూర్చున్నప్పుడు రెచ్చిపోయి మాట్లాడతారు, ముఖ్యమంత్రి సభలో లేనప్పుడు నోరు విప్పరు. కేవలం ఆయన్ను ఇంప్రెస్ చేయడానికి చేస్తున్నారు లేకపోతే జిల్లా ప్రజలకు న్యాయం చేస్తున్నారో .....

( అంతరాయం )

ఆర్.డి.ఎస్ విషయంలోమహబూబ్ నగర్ జిల్లాకు 16 టియంసి నీరు రావాలి. ఈ రోజు 6 టియంసికన్నా ఎక్కువ రావడం లేదు. కానీ కె.సి. కెనాల్‌కి వారికి ఉన్న అలాట్‌మెంట్ 39.9, ప్రతి సంవత్సరం కూడా 20,30,40 టియంసి నీరు ఎక్కువ తీసుకుని పోవడం జరుగుతోంది.

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః జనార్ధనరెడ్డిగారూ ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడేది ఉంది...

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః చిన్నారెడ్డిగారూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడే నేను మాట్లాడతానని వారన్నారు. జిల్లాలో డిడిఆర్‌సి మీటింగ్‌లోకానీ, జిల్లాపరిషత్తులోకానీ పబ్లిక్ మీటింగ్‌లోకానీ, చివరకు వారి నియోజకవర్గంలో జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో ఇదే మాట్లాడాను. వేరే మాట్లాడలేదు. నేను మరొకటి చెప్పదలచాను. ఈనాడు నేను ఇంతకన్నా ఎక్కువ ఆశించడం లేదు. నేను 8 సంవత్సరాలు మంత్రిగా ఉన్నాను. ఇంకేమీ ఆంశించడం లేదు. వారు సంతకాలు పెట్టింది ఆ రోజు ఉన్నటువంటి ఏ ముఖ్యమంత్రి మెప్పు పొందేందుకో? మహబూబ్‌నగర్ జిల్లాపై న, ఆర్‌డిఎస్ పైన ద్రోహం చేసే విధంగా సంతకం పెట్టారో అది వారిని చెప్పమనండి. ఎందుకు వారు ఊరికే మాట్లాడతారు? ఆ రోజు ఎవరిని చూసి సంతకం పెట్టారో , ఏ ప్రలోభాలకు లొంగి సంతకం పెట్టారో ? నేను ఏమీ తప్పు మాట్లాడలేదు. ఎవరికీ భయపడి మెప్పు కోసం పని చేసేవాడిని కాదు. నాకు తెలుసు. ఏమయినా ఉంటే వారితో జిల్లాలో చూసుకుంటాను, వారిని రమ్మనమనండి.

శ్రీ జి. చిన్నారెడ్డిః మంత్రిగారు ఒక సీనియర్ సభ్యులు. ఈరోజు చాలా ఉన్నతమయిన పదవిలో ఉన్నారు. నాకూ, వారికి కొన్ని బేదాభిప్రాయాలు ఉన్నాయి, కాదనడం లేదు. చాలా ఖరీదయిన ఈ అసెంబ్లీ సమయాన్ని వృధా చేయవద్దని తమ ద్వారా వారిని కోరుతున్నాను. ఏమయినా ఉంటే జిల్లాలో తప్పకుండా వారు చెప్పినట్లుగా చూసుకుందామని చెబుతున్నాను. నేనేమి పారిపోవడం లేదు, ఏమీ భయపడను అనే మాట తమ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. వారు మాటి మాటికి లేచి ఇంటరప్ట్ చేయవద్దనీ, ఈ సభలో మాట్లాడిన మాటల వల్ల మహబూబ్‌నగర్ జిల్లా కు మేలు జరగాలని అంతేకానీ వేరే ఉద్ధేశ్యం లేదని దయచేసి వారిని మాటిమాటికి అడ్డు పడవద్దని తమ ద్వారా కోరుతున్నాను. మాటి మాటికి ఒక కాగితం తీసి నువ్వు ,రవీంద్రనాథ్‌గార్లు సంతకం పెట్టారని చెబుతూ ఉన్నారు. మేము నిన్న కూడా చెప్పడం జరిగింది. రికార్డ్ చేసిన మినిట్స్ బైహ్యాండ్ రికార్డ్ చేసినవి వారు చదివి వినిపించిన తరువాత మేమూ విన్నాము. టైప్ చేసినప్పుడు మాత్రమే అంటే ఆ నాడు చీకటి అయినప్పుడు, బస్సు ఎక్కే తొందరలో నమ్మకంతో మేము సంతకం పెట్టామనే మాట చెప్పాము.

ఈ రోజు నేను ఒక్కటే అడుగుతున్నాను. మంత్రిగారు డిడిఆర్‌సి సమావేశంలో ఆర్‌డిఎస్, స్లూయిస్‌ని మూస్తామని మాట ఇచ్చి ఇక్కడికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు అడగకుండా ఎలా మూస్తావుఅనే మాట చెప్పిన తరువాత ఇదేదో గతంలో ఉండే యంయల్ఏలు సంతకం పెట్టారనీ, తెరవాలని మేము మూయలేకపోతున్నామనే సాకు చూపిస్తున్నారు. మేము పెట్టిన సంతకాలకు చట్టబద్ధత ఏముందని అడుగుతున్నాను? **It is only recommendary, It is not obligatory, It is not mandatory.** దానిని సాకుగా పెట్టి మేము తప్పు చేసి ఉంటే, ఈ రోజు సభలో పెట్టి మీరు చేసిన తప్పు మేము మారుస్తున్నామని చెప్పి ఈ రోజు మార్చి స్లూయిస్‌ని క్లోజ్ చేసి మహబూబ్‌నగర్ జిల్లాకు 16 టియంసి నీరు ఇప్పించమనండి, ఒప్పుకుంటాను. ఏదో పెట్టుకొని ముఖ్యమంత్రి సలహా ఇస్తే, ఏదో ఆయుధం దొరికిందని ప్రతి మాటికి అదే మాట్లాడుతూ ఉంటే జిల్లా ప్రజలు ఒప్పుకోరు.

నేను కోరేదేమంటే, ఈ నాడు జూరాల ప్రాజెక్ట్ 18 టియంసిది 15 టియంసికి కుదించి కట్టారు. అది కూడా ఆపే పరిస్థితి లేదు. ఈరోజు కర్ణాటకలో కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. అది ఇవ్వకపోవడంవల్ల 12 టియంసి కాదు, కనీసం 7 టియంసి ఆపే పరిస్థితి జిల్లాలో లేదు. దయచేసి వారికి ఆ కాంపెన్‌సేషన్ ఇప్పించి 12 టియంసి నీరు ఆపి జిల్లాను 1లక్ష 5వేల ఎకరాలకు ఆ ప్రాజెక్ట్ నిర్ధారించారు, కాబట్టిలా ఇవ్వవలసిన అవసరం ఉంది. భీమా గురించి చాలా కాలంగా వింటున్నాము. అది అసలు భీమా కాదు. కృష్ణా నది మీద ఎత్తిపోతల పథకమని పేరు పెట్టారు. దీనికి కేంద్ర ప్రభుత్వ అనుమతి వచ్చింది. జల వనరుల సంఘం అనుమతి వచ్చింది. ఎందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఎందుకు ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టడం లేదు. ఈనాడు కల్వకుర్తి పేరు చెబుతూ ఉన్నారు. డబ్బు కేటాయించామని అన్నారు. టెండర్లు పిలిచామన్నారు. అయితే జలాల కేటాయింపు ఎప్పుడు చేస్తారు? రేపు కృష్ణా ట్రిబ్యునల్‌కి వెళుతున్నారు. కృష్ణా జలాల పునఃపంపిణీకి కాస్త అక్కడయినా ఈ వాదనను వినిపించి ఈ కల్వకుర్తికి 25 టియంసి నీటిని కేటాయించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.1.20

సెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఉన్న ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతము. ఆ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు రావాల్సిన అవసరం ఉంది. కానీ జలాల కేటాయింపు జరగలేదు. దీనికి కూడా పునః పంపిణీలో 20 టిఎమ్‌సిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం తరఫున రేపు జరుగబోవు సమావేశములో మీ వాదనను వినిపించాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లా కరవు చెరలో పడిన జిల్లా. ఆ జిల్లాకి సాగునీరు అందించే అవకాశం ఉంది. దయచేసి ఆ ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈనాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు వెళ్లాలి. ఇది ఆనాడు ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల ఉమ్మడి రాష్ట్ర ప్రాజెక్టుగా చేపట్టడం జరిగింది. ఆనాడు ఇచ్చిన నివేదిక ప్రకారంగా, ప్లానింగ్ కమీషన్ అప్రూవ్ చేసిన ప్రకారం 480 టిఎమ్‌సిల నీటిని నిలువ చేసే ప్రాజెక్టుగా ఆనాడు నిర్ధారించారు. కాని అనుకోని కొన్ని కారణాల వల్ల, బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, ఎడమ కాలువకి 132 టిఎంసిలు, కుడి కాలువకి 132 టిఎంసి లు ఇచ్చే విధంగా ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. కాలక్రమేణా ఈ ఎడమ కాలువ ప్రాధాన్యత తగ్గించి 132 టిఎంసిలను, తరువాత 111 టిఎంసిలకు, అటు పిమ్మట 89 టిఎంసి లకు తగ్గించారు. ఈనాడు75 టిఎంసిలు మాత్రమే ఎడుమ కాలవకి రావడం జరుగుతోంది. ఎడమ కాలువ దాదాపు పది లక్షల ఆయకట్టు నిర్ధారించినప్పటికీ, ఈనాడు 5,6 లక్షలకు మించి రావడం లేదు. అందుకని, ఈ ప్రాంతానికి సాగునీరు ఇవ్వకుండా minimum draw down level (MDDL) మెయింటేన్ చేయకుండా నీరు క్రిందకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. నేను చెప్పేదేమంటే ప్రభుత్వం అవగాహనతో ఈ MDDL maintain చేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదు.

శ్రీశైలం ప్రాజెక్టులో నల్గొండ జిల్లాకి లాభం చేసే లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి మాట్లాడుతుంటే ప్రపంచంలో ఇంత అన్యాయం జరిగిన ప్రాజెక్టు మరొకటి ఉండదని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు టన్నెల్ ద్వారా 30 టిఎంసిల నీటిని ఇవ్వాలని 1981లో అనుమతి ఇచ్చారు. 22 సంవత్సరాలైనా ఇంకా టనెల్ ద్వారా ఇవ్వాలా, లేక లిఫ్ట్ ద్వారా ఇవ్వాలా అన్న మీమాంసతో 33సార్లు ఈ ప్రాజెక్టు రిపోర్టుని మార్చడం జరిగింది. నా దగ్గర దీనికి సంబంధించిన జి.ఓ.లు, తేదీలతో సహా ఉన్నాయి. ఎస్.ఎల్.బి.సి. సొరంగం ద్వారా వచ్చే, ఈ ప్రాజెక్టుని ప్రక్కన పెట్టి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి, నాగార్జున సాగర్ ఫోర్‌షోర్ నుండి ఈనాడు అలిమినేటి మాధవ రెడ్డి కెనాల్ పేరుతో మేము నీరిస్తామని చెప్పడం జరుగుతోంది. ఈ అలిమినేటి మాధవరెడ్డి కెనాల్ పేరుతో చెప్పిన దాంట్లో ఎన్ని ఎకరాలకు నీరు వస్తుంది. ఈ కాలవలో ఎన్ని సార్లు నీరుపారిందో ఒకసారి చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ రాష్ట్రంలో ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ టేకప్ చేసినా, ప్రతిఒక్కరు అలిమినేటి మాధవ రెడ్డి కెనాల్ మోడల్‌లోనే చేస్తామని చెపుతున్నారు. ఈ ప్రాజెక్టుకి ఎట్లా నీరు రావడం లేదో, రేపు తీసుకోబోయే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కూడా, ఇదే మాదిరిగా తయారుచేయబోతున్న మాట వాస్తవమని మనవి చేస్తున్నాను. రూ.350 కోట్లు ఖర్చు చేసి అలిమినేటి మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌ని ఏర్పాటు చేశారు. దానిని ఆచరణలోకి తీసుకురండి. దాని ద్వారా నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేయండి. ఈనాడు టనెల్ ద్వారా నీరు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆ టనెల్ కూడా వీలైనంత త్వరగా చేయాల్సిన అవసరం ఉంది. ఎస్.ఎల్.బి.సి. కి 30 టిఎంసి ల నీరు కేటాయించారు. ఎస్.ఆర్.బి.సి. 19 టిఎంసిలు కేటాయించారు. తెలుగు గంగ ద్వారా మద్రాసుకి నీరు పారుతుందని మనవి చేస్తున్నారు. ఒకసారి చూస్తే, అక్కడ తెలుగు గంగ నీటి పారుదల గురించి కేవలం 29 టిఎంసిలు మాత్రమే కేటాయించడం జరిగింది. వెలుగొండ దగ్గర 17 టిఎంసిల సామర్థ్యంకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టడం జరుగుతోంది. ఈనాడు పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామి రిజర్వాయర్ దాదాపు 17 టిఎంసిలు ఉంది. కృష్ణ నీటిని తీసుకువెళ్లి పెన్నా బేసిన్ అయిన సోమశిలలో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు గంగ ద్వారా దాదాపు 78 టిఎంసి కెపాసిటీ ఉన్న రిజర్వాయర్, కండలేరు వద్ద 68 టిఎంసిల కెపాసిటి ఉన్న రిజర్వాయర్ ఉంది. హుండీ రిజర్వాయర్ మద్రాస్‌కి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా చూస్తే, 15 టిఎంసిల నీరు మద్రాసుకి మంచినీటి నిమిత్తం వెళ్లాలి. తరువాత 29 టిఎంసిలు

వ్యవసాయానికి వాడుకోవాలి. సందర్భంలో కడుతున్న రిజర్వాయర్ నీటి ప్రతిపాదన చూస్తే 180 టిఎమ్‌సిలు పోయే పరిస్థితి కనిపిస్తుంది.

రాజరావు కమిటి ప్రకారం కృష్ణా జిల్లాలో 330 టిఎంసిల సర్‌ప్లస్ వాటర్ ఉంది. దాంట్లో 30 టిఎంసిలు లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కి 19 ఎస్.ఆర్.బి.సి.కి 29 తెలుగుగంగకి కేటాయించి, ఎక్కువగా తెలుగు గంగకి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. అప్పర్ రైపేరియన రైట్స్ ఎక్కడైతే సర్‌ప్లస్ జలాలు ఉంటే, మొట్టమొదట పైన ఉన్న మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు నీరు ఇచ్చిన తరువాత పెండింగ్ ప్రాజక్టులు పూర్తి అయిన తరువత రివర్ బెసిన్‌కి మొదట ప్రాధాన్యత ఇవ్వాలి. సాగు, త్రాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన నీటిని క్రిందకి తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేయాలి. ఈ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగు నీటిని ఇవ్వకుండా, ఆ నీటిని క్రిందకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తే ఎవరూ హర్షించరు. ఈ ప్రాజెక్టుల వల్ల ప్రాంతీయ అసమానతలు కలుగుతున్నాయి. ప్రభుత్వం ఎక్కడైతే నీటి సౌకర్యం ఉందో అక్కడ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో సాగునీరు లేక ఈ బోర్ బావుల పైన ఆధారపడిన రైతాంగం కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరగడం వల్ల వ్యవసాయం చేయడమే భారమౌతోందని చెపుతూ, వ్యవసాయం చేయలేమన్న బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ విధానం వల్ల చాలామంది విసిగి ఉన్నారు. ఈ ఉమ్మడి రాష్ట్రంలో, ఈ ప్రభుత్వ హయాంలో మా ప్రాంతానికి సాగునీరు రాదు. మా ప్రాంతానికి వేర్పాటు రాష్ట్రం అవుతేనే మాకు సాగు నీరు వస్తుందనే అభిప్రాయానికి ప్రజలు రావడం జరిగింది. అందుకనే వేర్పాటు వాదం పెరుగుతోంది. దీనికి అడ్డుకట్ట వేయాలంటే, ఏదో కల్లబొల్లి మాటలు చె బితే సరిపోదు. కాంక్రీట్ ప్లాన్‌తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. నిర్ధారిత ప్రాజెక్టులు ఉన్నాయో, సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. సర్‌ప్లస్ వాటర్ ఉంది. ఆ వాటర్‌ని డైవర్ట్ చేయాల్సిన అవసరం ఉంది. గోదావరి జలాలను మొట్టమొదట తెలంగాణా ప్రాం తం యొక్క అవసరాలను తీర్చిన తరువాత అనుసంధానం చేసి క్రింది ప్రాంతాలకు వెళితే బాగుంటుంది. గోదావరిలో సర్‌ప్లస్ వాటర్ ఉందని, ఈ ప్రాంతానికి అన్యాయం చేసి దిగువకు తీసుకువెళతామంటే దానిని ఎవరు హర్షించరని మనవి చేస్తున్నాను. రేపు కృష్ణా జలాల పైన పునః పంపిణీకి వెళుతున్నాము. ఈ పరీవాహక ప్రాంతం ప్రకారం 560 టిఎంసిలు రావాలి. ఆ ప్రకారంగా నాగార్జునసాగర్ డ్యాం కాలువకి 132 టిఎంసిలు నిర్ధారణ చేయాల్సిన అవసరం ఉంది. రాజోలీబండ డైవర్షన్ స్కీమ్‌కి 16 టిఎంసిల నిర్ధారణ చేయాల్సిన అవసరం ఉంది. జూరాల, స్టేజీ (1) స్టేజీ (2) కి 46 టిఎంసిలు, శ్రీశైలం ఎడమ కాలువకి 61 టిఎంసిలు ఇవి రెండూ ఒకటి సొరంగం ద్వారా, అలిమినేటి మాధవరెడ్డి కెనాల్‌కి రెండు కలుస్తున్న మాట మనవి చేస్తున్నాను. అప్పర్ కృష్ణా, భీమ ప్రాజెక్టుల గురించి అంటున్నారు. ఒక 150 టిఎంసిల నీరు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచినీటి సరఫరాకి ఒక 30 టిఎంసిల నీటిని తీసుకువస్తే బాగుంటుంది. మధ్య తరహా ప్రాజెక్టులు ఈ ప్రాంతములో ఒక 53 టిఎంసిల అవసరం ఉంటుంది. చిన్న నీటి తరహా ప్రాజెక్టులకు ఒక 90 టిఎంసిల నీటి అవసరం ఉంటుంది. శ్రీశైలం జలాశయంలో ఆవిరిద్వారా 33 టిఎంసిల నీరు వృధాగా పోతోందని చెపుతున్నారు. అది అవాస్తవమైన అంచనా. కేవలం 22 టిఎంసిలు మాత్రమే ఆవిరవడానికి ఆస్కారం ఉంటుంది. దీంట్లో కూడా తెలంగాణా వాటా 7.1 టిఎంసి అని, ఆ విధంగా ఈ ప్రాజెక్టుల నికర జలాలు కేటాయించాల్సిందిగా అడుగుతున్నాము. నికర జలాలు కేటాయించాలని అడగవలసిన దానికి 560 టిఎంసిలుఅవసరమౌతాయి. ఈ జలాలను రేపు పునః పంపిణీ జరిగేప్పుడు ఈ ప్రాంతానికి న్యాయం చేయాలంటే, ఈ ప్రాంతానికి కావాల్సిన న్యాయం చేయడానికి ఈ జిల్లాలకి కేటాయించాల్సిన అవసరం ఉందని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

మ. 1.30

శ్రీ కె. శ్రీహరి : అధ్యక్షా, నేను మరొకసారి సిఎల్‌పి లీడర్ రాజశేఖర్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. చిన్నా రెడ్డి గారు ఇంత సేపూ చేసిన ప్రసంగం, ఆయన చేసిన సూచనలు అన్నీ దయచేసి ఒకసారి పరిశీలించి అవి కాంగ్రెసు పార్టీకి సంబంధించిన స్టాండా

కాదా అన్నది చెబితే బాగుంటుంది. ఎందుకంటే చిన్నా రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. బహుశా మీరు విన్నారో లేదో, వాచ్ చేశారో లేదో నాకు తెలియదు. నేను చూడలేదు. కానీ చిన్నా రెడ్డి తెలుగు గంగ గురించి, క్యాచ్‌మెంట్ ఏరియా బేసిస్ వాటర్ ఎలొకేషన్ గురించి మాట్లాడారు. ఆ రెండు విషయాలూ చాలా ముఖ్యమైనవి. మిగతా విషయాలను గురించి నేను నోట్ చేసుకున్నాను. వాటికి నేను నా రిప్లైలో సమాధానం చెబుతాను.

తెలంగాణా రాష్ట్ర సమితి తయారు చేసిన పేపర్‌ను ఆధారం చేసుకుని ఆయన మాట్లాడారు. వారి వద్ద ఆ పేపరు ఉంది. I want to know from the Leader of the Opposition whether he is endorsing the speech of Sri Chinna Reddy, or not ?దయచేసి చెప్పవలసిందిగా రాజశేఖర్ రెడ్డి గారిని కోరుతున్నాను. మీరు విని ఉంటే సరే. లేదా వినండి. అధ్యక్షా, ఏదయితే ఆయన ఉపన్యాసం రికార్డు అయి ఉందో ఆ రికార్డ్ అంతా తీసి మీ అనుమతితో రాజశేఖర్ రెడ్డి గారికి ఇద్దాము. రేపు అయినా సరే వారు దయచేసి దాని పైన మాట్లాడితే బాగుంటుంది. అందరి రియాక్షన్ ఉంటే బాగుంటుంది . ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ స్టాండింగ్‌ను నేను ముందుగానే నా అభ్యర్థనలో అడిగాను. కాంగ్రెస్ పార్టీ స్టాండింగ్ ఏమిటో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు. ఇది కాంగ్రెసు పార్టీ రాజకీయంగా ఆలోచించడం మంచిది కాదు. కాంగ్రెసు పార్టీ నుంచి స్పష్టత రావడం లేదు. కాబట్టి దయచేసి కాంగ్రెస్ పార్టీ వారు ఇంత సేపూ చిన్నా రెడ్డి చెప్పిన ఉపన్యాసం పైన మీ అభిప్రాయం ఏమిటో చెప్పాలి. దీని పైన అన్ని ప్రాంతాలకు సంబంధించిన వారు రియాక్ట్ అయితే బాగుంటుందని మీ ద్వారా నేను రాజశేఖర్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER : Now, the House is adjourned to meet again at 4-00 PM today.

**( The House then adjourned at 1-33 PM to meet again at 4-00 PM in the evening)**

**(సాయంత్రము 4.00 గంటలకు సభ తిరిగి సమావేశమైంది)**

(ఛైర్మన్ అధ్యక్షస్థానములో ఉన్నారు)

CHAIRMAN: On behalf of Chief Minister, Minister for Finance and Legislative Affairs to move the resolution.

## ప్రభుత్వ తీర్మానము

### రాజ్యాంగ (99వ సవరణ) బిల్లుకు సంబంధించి ఆమోదము తెలుపుట గురించి

SRI Y.RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (ON BEHALF OF CHIEF MINISTER): Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purviw of clause (c) of the proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (Ninety Fifth Amendment) Bill, 2003 as passed by both the Houses of Parliament."

CHAIRMAN: Rsolution moved. The question is:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purviw of clause (c) of the proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (Ninety Fifth Amendment) Bill, 2003 as passed by both the Houses of Parliament."

(Pause)

The motion was adopted and the Government Resolution was passed.

## చట్టబద్ధ తీర్మానము

### ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) సవరణ - 2003 ఆర్డినెన్సును నిరాకరించుట గురించి

SRI ANAM RAMANARAYANA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Urban Aeas (Development) (Amendment) Ordinance, 2003, (A.P.Ordinance No.6 of 2003), promulgated by the Governor on the 7th August, 2003."

CHAIRMAN: Statutory Resolution moved. Now I request the Minister for Municipal Administration to move the motion.

SRI B.V.MOHAN REDDY, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT: Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2003 be taken into consideration."

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.10 )

CHAIRMAN: Motion moved. Now discussion on consideration of Statutory Resolution and the Bill. First salient features of the Bill.

శ్రీ బి.వి. మోహనరెడ్డి:అధ్యక్షా, ఈ బిల్లు గురించి కొన్ని వివరాలు తెలియచేస్తున్నాను. 1975 ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత అభివృద్ధి చట్టంయొక్క సెక్షన్ 27, 29 ప్రకారం భూమి లేదా భవనాలు అభివృద్ధి చార్జీస్ వసూలుచేసే అధికారం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి వుంది. ఈ చట్టంలోని సెక్షన్ 28 మొదటి నిబంధన ప్రకారం భూమి అభివృద్ధి విషయంలో హెక్టారుకు 40 వేల రూపాయలు, భవనాలు అభివృద్ధి విషయంలో చదరపు మీటరకు 10 రూపాయలకు మించ కుండా ఈ అభివృద్ధి చార్జిస్ నిబంధన వుంది. 1986 సంవత్సరంలో ఈ 1975 సంవత్సరం చట్టాన్ని అనుసరించి అభివృద్ధి రేటును నిర్ణయించడం జరిగింది. దీని ప్రకారం జి.ఒ.ఎం . ఎస్. నెం .63, 19.11.1986లో అభివృద్ధి చార్జీస్ నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ జి.ఒ. ద్వారా భూమి అబివృద్ధి విషయంలో ప్రాంతాల ప్రాధాన్యతను బట్టి చదరపు మీటరకు 2 రూపాయల నుండి 4 రూపాయల వరకు భవనాల విషయంలో చదరపు మీటరకు 3 రూపాయల నుండి 10 రూపాయల వరకు అభివృద్ధి చార్జిస్ నిర్ణయించడం జరిగింది. 1986లో నిర్ణయించిన రేటు 1996వరకు అమలులో వుంది. ఈ 10 సంవత్సరాల తరువాత పట్టణ ప్రాంతాలలో భూమి విలువ పెరుగుటవలన, రాష్ట్రంలో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి ప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చార్జీస్ పెంచవలసిన అవసరం వుందని ప్రభుత్వం భావించి 1996లో చట్టంలోని 28 సెక్షన్ సబ్ సెక్షన్ లోని మొదటి నిబంధనను సవరిస్తూ చట్టం తీసుకురావడం జరిగింది. ఈ సవరణ ప్రకారం ప్రభుత్వం ఎలాంటి పరిమితులు లేకుండా భూమి మరియు భవనాల అభివృద్ధి చార్జిస్ విషయంలో ఎప్పుడు సవరించాలని అనుకుంటే అప్పుడు సవరించుటకు వీలు కల్పించబడింది. ఈ చట్టం సవరణ తరువాత ప్రభుత్వం జి.ఒ.ఎం .ఎస్. నెం . 51 , తేదీ 5.2.96 ద్వారా అభివృద్ధి ధరను నిర్ణయించడం జరిగింది. దీని ప్రకారం భూమి అభివృద్ధి విషయంలో వివిధ ప్రాంతాల ప్రాధాన్యతను వినియోగం బట్టి చదరపు మీటరకు 5 రూపాయల నుండి100 రూపాయల వరకు భవనాల విషయంలో చదరపు మీటరకు 10 రుపాయల నుంచి 30 రూపాయలవరకు అభివృద్ధి చార్జీస్ నిర్ణయించడం జరిగింది. 1996 చేసిన చట్ట సవరణ ప్రకారం జారీచేసిన జి.ఒ. ఎం .ఎస్ .నెం .51, విజయవాడకు చెందిన సిద్దార్థా అకాడమీ వారు సవరణలో చార్జీలపై సీలింగ్ లిమిట్ లేదని హైకోర్టులో రిటొపిటీషన్ వేయడం జరిగింది. సిద్దార్థా అకాడమీ వారు ముఖ్యంగా చట్టం సవరణ చేసేటప్పుడు ఎలాంటి సీలింగ్ లిమిట్ విధించలేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర హైకోర్టు, కలకత్తా కార్పొరేషన్‌ను వెర్సెస్ లిబర్టీ సినిమాకు సంబంధించిన కేసు సుప్రీం కోర్టు తీర్పును ఆధారం చేసుకొని సవరించిన చట్టంలోని 28 (2)సెక్షన్‌లో గరిష్ట పరిమితిని విధించకుండా 28 సెక్షన్ రెండవ సబ్ సెక్షన్ మొదటి నిబంధనను సవరించడం జరిగిందని ఆ కారణంతో సదరు సవరణ ద్వారా ప్రభుత్వానికి అపరిమిత అధికారం ఇవ్వడం జరిగిందని అభిప్రాయపడుతూ చట్ట సవరణనను కొట్టి వేసింది. 1996లో చేసిన చట్ట సవరణ కొట్టి వేయడం జరిగింది. కోర్టు తీర్పును దృష్టిలోపెట్టుకొని 1975 పట్టణ ప్రాంత చట్టం సెక్షన్ 22 యొక్క సబ్ సెక్షన్ 2, గత మొదటి నిబంధనను తగిన విధంగా సవరించాలని భావించి 7.8.03 ఆర్డినెన్సు జారీ చేయడం జరిగింది. దీని ప్రకారం 1975 ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత అభివృద్ధి చట్టం సెక్షన్ 28 (2 ) మొదటి మినహాయింపుకు నిబంధనకు బదులు అభివృద్ధి చార్జీస్ రేట్లను భూమి అభివృద్ధి విషయంలో ప్రతి చదరపు మీటరకు 125 రూపాయలు భవనాలు అభివృద్ధి విషయంలో చదరపు మీటరకు 40 రూపాయలు మించి ఉండరాదని సవరణ చేయడం జరిగింది. ఈ సవరణ 5.2.1996 నుండి అమలులోకి వచ్చేటట్లు ఆర్డినెన్సు జారీ చేయడం జరిగింది. పై చట్టం లోని సవరణ నిమిత్తం బిల్లు ప్రవేశపెట్టబడింది. కాబట్టి ఇది చాలా సింపుల్ బిల్లు. కేవలం, 'అభివృద్ధి చార్జీస్ లిమిట్ ఇంత కంటే మించి ఎక్కువ వసూలు చేయకుడదు' అనే నిబంధనను విధించాలనే చట్ట సవరణ తేవడం జరిగింది. ఈ చట్ట సవరణ హైకోర్టు తీర్పుకు అనుగుణంగా చేయబడింది. ఎందుకంటే 1996లో చేసిన చట్ట సవరణ యొక్క

13కు సంబంధించినది. హైకోర్టు వారు 1975 ఒర్జినల్ యాక్టులో సీలింగ్ వుంది. కాని 1996 లో చట్ట సవరణలో తీసివేశారు. ఇది కూడా చట్ట విరుద్ధం అభిప్రాయపడి కొట్టి వేశారు. కాబట్టి మళ్లీ అభివృద్ధి చార్జీస్ వసూలు విషయంలో సీలింగ్‌ను పొందుపర్చిన చట్ట సవరణ. ఈచట్ట సవరణ కూడా 1996 అభివృద్ధి చార్జీస్ దృష్టిలో పెట్టుకొని చేసింది. కొత్తగా దీనివల్ల ప్రస్తుతం వసూలు చేస్తున్న రేట్లలో ఎలాంటి మార్పు ఉండదు. ఇప్పట్లో అభివృద్ధి చార్జీస్ పెంచాలనే ప్రతిపాదన కూడా ప్రభుత్వానికి లేదు. 1975లో ఒర్జినల్ యాక్టు ప్రకారం అభివృద్ధి చార్జీస్ రేటు భూమి విషయంలో చదరపు మీటరకు 4 రూపాయలు, భవనాలు విషయంలో చదరపు మీటరకు 10 రూపాయలకు మించి ఉండరాదని చెప్పి చేయడం జరిగింది. 1996 చట్ట సవరణ అభివృద్ధి చార్జీస్ రేటు భూమి విషయంలో చదరపు మీటరకు 5 రూపాయల నుండి 100 రూపాయల వరకు భవనాల విషయంలో చదరపు మీటరకు 10 రూపాయల నుంచి 40 రూపాయల వరకు అప్పట్లో సీలింగ్ లేదు . ప్రస్తుత సవరణ ప్రకారం అభివృద్ధి చార్జీస్ రేటుపై సీలింగ్ వుంది. భూమి విషయంలో చదరపు మీటరకు 125 రూపాయలు భవనాల విషయంలో చదరపు మీటరకు 40 రూపాయలు మించి ఉండరాదని చెప్పి ఈ చట్ట సవరణ పెట్టుకోవడం జరిగింది. 7.8.03 జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు 1996లో అందరం కలసి అంగీకరించాము, కేవలం మించి ఉండకూడదు, సీలింగ్ లేదు,కొంతమంది వ్యక్తులు హైకోర్టుకు పోతే అందుకు హైకోర్టు వారు కొట్టి వేశారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు స్టాట్యుటరీ రిజల్యూషన్ మువ్ చేశారు, ఆ రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవంగా బిల్లు ఆమోదించాలని మనవిచేస్తున్నాను. ఇందులో ఏమి లేదు చాలా సింపుల్ ఎమెండ్ చేశాము. సీలింగ్ చార్జీస్ కూడా పొందుపర్చాము. 125 రూపాయలు సీలింగ్ పెట్టాము దానికి మించ కూడదు, దయచేసి గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి:అధ్యక్షా, మా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆర్డినెన్సు డిస్‌అప్రూవ్ చేయమని మా సోదరులు రామనారాయణరెడ్డిగారు మూవ్ చేశారు. దానిని నేను బలపరుస్తూ ఈ ఆర్డినెన్సు అన్‌వారెంటెడ్ దాని స్థానంలో ఈ బిల్లు మంత్రిగారు ఇంటర్‌డ్యూస్ చేసె దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరినారు .
సా.4.10

అధ్యక్షా, ప్రభుత్వానికి ఈ బిల్లు తేవడంలో ఎంత చిత్తశుద్ధి ఉన్నదో గమనించాలని తమరిద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. చేసిన తప్పులను కవర్ చేసుకోవాలసే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తీసుకురావటం జరిగింది తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదు. ఈ బిల్లును రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో తీసుకువచ్చారు. 1996 ఫిబ్రవరినుండి ఇప్పటివరకు జరిగిన ఏ ట్రాన్సాక్షన్స్ అయితే ఉన్నాయో, వారు చేసిన తప్పిదాలు ఏవైతే ఉన్నాయో, ల్యాండ్ ఓనర్స్ మరియు బిల్డింగ్ ఓనర్స్‌నుండి చేసిన వసూళ్లు ఏవైతే ఉన్నాయో వాటిని కవర్‌చేసుకుని, అటువంటి ఇల్లీగల్ యాక్షన్‌ను కూడా వేలిడ్ చేసే ఉద్దేశ్యంతో ఈ బిల్లు ప్రవేశపెట్టటం జరిగింది తప్ప మరొకటి కాదు. 1996లో సిద్దార్థ టెక్నికల్ ఇంజనీరింగ్ కాలేజ్‌వారు, they have challenged in the High Court of Andhra Pradesh. After hearing both sides, A.P.High Court struck down the rules made under G.O.No.51 M.A. & U.D. and also declared all the rules issued under the G.O. ultra vires- అని చెప్పటం జరిగింది. ఏదో ఒకటి చెప్పి ''మాగ్జిమమ్'' అనే పదంవంటిది యాడ్ చేయటం కోసం ఈ యాక్ట్ తెస్తున్నారు. అది లేదని హైకోర్ట్ చెప్పింది కాబట్టి, 'not exceeding' అనే దానిగురించి ఇది తెస్తున్నామని అంటున్నారు. కాని అది సరైనది కాదు. దీంట్లో క్లియర్‌గా వ్రాశారు, ''notwithstanding anything contained in any judgment, decree or order of any Court, Tribunal or other authority to the contrary, the notification issued in G.O.Ms.No.51, M.A. & U.D. Dept., dated 5th February, 1996 under sub-section (1) of Section 58 of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975 amending the Urban Development Authority (Hyderabad) Rules, 1975 as it stood immediately before the commencement of the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Act, 2003 fixing and collecting of the development charges shall be, and shall be deemed always to have been, validly issued under the provisions of the principal Act. హైకోర్ట్ అవన్నీ

పరిశీలించింది. మీరు చేసిన చట్టానికి 1996లో తెచ్చిన ఎమండ్‌మెంట్ సరిగా లేదు. అల్ట్రా వైరస్ ఉందని, వాయిడ్ ఉందని, ఆ ప్రొవిజన్ క్రింద వసూలుచేయకూడదని ఎప్పుడో హైకోర్ట్ కొట్టివేస్తే 2003లో పట్టణ ప్రాంతముల అభివృద్ధి చట్టానికి ఎమండ్‌మెంట్ రూపంలో దీనిని తీసుకువస్తున్నారు. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకం. It infringes the fundamental rights of a citizen అని తమరిద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. మంత్రిగారు చెప్పారు, Because in the earlier judgment of the High Court 'not exceeding' లేదు కాబట్టి కొట్టివేశారని చెబుతున్నారు. Why are you making an illegal act valid under this provision? అదికాకుండా క్రొత్త ప్రొవిజన్ పెట్టారు. "No suit or other proceeding shall be instituted, maintained or continued in any Court, Tribunal or before any authority for the refund of any such development charges" అని కూడా చెప్పారు. మీరు ఇల్లీగల్‌గా జి.ఓ. క్రింద ఫ్రేమ్ అయిన రూల్స్‌క్రింద, development charges of the land, development charges of the building క్రింద వసూలు చేసిన కోట్ల రూపాయలను రిఫండ్ చేయమని కోరుతూ ఏదైనా న్యాయవ్యవస్థకు కూడా వెళ్లేదానికి కూడా లేదని ఈ చట్టంద్వారా చెబుతున్నారు, which is against the Constitution and Fundamental Rights of the citizens. ఏదైనా డిక్రీ ట్రిబ్యునల్ లేక ఏదైనా అథారిటి నిర్వహించరాదని చెప్పటం సమంజసంగా ఉందా? వాటిని కూడా ఎన్‌ఫోర్స్ చేయటానికి వీలులేదని ఈ చట్టంలో నిర్దేశించబడింది. ఇదెంతవరకు సమంజసమని తమరిద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. ప్రభుత్వాలు తప్పులు చేసుకుంటూ, అనాలోచితంగా చట్టాలు చేస్తూ ప్రజలమీద రుద్దటం, కోర్టులు తప్పుపడితే మరల అసెంబ్లీకి రావటం ఎంతవరకు సమంజసం? ఈ సభ ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించాలని మంత్రిగారు కోరుతున్నారు. ఏవిధంగా ఆమోదించగలం? It has got a retrospective effect. ఏదైనా క్రొత్త ఎమండ్‌మెంట్ తెస్తే, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే it should be prospective only. You are well aware of the Law. లా మినిస్టర్‌గారు చూస్తున్నారు. He is an expert in Law. How does it show the intention of the Government to have retrospective effect? అంటేచేసిన తప్పులు కప్పిపుచ్చుకోవటానికి, చేసిన పాపాలను కడుక్కునే ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 1996నుండి వర్తించేవిధంగా తెచ్చారు. ఇటువంటి చట్టాన్ని తిరిగి కోర్టులో ఛాలెంజ్‌చేస్తే అది చెల్లనేరదు. దీనిని ప్రాస్పెక్టివ్ ఇఫెక్ట్ ఇచ్చే విషయమై ప్రభుత్వం ఆలోచన చేయాలి. చట్టాలు మీ ఇష్టారాజ్యంగా చేసి, development charges of the land, development charges of the building పేరుతో ప్రజలమీద భారంవేశారు. ఇల్లీగల్‌గా మీరు ఏవైతే లెవీ చేశారో అవన్నీ వసూలుచేయకుండా మీరు మరలా ఒక ప్రొవిజన్ పెట్టుకోవటం ఏవిదంగా సమంజసం? ఈ చట్టంలో, "All acts, proceedings or things done or taken by the State Government or by any officer of the State Government or by any other authority in connection with the levy and collection of such development charges shall for all purposes be deemed to be, and to have always been done or taken in accordance with law" అని చెప్పారు. మీరు చేసిన అక్రమాలను, మీరు చేసిన పాపాలను, మీరు చేసిన ఇల్లీగల్ యాక్ట్స్‌ను సమర్ధించుకుంటూ ఈ బిల్లు తెచ్చి మమ్మల్ని పాస్ చేయమని కోరుతున్నారు. ఇదెంతవరకు సమంజసం? How it stands in the Court of Law? Suppose it is challenged. If any individual challenges, according to my information it would not stand in the Court of law. It leads to many complications. It leads to multi-purpose litigation. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి బిల్లు తీసుకురాకూడదని ప్రభుత్వానికి తమరిద్వారా మనవిచేస్తున్నాను. సెక్షన్ 28, సబ్‌సెక్షన్ (2 ) క్రింద ప్రొవిజన్‌ను ఒక్కసారి గమనించాలి. 1996 నుండి 2003 వరకు మీరు లెవీ చేసిన కోట్ల రూపాయలు, ప్రజలపై వేసిన భారం, చేసిన తప్పిదాలు వేలిడ్ చేయమని ఈ శాసనసభను అడుగుతున్నారు. అటువంటి ప్రొవిజన్స్ ఈ చట్టంలో ఉండకూడదు. ఇది తీసివేయాలి. To the extent of this, I request the Government to withdraw this provision. "All acts, proceedings or things done or taken by the State Government or by any officer of the State Government or by any other authority in pursuance of the previous rules" వేలిడ్ చేయాలనేది కూడా ఈ బిల్లులో ఉండకూడదు. అది ప్రజలకు రాజ్యాంగబద్దంగా సంక్రమించిన ఫండమెంటల్ రైట్స్‌కు వ్యతిరేకం. వాటిని వేలిడ్ చేయమని కోరుతున్నామంటే It infringes the Fundamental Rights of a citizens. అదేవిధంగా వీరు తెచ్చే బిల్లు ప్రకారం ఏ కోర్టు కూడా దీనిపై దావా నిర్వహించలేదన్నారు. ఇది against the law. ఇండివిడ్యువల్ సిటిజన్ దానిని కోర్టులో ఛాలెంజ్ చేస్తే అది కూడా చెల్లనేరదు. అందుకొరకే ఈ బిల్లు ఉద్దేశించబడింది. To what extent the Government has got good

faith? Government has ultimately no good faith in bringing this type of arbitrary Bill. దీనివల్ల ఎంతమంది ఆస్తులకు నష్టం జరుగుతోందో ఆలోచించారా? ఈ ప్రొవిజన్ కూడా బిల్లునుండి విత్‌డ్రా చేయాలి.

సా.4.20

లాస్ట్ బట్ వన్ అధ్యక్షా, ఏదైనా డిక్రీ లేదా ఆర్డర్ ద్వారా ఏదైనా కోర్టు లేదా హైకోర్టు లేదా ట్రిబ్యునల్ లేదా మరేదైనా కాంపిటెంట్ అథారిటీ లెవీ అమౌంట్‌ను రీఫండ్ చేయమని ఎన్‌ఫోర్స్ చేయజాలదని ఈ బిల్లులోచెప్పడం జరిగింది. ఇటువంటి ప్రొవిజన్లు రెట్రాస్పెక్టివ్‌బిల్లులో పెట్టడం ఎక్కడా లేదు అధ్యక్షా. ఇది కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధం. ఇలాంటివన్నీ ఈ బిల్లులో పెట్టడం It is an arbitrary Bill. It is against the interests of the people of Andhra Pradesh. కాబట్టి ఇది కూడా ఈ ప్రొవిజన్ నుండి తీసేయాలి. It is confined only to the extent of proviso 2, i.e., not exceeding Rs.125/- for development charges for the land or Rs.40/- for the building. అంతవరకే దీనిని పెట్టుకొని మిగిలినది విత్‌డ్రా చేసుకోవలసిన అవసరముంది. అధ్యక్షా, మంత్రి గారు దీనీ చాలా చిన్న బిల్లు అంటున్నారు. ఇది చిన్న బిల్లు కాదు. వున్నదంతా దీన్లోనే వుంది. పట్టణ ప్రాంత అభివృద్ధి పేరు చెప్పుకొని కోట్ల రూపాయలు వసూలు చేసుకొని ఖజానాలో వేసుకునేప్రయత్నమిది. ఇదివరకే ఖజానాలో డబ్బు లేకుండా పోయింది. మరల ఇటువంటివన్నీ పెట్టి ప్రజల డబ్బును దుర్వినియోగం చేసే విధంగా ఈ బిల్లు వుంది. కాబట్టి ఇటువంటి బిల్లును తీసుకురావడం మంచిది కాదు. అందువల్ల కాంగ్రెస్ శాసన సభా పక్షం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నది. కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేయాలని తమరి ద్వారా గవర్నమెంటును మేము కోరుతున్నాము.

డా. కె.రేవతీపతిః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఏదైతే ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ అమెండ్‌మెంట్, 2003 బిల్లును ఈ రోజు ప్రవేశపెట్టారో దానిని నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో అర్బన్ ఏరియాస్‌లో జనాభా విపరీతంగా వలసలు రావడంతో అక్కడి ప్రజల అవసరాలు పెరగడం వల్ల ఆ అవసరాలకు తగ్గట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వం పైన పడటం, అందునా ఈ అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఏకైక ఫైనాన్షియల్ సోర్స్ అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను సరియైన పద్ధతిలో వినియోగించవలసిన అవసరముందన్న విషయాన్ని ఎవరం మరచిపోరాదు. ఈ రోజు డెవలప్‌మెంట్ ఫండ్ పేరిట ఏదైతే రుసుము వసూలుచేస్తున్నారో దానిలో 85 శాతం అభివృద్ధి కార్యక్రమాల కోసం, 15 శాతం మెయింటెనెన్స్ కోసం నిర్దిష్టంగా వుపయోగించాలన్న విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవాలి. ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు, గౌరవ సభ్యులు ఈ బిల్లును సమర్థిస్తూనే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టివ్‌తో దీన్ని తీసుకురావడానికి వీల్లేదు, మీరు చేసిన పాపాలకు ప్రజలను ఎందుకు బాధ్యులను చేస్తారని మాట్లాడారు. పాపాలు అనే పదాన్ని వారు ఉపయోగించటం విచారకరం. ఈ రోజు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల అర్బన్ ప్రాంతాలు కాని రూరల్ ప్రాంతాలు కాని ఎంత అభివృద్ధి చెందాయో వారు వెళ్లి చూస్తే తెలుస్తుంది. వారు పరిపాలన చేసిన కాలంలో అన్నీ పాపాలే చేశారు కాబట్టి వారికి అన్నీ పాపాలుగానే కనిపిస్తాయి. 1975 ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి చట్టంలోని సెక్షన్ 27, 28 లను అనుసరించి భూమి డెవలప్‌మెంట్ విషయంలో హెక్టార్‌కు రు.40 వేలు, అదేవిధంగా భవనం డెవలప్‌మెంట్ విషయంలో చదరపు మీటర్‌కు పది రూపాయలుగా నిర్ణయిస్తూ మొదట చేసిన చట్టాన్ని 1996లో సవరణచేసి భూమి డెవలప్‌మెంట్ విషయంలో ప్రతి చదరపు మీటర్‌కు రెండు రూపాయల నుండి నాలుగు రూపాయలు, అదేవిధంగా భవనం డెవలప్‌మెంట్ విషయంలోచదరపు మీటర్‌కు మూడు రూపాయల నుండి పది రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. 1996 నుండి ఆనాటి వరకు జరిగిన డెవలప్‌మెంట్స్‌ను, పట్టణాలలో పెరుగుతున్న వలసలను, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జారీ చేసిన జిఒ.ఎమ్ఎస్ నెం. 51లో గరిష్ట పరిమితి లేనందువల్లనూ మరియు ఆ జీవోలో వున్న చిన్న చిన్న లోపాలను ఆసరాగా తీసుకొని అభివృద్ధిని, ఆదాయాన్ని కుంటుపరచేవిధంగా కొంతమంది కోర్టుకు వెళ్లిన సందర్భంలో కలకత్తా మునిసిపల్ కార్పోరేషన్ వర్సెస్ లిబర్టీ థియేటర్‌కు సంబంధించిన కేసును బేస్‌గా చేసుకొని విజయవాడ సిద్ధార్థ కాలేజి కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి గరిష్ట పరిమితిని విధిస్తూ ఈ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈ బిల్లు ద్వారా భూమి విషయంలో

గరిష్ట పరిమితి చదరపు మీటర్‌కు రు.125/-లు, భవనం విషయంలో రు.40/-లుగా వుండాలని నిబంధన విధిస్తూ ఈ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకురావడం చాలా మంచిదని అభిప్రాయపడుతూ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ అమెండ్‌మెంట్ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తూ ఈ బిల్లును అందరూ ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత అభివృద్ధి చట్టం మొట్టమొదటగా 1975లో ప్రవేశపెట్టి 1996 వరకు కొనసాగినప్పటికీ 1996లో సిద్ధార్థ అకాడమీ వారు కోర్టును ఆశ్రయించినప్పుడు సవరణలు చేసిన యాక్టును కోర్టు క్వశ్చన్ చేసి దాన్ని కొట్టివేయడంతో మళ్లీ ఈ రోజు ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడం జరిగినప్పటికీ ఇందులో కూడా స్పష్టత లోపించదన్న భావనను నేను వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే మంత్రి గారు చెబుతున్నట్లు అభివృద్ధి నిమిత్తం ఏవైతే రేట్స్ ఫిక్స్ చేశారో గతంలో ఫిక్స్ చేసిన రేట్స్‌లో కూడా స్పష్టత లేకపోవడం వల్లనూ, వివిధ ప్రాంతాల ప్రాధాన్యతలను అనుసరించి సీలింగ్ లిమిట్స్ లేకపోవడం వల్లనూ కోర్టు దానిని కొట్టివేసిదన్న విషయాన్ని వ్యక్తపరుస్తూ ఈ రోజుభూమి అభివృద్ధి కోసం రు.120/-లు భవనానికి రు.40/-లుగా నిర్ణయించడం జరిగిందని మంత్రి గారు తెలియజేశారు. దీనిని ఏ ప్రాతిపదికన చేశారో స్పష్టత లేదు. 1996 నుండి 2003 వరకు గతంలో వున్న జీఓలోని రేట్లను కోర్టు క్వశ్చన్ చేసి కొట్టవేయడం జరిగింది. ఈరోజు తెచ్చిన బిల్లులో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో తీసుకురావడం పలు అనుమానాలకు తావిస్తున్నది. దీనిని ఎవరైనా కోర్టులో సవాలు చేస్తే 1996 నుండి 2003 వరకు జరిగిన అన్ని ట్రాన్జాక్షన్స్‌ను కూడా కోర్టు ప్రశ్నించే అవకాశము మళ్లీ ఏర్పడుతుంది. అందువల్ల ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే ఈ బిల్లును కోర్టు కొట్టివేసే ప్రమాదముంది.

సా. 4.30

నేను మీ దృష్టికి తెస్తున్నాను. ఏ ప్రాతిపదిక మీద అయితే డెవలప్‌మెంటల్ ఛార్జెస్ ఫిక్స్ చేస్తున్నారో, దాని యొక్క క్రైటీరియా ఏమిటి? ప్రభుత్వం ఈ రోజు పట్టణాభివృద్ధి పేరుతో ఈ రకంగా చేస్తోంది. గతంలో కూడా బిల్డింగ్ రెగ్యులేషన్స్‌ని కూడా వయెలేషన్ చేసిన వాటిని రెగ్యులరైజ్ చేస్తామని బి.ఆర్.ఎస్ పెట్టి హైదరాబాదులో వంటి పట్టణాలలో లక్షలాది రూపాయలు వసూలు చేసిన తరువాత, కోర్టు ఆ రోజున ప్రశ్నించింది. వయెలేషన్ చేసిన బిల్డింగ్స్ అన్నీ అనుమతి పొందిన తరువాత, ప్రాతిపదిక మీద రెగ్యులరైజేషన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని క్వశ్చన్ చేస్తే, ప్రభుత్వం ఆ స్కీము ఆపివేయడం జరిగింది. మళ్లీ ఇటీవల శాసన సభలో ప్రవేశపెట్టి, నిర్దిష్టమైన కాలంలో డీవియేషన్స్ జరిగిన వాటికి వాటి వరకే అనుమతి ఇవ్వడానికి బి.ఆర్.ఎస్ అని శాసన సభలో చర్చ రూపంలో తెచ్చాము. ఈ విధంగా ప్రభుత్వం అనాలోచిత చర్యలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తొందరపాటు చర్యల వల్ల ప్రజలు తమ అమూల్యమైన డబ్బును కోల్పోవడం జరుగుతోంది. లోతుగా ఆలోచించాలి. ఏ పట్టణంలో కూడా అనేకమైన ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ క్రింద చట్టాలు తెచ్చిన తరువాత చట్టాలు సవరించి ఆ రీతిలో ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ పేరుతో ప్రధానంగా హైదరాబాదు వంటి పట్టణాలలో , ఇండస్ట్రియల్ ఏరియాస్‌గా పరిగణించబడే జోన్స్ ఏవయితే ఉన్నాయో వాటిని కూడా రెసిడెన్షియల్ ఏరియాస్‌గా ప్రకటించి, తద్వారా జోనల్ రెగ్యులేషన్స్‌ను వయెలేట్ చేసిన సంఘటనలు ఉన్నాయి. రిక్రియేషన్ జోన్స్ ప్రాంతాలను కూడా ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో ఈ రోజున రెసిడెన్షియల్‌గా కన్వర్ట్ చేసి హైదరాబాద్ వంటి పట్టణాలలో మాస్టర్ ప్లాన్‌కి కానీ జోనల్ రెగ్యులేషన్స్‌కి కానీ ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ ప్రభుత్వం మార్చేసి, తమకు కావలసిన వ్యక్తులకు ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ పేరుతో అనేక విధాలుగా దోహదపడిన సంఘటనలున్నాయి. స్పష్టత లేదు. బిల్లును మళ్లీ పరిశీలించి రెట్రాస్పెక్టివ్ కాకుండా ప్రాస్పెక్టివ్‌గా చెయ్యాలి. ఏ ప్రాతిపదిక మీద ధరలు నిర్ణయించారో స్పష్టం చేసే అవసరం ఉంది. ఈ బిల్లును మళ్లీ లోతుగా ఆలోచించి, వాటి సవరణలతో ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కిష్టారెడ్డి గారు, రేవతీపతిగారు, లక్ష్మణ్ గారు వారి అభిప్రాయాలు చెప్పారు. నేను ముందే క్లియర్‌గా చెప్పాను. ఆ రోజే నిర్ణయించబడి, క్లియర్‌గా అసెంబ్లీలో చర్చించడం జరిగింది. కేవలం దీనిలో

ఉన్నది ఆ బిల్లును చట్ట రూపం చేస్తూ, 1996లో సవరణ చేశాము. సవరణ చేసేటప్పుడు లిమిటేషన్ పెట్టలేదు. టైం టు టైం ఎప్పుడయినా పెంచుకోవచ్చని చెప్పడం జరిగింది. గవర్నమెంటు ఎప్పుడయినా పెంచుకోడానికి ఉంది. లిమిటేషన్ చెప్పలేదు. దాని మీద హైకోర్టు చెప్పింది. దాంతో లిమిటేషన్ పెట్టాము. రు. 105 లిమిటేషన్ పెట్టాము. దాని మీద జరిగింది తప్ప వేరే ఉద్దేశం లేదు. రేటు ఎక్కడా పెంచలేదు. అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. హుడా పరిధిలో హైదరాబాదులోను, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్ వంటి ప్రాంతాలలో చాలా అభివృద్ధి జరిగింది. రోడ్లు వేస్తున్నాము, డ్రైనేజిలు వేస్తున్నాము. చాలా కార్యక్రమాలు జరిగాయి. హైదరాబాదు సిటీలో బాగా జరిగింది. ఈ విధంగా జరగాలంటే ఛార్జెస్ లేకపోతే ఎట్లా? ఒక వైపున డెవలప్‌మెంట్ చెయ్యమంటారు. మరొక వైపున ఛార్జిలు వద్దంటారు. ఎట్లా చెయ్యగలము? గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. కిష్టారెడ్డిగారు జి.వొ రెగ్యులరైజ్ చేస్తారా అని అడిగారు. రెట్రాస్పెక్టివ్ చెయ్యడం తప్పన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకం అన్నారు. ఇది క్రొత్తది కాదు. దీనిలో ఎక్కడా పెంచింది లేదు. సీలింగ్ లిమిట్ పెట్టాము. అంతే తప్ప చేసిందేమీ లేదు. సుప్రీం కోర్టులో ఒక కేసుకు సంబంధించిన జడ్జిమెంట్‌ను బేస్ చేసుకున్నాము. లీగల్ ఒపీనియన్ తీసుకున్నాము. అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడాము. అనవసరంగా చెయ్యలేదు. బేస్ ఉంది. కలకత్తా కార్పొరేషన్‌లో లిటిగేషన్ వస్తే దాని మీద సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. దానిని బేస్ చేసుకున్నాము. ఇష్టం వచ్చినట్లు చెయ్యడం లేదు. కేవలం లిమిటేషన్ మాత్రమే పెట్టాములు. మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేసుకోవచ్చును. హర్యానాలో  మినిమం రు. 100 ఉంటే మాగ్జిమం రు. 700 ఉంది. కర్నాటకలో మినిమం రు. 107 ఉంది. మాగ్జిమం రు. 200 ఉంది. తమిళనాడులో మినిమం రు. 105, మాగ్జిమం రు. 250 ఉంది. పశ్చిమ బెంగాల్‌లో మినిమం రు. 105 ఉంది. మాగ్జిమం రు. 300 ఉంది. మనం ఇక్కడ తెచ్చింది రు. 105 మాత్రమే. మిగతా రాష్ట్రాల కంటే తక్కువగా ఉంది. గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. బాగా ఆలోచించే, క్లియర్‌కట్‌గా ఏర్పాటు చేశాము.  1996 నుంచీ వసూలు చేశాము. అక్కడ నుంచీ ఇచ్చాము తప్ప బేధాభిప్రాయం లేదు. పెంపుదల లేదు. సీలింగ్ లిమిట్ పెట్టాము. రు. 105 అని సీలింగ్ పెట్టాము. లీగల్‌గాను, సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను బేస్ చేసుకుని చేశాము. దయచేసి సభ్యులు ఆలోచించి, ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఎటువంటి ఇబ్బందులు లేవు.  1996లోనే చేశాము. ఆ రోజే క్లియర్‌గా ఉంది. సవరణ చేశాం తప్ప ఇంకేం కాదు. చట్టంలోక్లియర్‌గా ఉంది. ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇదుర్తి): సంక్షేమ ప్రభుత్వం ఏదయినా సరే ట్యాక్స్‌లు వెయ్యవలసిన అవసరం ఉంటుంది. కానీ ఈ రాష్ట్రంలో లా డిపార్ట్‌మెంట్ అసలు పని చేస్తోందా? లేదా?  చట్టం తయారు చేసిన తరువాత హైకోర్టు కొట్టేసిన తరువాతనే మనకు ఆలోచన వచ్చిందంటే, న్యాయస్థానాలకు గల గౌరవం మనకు లేదని తెలుస్తోంది. దీని పేరే చట్ట సభ. చట్టాలు ఇక్కడే తయారు చెయ్యాలి. సెక్రెటేరియెట్‌లో సీనియర్ అధికారులు, ఐ.ఎ.ఎస్ అధికారులు బాధ్యత గల వారూ తయారు చేస్తారా? లేక సెక్షన్ ఆఫీసర్స్ చేసింది చదువుతున్నారా మంత్రిగారు? మళ్లీ ఇది కోర్టులో టెనెబుల్ కాదు. ఎందుకంటే ఫండమెంటల్ రైట్స్ ప్రకారం కోర్టుకు పోకుండా ఎవరినీ ఆపలేరు. 3వ సెక్షన్‌లో బి మరియు సిలో పెట్టారు. కోర్ట్ ఆఫ్ లాకు ఎవరూ పోరాదు అన్నారు. ఆ రకంగా చెల్లదు. తప్పకుండా అగ్రీవ్డ్ పార్టీ  కోర్టుకు పోతారు. దాని వల్ల వచ్చేలాభం ఏమిటి? ఊరికే సంతోషపడడం తప్ప, మొక్కుబడిగా పెట్టడం  తప్ప ఏం లేదు. 1996 నుంచీ రెట్రాస్పెక్టివ్ అంటున్నారు. జడ్జిమెంట్  వచ్చి 5, 6 సంవత్సరాలయింది. అప్పటి నుంచీ ప్రభుత్వం ఏం చేస్తోంది?  ఈ రిట్ పిటిషన్ 3448, 1997లో వచ్చింది. అల్ట్రా వైరస్ అన్నారు. How can the Government make things done or undone? It cannot be undone now.  వసూలు చేశారు. ఖజానా నింపుకున్నారు. 1996 నుంచీ ఎంత సొమ్ము వసూలు చేశారు?  అది ఖజానాలో ఎట్లా ఉంది? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా  ఇన్‌కమ్ ట్యాక్స్ ఎక్కువగా కడితే, రీఫండ్ చెయ్యడమో, ఫ్యూచర్‌లో అడ్జస్ట్ చెయ్యడమో చేస్తారు. మునిసిపల్ ట్యాక్స్‌లు ఎక్సెస్ కట్టినా అడ్జస్ట్ చేస్తారు. అటువంటప్పుడు రీఫండ్ కాదు అంటే ఎట్లా? "Whatever we have done is right and if individuals are aggrieved they have no right to go to Court,"  అనే మాట బాగా లేదు. ప్రాస్పెక్టివ్ పెడితే మాకు అభ్యంతరం లేదు. చట్టం ఉంది. ప్రభుత్వం ఉంది. బాధ్యత గల వ్యక్తులు ఉంటారు అనే నమ్మకం, గౌరవంతో అమాయకులు డబ్బు కట్టారు. ఈ రోజు ఇష్టం

వచ్చిన చట్టాలు చెయ్యడం మంచిది కాదు. ఎంత డబ్బు వసూలు చేశారు? అడ్జస్ట్‌మెంట్ రూపంగా వారికి చెయ్యగలుగుతారా? ఆ ఫిగర్స్ ఉంటే దయచేసి చెప్పండి.

శ్రీ పి. కిష్టారెడ్డిః వేరే ప్రొవిజన్స్ గురించి అభ్యంతరం లేదు. కానీ నాట్ ఎక్సీడింగ్ అనే ప్రొవిజన్ యాడ్ చేశారు. దాని గురించి అభ్యంతరం. మా పార్టీ దానికి అభ్యంతరం చెప్పింది. వెంకటేశ్వర్ గారు అన్నారు. 1996లో సరిగ్గా ఎగ్జామిన్ చెయ్యకుండా చేశారన్నారు. మంత్రిగారు చెబుతున్నారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఆధారంగా చేశామన్నారు. కాదు. హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. సిద్ధార్థ కాలేజీ వారు చేశారు.

సా.4.40

They have relied upon the Supreme Court of India which had declared these rules as null and void. ఐదు సంవత్సరాల తరువాత ఈ చట్టం తెచ్చి రెట్రాస్‌పెక్టివ్ అంటే ఎలా? దాని అమౌంట్ రిఫండబుల్ కాదని చట్టం తెచ్చారన్నారో ఇల్లీగల్‌గా రూల్సు గురించి వసూలు చేసిన దానికి వైడ్ అయిందని, అల్ట్రావైడ్ అయిందని , దానికి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఒక ప్రొవిజన్‌ను ప్రక్కకు పెట్టి , బిల్డర్సు నుండి, ల్యాండ్ ఓనర్స్ నుండి వసూలు చేశారో దానిని ముందు అడ్జస్ట్‌మెంట్ చేయడానికి ప్రభుత్వం యోచిస్తుందా? రిట్రాస్‌పెక్టివ్ అఫెక్ట్‌కి బదులు ప్రాస్పెక్టివ్ చేయాలని కోరుతున్నాను. 'No decree shall be imposed upon" తీసి వేయాలి. 'No suit shall lie in the court" కూడా తీసి వేయాలని కోరుతున్నాను.

SRI P.ASHOKGAJAPATHI RAJU: The Minister concerned will reply.

(Interruptions)

I though it would be useful if I intervene and bring to the notice of the august House. The Power of legislation comes from article 245, 246 and 248 of the Constitution of India. Now, the only express limitation which is imposed on the power of retrospective legislation is that, contained in the article 21 of the Constituion, it cannot make retrospective penal laws. Another law may be made with retrospective effect under the Constitution including the taxing laws provided no fundamental right is infringed by the reason of taking away the vested interests by the retrospective legislation. This august House has got the full right to legislate retrospectively keeping the fundamental rights under Article 20 in mind.

శ్రీ బి. వెంకటేశ్వర్ః పీనల్ లా రిట్రాస్పెక్టివ్ అమౌంట్ చేయరాదు. Is there any provision under civil law to penalise an individual for no fault of him? Is it not the way of penalising the people? You are collecting the money in the name of revenue. Sometimes, the Courts are also collecting the money in the shape of fine. Whether it is fine, revenue or any other kind of tax, whatever you are collecting, are you not taking the money from the citizens which means, you are strictly sticking up to the law. The Government is not concerned with the welfare of the people. The Government is also not concerned with the decrees being passed by the Hon'ble Courts. This Government is only concerned as to how to fill-up its exchequer. If that is the sum and substance of the Law, I cannot help. The Government should aware of its limits. Sir, we can understand that Sri P. Ashokgajapathi Raju is intelligent enough to interpret the law either way it suits to him.

SRI P. ASHOKGAJAPATHI RAJU: I have just made a submission of facts. Nothing un-constitutional is being done that is what is the limit and the language expressed by the Legislator is the most important one. If it is the intention of the Legislator to tax retrospectively

and if he so mentions, it has the power and also the limitations to do so as per the article 20 of the Constitution. అంతకన్నా నేను ఏమిచెప్పడం లేదు. The rest of the things మంచి పెద్దలను మా గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. He will give the full details. I am only just trying to clarify the issue so that there cannot be crowd in that matter.

శ్రీ బి. వెంకటేశ్వర్‌: మీకు అధికారం ఉంది. 1996 నుంచి తప్పు చేసే అధికారం కూడా ఉంది. 1996లో చేసిన తప్పును రిట్రాస్పెక్టివ్ అని దిద్దుకునే అధికారం మీకు ఉంది. పొరపాటు ఎందుకు చేశారని అడుగుతున్నాను. అది అడిగే అధికారం మాకు ఉంది కదా.

శ్రీ పి.కిష్టారెడ్డి: రెవిన్యూ మినిస్టర్ ఇంటర్‌ఫియర్ అయ్యారు కాబట్టి ఆర్టికల్ 20, ఆర్టికల్21 ఫండమెంటల్ రైట్స్ గురించి చెప్పారు. పీనల్ లాస్ ఉంటే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చేయమని అన్నారు. డబ్బును ఐదారు సంవత్సరాల నుండి అండర్ ఇల్లీగల్ అండ్ వైడ్, అల్ట్రావైడ్ రూల్సు క్రింద వసూలు చేసే పీనల్ దానిని రిట్రాస్పెక్టివ్ అఫెక్ట్ చేయడానికి వీలుంటుంది. మందబలం ఉంటే ఏదైనా చేయండి. లిగాలిటీ గురించి మేము అడుగుతున్నాము. Under illegal and ultra wires దాని గురించి ంటున్నాము. ఒకవేళ పాస్ చేసుకుంటే చేసుకోండి. అల్టిమేట్‌గా మరల శాసనసభకురావలసిన పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం రీకన్సిడర్ చేయాలని కోరుతున్నాను. వెల్ఫేర్ స్టేట్ అని పెట్టి పీనల్ లా ఇంపోజ్ చేసి కోట్ల రూపాయలు వసూలు చేసి తప్పు దారిలో పోతుంది. కాబట్టి తమరు ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ బిల్లును విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. We are only questioning the legality of the amendments to the Bill.

శ్రీ పి.లక్ష్మయ్య: అధ్యక్షా, న్యాయస్థానం ఉంది. చట్టాలున్నాయి. మీరు కరెక్ట్ చేసిన విధానం పొరపాటని న్యాయస్థానాలు ప్రభుత్వాన్ని తప్పు పట్టాయి. మేము చట్ట సభ యొక్క అధికారాన్ని క్వశ్చన్ చేయడం లేదు. 1996 నుండి వసూలైన అమౌంట్ ఎంత? అని అడుగుతున్నాను. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆ అమౌంట్ రిఫండ్ ఇచ్చే విధంగా ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి: వెంకన్నగారు, కిష్టారెడ్డిగారు, లక్ష్మయ్యగారు చెప్పడం జరిగింది. ఇంతవరకు రు.25కోట్ల రూపాయలు వసూలు చేయడం జరిగింది. 2001లో వచ్చింది చెప్పాను. జడ్జిమెంట్ వచ్చిన తరువాత లీగల్‌గా ఆలోచించుకొని గట్టిగా చెబుతున్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత ఒక బేస్ తీసుకొని చెబుతున్నాము. కలకత్తా వాళ్లు అక్కడికి పోతే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇస్తే దానిని బేస్ చేసుకొని చెప్పడం జరిగింది. 1996 నుంచి అన్ని అభివృద్ధి పనులు ఊర్లలో రోడ్లు వేశాము, లైన్స్ వేశాము. డ్రెయిన్స్ వేస్తున్నాము. అన్ని పనులు భారీయెత్తున చేస్తున్నాము. హైదరాబాదులో చాలా పెద్దయెత్తున అభివృద్ధి జరిగింది. హైకోర్టులో కొట్టి వేసింది కాబట్టి లిమిటేషన్ పెట్టాలని హైకోర్టులో టైమ్ టు టైమ్ పెట్టడానికి అధికారం ఉంది. 1996కు సంబంధించిన సవరణలో ఉంది. ఎప్పుడు పడితే అప్పుడు గవర్నమెంట్ ఛార్జీలను పెంచవచ్చని చెప్పింది. ఈ రోజు ఒక సీలింగ్ లిమిట్ రు.105లు ఖచ్చితంగా పెట్టాము. 1996 నుంచి ఆలోచన చేస్తే టైమ్‌టు టైమ్ ఎప్పుడైనా పెంచవచ్చు. రు.150, రు.500, రు.1000లు పెంచవచ్చని అనే భావన వస్తుందని ఆలోచించి హైకోర్టు కొట్టివేసింది. క్లియర్‌కట్‌గా ఆ చట్ట సవరణను దృష్టిలో పెట్టుకొని ఆ రోజు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇది ప్రత్యేకంగా పెట్టాము. దయచేసి గౌరవసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యులు దీనిని ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు అశోక్‌గారు ఒక కామెంట్ చేశారు. సోదరుడు వెంకటేశ్వర్‌గారు మాట్లాడుతున్న భాష పదజాలం ముఖ్యం . ఈ బిల్‌కు సంబంధించి మంత్రిగారు ఈ లాంగ్వేజ్‌కు సంబంధించి కామెంట్ వచ్చింది. సారి . ఒక

అంశానికి సంబంధించిన పెద్దలు తెలుగుదేశం పార్టీ పేరుతో ఉంది కాబట్టి, మీరెన్నడూ కూడా ఆర్డినెన్సును మేము తప్పకుండా బలపరచము అన్న పార్టీ కాదు మీది. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతులలో చట్టం చేసిన తరువాత ప్రజల మీద రుద్దుతామని చెప్పారు. ఇప్పటికి మీరు అనేక రకాలుగా ఇటు మలచి, అటు మలచి నిర్వచనం ఇచ్చారు పెద్దలు.
సా.4.50

ఈ ఆర్డినెన్స్ ఎందుకు చేయవలసివచ్చింది? కోర్టు తప్పు పట్టిన తరువాత మన పరిపాలన చట్టబద్ధంగా లేదా చట్ట వ్యతిరేకంగా ఎలా పోతోంది? చట్టానికి సంబంధించి న్యాయస్థానాలు మనలను ఎలా కామెంట్ చేస్తున్నాయో చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ఈవిధంగా ఆర్డినెన్స్ ప్రవేశపెట్టే విధానం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా నేను భావిస్తున్నాను. ఈ విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: నేను వారికి ఏదీ ఆపాదించలేదు. ఎవరి పైనా అభాండాలు పెట్టలేదు. ఎకార్డింగ్ టు కాన్స్టిట్యూషన్ తమ ద్వారా సభ దృష్టికి తెచ్చాను తప్ప నేను చేసిందేమీ లేదు.

## చట్టబద్ధ తీర్మానము
## ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లుకు సంబంధించిన ఆర్డినెన్సు - 2003
## నిరాకరణ గురించి

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 2003 (A.P.Ordinance No.6 of 2003) promulgated by the Governor on the 7th August, 2003"

(PAUSE)

The Motion was adopted and the Resolution was negatived.

The Question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2003 be taken into consideration"

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2, 3, 4, 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, 4, 1, Enacting Formula and Long Title and they are before the House

(PAUSE)

The Motion was adopted and the Clauses 2, 3, 4, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V.MOHAN REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2003 be passed"

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2003 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## ప్రభుత్వ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు – 2003

SRI ANAM RAMANARAYANA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproved the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.4 of 2003) promulgated by the Governor on the 1st August, 2003"

SRI CH. RAMACHANDRA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2003 be taken into consideration"

CHAIRMAN: The Motion moved. Now the salient features by the Minister concerned.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు: అధ్యక్షా, కోఆపరేటివ్ యాక్ట్‌లో సిక్ యూనిట్ యొక్క ఎసెట్స్ ఏవయితే వున్నాయో, వాటిని ట్రాన్స్‌ఫర్ చేయడం కోసం పెట్టిన ప్రొవిజన్ యిది. ఈ యొక్క ఎసెట్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసేందుకు రిజిస్ట్రార్‌కు విశేషాధికారం వుంది. 2002 సంవత్సరంలో షుగర్ మిల్స్ వారు కోర్టుకు వెళ్లిన సందర్భంగా హైకోర్ట్ జడ్జిమెంట్ యిచ్చింది. ఎసెట్స్ ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం వున్నప్పుడు సంబంధిత సొసైటీకి తెలియజేయాలని, వాళ్ల జనరల్ బాడీ మీటింగ్‌లో పెట్టి వారి ఆబ్జెక్షన్స్, రిప్రజెంటేషన్స్ తీసుకొని, తరువాత ఎసెట్స్ ట్రాన్స్‌ఫర్ చేయండని హైకోర్టు చెప్పడం వల్ల , ఈయొక్క యాక్ట్‌ను ఎమెండ్ చేయడం కోసం , అంతేకాకుండా సిక్ యూనిట్ అంటే ఏమిటనేది డెఫినిషన్ యివ్వడం జరిగింది. గతంలో సిక్ యూనిట్ అంటే ఏ పరిస్థితుల్లోను రిహాబిలిటేట్ చేయడానికి వీలుపడని సందర్భంలో సిక్ యూనిట్‌గా పరిగణించేవారు. అన్‌వయబుల్‌గా వున్నా, వయబుల్ కాకపోయినా, ప్రాసెసింగ్‌లో, మ్యాన్యుఫ్యాక్చరింగ్‌లో యిండస్ట్రియల్ సెక్టార్‌లో వయబుల్‌గా లేకపోయినా ఆయొక్క యూనిట్ లేదా సొసైటీయిన్‌కంప్లీట్‌గా వున్నా, ఐడిల్‌గా వున్నా, అన్‌యుటిలైజేషన్‌గా వున్నా, ఆపరేషన్స్ వయబుల్‌గా లేకపోయినా సిక్ యూనిట్‌గా తీసుకోవచ్చు. అంతే కాకుండా మార్కెట్‌లో గాని, ట్రేడింగ్‌లో గాని, కమర్షియల్‌గా గాని అదర్ సెక్టార్స్‌లో , అన్ని సెక్టార్స్‌లో ఆపరేషన్స్ అన్‌వయబుల్ మ్యానర్‌లో వుంటే ఆ సెక్షన్‌ను యిన్‌వోక్ చేయవచ్చు. ఇది కాకుండా సిక్ యూనిట్‌లో ఇంకా ఏదయినా సొసైటీలో, ఫైనాన్షియల్ యియర్‌లో ఎక్విప్‌మెంట్ లాస్ ఎబవ్ 50 పర్సెంట్ దాటితే అది కూడా పెట్టవచ్చు. గతంలో సెంట్ పర్సెంట్ ఎక్యుములేటెడ్ లాస్ వుంటే దాన్ని సిక్ యూనిట్‌గా తీసుకోవచ్చు. ఇప్పుడు ఎబవ్ 50 పర్సెంట్ ఎక్యుములేటెడ్ లాస్ వుంటే సిక్ యూనిట్‌గా తీసుకోవచ్చు. అంతేకాకుండా డెట్స్ వరుసగా 3 క్వార్టర్స్ రిపే చేయని పక్షంలో సిక్ సొసైటీగా పరిగణింపబడుతుందని డెఫినిషన్ తీసుకోవడం జరిగింది. ఇది ఒక ఎమెండ్‌మెంట్. అంతే కాకుండా మరికొన్ని ప్రొవిజన్స్ ఎమెండ్ చేశాము. గతంలో ప్రభుత్వ షేర్స్ 51 శాతం వుంటే అది మనం 12 (ఎ) క్రింద తీసుకునే అవకాశం వుందని చెప్పబడింది. కానీ అడిషనల్‌గా, అది కాకుండా To which loan exceeding fifty percent of the total loan borrowed is advanced అని చెప్పడం జరిగింది. టోటల్ వర్కింగ్ క్యాపిటల్‌లో 50 శాతం గ్యారంటీ యిస్తే దాన్ని కూడా మనం

తీసుకోవచ్చు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని యాక్ట్ ఎమెండ్ చేయవలసిందిగా హైకోర్టు యిచ్చిన ఆదేశం మేరకు పాత యాక్ట్‌ను ఎమెండ్ చేస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఈ చట్టం ద్వారా సహకార సంస్థయొక్క వెరీ కాన్‌సెప్ట్ '' అందరి కొరకు ఒకరు , ఒకరి కొరకు అందరు '' అనే దాని ప్రకారం ప్రజల యిన్‌వాల్వ్‌మెంట్‌తో సహకారసంస్థలను నడిపించే అవసరం వున్నప్పుడు వారికి ఎరువులు, అప్పులు, విత్తనాలు యిచ్చి ఆదుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఆవుద్దేశానికి విరుద్ధంగా ప్రభుత్వం అన్ని సంస్థలను జప్తు చేసి యిష్టం వున్న వారికి అమ్మే ప్రయత్నం చేస్తున్నది. సిక్ యిండస్ట్రీ అనేమాట వాడుతున్నారు. సిక్ సొసైటీ అంటున్నారు. సిక్ అనే మాటకు డెఫినిషన్ ఎక్కడా లేదు. సిక్ ఎలా అవుతుంది? నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఇందులో అల్ట్రా వైర్స్ కొన్ని సెక్షన్స్ వున్నాయి. కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ క్రింద కోఆపరేటివ్ సెక్టార్‌కు ఎమెండ్‌మెంట్ తీసుకురావలసి వుంది. సెక్షన్ 12 (ఎ) లో "in which the liabilities by way of guarantee for borrowing including working capital borrowing exceeding 50% of total borrowings are undertaken by the Government ...అధ్యక్షా, గవర్నమెంట్ కంపెనీస్‌ను కానీయండి, గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్‌ను కానీయండి, గవర్నమెంట్ యిన్‌స్టిట్యూషన్స్‌ను కానీయండి, కోఆపరేటివ్ చట్టం క్రింద ఎట్లా తీసుకురాగలరు? దానికి విడిగా కంపెనీస్ యాక్ట్ వున్నది. దాన్ని కోఆపరేటివ్ చట్టం క్రింద ఎలా తెస్తారు? గవర్నమెంట్ యిన్‌స్టిట్యూషన్స్ సిక్ అవుతే కోఆపరేటివ్ యాక్ట్ క్రింద తెచ్చే చట్టం వర్తించదు. నేను దీన్ని టోటల్‌గా అపోజ్ చేస్తున్నాను. దీనికి వేరే చట్టం వుంది. వేరే రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వున్నాయి. దాని ప్రకారం చట్టం తీసుకురావలసిన అవసరం వుంది. ప్రభుత్వాలు ఎప్పుడూ హైకోర్ట్ స్ట్రిక్చర్స్ పాస్ చేస్తేనో, లేదా డైరెక్షన్స్ యిస్తేనో కళ్లు తెరిచి చూడడం లేదా అధికారులు వ్రాసి యిచ్చింది చదవడం చేస్తుంది. ఈ రకంగా మీరు , మేము అరుచుకోవడం మంచి పద్ధతి కాదనిపిస్తోంది. మంత్రిగారు యిన్ డెప్త్ చదివి అర్థం చెప్పవలసి వుంటుంది. కాన్సిక్వెన్షియల్ ఎఫెక్ట్ తెలుసుకొని చేస్తే మంచిది. వారు వ్రాసింది యిక్కడ చదవడం, వారు, మేము డిస్‌ప్యూట్ చేసుకోవడం మంచిది కాదు. రిజిస్ట్రార్ నోటీస్ యివ్వవలసి వుంటుంది. అధ్యకాక్ష, మొదటి పేరా చదువుతాను. "12 (a) of the said Act - inter-alia that the Registrar is required to issue and provide an opportunity of being heard to the management as well as to the Members of the society concerned even before forming his opinion that the majority of the shares are held by the Government that it has become sick and that there is no possibility to rehabilitate the same.
సా.5.00

అధ్యక్షా, దానివల్ల మనకు అర్థం అయ్యేది ఏమంటే రిజిస్ట్రార్ గారు నామకార్థం, హైకోర్ట్ డైరెక్షన్ వుంది కాబట్టి లాంఛనప్రాయంగా నోటీస్ యివ్వడం, మేనేజ్‌మెంట్‌ను, జనరల్ బాడీని పిలవడం, జనరల్ బాడీ అభిప్రాయం ఏవిధంగా వున్నప్పటికీ వారికి సంబంధం లేకుండా రిజిస్ట్రార్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే అవకాశం కల్పిస్తున్నారు. అది మంచి పద్ధతి కాదని నేను భావిస్తున్నాను. ఆర్డినెన్స్ చేసి దాదాపు రెండు నెలలయింది. అసలు ఆర్డినెన్స్ కల్చరే మంచిది కాదు. మరో రెండు నెలల్లో శాసనసభ సమావేశాలు వున్నాయని తెలిసి ఆర్డినెన్స్ తేవడం మంచిది కాదు. నేను ఒక్క నిముషం ఎక్కువ సేపుమాట్లాడితే టైమ్ వేస్ట్ అయిందని గంట కొడతారు. మీరు ఆర్డినెన్స్ తేవడం వల్ల ఎంత డబ్బు వేస్ట్ అవుతోంది? రెండు నెలల్లో చేసిన పని ఏమిటి? ఆర్డినెన్స్ తెచ్చి ఎనాక్ట్‌మెంట్ చేసిన తరువాత ఈ రెండు నెలల్లో ప్రభుత్వం ఉరికురికి చేసిన పని ఏమిటి? ఎంత మంది దగ్గర వసూలు చేసి కట్టగలిగారు? ఇంతకు ముందే నిజామాబాద్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ, గాజులమన్యం షుగర్ ఫ్యాక్టరీ అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. just to fecilitate the Government to sell away the properties for their own vested interests, for the persons favoured by them , this act is processed against the spirit of the Co-operative Act.

ఇంకొక విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. నార్మల్‌గా మనం కాంట్రాక్ట్స్ ఎలాట్ చేసేటప్పుడు లోయస్ట్ టెండరర్‌కు వర్క్ ఎలాట్ చేస్తాము. What is the best offer ? I am unable to understand that. Sir, I would like to draw your attention to Page-9, wherein a definition was given with regard to best offer. It says "

Best offer means the offer received that best satisfies the criteria specified in the call for tenders or offers."

Sir, what is meant by best offer? I do not know whether it is the offer in number one account or number two account ? What is meant by the word "satisfaction". What we know is, best offer means the highest offer. But, I should not say that best offer is an offer because the person likely to be purchased is my man, because the beneficiary is my man. Under that pretext you should not sell away the valuable properties for a diminishing value. So, defining the word " best offer" was not done correctly.
హైయ్యస్ట్ ఆఫర్‌ను రిఫ్యూజ్ చేసి బెస్ట్ ఆఫర్ అనడం ఏమిటి? We are totally opposing it. ఇప్పటికైనా మంత్రిగారు బెస్ట్ ఆఫర్ ఏమిటనేది డెఫినిషన్ యివ్వాలి. బెస్ట్ ఆఫర్ అంటే రు. 5 కోట్లు నాకిచ్చి, రు. 5 కోట్లు ప్రభుత్వానికి యిస్తే బెస్ట్ ఆఫర్ అవుతుందా? లేక రు. 10 కోట్లు మొత్తం ప్రభుత్వానికి యిస్తే బెస్ట్ ఆఫర్ అవుతుందా? ఎట్లా అవుతే బాగుంటుందో చెప్పవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

పేజ్ నంబర్ 8, పేరా 12లో, a description was given with regard to legal proceedings. Sir, the Government is usurping the rights of individual citizens.

It was stated that " No suit or other legal proceedings shall be instituted or maintained or continued in any civil court, tribunal or other authority in respect of any order made under this section." Sir, it is not Government property. It is members' property. Members are individuals and with their hard-earned money they have floated the organization and the Government wants to take away their rights. They were not even allowed to register their protest or to approach a court of law. This is unjust on the part of the Government.

Sir, this kind of law is not tenable n the court of law. కోఆపరేటివ్ సొసైటీ మెంబర్స్ తమ షేర్ క్యాపిటల్‌తో ఏదయినా ప్రాపర్టీ కొంటే , వేల రూపాయలకు కొన్న ప్రాపర్టీ విలువ లక్షల రూపాయలకు పెరుగుతే , ఆ ప్రాపర్టీని అమ్ముకునే రైట్ లేదని అంటారు. ఇది ఎంతవరకు సమంజసం? ఎందుకంటే అది గవర్నమెంట్ ప్రాపర్టీ కాదు. ఇది సభ్యుల ప్రాపర్టీ.

గవర్నమెంట్ మేనేజ్డ్ , గవర్నమెంట్ ఓన్డ్ కంపెనీస్‌ను ఈ యాక్ట్ పర్వ్యూలోకి తీసుకురావడం పొరబాటు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి యిందులో నుండి వొమిట్ చేయాలని కోరుతున్నాను. కావాలంటే మరొక చట్టం తీసుకురండి. ముషీరాబాద్ జైల్, గాంధీ హాస్పిటల్ కూడా అమ్ముతారు మంచి ధర వస్తే. మంచిధర వస్తే సెక్రటేరియట్ కూడా అమ్ముతామనడం మంచి పద్ధతి కాదు. బెస్ట్ ఆఫర్ డెఫినిషన్ మార్చుకోవాలి.

వారు చెప్పింది వారి దగ్గరే వుంది. మేము అడగవలసిన అవసరం లేదు. Sir, if you go through the "Objects and Reasons" it was written that " the transfer of assets or assets or liabilities, in whole or in part, of a Co-operative Spinning Mill or a Co-operative Sugar Factory to any Co-operative or non-co-operative institution ..." Sir, how can they do like that ? How can they sell them to non-co-operative Societies. Non-co-operative societies means Government organizations and organizations other than co-operative societies. Sir, they can not do it under this act. For that act should be amended. Therefore, they should come in a different form and in a different way. అధ్యక్షా, గవర్నమెంట్‌కు ఎక్కువ షేర్స్ వున్నాయంటే అది కోఆపరేటివ్ సొసైటీ కాదు. కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ పర్వ్యూ లోకి వచ్చినా గవర్నమెంట్ ప్రాపర్టీని అమ్మే ఖర్మ ఏమి పట్టింది? కావాలంటే గవర్నమెంట్ ప్రాపర్టీస్‌కు మేనేజ్‌మెంట్‌ను, పర్సన్ యిన్‌ఛార్జ్‌ని మార్చండి. సొసైటీ ఎలక్షన్స్‌కు పోండి. ఇప్పుడు తొందరపాటుతో మెజారిటీ వున్న గవర్నమెంట్ షేర్స్‌ను అమ్మే ప్రయత్నం చేయడం, రిజిస్ట్రార్‌కు సర్వాధికారాలు యిచ్చి , మంత్రిగారి చేత చట్టాలు చేయించి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను.

Sir, I will read the remaining part of the para. " if he is of the opinion that the majority of shares in such co-operative Spinning Mill or Co-operative Sugar Factory are held by the Government, that it has become sick and that there is no possibility to rehabilitate the same."

అధ్యక్షా, నేను చెప్పదలచుకున్నది ఏమంటే మీరు లాంఛనప్రాయంగా జనరల్ బాడీ మీటింగ్ పిలవదలచుకున్నారు. జనరల్ బాడీ అభిప్రాయంతో మీకు సంబంధం లేదు. అందులో గవర్నమెంట్ మెజారిటీ వుందా, ప్రైవేట్ మెంబర్స్ మెజారిటీ వుందా అన్నదానితో మీకు సంబంధం లేదు. హైకోర్టు డైరెక్షన్ యిచ్చింది కాబట్టి హైకోర్టు అంతకుముందు చేసిన పని స్ట్రక్ డౌన్ చేసింది కాబట్టి , జనరల్ బాడీని పిలిచి వారి అభిప్రాయంతో సంబంధం లేకుండా చట్టాలు చేస్తామని అంటున్నారు. " The High Court of Andhra Pradesh, by its order dated 25-2-03, in writ petition No. 8766 of 2002 and batch concerning certain Sugar Factories, while upholding the constitutional validity of section 12-A of the Act, held, inter alia, that the Registrar is required to issue a notice and provide an opportunity of being heard to the management as well as the members of the co-operative society concerned even before forming his opinion that majority of the shares in the society are held by the Government, that it has be become sick and that there is no possibility to rehabilitate the same, though this is not specifically provided for in the said section." అనేది కోఆపరేటివ్ మంత్రిగారు చెప్పాలి. కోఆపరేటివ్ చట్టం క్రింద కంపెనీస్ యాక్ట్, పార్ట్నర్‌షిప్ యాక్ట్ కూడా చేస్తున్నారు. ప్రభుత్వ ప్రాపర్టీస్ అమ్ముతామని అంటున్నారు. అది ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి.

Sir, another thing. The next para says " The Government have further decided that the scope of section 12-A of the Act should be widened so as to cover not only Co-operative Spinning Mills and Co-operative Sugar Factories but also all other co-operative societies included in Public Enterprise Reforms." పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌తో వీరికి ఏమిటి సంబంధం? How is it possible. It is nowhere covered in the Act. 'బెస్ట్ ఆఫర్' అనేది తీసివేయాలి. కంపెనీస్ యాక్ట్ క్రింద తీసివేయాలి. రిట్రాస్పెక్టివ్‌గా వుండకూడదు.

సా. 5.10

అధ్యక్షా, దాంట్లో మెంబర్స్‌కి మాట్లాడే అవకాశం లేదు. కాబట్టి మీ ద్వారా మేము వారిని కోరేది ఏమిటంటే, దయచేసి వీటిని రిమూవ్ చేయవలసిందిగా లేకపోతే ఇది కూడా చెల్లనేరదు, కోర్టులో కొట్టుకుపోతుంది.

శ్రీ ఎం.ఎస్. పార్థసారధి: అధ్యక్షా, గౌరవ కృష్ణయ్య గారు ప్రతిపాదించినట్లుగా ఈ ప్రతిపాదనలు సేకరించి వాటిని ముదింపు చేయడం మరియు ఉత్తమ ప్రతిపాదనలు అనే విషయంలో స్పష్టంగా ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి రిజిస్ట్రార్ పూర్తిగా కొల్యూడ్ అయ్యే అవకాశం ఉంది. వారు చెప్పినట్లుగా బెస్ట్ ఆఫర్ అనే విషయంలో హయ్యర్ ఆఫర్ వచ్చేటువంటిది. ఒకసారి మనం బిడ్డింగ్‌కి పిలిచిన తరువాత ఎవరైతే అర్హులు ఉంటారో, వాళ్ల బిడ్డింగ్‌ను మనం తీసుకుంటాము. కాబట్టి దాంట్లో బెస్ట్ అనే మాట చేర్చినప్పుడు తప్పనిసరిగా దాంట్లో కొల్యూడ్ అయిపోయి కొన్ని కొన్ని చోట్ల ప్రభుత్వ చట్టంలో ఉన్నటువంటి ఒకటి రెండు లొసుగులను చూసుకొని దాదాపు 20-30 కోట్ల విలువైన ఆస్తులను కూడా కేవలం 10 కోట్లకు అమ్మినటువంటి దాఖలాలు ఉన్నాయి. ప్రత్యేకించి బ్యాంకుల విషయంలో అక్కడ ఉండేటువంటి రుణాలు తీసుకున్నటువంటి వాళ్లు నేను కట్టేస్తాను దానిని రిలీజ్ చేయండి అని చెప్పినా కూడా ప్రసక్తే లేదు, దీనిని కోర్టు ప్రకారం అమ్ముతాం అంటూ ఆ విధంగా కొన్ని బ్యాంకులు విషయంలో ఇదే హైదరాబాదులో దాదాపుగా 20-30 లక్షల రూపాయలు వర్త్ చేసేటువంటి ప్రాపర్టీని వాళ్లు డైరక్ట్‌గా చెల్లించని కారణంగా కేవలం 7-8 లక్షలకు అమ్మేసినటువంటి అవకాశం ఈ చట్టం కల్పించేటువంటి పరిస్థితి వస్తుంది. దయచేసి ఆ బెస్ట్ ఆఫర్ అనే పదాన్ని తొలగించి హయ్యస్ట్ బిడ్ ఎవరైతే ఇస్తారో వాళ్లను చేర్చవిధంగా మార్పు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లులో సారాంశం ఏమిటంటే, ఖాయిలా పడినటువంటి అన్నింటిని ఎంతకో కొంతకి తెగ అమ్మడానికి ఏ రకమైన అడ్డు, అదుపు లేకుండా చేసుకోవడం మాత్రమే. ఎందుకంటే ముందే చెప్పారు పాపం, వారు ఏమి దాచుకోలేదు. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణం ఏమిటో చెప్పారు. ప్రత్యేకంగా చెక్కర కర్మాగారానికి సంబంధించి రిట్ పిటీషన్ బ్యాచ్‌లో ఇచ్చిన ఫిబ్రవరి 25వ తేదీనాటి ఉత్తర్వులో సదరు చట్టములోని 12(ఎ) పరిచ్ఛేదపు రాజ్యాంగబద్ధతను సమర్థిస్తునే ఇతర విషయాలతోబాటు, ప్రభుత్వం మెజారిటీ షేర్లు కలిగియున్న ఈ సంస్థలు ఖాయిలాపడినవని వాటిని పునరుద్ధరించడానికి అవకాశములేదని రిజిస్ట్రారు ఒక అభిప్రాయానికి వచ్చుటకు ముందుగా, ఆయా సంస్థల యాజమాన్యములకు మరియు సంబంధిత సంఘ సభ్యులకు నోటీసును జారీచేసి, విన్నవించుకొనుటకు వారికి అవకాశము కల్పించవలసి ఉంటుందని. ఇది బాగా స్పష్టంగా ఉంది. ఆ రిట్ పిటీషన్‌లు ఎందుకు ఫైల్ చేశారంటే దాని అర్థం మంత్రి గారు చెప్పకనే చెబుతున్నారు. దానికి సంబంధించినటువంటి షేర్‌హోల్డర్స్ కాని వ్యక్తులెవరైనా కూడా తెలియకుండా వారి ఇష్టం వచ్చిన పద్ధతిలో కనుమరుగు చేసేటువంటి పరిస్థితి ఉందనేది ఆలోచించిన తరువాత వారు ఇప్పుడు మా మిత్రులు చెప్పినట్లుగా బెస్ట్ ఆఫర్ మరొకటి ఖాయిలా పడినాయని అమ్మేయడానికి ప్రయత్నం జరుగుతుంది. ఇది కాన్స్‌టిట్యూషనల్ స్పూర్తికి వ్యతిరేకం. మనం ఎందుకోసమైతే స్వాతంత్ర్యం తెచ్చుకున్నామో మన స్వార్థ స్పూర్తికే విరుద్ధం. ఎందుకంటే వారం రోజుల క్రితం సుప్రీం కోర్టు వారు ఒక పెద్ద మాట చెప్పారు. దేనికోసం అంటే, పెట్రోలియంకు సంబంధించినటువంటి షేర్ల విషయంలో ఇష్టం వచ్చినట్లుగా అమ్ముకోడానికి లేకపోతే బదలాయించుకోడానికి మీకు హక్కు లేదు. ఇది ఉభయ సభల ముందుకు వెళ్లవలసిందేనని, పార్లమెంట్ ముందుకు వెళ్లవలసిందేనని చెప్పారు. అది ఎంత పెద్ద మాట. ఈరోజు ప్రతి విషయం కూడా అక్కడ నుండి మొదలు పెడితే ఇక్కడ దాకా పెద్దలు అంతా కూడా ఏ రూపంగా అమ్మేస్తే ఆ రకంగా ట్రాన్స్‌ఫర్ చేసుకొని ప్రభుత్వానికి ఉన్నటువంటి బాధ్యతని రెడ్యూస్ చేసుకోవడం కోసం భారం తగ్గించడానికి ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇప్పుడే చెప్పారు, బి.జె.పి ఎం.ఎల్.ఏ అయిన పార్థసారధి గారు అతి తక్కువ రేటుకు అమ్మడానికి ఏమిటి? మార్కెట్ వాల్యు కుదరకపోవడమా అండి, బుక్ వాల్యు అనుసరించి అమ్ముతారా అండి. చిత్తూరుకి సంబంధించిన షుగర్ ఫ్యాక్టరీ విషయంలో మంత్రి గారు దగ్గర వివరాలు ఉంటే చెప్పమనండి. ఎంత రేట్ ఆఫర్ వచ్చింది, ఎంత మార్కెట్ వాల్యు ఉంది, ఎంత బుక్ వాల్యు ఉంది, ఎంతకు అమ్ముతారు, ఈ రకంగా ధారాదత్తం చేయడం తప్ప మరొకటి కాదు. చెక్కర కంపెనీలను అమ్ముతున్నప్పుడు ఇంక్లూడింగ్ ప్రొడక్షన్ చెక్కర బస్తాలను కూడా దాంట్లో పేర్చి అమ్మిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. ఆ విషయంలో నోబుల్ ప్రైజ్ ఇవ్వాలి. కనీసం ఉత్పత్తులు కూడా అమ్ముకునేటువంటి స్థాయిలో లేకుండా దానిని కూడా ఎవరో పెద్దలకు ధారాదత్తం చేసేటువంటి కార్యక్రమం అంటే ఇంతకంటే దివాళాకోరుతనం మరొకటి లేదు. ఏది ఏమైనా సరే ఇప్పుడు మా మిత్రులు వెంకటేశ్వర్ గారు చెప్పారు. ఇది వారు ఇచ్చినటువంటి సెక్షన్ 12 (ఎ) ముందు చెప్పారు కొన్ని బ్యాంక్స్‌కి సంబంధించి అని అన్నారు. కాకపోతే, కోపరేటీవ్ సెక్టార్‌తో కాబట్టి నా కోపరేటీవ్ సిస్టమ్ క్రిందకి వస్తుందని మంత్రి గారి వాదన. ఇది పూర్తిగా సరైనది కాదు. పర్టిక్యులర్‌గా మనం ఏ లక్ష్యం కోసమైతే సహకార చట్టాన్ని పెట్టామో అది పూర్తిగా పబ్లిక్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్ పూర్తిగా చేయలేనివి ఏమో సహకార చట్టం. ప్రభుత్వం కొంత ప్రయివేట్ వ్యక్తులు కొంత సహకారం చట్టం పేరుతో దీనిని కూడా మిగిలింది పబ్లిక్ సెక్టార్ అయితే ఇప్పుడు పబ్లిక్ సెక్టార్ లేదు, కోపరేటీవ్ సెక్టార్ లేదు, ఒక్కటే ఒక్కటి ప్రయివేట్ సెక్టార్. ఈ ప్రభుత్వానికి ప్రత్యేకంగా అమలుజరుపుతున్న విధానాలు అన్నీ చూస్తే ప్రయివేటైజేషన్ ఒక్కటే మందు. మంత్రి గారిని ఏమి అడుగుతున్నానంటే, కోపరేటీవ్ సొసైటీ వల్ల ఆ ఖాయిలా పడే ప్రయివేట్ సెక్టార్‌తో కూడా మొత్తం పూర్తిగా ముందుకు తీసుకెళ్తామని ఎట్లా అంటారు? వాళ్ల ఆలోచన ఏమిటి? ఇది ఏ విధంగా ఉందంటే ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టినట్లుగా ఉంది. ఖాయిలా పడడానికి కారణాలు ఆలోచించుకుంటే ఈ పరిస్థితికి ఎవరి వైపు నుండి ఏమి ఉన్నాయో చూడకుండా, ఖాయిలా పడ్డాయని పేరుతో అమ్మడం కంటే అప్రజాస్వామిక చర్య కాని మరొకటి కాదు. ఈ విషయంలో మరొకసారి ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, The Andhra Pradesh Co-operate Society Act, 2003కి నేను సపోర్ట్ చేస్తున్నాను. Section 12 of the A.P. Co-operative Society Act 1964లో వాళ్లు అప్పుడు ఏమి చెప్పారంటే

రిజిస్ట్రార్‌కి ఏదైనా సరే కోపరేటీవ్ సొసైటీలో ఒక పార్ట్‌గా కాని, పూర్తిగా కాని అమ్మడానికి అవకాశం ఇచ్చారు. దీనికి కాన్స్‌టిట్యూషనల్‌గా వాలిడిటీ లేదనే ఉద్దేశ్యం కనబరుస్తూ హైకోర్ట్ ఒక డైరక్షన్ ఇచ్చింది. ఎందుకంటే Members should be given to the concerned co-operative society అనేటువంటిది హైకోర్ట్ డెసిషన్‌లో ఉంది కాబట్టి ఇప్పుడు రిజిస్ట్రార్ ఏదైనా సరే కోపరేటీవ్ సొసైటీని కాని షుగర్ ఫ్యాక్టరీని కాని స్పిన్నింగ్ మిల్‌ని కాని అది అమ్మడానికి ప్రయత్నం చేసేటప్పుడు దాని తాలుకు జనరల్ బాడీ, మేనేజింగ్ కమిటీకి తెలియపరచాలి. వాళ్లు నాలుగు వారాలలోగా దాని మీద ఒపీనియన్ తెలియజేస్తే ఆ ఒపీనియన్ తీసుకున్న తరువాత రిజిస్ట్రర్డ్ యాక్ట్ చేయవచ్చు. 1964లో కొన్న దానికి ఆ యొక్క సెక్షన్‌ని ఎగ్జాస్టీవ్‌గా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ యనాక్ట్‌మెంట్ చేయడం జరిగింది. ఎగ్జాస్టీవ్‌గా ఉండడంలో నెంబర్ వన్ ఏమిటంటే ఎక్కడైనా సిక్ యూనిట్ ఉన్నప్పుడు దానిని రివైజ్ చేయాలనుకున్నప్పుడు నోటీస్ ఇవ్వడం, ఆ నోటీస్ దగ్గర నుండి సమాధానం వచ్చిన తరువాత డెసిషన్ తీసుకోవడం. నెంబర్ 2 ఏమిటంటే, ఈ యొక్క ఎసెట్స్‌ను తొమ్మిదవ పేజీలో ఉన్నట్లుగా వారు తీసుకున్నారు. బెస్ట్ ఆఫర్ అంటే the offer received the best satisfies the criteria in the call for tenders లేకపోతే ఇంకా ఎగ్జాస్టీవ్‌గా ఉంది. Page 5 calling for tenders for the offers or offers for the assets and liabilities, in whole or in part, to obtain the best possible offer; తరువాత రిజిస్టర్ ఫైనలైజ్ చేయడానికి అధికారం లేదు. Society concerned is identified the Registrar ఆ విధంగా రిజిస్ట్రార్ మీద కంట్రోల్ ఉంది. అదే విధంగా ఎవరైనా సరే ఫైనాన్స్ చేస్తే ఆ యొక్క ఫైనాన్సింగ్ బ్యాంక్ దగ్గర ఒపీనియన్ తీసుకోవాలి. అంతే కాకుండా టెక్నికల్ ఒపీనియన్ కూడా తీసుకోడానికి ఇంప్లిమెంటేషన్ పెట్టడం జరిగింది.
సా.5.20

అదే విధంగా ఇతర కమిటీలను వేసుకుని ఫైండింగ్స్ ఎలా చేస్తే బాగుంటుందో ఆలోచించాలి. దీని మీద ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ కూడా ఫంక్షన్ చేస్తుంది, కమిటి కూడా అడ్వయిజ్ చేస్తుంది, ఆ అడ్వయిజ్ మీద ఆయన యాక్ట్ చేస్తాడు కాబట్టి ఇది ఎక్సెటెన్సివ్ చట్టమని నేను మనవి చేస్తున్నాను. సిక్ కోఆపరేటివ్ సొసైటీలంటే ఏమిటో డెఫనిషన్ లేదని చాలామంది సభ్యులు అన్నారు. These are provided in the "Definitions". (a) Sick Co-operative Society means a co-operative society which has: (i) the accumulated losses in any financial year equal to fifty per cent or more of its average net worth during four years immediately preceding such financial year; or (ii) fail to repay its debts within any three consecutive quarters on demand made in writing for its repayment by a creditor or creditors of such society. ఈ విధంగా definitions are very exhaustive. చాలా ఎగ్జాస్టివ్‌గా సిక్ సొసైటీ అంటే ఏమిటో నిర్వచించడం జరిగింది. కోఆపరేటివ్ షుగర్ సొసైటీలలో చాలా వరకు మెంబర్స్ రైట్స్ గురించి, ఫ్యాక్టరీ సర్వైవల్ గురించి అడుగుతుంటారు. మాకు ఆముదాలవలస లో ఒక షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఈ షుగర్ ఫ్యాక్టరీ రైతులు ఏమంటున్నా రంటే, మాహక్కులు కాపాడాలనుకున్నపుడు ఈ షుగర్ ఫ్యాక్టరీలుండాలని తెలియజేస్తున్నారు. జనరల్ బాడీలో వారి తాలూకు అభిప్రాయం ఏమంటే మా ఇంట్రస్ట్‌ను మీరు కాపాడాలనుకున్నపుడు ఈ సొసైటీలను ఖచ్చితంగా నడపాలనే ఉద్దేశ్యాన్ని కనబరు స్తున్నారు. అటువంటి సందర్భంలో నేను మంత్రిగారిని కోరుతున్నాను. రైతులకు షుగర్ ఫ్యాక్టరీల వల్ల చాలా లాభం వస్తుంది. నేను మహారాష్ట్రలో కూడా చూశాను. మనకన్నా వాటర్ తక్కువ ఉండి, ఫెర్టిలిటీ తక్కువ ఉన్న చోట కూడా కోఆపరేటివ్ స్పిరిట్‌తో బ్రహ్మాండంగా అక్కడ ఆర్గనైజ్ చేస్తున్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా షుగర్ ఫ్యాక్టరీలకు బ్రహ్మాండమైన అవకాశం ఉంది. ఈవిధంగా మంచి అవకాశం ఉన్నప్పటికీ మనం ఏమి చేస్తున్నామంటే ఆఫీసర్స్‌ను వేయడం, లేకపోతే కమిటీలను సక్రమంగా వేయకపోవడం, పొలిటికల్ డిస్ట్రబెన్సెస్ మూలంగా ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలు దెబ్బతింటున్నాయి. ఈనాడు వర్షాలు లేక పోవడం వల్ల , వెట్ ల్యాండులో ఏమాత్రం పండించుకోలేకపోతున్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి షుగర్ ఫ్యాక్ట రీస్ కొంత రివైవ్ చేసుకోవడానికి సంబంధించి న విధానాన్ని అవలంబించాలని మినిష్టర్‌గారిని కోరుతున్నాను. Sugar factories are very essential for the State of Andhra Pradesh. అని చెబుతున్నాను. అందుకోసం I am telling you the right thing because I am an agriculturist.

(Interruptions)

That is why, I am telling. Therefore, I am emphasizing on the Hon' ble Minister to take appropriate action though I am a ruling party Member. షుగర్ ఫ్యాక్టరీస్ రన్నింగ్ కోసం మంచి చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేస్తూ , రివైవ్ చేయడానికి అవకాశం లేని చోట్ల తప్ప మిగతా చోట్ల ఎటువంటి పరిస్థితులలో షుగర్ ఫ్యాక్టరీస్‌ను వైండింగప్ చేయవద్దని మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చంగారెడ్డి(నగరి): అధ్యక్షా, సహకార శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు రైతుల యొక్క నడుములు విరవడానికి ప్రవేశపెట్టిన బిల్లనిపిస్తోంది. ముఖ్యంగా సహకార సంస్థలను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ఒక పన్నాగం చేసే కార్య క్రమమని బాగా అర్థం అవుతోంది. ఈ షుగర్ ఫ్యాక్టరీస్ ఏవి లాభదాయకంగా నడుస్తున్నాయో గుర్తించకుండా, లాభదాయ కంగా నడిచే ఫ్యాక్టరీలను కూడా ప్రైవేటైజ్ చేయడానికి ప్రయత్నం చేయడం చాలా విడ్డూరంగా ఉంది. ముఖ్యంగా మీకు తెలుసు, చిత్తూరు, గాజుల మన్నెం, తిరుపతి షుగర్ ఫ్యాక్టరీలను రైతులు ఎన్నో ఇబ్బందులు పడి, ల్యాండ్ మార్టగేజ్ బ్యాంకుల్లో తమ భూములను తనఖా పెట్టి సహకార వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. ఆవిధంగా ఏర్పాటు చేసుకున్న షుగర్ ఫ్యాక్టరీలు లాభదాయకంగా నడుస్తున్నా, ఈరోజు ఒక్క పెన్ స్ట్రోక్‌తో వాటిని ప్రైవేటైజ్ చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయడం చాలా బాధాకరమైన విషయం . ఈవిధంగా చేయడం రైతులకు అన్యాయం చేయడమే ననిపిస్తుంది. మిత్రులు చాలా మంది చెప్పారు. ఈవిధంగా ప్రైవేటైజేషన్ చేయడం వల్ల ఎన్ని ఇబ్బందులు వస్తున్నాయో వారు చెప్పారు. ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీల వాళ్లు రైతులకు సరైన టైములో బిల్లులు చెల్లించకపోవడం వల్ల చాలామంది రైతులు వీధుల్లో పడి నానా ఇబ్బందులు పడుతున్నా రు. ఇప్పుడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో ప్రభుత్వం జోక్యం వల్ల, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల అవి నష్టదాయకంగా నడుస్తున్నాయే గాని, నిజంగా సక్రమంగా ప్రభుత్వం చర్యలు తీసుకునుంటే అవి లాభదాయకంగానే నడిచేవి. ముఖ్యంగా ప్రైవేటై జేషన్ మంచిది కాదని రైతులు కోర్టుకెళ్లారు. హైకోర్టువాళ్లు ఏమి చెప్పారంటే, సర్వసభ్య సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటేనే, ఏకగ్రీవ తీర్మానం చేస్తూ రైతులు ఒప్పుకుంటేనే మీరు ప్రైవేటైజ్ చేయవచ్చని గవర్నమెంటుకు డైరెక్షన్ ఇచ్చినట్లు నాకు ఇన్ఫర్మేషన్ ఉంది. కాని అలాంటి చేయకుండా ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఫిక్స్ చేసిన సపోర్టింగ్ ప్రైస్ కూడా రైతులకు ఇవ్వకుండా, రైతులకు ప్రోత్సాహకరమైన ప్రైస్‌ను ఇవ్వకుండా వారికి చాలా అన్యాయం చేయడం వల్ల ఈనాడు వీధిన పడుతున్నారు. అప్పులు చేశారని చెప్పి హై పర్సేంటేజ్ ఆఫ్ ఇంట్రస్ట్ వేసి వారి నడ్డిని విరుస్తున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, గాజువాక షుగర్ ఫ్యాక్టరీ, గురజాల షుగర్ ఫ్యాక్టరీ వీటన్నింటికీ లోన్లు ఇచ్చి కొన్నింటికి లోన్లను రైటాఫ్ చేసి, కొన్నింటికి సగం శాతం ఇంట్రస్ట్ మాత్రమే కలెక్ట్ చేశారు. కాని చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ కి పీనల్ ఇంట్రస్ట్‌తో సహా వసూలు చేసి ఈరోజు అక్కడ రైతులను అన్యాయం చేస్తున్నారు. అక్కడ ఈరోజు చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీ కూడా నిర్వీర్యం అవుతోంది. కోఆపరేటివ్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నందున ప్రభుత్వం నుంచి కోఆపరేటివ్ మినిస్ట్రీనే తీసేస్తున్నారేమోననిపిస్తోంది. ఎందుకంటే సహకార సంస్థల మీద నమ్మకం లేనపుడు, ఆ పోర్ట్‌ఫోలియో ఎందుకు పెట్టుకున్నారో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ప్రైవేటైజేషన్ చేయకుండా దాన్ని కోఆపరేటివ్ సంస్థల ద్వారానే నడిపించాలి. మంచి భవిష్యత్తు ఉందని రైతులు భావిస్తున్నారు కాబట్టి ఈ షుగర్ ఫ్యాక్టరీలను సహకార సంస్థల ద్వారానే నడిపించడానికి ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ఒక చక్కటి సవరణ తీసుకొస్తారేమోనని నేను ఆశించాను. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రిహాబిలిటేట్ చేయడానికి అవసరమైన చట్ట సవర ణలు చేస్తారనుకుంటే వాటిని మొత్తం క్లోజ్ చేయడానికే చట్ట సవరణ తీసుకొస్తున్నారు. ఇది నిజంగా బాధాకరం . అంతేగా కుండా కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లు ఈ స్కోపును వైడెన్ చేశారు. ఇది చాలా ఆశ్చర్యకరం . అసలు క్లోజ్ చేయకుండా మన పరిపాలనా దక్షత ప్రూవ్ చేసుకోవలసిన సందర్భంలో చిన్నచిన్న కోఆపరేటివ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీస్‌ను మేనేజ్ చేయలేని దయనీయమైన పరిస్థితులుంటే, ఇంత పెద్ద రాష్ట్ర పరిపాలన మీదే అనుమానాలు ఏర్పడ్డాయి. అందుకే దయ

చేసి ఈ సవరణను విత్‌డ్రా చేసి క్లోజ్ చేయకుండా వుండే విధానాలను వెతుక్కుని దానికి అనుగుణమైన సవరణలు తీసుకురావా లని నా సలహా. అదే విధంగా ఈ సవరణను తీసుకొచ్చేముందు కొంత సమాచారాన్ని కూడా సభ్యులకు అందజేయవలసిన అవసరం ఉంది. ఈ అమెండ్‌మెంటుకు ముందు రాష్ట్రంలో ఎన్ని కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, షుగర్‌ఫ్యాక్టరీస్ ఈ యాక్ట్ క్రిందకు వచ్చాయి? వాటి ఆస్తుల విలువ ఎంత? ఇప్పుడు మీరు వైడెన్ చేసిన తర్వాత, చట్ట సవరణ చేసిన తర్వాత దీని పరిధి లోపల వచ్చే సంస్థల ఆస్తుల విలువ తెలిపితే మీ నిజమైన ఉద్దేశ్యం ఏమిటో బయట పెడుతుందని నా భావన.

శ్రీ జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ సహకార శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు సహకార వ్యవస్థకే వ్యతిరేకం . ఈనాడు సహకార వ్యవస్థలో ఎవరైతే రైతులు, భాగస్వాములున్నారో, ఎవరి షేర్స్ అయితే ఉన్నాయో, అలాంటి రైతులకు సంబంధించిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి వారి ఆమోదం పొంది, వారి నిర్ణయం మేరకు ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తే బాగుంటుంది .
సా. 5.30

ప్రభుత్వం అమ్మేయాలని చూసినప్పుడు కొంతమంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ ప్రభుత్వం పైన ఆంక్షలు పెట్టి మీరు తక్షణమే జనరల్‌బాడీస్ ఏర్పాటు చేసి మెజారిటీ షేర్‌హోల్డర్స్ యొక్క అభిప్రాయం తెలుసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. ఆ మాదిరిగా ఆ ప్రక్రియ తీయకుండా అది మాకు అవసరం లేదు అని మేము నేరుగా ఈ రోజు చట్టం మారుస్తామనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈనాడు దేశం మొత్తం మీద 480 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందులో 260 కో ఆపరేటివ్ సంఘాలు ఉన్నాయి. ఈ 260 కూడా ఈ రోజు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ షుగర్‌ఫ్యాక్టరీల పేరుతో మనగలుగుతున్నాయి. ఈ కో ఆపరేటివ్ సెక్టార్‌లో అత్యధికంగా మహారాష్ట్రలో 130 షుగర్ మిల్స్ ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో 18 ఉన్నాయి. మీరు ఒకసారి దేశం మొత్తం మీద చూడండి. మిగతా రాష్ట్రాలలో చూడండి. ఏ రాష్ట్రంలో కూడా కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఉండేటువంటి ఏ షుగర్ ఫ్యాక్టరీ కూడా ఈ నాటికీ అమ్మబడలేదు. ఈనాడు మన భారతదేశంలో సంవత్సరానికి 1 లక్షా 80 వేల టన్నులు చక్కెర ఉత్పత్తి అవుతోంది. ఈ చక్కెర పైన ఏదైతే కన్స్యూమర్ చక్కెర కన్స్యూమ్ చేస్తున్నాడో క్వింటాలుకి రు.14.00 లు సెస్ వేస్తున్నారు. ఈ 14 రూపాయలు గవర్నమెంటాఫ్ ఇండియాకు పోతున్నది. ఈ మాదిరిగా వసూలు అయిన డబ్బు దాదాపు రు.2400 కోట్లు గవర్నమెంటాఫ్ ఇండియా దగ్గర ఉంది. అది షుగర్ డెవలప్‌మెంట్ ఫండ్ అంటారు. ఈ మాదిరిగా చేయాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నష్టాలలో నడుస్తుంటే వాటికి రిలీఫ్ ఇవ్వడానికి రు.276 కోట్లు డబ్బు ఈ షుగర్ ఫ్యాక్టరీలకు ఇచ్చి వాటిని రివైవ్ చేసి ఇచ్చిన లోన్స్ రైటాఫ్ చేసి షుగర్ ఫ్యాక్టరీలను కోఆపరేటివ్ సెక్టార్‌లో పరిరక్షించడం జరుగుతోంది అని మీతో మనవి చేస్తున్నాను. అదే విధంగా నేను మిమ్ములను కోరుతున్నాను. మనకు షుగర్ ఫ్యాక్టరీలు నష్టాలలకో నడుస్తున్నాయనే మాట చెబుతున్నారు. నష్టాలలో ఎందుకు వచ్చాయో ఒకసారి చూడండి. మీరు దాదాపు 16 సంవత్సరాల నుంచి ఎక్కడా కూడా ప్రభుత్వం ఎన్నికలు జరిపించ లేదు. 1984 నుంచి 2000 వరకు ఎక్కడా ఎన్నికలు జరగలేదు. ఈ 16 సంవత్సరాలలో ఎన్నుకోబడిన ప్రతినిధులు లేకపోవడం వల్ల ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్స్‌ను అపాయింట్ చేయడం వల్ల ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను కొనసాగించడం వల్ల వారు చేసిన కరప్ట్ ప్రాక్టీసెస్ వల్ల షుగర్ ఫ్యాక్టరీలు నష్టాల పాలయ్యాయి. దానికి షేర్‌హోల్డర్స్ కాని, రైతులు కాని ఏమాత్రం బాధ్యులు? ఇప్పటికి కూడా అవకాశం ఉంది. ఈ కరప్ట్ ఆఫీసర్స్‌ను తొలగించండి. మీరే ఏదైతే షేర్‌హోల్డర్స్ ఉన్నారో మెజారిటీ ఒపీనియన్ ప్రకారం పాలక మండలి ఏర్పాటు చేయండి. ఇచ్చిన లోన్స్ రైటాఫ్ చేయండి. తమిళనాడు గవర్నమెంట్ మాదిరిగా దేశంలో, మిగతా రాష్ట్రాలైన యు.పి, మహారాష్ట్ర చాలా పెద్ద ఎత్తున ఈ చక్కెర రైతులను చెక్కర ఫ్యాక్టరీలను ఆదుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర ఫ్యాక్టరీలు సహకార సంస్థల ద్వారా నడుస్తున్న ఫ్యాక్టరీలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఉదారంగా డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉందన్న మాట మనవి చేస్తున్నాను.

నిజామాబాద్‌లో ఏదైతే షుగర్ ఫ్యాక్టరీ అమ్మడానికి పేపర్లో ప్రకటన ఇచ్చారు. దానిలో 22 వేల మంది షేర్‌హోల్డర్స్ ఉన్నారు. ఆ ప్రకారంగా వారు పెట్టిన ఎమౌంట్ చూస్తే రెండు కోట్ల షేర్ క్యాపిటల్ ఉంది అన్న మాట మనవి చేస్తున్నాను. ఇందులో ప్రభుత్వం యొక్క వాటా కేవలం రు.50 లక్షలు మాత్రమే. కనుక ప్రభుత్వం ఇచ్చిన అన్ని లోన్స్, ప్రభుత్వం పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్ అంతా కూడా చూస్తే రైతుల యొక్క షేర్ క్యాపిటల్ గవర్నమెంట్ పెట్టిన దానికన్నా ఎక్కువగా ఉంది. కాబట్టి గవర్నమెంట్ అమ్మేయడం న్యాయం కాదు. మనకు సెప్టెంబర్‌లో సమావేశాలు జరుగుతున్నాయి అని మనకు తెలుసు. తెలిసి కూడా ఆగస్టులో ఆర్డినెన్స్ తెచ్చారు. ఆ తీసుకున్న ఆర్డినెన్స్‌కు ఇప్పుడు బిల్ కావాలని పెడుతున్నారు. బిల్ పాస్ కావడానికి మొదలే మూడు షుగర్ ఫ్యాక్టరీలు అమ్ముతామని ఎవరైతే బిడ్డర్స్ ఉన్నారో వారంతా ముందుకు రావాలని కోరుతున్నారు. ఈ బిల్ రిజెక్ట్ అయితే ఏమి చేస్తారు? కేవలం ఆర్డినెన్స్ పేరుతో పేపర్ ప్రకటన ఇవ్వడం ఎందుకు? ఈ బిల్ పాసయ్యేంతవరకు ఆగలేరా? సహకార సంస్థలలో చక్కెర ఫ్యాక్టరీలు నడవాలన్న ఉద్దేశ్యం లేదు. మీ ఉద్దేశ్యం అంతా ప్రతిది ప్రైవేట్‌పరం చేస్తాము, ప్రతిదీ అమ్మేస్తాము అన్న ఆలోచన తీసి వేయాలని మీతో మనవి చేస్తున్నాను. ఇప్పటికీ చక్కెర ఫ్యాక్టరీలు రివైవ్ కావడానికి అవకాశం ఉంది. మన ఆంధ్రప్రదేశ్‌లో అవకాశం ఉంది. చాలా గొప్పదైన పెద్ద ఎత్తున ఉన్న బోధన్ ఏషియాలోనే బిగ్గెస్ట్ షుగర్ ఫ్యాక్టరీ. దానిని అమ్మేయడం జరిగింది. ఈ చక్కెర ఫ్యాక్టరీల గురించి ఏదైతే ఎమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారో ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సహకార సంస్థలను బ్రతికించమని కోరుతున్నాను. గవర్నమెంటాఫ్ ఇండియాలో రు.2400 కోట్లు షుగర్ డెవలప్‌మెంట్ ఫండ్ ఉంది. ముఖ్యమంత్రి గారు ఈరోజు కేంద్రంలో పలుకుబడి ఉంది అని చెబుతున్నారు కదా, తప్పకుండా తీసుకు రండి. ఏవైతే ఖాయిలా పడ్డాయో వాటిని రివైవ్ చేయండి. మీరు జనరల్‌బాడీ ఎలక్షన్స్ కండక్ట్ చేయండి. రైతుల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలకు పగ్గాలు ఇవ్వండి. బాధ్యతలు అప్పచెప్పండి. తప్పకుండా షుగర్ ఫ్యాక్టరీలు ప్రగతి పథంలో నడుస్తాయి అన్నమాట మనవి చేస్తున్నాను. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున మీ ద్వారా ప్రభుత్వాన్ని మనసారా కోరుతున్నాను. ఈ బిల్లును వాపస్ తీసుకోండి. ఫ్యాక్టరీలను ప్రైవేట్ పరం చేయకండి., అమ్మకండి అని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, ఈ బిల్లుపై వెంకన్న గారు, పార్థసారధి గారు, నర్సయ్య గారు, అప్పలసూర్యనాయణ గారు, చెంగారెడ్డి గారు, లక్ష్మయ్య గారు, చిన్నారెడ్డి గారు మొత్తం 7 మంది సభ్యులు మాట్లాడారు. వారి వారి ఉద్దేశ్యం చెప్పారు. అయితే ఇందులో ఎక్కడా కోఆపరేటివ్ విధానానినిక భంగం కలగకుండా చేస్తున్నాము. ఇది ఒక రకంగా కో ఆపరేటివ్ సొసైటీ, కో ఆపరేటివ్ సెక్టార్. ఇందులో కంపెనీలుకూడా ఉన్నాయి. షుగర్ మిల్స్ కాని, షుగర్ ఫ్యాక్టరీలు కాని ఉన్నాయి. అవన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ యాక్ట్‌కు ఎమెండ్‌మెంట్ చేయడం జరిగింది. అంతేకాని కోఆపరేటివ్ సిస్టమ్‌ను దెబ్బ తీయడం కో ఆపరేటివ్ సెక్టార్ స్పిరిట్‌ను దెబ్బతీయాలని కాని మా ఉదేశ్యం కాదు. ఏవరైతే రైతాంగం కాని, ఇతర మెంబర్స్ కాని ఆశిస్తున్నారో ఆశించిన ఫలితాలు రాని చోట మాత్రం ఈ 12-ఎ సెక్షన్ అమలు చేస్తున్నాము. అంతే కాకుండా సిక్ అయిన, మూతపడిపోతున్న ఫ్యాక్టరీలను ఏ రకంగా వయబుల్ కాని కోఆపరేటివ్ సంఘాలను వాటిని మాత్రమే తీసుకున్నాము తప్ప ఇందులో మరొక ఉదేశ్యం కాదు. అయినప్పటికీ గవర్నమెంట్ షేర్ మెజారిటీలో ఉన్న వాటిని మాత్రం గవర్నమెంట్ షేర్ కాని, గవర్నమెంట్ అడ్వాన్స్ కాని, గవర్నమెంట్ గ్యారంటీ కాని 50 శాతం కన్నా ఎబౌ ఉన్న వాటిని మాత్రమే మనం తీసుకున్నాము తప్ప అన్నిటినీ తీసుకోలేదు.

రెండవది బెస్ట్ ఆఫర్ అన్న దానికి హయ్యస్ట్ వచ్చేది కాకుండా ఇతరత్రా అన్ని రకాలుగా సాటిస్‌ఫై అయిన వాటిని మనం చేస్తున్నాము. క్రెడిబిలిటీ ఆఫ్ ది ప్రొసీజర్, ఫైనాన్షియల్ కెపాసిటీ ఆఫ్‌ది బిడ్డర్ కాని టెక్నికల్‌గా అన్నీ చూసి చేయడం జరిగింది. అప్పలసూర్యనారాయణ గారు చెప్పారు. దీనిలో ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ ఉంటుంది. అది సి.ఎల్.సి లో ఎలా చేయాలి, ఏ రకంగా చేయాలి అన్నీ కూడా కరక్టుగా ప్రొసీజర్ ప్రకారం జరగడ ం కోసం ఈ ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్‌ను అపాయింట్‌మెంట్ చేస్తున్నాము. ఎటువంటి అవకతవకలు జరగకుండా ట్రాన్స్‌పరన్సీ లెవల్లో జరగడం కోసం రిజిస్ట్రార్‌ను అపాయింట్ చేస్తారు. ఇదంతా ఒక ప్రొసీజర్ ప్రకారం చేయడానికి తప్ప మరొక ఉద్దేశ్యం కాదు. సిక్ అన్న దానికి కంపెనీలకు ఎలా

చెప్పాలి అన్నారు? మొట్టమొదట చెప్పినట్లు కో ఆపరేటివ్ సంఘాలు ఉన్నాయి. మిల్స్ ఉన్నాయి. ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇవన్ని కూడా కంపెనీ యాక్ట్ ప్రకారం నడుస్తాయి. కంపెనీస్ యాక్ట్ కూడా తీసుకు రాకపోతే సిక్ అన్న డెఫినిషన్‌కి కో ఆపరేటివ్ సిస్టమ్‌లో సంఘాలు ఉన్నాయి. కంపెనీలు ఉన్నాయి. ఫ్యాక్టరీలు, మిల్స్ ఉన్నాయి. అందుకని ఈ కంపెనీస్ యాక్ట్ తీసుకురావలసిన అవసరం ఇందులో ఉంది. అందుకని 50 శాతం మాత్రమే నెట్ వర్క్ ఆఫ్ ది ఎక్విప్‌మెంట్, ఎక్కువ లోన్స్ ఉంటే తీసుకున్నాము. ఆ రకంగా డెఫినిషన్ ఇవ్వడం జరిగింది అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వాస్తవం ఏమంటే ఈనాడు హైకోర్టు వారు ఇచ్చారు, హైకోర్టు వారు ఇచ్చిన ఆర్డర్స్ ప్రకారం చేస్తున్నాము అని చెప్పి అన్నారు. అయితే దానికి జనరల్ బాడీ పిలవమన్నారు. సంఘాలను పిలవమన్నారు. విషయాలను తెలియజేయాలని చెప్పారు.

సా.5.40

వారి రిప్రజెంటేటివ్స్‌కు తెలియజేయమని చెప్పడం జరిగింది తప్ప మెజారిటీ ఒపీనియన్‌ను తీసుకొని చేయాలని చెప్పి ఎక్కడా చెప్పలేదు. హైకోర్టు 12-ఏ ప్రకారం ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు సంఘానికి తెలియజేయాలి. కనీసం సిక్ అయిపోయినదని తెలియజెప్పాలని ఈ ప్రాజెక్టు పెట్టడం జరిగింది తప్ప సంఘం ఒపీనియన్, మెజారిటీ ఒపీనియన్ తీసుకోమని చెప్పలేదు. అయినప్పటికీ కూడా గౌరవసభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య గారు, శ్రీ సంగారెడ్డి గారు, శ్రీ చిన్నారెడ్డి గారు, శ్రీ లక్ష్మారెడ్డి గారు ఇదంతా ప్రైవేటైజేషన్ చేయడానికి అని చెప్పి అన్నారు. ఈనాడు ప్రైవేటైజేషన్ చేయడమనేది మా ఉద్దేశ్యం కాదు. ఎందుకంటే రైతులకు అన్ని రకాలుగా మంచి సర్వీసు ఇవ్వడం కోసం, దానితోబాటు మెంబర్స్‌కు మంచి సర్వీసు ఇవ్వడం కోసం ఈనాడు వేరే దారి లేకుండా వుంది. ఎప్పటినుంచో లాస్ట్ 20 సంవత్సరాలుగా అన్ని సంఘాలు ఈ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్ నష్టాలలో వున్నాయి. లిక్విడేషన్ అయిపోయే విధానంలో వున్నాయి. అందుకోసం వీటిని రివైవ్ చేసి వీటిని ఏ విధంగా మంచిగా ఆపరేట్ చేసి షుగర్ ఫ్యాక్టరీస్‌ను గాని, స్పిన్నింగ్ మిల్స్‌ను గాని ఏరకంగా మనం వయబుల్ చేయాలి అనేదాని మీద మనం దీనిని తీసుకురావడం జరిగింది. మొన్నీమధ్యనే మనం హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ చేశాము. దీనిని ఆరు నెలల ముందు చూస్తే గతంలో ఎప్పుడూ కూడా రైతులకు వెంటనే ఏనాడు కూడా డబ్బులు చెల్లించేవారు కాదు. కనీసం ఆరు నెలలు, సంవత్సర కాలం పట్టేది. రైతులు పంపిన చెరకుకు తిరిగి డబ్బులు పే చేసే వారు కాదని ఈ హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ గురించి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ కెపాసిటీ రోజుకు 1250 టన్స్‌గా వుండగా ఈనాడు 2,500 టన్స్ వరకు వుంటుంది అంటే దాదాపు రెట్టింపు అయినది. ఫ్యాక్టరీ షుగర్ రికవరీ 8.9 శాతంగా వుండగా ఇప్పుడు 10 శాతం అయినది. ఇది కూడా పెరిగింది. రైతులకు ఇచ్చే ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ 738 రూపాయలు వుండగా ఇప్పుడు 868 రూపాయలు అయింది. గతంలో పేమెంట్స్ ఇవ్వాలంటే ముందు చెప్పినట్లుగా సంవత్సరం పట్టగా ఇప్పుడు 14 రోజులలో ఇస్తున్నారు. గతంలో షుగర్ కేన్ ఏరియా మూడు వేల హెక్టార్లు వుండగా ఇప్పుడు 14,500 హెక్టార్లు వుంది. అంటే రైతులు ఎక్కువ ఎకరాలలో షుగర్‌కేన్ పండిస్తున్నారు. ఈ రకంగా కెపాసిటీ యుటిలైజేషన్ కూడా గతంలో కంటె బాగా పెరిగింది. దాదాపు 80 శాతం కెపాసిటీ యుటిలైజేషన్ పెరిగింది. ఈ రకంగా చెప్పుకుంటూపోతే గతంలో హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ గురించి డబ్బులు ఇవ్వడం లేదని రకరకాల ఇబ్బందులు, అనుమానాలు రైతులలో వుండేవి. ఈనాడు 14 రోజులలో పేమెంట్ చేస్తున్నారు. దీనిని మనం ప్రైవేటైజేషన్ చేసిన తరువాత బ్రహ్మాండంగా రైతులు చాలా సంతోషముగా వున్నారు. అదే కాకుండా ఖమ్మం జిల్లాలో పాలేరు స్పిన్నింగ్ మిల్లు వున్నది. ఇది కూడా గతంలో 9 శాతం రికవరీ వుండగా ప్రస్తుతం ప్రైవేటైజేషన్ అయిన తరువాత 9.5 శాతం అయింది. కెపాసిటీ యుటిలైజేషన్ 61 శాతం వుంది. ఇది కూడా చాలా బాగా పెరిగి ప్రస్తుతం 94.33 శాతంగా వుంది. గతంలో ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ 791 రూపాయలు వుండగా ఇప్పుడు 838 రూపాయలుగా పెరిగింది. అదే విధంగా షుగర్ ప్రొడక్షన్ 89,777 క్వింటాళ్లు వుండగా ఇప్పుడు 1,45,548 క్వింటాళ్లుగా వుంది. ఇది కూడా చాలా బాగా పెరిగింది. అదే విధంగా ఆదిలాబాద్‌లోని స్పిన్నింగ్ మిల్లులో కెపాసిటీ యుటిలైజేషన్ గతంలో కంటె దాదాపు 80 శాతం పెరిగింది. గవర్నమెంట్ రెవిన్యూ 3.54 కోట్ల రూపాయలు పెరిగింది. 642 మంది ఉద్యోగస్థులకు వి.ఆర్.ఎస్., వచ్చింది. 218 మంది వి.ఆర్.ఎస్. తీసుకున్న ఉద్యోగస్థులకు రీట్రైనింగ్ ఇచ్చి వారిలో 30 శాతం మందిని తిరిగి తీసుకోవడం జరిగింది. ఈ విధంగా చేయడం వలన అక్కడ

వున్నటువంటి మెంబర్స్‌కి చాలా బాగుంది. హనుమాన్ షుగర్ కేన్‌గాని, పాలేరు షుగర్ మిల్లు గాని, ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్లు గాని, ఈ మూడు కూడా బాగా సక్సెస్ అయినవి. ఈ మూడింటిలోని మెంబర్స్‌కు, వారి సర్వీసు పెంచడం కోసం వారికి అన్ని విధాలుగా లాభం చేయడం కోసం ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పి ఈనాడు ఈ బిల్లును ఆమోదించవలసిందిగా తమరి ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

ప్యానల్ ఛైర్మన్ : స్టాట్యుటరీ రిజల్యూషన్ వున్నది. దానిని విత్‌డ్రా చేయమని అడుగుతున్నారా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు : లేదండి. బిల్లును పాస్ చేయమని చెప్పి తమ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను మొత్తం బిల్లుకు, మరలా అందరు సభ్యులు మాట్లాడిన దానికి ఒకటి, రెండు విషయాలు యాడ్ చేస్తాను. ఇప్పుడు మన సహకారశాఖా మంత్రిగారు చెబుతూ హనుమాన్ జంక్షన్ షుగర్ మిల్లు, ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్లులను ప్రైవేటైజేషన్ చేసిన తరువాత చాలా బాగా పనిచేస్తున్నందున, ఈ రాష్ట్రంలో వున్నటువంటి షుగర్ ఫ్యాక్టరీలు ఖాయిలా పడినందున కోఆపరేటివ్ వ్యవస్థలో వున్న మేము వీటిని ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్మే కార్యక్రమం చేస్తున్నామని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఈ ఖాయిలా పడడానికి కారణాలు ఏమిటి అని అడిగితే మాత్రం ఒక్క కారణం కూడా మంత్రిగారు చెప్పలేదు. చెంగారెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, వెంకన్న గారు కూడా మిల్లులు ఖాయిలా పడడానికి కారణాలు ఏమిటి అని అడిగారు. సహకార శాఖలో ఈ ఫెయిల్యూర్స్‌కి కారణం ప్రభుత్వం తీసుకున్న చర్యలే. దానిని రివైవ్ చేయడానికి ఏదైనా స్పెషల్ ప్యాకేజి ఇచ్చారా? అంటే దానికి మాత్రం సమాధానం చెప్పలేదు. ఇప్పుడు అమ్మేసినటువంటి వాటిలో హనుమాన్ జంక్షన్ షుగర్ ఫ్యాక్టరీ, ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్స్ అని చెప్పారు. తమరి ద్వారా నేను మంత్రిగారిని ఒక్కటే అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాలో కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లును ఖాయిలా పడినటువంటి పరిశ్రమ క్రింద ఆక్షన్ పెట్టి అమ్మారు. రివైవల్ ప్యాకేజి ఇచ్చారు. అప్పుడు కొనుగోలు చేసినటువంటి వ్యక్తులు మొత్తం మిషనరీని స్క్రాప్ క్రింద అమ్మేసుకొని, రియల్ ఎస్టేట్ క్రింద ఇండ్ల ప్లాట్లు చేసుకొని అమ్మివేసుకుంటుంటే స్పిన్నింగ్ మిల్లులో పనిచేసేటటువంటి 1800 కుటుంబాలు ఈనాడు రోడ్డు మీద పడినవి. దీనికి ఎవరు బాధ్యులు? అదే విధంగా నెల్లూరు జిల్లాలో కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వుంది. మొన్నటివరకు లాభాలు కూడా వచ్చేవి. 16 కోట్ల రూపాయలను ప్రభుత్వం లోన్ ఇచ్చి దానిని విస్తరింప చేయడం జరిగింది. దానిని కూడా ఈనాడు ఖాయిలా పడిన పరిశ్రమలలో పెట్టి ఆక్షన్‌కి డేట్ ఇచ్చి ఆక్షన్‌కి పెట్టారు. ఆక్షన్ కూడా అయింది. మళ్లీ దానికి వేరే బిడ్డర్స్ వచ్చిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు అక్కడ వున్నటువంటి రైతులందరూ కూడా హెసిటేట్ చేసినందువలన నిలిపివేయడం జరిగింది. మరలా ఇప్పుడు దానిని ఆక్షన్‌కు పెట్టడం జరిగింది. మంత్రిగారు చెప్పిన సమాధానం సమర్థించుకొనడానికి అవకాశం వుండేలా వుంది అని నేను అడుగుతున్నాను. దీని గురించి మరలా పునరాలోచన చేయండి. సహకార వ్యవస్థలో వున్నటువంటి ఈ కర్మాగారాలు ఏవీ మీరు, మేము పెట్టినవి కాదు. దాదాపు 20,25 సంవత్సరాల క్రితం పెద్దలందరూ ఆలోచించి సహకార రంగములో పెట్టిన ఈ పరిశ్రమలను ఖాయిలా పడిన పరిశ్రమలని ఈనాడు మీరు తెగనమ్ముకుపోతుంటే ఈ రాష్ట్రంలో వున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి బదులు ఇంకా ఎక్కువ చేసిన వాళ్లవుతారు. రాష్ట్రంలో సహకార చక్కెర కర్మాగారంలో వున్నటువంటి రైతాంగానికి మీరు నష్టం చేసిన వాళ్లవుతారని చెప్పి ఈ సందర్భముగా మంత్రిగారికి మనవి చేస్తూ, ఈనాడు వారు ప్రవేశపెట్టినటువంటి బిల్లును విత్‌డ్రా చేసుకొని దీనిని సరైనటువంటి పద్ధతులలో తీసుకొని మరలా ఈ సభ ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని ఉద్యోగులందరూ కూడా రోడ్డున పడ్డారని చెప్పారు. ఇది రియల్ ఎస్టేట్ క్రింద ఇవ్వడం జరిగింది. ఇందులో వి.ఆర్.ఎస్. క్రింద 529

మందికి 4,97,43,306 రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. ఎక్కడా, ఏ రకంగా కూడా చేయడానికి అవకాశం లేక లిక్విడేషన్ అయిపోయే విధానంలో వుంది. ఏ రకంగా కూడా అది రివైవ్ అయ్యే అవకాశం లేదు కాబట్టి దానిని అ రకంగా చేయడం జరిగిందని కూడా మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఎప్పటి నుండో నష్టాలలో వున్నాయని తమ ద్వారా గౌరవసభ్యులు రామనారాయణ రెడ్డి గారికి మరొక్కసారి తెలియజేస్తున్నాను.
సా.5.50

నష్టాలు వస్తూ ఉండటం వల్ల గవర్నమెంట్ వాటికి డబ్బులు ఇచ్చుకుంటూ వస్తున్నది. దీనివల్ల సంఘాలకు లాభం జరగలేదు, మెంబర్స్‌కు లాభం జరగడం లేదు. ఎవరికీ లాభం కల్గడం లేదు. ఇప్పుడే చిన్నారెడ్డిగారు కూడ చెప్పారు. అఫీషియల్స్‌ను పెట్టారు, వాళ్లు శుభ్రంగా మేసేస్తున్నారని చెప్పారు. నేను కాదనడం లేదు. అధికారులు బ్రహ్మాండంగా చేస్తున్నారని చెప్పి నేను చెప్పడం లేదు. ఎక్కడయితే మేనేజ్‌మెంట్ బాగాలేదో అక్కడ నష్టాలు వస్తున్నాయి. మేనేజ్‌మెంట్ బాగా ఉన్న చోట లాభాలు వస్తున్నాయి. మెంబర్స్ ఇంటరెస్టు ప్రొటెక్టు చేయబడటం లేదు. మెంబర్స్ యొక్క పార్టిసిపేషన్ ఎక్కడా కనపడటం లేదు. వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు అన్నారు. కరెక్టే. అందుకనే ఈ లోపాలను తొలగించడానికి, ఈనాడు వ్యవస్థలో మార్పులు తీసుకొని రావడానికే , ప్రజా ధనాన్ని కాపాడేందుకు, మెంబర్స్ యొక్క ఇంటరెస్టును కాపాడటం కోసమే ఈ 12(ఎ)సెక్షన్‌కు అమెండ్‌మెంట్ తీసుకొని వస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిదింగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : నేను మీ ద్వారా ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను సార్. నెల్లూరు జిల్లాలో కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ బాగా లాభాల్లో నడుస్తున్నది మొన్నటి వరకు. అందుకే ప్రభుత్వం కూడ దాని ఎక్స్‌ప్యాన్షన్ కొరకు 16 కోట్ల రూ.లు లోన్ కూడ ఇచ్చారు. బాగా నడవని ఫ్యాక్టరీ అయితే మీరు 16 కోట్ల రూ.లు అదనంగా లోన్ ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ఎక్స్‌ప్యాన్షన్‌కు ఎందుకు పోమన్నారు? బాగా లాభాల్లో నడుస్తున్నది కాబట్టి, మళ్లీ 16 కోట్ల రూ.లు ఇచ్చి ఎక్స్‌ప్యాన్షన్‌కు పొమన్నారు. ఎక్స్‌ప్యాన్షన్‌కు పోయిన తరువాత ఇప్పుడు నష్టాలు వచ్చాయి కాబట్టి మేము దానిని అమ్మేస్తాం అంటూ ఆక్షన్‌కు పోవడం అంటే అది ఎంతవరకు న్యాయం? నెల్లూరు జిల్లా రైతాంగం అంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఆ ఫ్యాక్టరీని అమ్మే ఫ్యాక్టరీల లిస్ట్ నుండి తొలగించే ఆలోచన ఉందా లేదా స్పెసిఫిక్‌గా చెప్పమనండి. నష్టాల్లో నడుస్తుంటే మీరు ఎందుకు డబ్బు ఇచ్చారండీ? ఒక దానితో ఒకటి పొంతన లేని సమాధానాలు మంత్రిగారు చెపితే ఎట్లా? ఈనాడు అక్కడ ఉన్న షేర్ హోల్డర్స్ అందరూ అపోజ్ చేశారు, రైతులందరూ అపోజ్ చేశారు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన దానిని పరిశీలించి, వివరాలు తెలుసుకొని ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మీరు మంత్రి. సమగ్ర స్వరూపం మీకు తెలిసి ఉండాలి. ఇప్పుడు విచారించడం ఏమిటండీ? కోఆపరేటివ్ సెక్టార్‌లో అనేక సిస్టమ్స్ ఉన్నాయి. వాటిని కూడ అర్థం చేసుకోలేని పరిస్థితిలో మంత్రిగారు ఇప్పుడు బిల్లును తీసుకొని వచ్చి, మీరంతా ఏకగ్రీవంగా ఆమోదించమని చెప్పడం ఎంతవరకు సమంజసం?

శ్రీ సిహెచ్.రామచంద్రరావు : కోవూరు కోఆపరేటివ్ షుగర్ మిల్ నష్టాల్లో ఉంది. హెవీ లాస్‌లో ఉంది. కాబట్టి అటువంటి పరిస్థితుల్లో దానిని రివైవ్ చేసే అవకాశం లేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : చాలా బాధకరమైన విషయం మంత్రిగారు సమాధానం చూస్తుంటే. కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ చాల సంవత్సరాల నుండి నష్టాల్లో ఉంది కాబట్టి, దానిని మేము అమ్మేస్తామని మంత్రిగారు చెప్పడం, నెల్లూరు జిల్లా రైతాంగాన్ని అవమానించడం తప్ప మరొకటి కాదు. ఇంతకంటే దురదృష్టకరమైనది మరొకటి లేదు, మంత్రిగారు సమాధానం చూస్తుంటే.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల): అధ్యక్షా, గత ఎనిమిది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా వాయిదా వేసుకొంటూ పోతున్నారు.....

ఛైర్మన్ : ఈ బిల్లు మీదే మాట్లాడండి. మీరు చెప్పే అంశానికి సంబంధించి ఇంకొక బిల్లు ఉంది, అందులో మాట్లాడండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, బిల్లును సెలక్టు కమిటీకి పంపించమనండి.

శ్రీ జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, 16 సంవత్సరాల నుండి ఎందుకు ఎన్నికలు జరిపించలేదో సమాధానం చెప్పమనండి. స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయడం వల్ల, వారి యొక్క కరప్ట్ ప్రాక్టీసెస్ వల్ల నష్టాలు వస్తున్నాయి. కాబట్టి నష్టాలు రావడానికి ప్రభుత్వం కారణం కాదా?

CHAIRMAN: The fact is that it is running in heavy losses. It cannot be rehabilitated.

DR. G.CHINNA REDDY: Please refer the Bill to the Select Committee.

CHAIRMAN: No, Sir. That will not solve the problem.

శ్రీ జి. చిన్నారెడ్డి : రైతాంగానికి అన్యాయం జరుగుతున్నది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, తమరికి అన్ని విషయాలు తెలుసు. ఇప్పుడు సోదరుడు రామనారాయణరెడ్డిగారు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీని మీరు లాభాల్లో చూపించారు. అందుకే ఎక్స్‌ప్యాన్షన్‌కు పోయారు. అయితే ఆల్ ఆఫ్ ఏ సడన్‌గా, దానికి ఏదో సాకు చూపించి, ప్రయివేట్ పరం చేశారు, ఆ స్థలాన్ని అంతా ప్లాట్లుగా చేసి తెగనమ్ముకుంటున్నారని సభ్యులు చెప్పారు. దాని మిద మంత్రిగారు వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. రెండవది, ప్రధానమైన అంశం ఏమిటంటే, బిల్లుకు సంబంధించి ఈ కంపెనీ కాని, మరొక కంపెనీ కాని మీరు వాటిని ఏ రకంగా చేయబోతున్నారు? మీరు అది చెప్పలేకపోతున్నారు. మీకు అన్ని విషయాలు తెలుసు. మేము ఎన్ని చెప్పినా వారు చేయగల్గింది వారు చేస్తారు, వారికి ఆ శక్తి ఉంది. మేమెంతా సెలక్టు కమిటీకి పంపించమని తల బాధకున్నా, వారు ఆగరు, వారు చేయవలసింది వారు చేస్తారు . వారికి ఉన్న గొప్పతనం అది. కనీసం మంత్రిగారు సమాధానం అయినా చెపితే, విషయాలు ప్రజలకు స్పష్టమవుతాయి.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు చిత్తూరు ఫ్యాక్టరీ గురిం చి మాట్లాడారు. అధ్యక్షా, నేను కూడా బేసిక్‌గా రైతునే. షుగర్‌కేన్ గ్రోయర్‌నే. మీకు తెలుసు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ రిఫామ్స్ తీసుకొని వచ్చి, డిజిన్వెస్ట్‌మెంట్ గురించి ఏ విధంగా మాట్లాడారో . అదే విధంగా కేంద్రంలో దాని గురించి ప్రత్యేకంగా ఒక మినిస్టర్‌ను కూడ పెట్టారు. ప్రభుత్వం ఉండేది వ్యాపారం చేసే దానికి కాదు. ప్రభుత్వం ఉన్నది ప్రజలకు సేవ చేసేందుకు, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు . అందుకే మనమంతా ఇక్కడ ఉన్నాము. చిన్నారెడ్డిగారికి కూడా బాగా తెలుసు. సహకార రంగానికి సంబంధించి 1997లో ఒక మోడల్ యాక్ట్‌ను తీసుకొని వచ్చాం . దాని ప్రకారం ఆయా సహకార చక్కెర ఫ్యాక్టరీలను

రైతులే నడుపుకోమని చెప్పాం. అందులో ఎటువంటి ప్రభుత్వం జోక్యం లేకుండా జీరో రేటుతో మీకు ఇచ్చేస్తాం, దానికి కావలసిన పర్చేజ్ ట్యాక్స్ లేదా ఇతరత్రా టాక్సులుంటే, వాటిని మాఫీ చేస్తామని ప్రభుత్వం నుండి ఒక ప్రతిపాదన వచ్చింది. అన్ని షుగర్ ఫ్యాక్టరీల మేనేజ్‌మెంట్లను సెక్రటేరియట్‌కు పిలిపించి చర్చించడం జరిగింది. అప్పుడు ఒక్క నిజాం షుగర్ ఫ్యాక్టరీ మాత్రమే ముందుకు వచ్చి, మేమే రన్ చేసుకొంటాం, మాకు వదిలివేయండని చెప్పారు. మిగతా షుగర్ ఫ్యాక్టరీలు మాత్రం డిస్‌కస్ చేసుకొని తరువాత చెపుతామన్నారు. ఆ తరువాత వారు వచ్చి, మేము రన్ చేసుకోలేం, మా వల్ల కాదు, ప్రభుత్వమే రన్ చేయాలని, వాళ్ల బోర్డుల్లో తీర్మానం పాస్ చేసుకొని, ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఆ తరువాత నిజాం షుగర్ ఫ్యాక్టరీ వాళ్లు కూడ తిరిగి వచ్చి, మా వల్ల కాదు మేము నడపలేమన్నారు. రైతులకు డబ్బు కూడ ఇవ్వలేని పరిస్థితుల్లో, ప్రభుత్వమే ఆప్కోబ్‌కు గ్యారంటీ ఇచ్చి, ఒక్కొక్క షుగర్ ఫ్యాక్టరీకి 5 కోట్ల రూ.ల ప్రజా సొమ్మును ఆ ఫ్యాక్టరీలకు పే చేశాం . షుగర్ ఫ్యాక్టరీ నుండి ఇథనాల్, మొలాసిస్, కెమికల్స్ వంటి బై ప్రొడక్ట్స్ అన్నీ వస్తాయి. ప్రయివేట్‌పరం చేస్తే అవన్నీ ఎఫెక్టివ్‌గా ఉపయోగపడతాయి, లాభాలు వస్తాయి, రైతులకు లాభదాయకంగా ఉంటుంది, రైతులకు మేలు జరుగుతుందనే విశ్వాసంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొన్నాం . దానిని గౌ.సభ్యులు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. వారికి కూడ అన్ని విషయాలు తెలుసు. ప్రపంచం ఏ విధంగా ముందుకు పోతున్నది, దేశం ఏ విధంగా పోతున్నది, మనం ఏ విధంగా పోవాలో తెలుసు. అయినా కూడ ఏదో రాజకీయం చేయాలని చెప్పి, ఏదో మోసం జరిగిపోతున్నదని రైతుల్లో ఒక భయోత్పాతాన్ని సృష్టించేందుకు ప్రయత్నం చేయడం తప్ప మరొకటి కాదు. పబ్లిక్‌గా టెండర్స్ పిలుస్తున్నారు. గతంలో చిత్తూరు ఫ్యాక్టరీకి 18 కోట్లు, తిరుపతి ఫ్యాక్టరీకి 14 కోట్ల రూ.లు, నెల్లూరు ఫ్యాక్టరీకి 33 కోట్ల రూ.లు వచ్చాయి. రామనారాయణరెడ్డిగారికి కూడ తెలుసు. ఇప్పుడు మళ్లీ ఏడవ తేదీన టెండర్సు జరగబోతున్నాయి. అందులో ఎవరైనా పార్టిసిపేట్ చేయవచ్చు. టెండర్సు ఫైనలైజ్ అయిన తరువాత కూడ ఇంకా ఎవరైనా దానికైనా ఎక్కువ ఇస్తామంటే, వారికే ఇవ్వడం జరుగుతుంది. ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌గారు ఉన్నారు. ఎవరూ తప్పు చేసే పరిస్థితి లేదు. అంతా ట్రాన్స్‌పరెంట్‌గా జరుగుతుంది. అయితే సగం రేటుకే ఇచ్చేసారు, ఊరికే ఇచ్చేసారు, బుక్ వాల్యూ ఎంత అని మాట్లాడుతున్నారు. వారు కూడ టెండర్స్ పెడితే, తప్పకుండా వారికి కూడ ఇస్తాం .

సా.6.00

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డిః మంత్రిగారు సమాధానమిస్తూ, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నెల్లురుది ప్రైవేట్ సెక్టార్‌కి వెళ్లిన తరువాత అది లాభదాయకంగా అవ్వడానికి ఆ ఫ్యాక్టరీని ప్రైవేట్ సెక్టార్‌కి ఇచ్చి ఇంకా మంచిగా నడపడానికి లాభాలు తెచ్చుకోవడానికి ప్రైవేట్ యాజమాన్యాలకు అమ్మామని అన్నారు. నేను గోపాలకృష్ణారెడ్డిగారికి చెప్పాను. నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు అమ్మిన తరువాత ఏమి జరిగింది, మొత్తం మిషనరీని స్క్రాప్ క్రింద కొన్నవారు అమ్ముకొని ఇళ్ల ప్లాట్లు పెట్టుకొని లేఅవుట్ వేసుకొని ఈ రోజు అమ్ముతున్నారు. వారికి మరి ఏమయినా కండీషన్లు పెట్టారా? వి.ఆర్.ఎస్ ఇచ్చామని అంటున్నారు. ప్రభుత్వానికి అది ఏమయినా పెద్ద గొప్పా? అది ఏమయినా వీరు చేయవలసిన న్యాయమా? అక్కడ ఉన్నటువంటి కార్మికులు దాదాపు 1400 కుటుంబాలు ఆ ఫ్యాక్టరీ మీద ఆధారపడుతూ బ్రతుకుతుంటే, వారికి మేము రు.4 కోట్లు వి.ఆర్.ఎస్ ఇచ్చి పంపించామని అంటున్నారు. స్పిన్నింగ్ మిల్ కొన్న బిడ్డర్ లేఅవుట్ పెట్టుకొని ఇళ్ల స్థలాలు అమ్ముకుంటున్నారు అంటే, అది గొప్పతనం అనుకుంటే ఇంక ఈ ప్రభుత్వానికి చెప్పేది ఏమీ లేదు. అదే విధంగా కొవ్వూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరి గురించి ముందే చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. రు.16 కోట్లు ఎక్స్‌పాన్షన్‌కి ఇచ్చారు. అది ఆ రోజు వరకూ లాభాల్లో ఉందా, నష్టాల్లో ఉందా? మంత్రిగారు నష్టాల్లో ఉందని అన్నారు. నేను అడిగేదేమంటే, నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీకి రు.16 కోట్లు ప్రభుత్వం నుండి లోన్ కౌంటర్ గ్యారెంటి ఇచ్చి ఎందుకు ఎక్స్‌పాన్షన్‌కి పోయారు. రు.16 కోట్లు పెట్టిఎందుకు చేశారు. ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటి ఎందుకు ఇవ్వవలసి వచ్చింది. ఇవన్నీ క్లారిఫై చేయమనండి. ప్రైవేట్ సెక్టార్‌కి పోయిన తరువాత బాగు పడుతున్నాయంటే ఎవరు అని స్పష్టంగా అడిగాము. కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు కొన్న వారు ఇళ్ల స్థలాలు అమ్ముకున్నారా లేదా? వారేమీ ఫ్యాక్టరీని నడపలేదు, మొత్తం బిల్డింగ్ పగులగొట్టారు. ఈనాడు డెమాలిష్ చేశారు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, కొవ్వూరు అదే పరిస్థితి కాబట్టి వారిని స్పష్టంగా చెప్పమనండి. కన్విన్స్ చేయమనండి. అది లేకుంటే బెస్ట్ ఆఫర్ అనడానికి చాలా మీనింగ్స్ ఉన్నాయి.

ఈనాడు బెస్ట్ ఆఫర్అనే పదానికి మా సభ్యులు చాలా మంది చెప్పడం జరిగింది. Is it best offer to Government or best offer to big boss or best offer to farmers? best offer అంటే దానికి అర్థం ఏమిటి? దానికి highest offerఅని పెట్టమనండి లేదా highest bidderఅని పెట్టమనండి, ఊరికే best offerఅనే ఒక పదం పెట్టి దానిని దుర్వినియోగం చేయడం మంచి పద్ధతి కాదు. మేము అడిగినదానికి స్పష్టంగా సమాధానం చెప్పమనండి.

శ్రీ ఆర్. పాపారావుః అధ్యక్షా, సిరిసిల్లా దగ్గర పెద్దూరు గ్రామంలో కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు రు.35కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగింది.....

CHAIRMAN : Here, we are dealing with the amendment of the bill. ఏదో బడ్జెట్ లో మాట్లాడినట్లు మాట్లాడితే ఎలా?

శ్రీ ఆర్. పాపారావుః అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్లు నష్టాల క్రింద మూత పడడం .....

CHAIRMAN : Now, I will ask the Minister to give his reply.

శ్రీ ఆర్. పాపారావుః మేనేజ్‌మెంట్ చేసే లోపల మిల్లు మొత్తం ఖాళీ అవుతుంది.....

శ్రీ చిక్కాల రామచంద్రారావుః రాంనారాయణరెడ్డిగారు నెల్లూరు స్పిన్నింగ్ మిల్లు డిలిషెస్ అయిందన్నారు. నేను మొట్టమొదటే చెప్పాను. దీనిని రీహ్యాబిలిటైజ్ చేయడానికి వీలు లేదనీ, డబ్బులు వస్తాయి కాబట్టే అమ్మడం జరిగింది. కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీకి ప్రతి సంవత్సరం నషాలు వస్తున్నాయి కాబట్టి దీనిని ప్రైవెటైజ్ చేయాలని, జనరల్ బాడీలో రెజల్యూషన్ చేశారు. దీనిని ఏకగ్రీవంగా మెంబర్స్ అందరూ ఒప్పుకుని తీర్మానం చేశారు.

( అంతరాయం )

కోర్ట్ ఉత్తర్వుల మేరకు జరుగుతున్నాయి. కోర్ట్‌కాదని ఎప్పుడూ పోలేదు. కోర్ట్ ఆర్డర్‌నిబట్టి ఆక్ట్ అమెండ్ చేశాము. కోర్ట్‌ని బట్టి పోతున్నాము. జనరల్‌బాడీకి హక్కు ఉంది. ప్రతి సంవత్సరం నష్టాలలో ఉంది, ప్రైవెటైజ్ చేయమని జనరల్ బాడీలో తీర్మానం చేశారు. ప్రతి సంవత్సరం రు.3 కోట్లు, 4 కోట్లు, 5 కోట్లు ఇలా రు.20 కోట్ల వరకూ నష్టం వస్తోందని ఏ రకంగానూ న్యాయం జరగడంలేదని మెంబర్స్ అంతా దాని గురించి ఇలా చేయడం జరిగింది. ప్రైవేట్‌లో షుగర్ ఫ్యాక్టరీస్ బాగా రన్ అవుతున్నాయని చేశారు.

CHAIRMAN : Now, the qustion is :

" That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Amendment ) Ordinance, 2003 (A.P. Ordinance No.4 of 2003) promulgated by the Governor on the 1st of August, 2003".

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2003" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CHAIRMAN : Now, I will put the Clauses to vote.

There are no amendments to Clauses 2,3,1 , Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clauses 2,3,1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2,3.1. Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister for Cooperation to move the bill for Passing.

SRI CHIKKALA RAMACHANDRA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2003" be Passed.

CHAIRMAN : Motion moved.
Now, the quetion is :

" That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2003" be Passed.

(Pause)

The motion was adopted and the bill was Passed.

## చట్టబద్ధ తీర్మానము
## ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాలు (రెండవ సవరణ) బిల్లు – 2003కు
## సంబంధించిన ఆర్డినెన్సు – 2003 – నిరాకరణ గురించి

CHAIRMAN : Now, I will request Sri Anam Ramnarayana Reddy to move the second Statutory Resolution.

SRI ANAM RAMNARAYANA REDDY : Sir, with your permission, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.5 of 2003) promulgated by the Governor on the 4th August, 2003."

CHAIRMAN : Statutory Resolution moved. Now, I will ask the Minister to move the Bill.

## ప్రభుత్వ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు – 2003

SRI CHIKKALA RAMACHANDRA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2003" be taken into Consideration.

CHAIRMAN: Motion moved. Now, I would request the Minister to explain the salient features of the Bill.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: ఇది సెక్షన్ 32-7 A క్రింద గతంలో అయితే, ఈ కోఆపరేటివ్ సొసైటీస్ ఎన్నికలు జరగడం కోసం మూడు సంవత్సరాల వరకూఅని యాక్ట్ అయింది. ప్రభుత్వానికి పిఏసి కమిటికి పవర్ ఉండేది. అయితే కొన్ని కారణాల వల్ల ఎలక్షన్ పెట్టలేకపోతున్నాము. కాబట్టి మూడు సంవత్సరాల నుండి మరొక రెండు సంవత్సరాలు అదనంగా అంటే 5 సంవత్సరాల వరకూ ఎన్నికలు జరపడానికి వీలు కాదు కాబట్టి దాని కోసం యాక్ట్ తీసుకురావడం జరిగింది. దీనిని అమెండ్‌మెంట్ చేస్తున్నాము. కోఆపరేటివ్ సొసైటీలో ఎన్నికలు జరగక పోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. మొట్టమొదట కరువు వచ్చింది. ఎన్నికలు పెట్టడానికి ఎప్పుడూ ఈ ప్రభుత్వం భయపడదు.

సా.6.10

మొన్ననే ఆప్కో ఎన్నికలు జరిగాయి, పంచాయితీ ఎన్నికలు, విద్యా కమిటి ఎన్నికలు జరిగాయి. ఈ ప్రభుత్వం ఎన్నికలు పెట్టడంలో చెడదు. అందులో అనుమానం ఏ కోసానా లేదు. ఇక్కడ కొన్ని కారణాలవల్ల ఎన్నికలు పెట్టలేదు. ఇప్పుడు సభ్యులు చెప్పారు. ఇందులో లోపాలు ఉన్నాయి, నష్టాలున్నాయని సభ్యులు చెప్పారు. ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్ కమిటీ వేసి ఇందులో యాక్ట్ అమెండ్ చేయమని చెప్పడం జరిగింది. 2001లో మనం 42 సవరణలు చేశాము. సలహా, సూచనలమేరకు మార్పులు,చేర్పులు తీసుకొనివచ్చి యాక్ట్‌లో అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రివైవల్ ప్యాకేజ్ ఇస్తాము, వయబుల్ ఫలితాలు ఇస్తామన్నారు. అలా కావాలంటే డీసెంట్రలైజ్ చేయాలి కాబట్టి కోట్లాది రూపాయలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి చేయాలని అన్నాము. ఇదే కాకుండా, గత మూడు సంవత్సరాల నుండి కరువుతో రైతాంగం అంతా ఉంది. అంతేగాక ఈ మధ్యన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రైతులకు ఇచ్చే వడ్డీరేటు చాలా ఎక్కువగా ఉంటోంది, దానిని 9 శాతం తగ్గించాలని చెప్పడంలో ఆంధ్రప్రదేశ్‌లో త్రీటైర్ కోఆపరేటివ్ సిస్టం ఆప్కాబ్, డిసిసిబి, పాక్స్ ఉన్నాయి. త్రీ టైర్ సిస్టం తీసుకువచ్చి టూ టైర్ సిస్టం చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పార్లమెంట్‌లో యాక్ట్ చేసిన దానికి అనుగుణంగా ఈనాడు ఆ సూచన మేరకు 9 శాతం ఇవ్వాలన్న నిర్ణయం మేరకు క్యాబినెట్ సబ్ కమిటి దానిని పరిశీలిస్తున్నది. త్వరలో యాక్ట్ తీసుకురాబోతున్నాము. రైతులకు 9 శాతం వడ్డీ వచ్చేలా ఏర్పాటు చేస్తాము. 4 శాతం వడ్డీ వచ్చే అవకాశం ఉంది. ఏ పరిస్థితిలోనూ ఎన్నికలు రాకపోవడం జరగదు. ఇవి అయిన తరువాత వడ్డీ రాయితీ, రిబేటు తగ్గింపును వచ్చే ఏప్రెల్ నుండి అమలు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ప్రత్యేకంగా యాక్ట్‌ని జనవరి, ఫిబ్రవరిలోపల అంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్‌: మంత్రిగారిని చూస్తే చాలా మర్యాదస్తులుగా కనబడుతున్నారు, కానీ దురదృష్టం ఏమిటంటే, చేసే పనులు పొరపాటు పనులు. దురదృష్టం ఏమిటంటే, ఆయనకు ఇటువంటి పోర్ట్‌ఫోలియో వచ్చింది. ఆగష్టు మొదటన ఆర్డినెన్స్ నెం:4 వచ్చింది. ఆగష్టు 5న అదే యాక్ట్ వెళ్లింది. మూడు రోజుల్లో మంత్రిగారి ఆలోచనలు సరిగ్గా పని చేయలేదా లేక అధికారుల బుద్ధి పని చేయలేదా? ఒకటే యాక్ట్ మీద మూడు రోజుల గ్యాప్‌లో రెండు ఆర్డినెన్స్‌లు వేసి రెండు నెలల తరువాత ఎనాక్ట్‌మెంట్‌కి వచ్చారంటే అది చెప్పమనండి. మేము ఎక్కువ మాట్లాడితే ఇంత టైమ్ వేస్ట్ అంటారు. అధికార పక్ష పార్టీ వారు ఇటువంటి పొరపాటు చేసి ఎంతో స్టేషనరి వేస్ట్ చేయడం జరిగింది, ఎంతో టైమ్ వేస్ట్‌చేయడం జరిగింది. ఇందులో ఏమయిందంటే, ఎక్కువ మాట్లాడడానికి అవకాశం లేదు, డిస్కషన్‌కి అవకాశం లేదు. పెద్ద పెద్ద సెక్రటరీస్‌పెట్టి, మంత్రులను పెట్టి జీరోలను చేసి వీరికి మాట్లాడే అవకాశం లేకుండా చేశారు. వీరికి ఆలోచనా శక్తి లేదు. వీరు మాట్లాడడం లేదు. అదే విధంగా, నోడల్ వ్యవస్థ పెట్టారు. యంపిపి అధ్యక్షులను జీరో చేశారు. సెక్రటేరియట్ సిస్టం గ్రామపంచాయితీలలో పెట్టారు. అక్కడ సర్పంచ్‌ని జీరో చేశారు. ఇక్కడకు వచ్చి అది ఏమిటంటే, ఒకటే స్ట్రోక్ మీద ఆర్డినెన్స్ తెచ్చి బిల్లు అయింది, మూడు సంవత్సరాలది, 5 సంవత్సరాలు అవుతుంది.

ప్రాపర్టీస్ అన్నింటిని అమ్ముకుంటూ, తినండి, మరి అవకాశం దొరకదు. అవకాశం లేదని, పరిస్థితులు మంచిగా లేవని ఎలక్షన్స్ లేవని అన్నారు. మరి అదే బై ఎలక్షన్, కార్వాన్‌లో ఎందుకు పెట్టారు? ఇంతకుముందు రెండు, మూడు ఎలక్షన్స్ పెట్టారు. పంచాయితీ ఎలక్షన్స్ పెట్టారు. పంచాయితీ ఎలక్షన్స్ ఈ కరువు పరిస్థితులలో పెట్టారు. అప్పుడు మరి కరువు గుర్తుకు రాలేదా. స్పెషల్ సర్కమ్‌స్టెన్సెస్‌లో చెప్పేదేమంటే, విద్యా కమిటి, మదర్ కమిటి, మిల్క్ కమిటి ఎలక్షన్స్‌పెట్టారు. ఈ కమిటి ఎలక్షన్స్ పెట్టినప్పుడు వీరికి ప్రత్యేకమయిన పరిస్థితులు కనబడలేదా? ఇప్పుడు ప్రత్యేమయిన పరిస్థితులు ఏమి కనబడుతున్నాయి. ఉన్న వారినే పెట్టాలి, వారితోనే లాభం తీసుకోవాలి, వారితోనే అన్నీ దండుకోవాలని మంచిగా దాని ప్రకారంగానే చేయాలని అన్నట్లుగా ఉన్నది. కనీసం సిగ్గు మిగలదే, అది కూడా పోతుందని చేశారుతప్ప ప్రత్యేకమయిన పరిస్థితులు ఏమి లేవు. వీరికి అధికారం ఉంది, అసెంబ్లీని కూడా మూడు, నాలుగు సంవత్సరాలు ఎక్స్‌టెండ్ చేయమనండి, అది చేత కాదు. కేవలం కోఆపరేటివ్ సొసైటీస్ టైమ్‌ని ఎక్స్‌టెండ్ చేస్తూ, ఈ ప్రభుత్వానికి నిలకడగా ఉంటుంది. ప్రభుత్వానికి సమస్యలు రావంటే మరి మిగతా ఎలక్షన్స్ పెట్టమని మేము ఏమయినా బ్రతిమిలాడామా?

ప్రభుత్వం సవ్యంగా నడుస్తోందంటే, మిగతా ఎలక్షన్స్ పెట్టరాదు. మేమే కరెక్ట్ అంటే, వారి ఆలోచనలు మారాలి. చట్టం తెచ్చి మూడు రోజులయింది, ఒక ఆర్డినెన్స్ రెండు నెలలయింది, మళ్లీ ఈవిధంగా చేయడం ఏమిటి? ఇది ఆలోచించే విషయం. మంత్రిగారు ఉన్న మర్యాదను పెట్టుబడిగా పెట్టి సభను మిస్ లీడ్ చేసే పద్ధతి మంచిది కాదు. తమ ద్వారా వారిని కోరేదేమంటే, టైమ్ ఎక్స్‌టెండ్ చేసేది లేదు. కావాలంటే కలెక్టర్‌కి ఇవ్వమనండి, స్పెషల్ ఆఫీసర్ ఇంతకుముందు నడిపినట్లుగా ఇవ్వమనండి. ఏ పద్ధతి ప్రకారంగా చేసినా, ఈ పద్ధతి మాత్రం బాగా లేదు. కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేయమంటున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: మా సోదరుడు చెప్పినట్లు మంత్రిగారి అపియరెన్స్ బాగా ఉంది. వారు చేసిన ఈ యాక్ట్‌కి సంబంధించి మాత్రం కోఆపరేటివ్ సిస్టం ఇక ఉండదు, కనుమరుగవుతుంది, ఈ విషయంలో మంత్రిగారు ఏమి అనకుండా ఉండమన్నా ఉండరనే పరిస్థితి ఉంది. ప్రత్యేకంగా 9 శాతంకి రెడ్యూస్ చేస్తామన్నారు. 11 శాతం నుండి 9 శాతంకి మా ప్రయత్నం అంటే, ఈకో ఆపరేటివ్ సిస్టంని మొత్తం మార్చేసి మండలానికి ఒకటి చేసి అ బ్యాంక్ మాదిరిగా చేసి మిగిలిన సిస్టం మొత్తం క్షవరంపని చేయడమా, ఇంకా ఏమయినా మిగిలి ఉందా? కోఆపరేటివ్ సిస్టంకి సంబంధించి ఈ పరిస్థితిని రైతులు అంజుమన్ బ్యాంక్ దగ్గర నుండి చూసాము. అటువంటివన్నీ పోయాయి.

పెద్దలు రామారావుగారు సింగిల్ విండో సిస్టం తెచ్చారు. వారికున్న ఆ ఉద్దేశ్యం, స్ఫూర్తి కోఆపరేటివ్ సిస్టం మీద ఉంది. వీరు ఎటువైపు పోతున్నారంటే, ప్రపంచబ్యాంక్ వైపు పోతున్నారు. పెద్దాయన ప్రజల వైపుకు వెళ్లారు. వీరికి, వారికి ఉన్న తేడా అది. ప్రపంచబ్యాంక్ వైపు వీరి దారి, అటువైపే వీరి రహదారి, ఏమీ లేకుండా ముంచే ఆలోచన తప్ప మరొకటి కాదు. ఇది అవునా, కాదా? ఎందుకు కాదు, ఇంకో రెండు సంవత్సరాలు పొడిగించారుకదా. అనేక రకాల ఇబ్బందులతో రైతాంగం బాధ పడుతున్నారు. వారే తగిన తీర్పు ఇస్తారు. పాఠశాలల ఎన్నికలు పెడితే ఉపాధ్యాయులు వారిది వారు చూసుకున్నారు. ఒక్క పైసా కూడా ఖర్చు కాలేదు. ఇచ్చింది, పోయింది. దక్కిందా ఫలం, లేదా? దిక్కుచిలా చేస్తున్నారు.

ఎక్కడ మునుగుతాం అనే విధంగా ఫర్‌దర్‌గా రెండు సంవత్సరాలు పొడిగించారు. మండలానికి ఒకటి, రెండు మండలాలకు ఒకటి, సమితికి ఒకటి చేస్తారు.కోఆపరేటివ్ సెక్టార్‌లో పని చేస్తున్న పెయిడ్ సెక్రటరీస్‌కి సంబంధించిన జీతాలు మొత్తం బర్తరఫ్ చేశారు. ఇవ్వడం లేదు. ఇది ఎలా కరెక్ట్? ఈ సిస్టం బాగా చేస్తామంటే ఔషధం ఇస్తామంటే అది మునిగిపోయే కార్యక్రమంలో ఉంటే ఎలా? ఔషధం ఏమిటి? మాకు ఆ గుణం తెలియలేదు. వీరికి ప్రపంచబ్యాంక్ గుణం తెలుసు కాబట్టి దానిని బాగు చేసి అటు వైపు కరెక్ట్‌రోగ నిర్ధారణ చేయడానికి వెళ్లమనండి తప్ప మరొకటి కాదు. దీనికి సంబంధించినంతవరకూ ఇప్పటికి అనేక రకాలుగా నాశనం పట్టించారు. మిగిలే పరిస్థితి లేదు.
సా. 6.20

మీరు ఇప్పటికైనా సరే సంస్కరణలను దృష్టిలో పెట్టుకోకుండా వ్యవహరించండి. మీకు కోపరేటివ్ సిస్టమ్ మీద, ప్రతేకంగా రైతులకు అప్పులు ఇవ్వాలి, రైతులను కనీసం హెచ్చు వడ్డీ రేట్లకు అప్పులిచ్చే దుర్మార్గపు పెద్దల దగ్గరకు పంపకుండా గ్రామీణ వ్యవస్థకు తోడ్పడాలనే ఆలోచన వుంటే, ఇప్పటికైనా ఎన్నికలు జరపండి. లాభాలలో వుండే సొసైటీలను కూడా మీరు ఈవాళ ముంచే కార్యక్రమంలో వున్నారు. అవి మీ ప్రభుత్వ విధానాల వల్లే ములిగిపోయాయి. పర్సన్స్ ఇన్‌ఛార్జ్‌లను పెట్టిన పరిస్థితి ఏమిటి ? ఎన్నికలలో గెలిచి వచ్చిన వారు ఇప్పుడు వున్న పరిస్థితి ఏమిటి ? రోజు రోజుకూ దివాళా తీస్తున్న పరిస్థితులు వున్నాయి. వసూళ్ల విషయంలో కాని, మీరు ఇస్తున్న పరపతి అమలు చేస్తున్న విషయంలో కాని అనేక రకాలుగా నష్టాలు వున్న పరిస్థితి వుంది. ఈరోజు నేను ఒకటే ఒక విషయం చెప్పదలచుకున్నాను.

ఈ ప్రభుత్వం ఏ రకంగా కూడా ప్రజాస్వామ్య పద్ధతులలో ఏ సిస్టమ్‌నూ బ్రతకనివ్వడానికి సిద్ధంగా లేదు. ఒక వైపున ఎన్నికైన గ్రామ పంచాయతీలను మూసివేసారు. మండలాలకు సంబంధించి ఆఖరికి టీచర్స్‌కు సంబంధించిన నియామకాలు ఏమీ లేవు. ఉత్సవ విగ్రహాలుగా వున్నారు. మీరంతా కూడా ఒక బైపాస్ వ్యవస్థను పెట్టుకుని మీ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా నడుపుతున్నారు. దీనికి కూడా ఏ రకమైన సిస్టమ్ వుండకూడదు, మనతోనే సరిపోతుంది, క్రింద ప్రజాస్వామ్య వ్యవస్థ అక్కరలేదని చెబుతున్నారు. అసలు రామారావుగారు స్థాపించిన తెలుగుదేశం స్ఫూర్తికే ఇది విరుద్ధం. మీరు ఈ విధంగా అన్ని రకాలుగా నాశనం చేయడం చాలా అన్యాయం.

మంత్రిగారు బయటకు కనపడరు. లోపల్లోపల మంత్రిగారి చేత అనేక రకాలైన తప్పిదాలను చేయిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ఇప్పటికైనా ఈ బిల్‌ను డ్రాప్ చేసుకోండి. ఇన్ని రకాలైన నష్టాలకు కారణం ఎవరు ? రెండు సంవత్సరాలలో మెరుగుపరుచుకోవడం అంటే అది మీవల్ల కాని పని. ఇప్పటికీ మీరు ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతున్నారు. ఇంకా రెండు సంవత్సరాలంటే, ఒక సామెత గుర్తుకొస్తోంది. పగలంతా ఒక మూరెడు నేసాను, రాత్రయింది, దీపం తీసుకురా దిగనేస్తాను అన్నాడట. ఇంకా రెండు సంవత్సరాలైతే పొడుగవుతుందట. ఇప్పటికీ ఏమీ లేకుండా మీరు చేసిన తీరు ఏమిటి ? వేతనాలు లేకుండా పోయాయి. మీరు పెయిడ్ సెక్రటరీలను అందరినీ ముంచేస్తున్నారు. ఎందువల్ల ఇట్లా జరుగుతోందనే ఆలోచన మీకు

లేకుండా అన్నిటికీ ఒకటే తారక మంత్రంతో వున్నారు. అదేమిటంటే, రద్దులు చేయడం, ప్రైవేటీకరణ చేయడం. అది న్యాయంగా లేదు, ఇప్పటికైనా మరొకసారి దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.పాపారావు : అధ్యక్షా, సహకార సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరుపుకోకుండా దీనిని పొడిగించుకుంటూ, ఇంకా పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటూ పోతూ వుంటే దీనిని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లుగా నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ప్రభుత్వానికి సహకార రంగ ఎన్నికలలో ఎక్కడ ఓడిపోతామో, ప్రజల తీర్పు ఏ విధంగా వుంటుందో అనే ఒక అనుమానంతోనే ఈ విధంగా ఈ బిల్‌ను ఇక్కడ రూపొందించినట్లుగా కనపడుతోంది. ప్రజలకు సహకార సంస్థల ద్వారా, ఇందాక నర్సింహయ్యగారు చెప్పినట్లుగా, ఎన్.టి.రామారావుగారు సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రవేశ పెట్టారు. అయితే వారు అనుకున్న ఉద్దేశ్యాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఈవాళ ప్రజలను, ముఖ్యంగా రైతులను మోసం చేసే విధంగా ఇప్పటికీ సహకార సంస్థలకు ఎన్నికలు జరపకపోవడం చాలా విచారించదగ్గ విషయం.

ముఖ్యంగా సెంట్రల్ బ్యాంకుల వియానికి వస్తే, ఉదాహరణకు మా కరీంనగర్ సెంట్రల్ బ్యాంక్ రు.70 కోట్ల నష్టంతో దివాళా తీసింది. అంటే ప్రభుత్వం యొక్క తప్పుడు విధానాల వల్లే ఆ పరిస్థితి దాపురించింది. ఇందాక గౌరవ మంత్రిగారు అప్పుపై వడ్డీని 9 % నుంచి 4 %కు తగ్గిస్తామని వారు చెప్పారు. చాలా సంతోషం. కాని వాస్తవంగా రైతులు తీసుకున్న రుణాల మీద వడ్డీలు ఎక్కువైపోతున్నాయి. ఒక ట్రాక్టర్ మీద రు.3 లక్షల రుణం తీసుకుంటే, ఆఖరికి అతను వడ్డీతో రుణం చెల్లించేసరికి రు.9 లక్షలు అవుతోంది. ఆ విధంగా రైతుల రక్తాన్ని జలగల్లాగ ప్రభుత్వం పీల్చుకుంటూ, అందులో వుండే ఉద్యోగస్థులకు జీతాల రూపంలో రైతులు చెల్లించిన వడ్డీలను చెల్లించడం వల్ల రైతులు నష్టపోవడం జరుగుతోంది.

ముఖ్యంగా ఈ మూడంచెల విధానానికి, రెండంచెల విధానానికి మధ్యలో ఆప్కాబ్‌ను తీసివేయడం, నాబార్డ్ నుంచి మండలానికి ఒక బ్యాంక్‌ను పెట్టడం అనేది ప్రభుత్వం యొక్క పరిశీలనలో వున్నట్లుగా చెబుతున్నారు. కాని వాస్తవంగా రైతుకు అందేసరికి ఆ రుణాలపై వడ్డీని ఉద్యోగస్థులకు జీతాల రూపంలో చెల్లిస్తున్నారు. మళ్లీ ఈ బిల్ ద్వారా ఎన్నికలను వాయిదా వేసుకుంటూ పర్సన్స్ ఇన్‌ఛార్జెస్ పదవీ కాలాన్ని పొడిగించడం అనేది పొలిటికల్ రిహాబిలిటేషనే తప్ప రైతులకు లాభం చేసే ఉద్దేశ్యం మాత్రం కనిపించడం లేదు.

ఈసందర్భంగా చెప్పేది కాకపోయినా, ఇంతకు ముందు కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్ గురించి చెప్పాను. నా నియోజక వర్గంలో కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్ ఏర్పడిననాటి నుంచీ ఒకసారి కూడా దానికి ఎలక్షన్స్ జరగలేదు. పర్సన్ ఇన్‌ఛార్జ్‌ను పెట్టి, ఆఫీసర్స్‌ను పెట్టి, దానిని దివాళా తీయించారు. రు.35 కోట్ల స్పిన్నింగ్ మిల్‌కు రు.4 కోట్లకు టెండర్లు వేయించారు. అందులో వుండే సామగ్రి మొత్తం దొంగల పాలైంది. ఇంతకు ముందు గౌరవ జౌళి శాఖా మంత్రిగారు కూడా చెప్పారు. రు.4 కోట్లకు టెండర్లను వేస్తే, వారికి కూడా ఇవ్వకుండా తాళం వేసి వుంచారు.

ఈ విధంగా కోపరేటివ్ సంస్థలకు ఎన్నికలు జరపకుండా వాటిని దివాళా తీయించి, ఆ దివాళా తీసిన కుర్చీల మీద పార్టీలకు సంబంధించిన వ్యక్తులకు అధికారాన్ని కట్టబెట్టడమనేది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా నేను భావిస్తున్నాను. కాబట్టి వెంటనే ఆ అధికారాలను జిల్లా కలెక్టర్లకు అప్పగించి ఈ బిల్‌ను ఉపసంహరించుకుని, త్వరలోనే ఎన్నికలు జరపాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు : అధ్యక్షా, 1964 సహకార చట్టంలోని 32 (7) వ సెక్షన్‌కు సంబంధించిన అమెండ్‌మెంట్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

............ ఐ విల్ టెల్ యు ది రీజన్స్.. క్లైండ్లీ ......... అధ్యక్షా, సహకార వ్యవస్థ మీద, ఈ చట్టాలలో వచ్చే మార్పుల మీద నాకు ముందు మాట్లాడిన పెద్దలు, ప్రధానంగా కాంగ్రెస్ పక్షానికి చెందిన శాసన సభ్యులు, అట్లాగే సి.పి.ఎం. పార్టీకి చెందిన శాసన సభ్యులు, మిత్రులు పాపారావు గారు చాలా విషయాలను చెప్పారు. అట్లాగే మంత్రిగారు కూడా ఎన్నికలు ఎందుకు ఆలస్యమవుతున్నాయో చెప్పారు. 1995వ సంవత్సరంలో మొట్టమొదటగా మన రాష్ట్రంలో మూడంచెల సహకార వ్యవస్థకు ఎన్నికలు జరిగిన సంగతి మనకందరికీ తెలుసు. అట్లాగే 5 సంవత్సరాల ఆఫీస్ 2000 సంవత్సరం జూన్‌లో అయిపోయిన సంగతి మనకు తెలుసు.

3 సంవత్సరాలకు ప్రభుత్వ పరంగా వున్న మేనేజ్‌మెంట్ కమిటీలకు టెర్మ్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్‌కు ప్రభుత్వంలో అవకాశం వుంటే, అది పోయిన జూన్‌లో అయిపోతే, తరువాత మేనేజ్‌మెంట్ కమిటీస్‌కు రెండు సంవత్సరాలు టెర్మ్ ఆఫ్ ఆఫీస్‌ను ఎక్స్‌టెండ్ చేయడానికి వీలు కల్పించడానికి ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరుగుతోందనే విషయం మనకు తెలుసు. మూడు సంవత్సరాల వ్యవధిని మీరు ఇప్పటికే తీసుకున్నారు, ఇంకా రెండు సంవత్సరాల ఎక్స్‌టెన్షన్ ఎందుకు అనే మాటను ఈ సభలో వుండే సోదర సభ్యుల నుంచి మనం వింటున్నాము.

సహకార వ్యవస్థ అనేది ఒకసారిగా మనం చూస్తే, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా సహకార వ్యవస్థ మీద ఈనాడు జరుగుతున్న మార్పులకు, చేస్తున్న ఆలోచనా విధానానికి, ప్రధానంగా క్రింది స్థాయిలో వుండే రైతాంగానికి ఈ సహకార వ్యవస్థ ద్వారా, సహకార సంఘాల ద్వారా మనం ఆశించే మేలు జరగాలి అనేది ముఖ్య ఆశయం. అనాదిగా కూడా ఒకసారి ఈ సహకార వ్యవస్థను చూస్తే కమర్షియల్ బ్యాంకులు పెద్ద మొతంలో రుణాలను రైతాంగానికి ఇచ్చిన పరిస్థితులను చూసినపుడు సహకార సంస్థలలో ఇంకా ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయి కదా అని కొందరు ఆలోచన చేసే అవకాశం కూడా వుంది.

కాని సహకార వ్యవస్థ సపోర్ట్ రైతాంగానికి లేకపోతే, కమర్షియల్ బ్యాంకుల మీదనే మనం ఆధారపడే పరిస్థితి వుంటే, రైతాంగం ఎప్పటికైనా తీవ్రమైన నష్టాలకు గురయ్యే పరిస్థితులు మళ్లీ వస్తాయనే విషయాన్ని ఆలోచన చేసుకోవాలి. కాని 3 సంవత్సరాల వ్యవధిలో మనం చూస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం, సహకార శాఖామాత్యుల నేతృత్వంలో, అట్లాగే, అన్ని సహకార సంస్థలకు, వివిధ శాఖలకు చెందిన అందరు మంత్రుల ఆధీనంలో వుండే మెంబర్స్ గల ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఈ రాష్ట్రంలో వచ్చింది, అధ్యయనం చేస్తోంది.

ఎట్లా ఈ సహకార వ్యవస్థను మనం కుదించవలసిన అవసరం వుంది, ఏ విధంగా మనం ఈ కార్యక్రమం తీసుకుంటే, ఆఖరి లబ్దిదారునికి మనం ఆర్థికంగా సహాయం అందజేయగలుగుతాము అనే ఒక ఏకైక లక్ష్యంతో ప్రభుత్వ పరంగా ఈ కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. అట్లాగే నేను ముందుగా మనవి చేసినట్లుగా జాతీయ స్థాయిలో చూస్తే కపూర్ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటు కాబడింది. అట్లాగే, to make all the cooperative societies in the state to be more viable at the national level -- నేషనల్ స్థాయిలో కూడా మనం చూస్తే, ఆర్గనైజేషనల్ సెట్‌అప్‌లో కూడా, ఈ సహకార వ్యవస్థకు సంబంధించిన మార్పులు ఎట్లా తీసుకురావలసిన అవసరం వున్నది, అల్టిమేట్‌గా by this time the Kapoor Committee has submitted its report to the central government. At present it is under the examination of another committee, which was being headed by the Minister for State for Finance at the Central level to review the recommendations of the Kapoor Committee.
సా.6.30

వాటన్నింటినీ చూస్తే ఈ విధంగా టైర్ తీసుకోబడుతోంది. కాని దానిని అపార్థం చేసుకుంటున్నారు. పెయిడ్ సెక్రటరీస్ వ్యవస్థ గురించి నోముల నర్సింహయ్య గారు చెప్పారు. మరి చెంగారెడ్డి గారు మాజీ సహకార శాఖా మంత్రి గారున్నారు ఇక్కడ. కాంగ్రెసు ప్రభుత్వంలో చూస్తే ఆనాడిచ్చిన సర్క్యులర్ ఏమిటి? ఆనాడు పెయిడ్ సెక్రటరీస్ వ్యవస్థకి కావలసిన జీతాల్ని ఇవ్వకుండా ఒకటి రెండింతలుగా సహకర వ్యవస్థని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వపరంగా వచ్చిన జీఓల గురించి ఆలోచించాలి. ఆనాడు అధికారంలోఉన్న కాంగ్రెసు ప్రభుత్వం బాధ్యతను దయచేసి-ఉ గుర్తు చేసుకోవాలని నర్సింహయ్య గారిని, పెద్దలను కోరుతున్నాను. అట్లాగే అనేక మార్పులు వచ్చాయి. అలాగే వడ్డీ అంటే అపహాస్యం చేసే పరిస్థితులున్నాయి. ఆనాడు ఎన్‌టి రామారావు గారు వడ్డీ రాయితీ ఇస్తే, ఈనాడు తిరిగి రూ.600 కోట్ల వడ్డీ రాయితీలను రుణాలలో కల్పించింది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. అందుకని సహకార వ్యవస్థను గురించి సంపూర్ణంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఫైనాన్షియల్‌గా సబ్‌స్టాన్షియేట్ చేసేది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం నుంచి కమర్షియల్ బ్యాంకులకు ఏ విధంగా వస్తున్నాయో, -- at the national level the recommendations made by the Kapoor Committee are still pending. They are being reviewed at the national level by another committee, which was formed under the leadership of Sri Bala Saheb Patil, Hon'ble Minister for State for Finance, Government of India. వీటన్నింటినీ చూస్తే మనం కూలంకషంగా ఆలోచించాలి. ఈనాడు 2 సంవత్సరాల క్రితం assembly was not in session. That is why an Ordinance was brought in duly extending time for another two years for the existing cooperative societies in the state. అనేది తెలుసు. ఈ నాడు రెండంచెల, మూడంచెల వ్యవస్థ అవసరమా అనేది మనం ఆలోచించాలి. A national level debate is going on very widely at the national level. What I feel is that this is not a subject confined to the state of Andhra Pradesh alone. అందుకని మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. చివరకు రైతుకు మేలు జరగాలి, సహకార సంస్థలలో అప్పులు తీసుకునే రైతులకు మేలు జరగాలి. వీటన్నింటికీ జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నుంచి అసిస్టెన్సు కావాలి. దానికి సంబంధించిన అంశాలను కూలంకషంగా చర్చ చేయాలి. కాబట్టి త్వరపడి చట్టాలు చేయాలన్నది కాదు, సమర్థవంతంగా సహకార వ్యవస్థను ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పి రైతాంగానికి మేలు చేయాలని ఈ బిల్లు ఎమెండుమెంటు తెచ్చారు. అం దుకు దీనిని నేను సమర్థిస్తున్నాను. నాకీ సదవకాశం కల్పించినం దుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకన్న గారు, నర్సింహయ్య గారు, పాపారావు గారు, కొండబాల కోటేశ్వరరావు గారు అందరూ చక్కని సలహాలనిచ్చారు. డెమోక్రసీ లెవెల్లో కోఆపరేటివ్ వ్యవస్థను తీసుకుపోవడానికే టైర్ తీసుకుంటున్నాము. గతంలో ఎన్నికలలో పెట్టడం తప్ప ఏ రకంగానూ అవగాహన లేకుండా ఎన్నికలు జరపడం, మేనేజింగ్ కమిటీ ఏర్పాటు, మెంబర్సు పార్టిసిపేషను లేకుండా చేయడం జరిగింది. నేను మొదటే చెప్పాను. యాక్టులో ఎమెండుమెంటు చేయడానికి మాకు ఒకటిన్నర సంవత్సరాలు పట్టింది. మెంబర్సు పార్టిసిపేషను లేకపోతే కోఆపరేటివ్ సొసైటీలు వయబుల్ కావు. అం దుకోసం మెంబర్సు పార్టిసిపేషను కోసం ఆ రకంగా ఎమెండుమెంటు చేశాం. అంతేకాకుండా ఈ సంఘాలు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సు కంట్రోల్ లేకుండా వాళ్ల ఇష్టం వచ్చినట్లు, ఇష్టారాజ్యం అన్నట్లు ఖర్చు చేస్తున్నాయి. అందుకని 116 సి పెట్టాం. ఇప్పుడు నర్సింహయ్య గారు చెప్పారు. 116సి పెట్టి, ఈనాడు 2 శాతం వర్కింగ్ క్యాపిటల్, 30 శాతం గ్రాస్ ప్రాఫిట్ ఏది తక్కువైతే వాటికి ఖర్చు పెట్టకూడదని ఆంక్షలు పెట్టాం. ఇలా ఆంక్షలు పెట్టడం వల్ల సిస్టంలో డిసిప్లిన్ వచ్చింది గత సంవత్సరం న్నర నుంచి. ఎప్పుడైతే 116సి పెట్టామో అప్పటి నుంచి డిసిప్లిన్ వచ్చింది. లేకపోతే కోఆపరేటివ్ సొసైటీస్ ఎట్లా ఉన్నాయంటే నష్టాల విధానంగా కనిపిస్తోంది. దీనిని సరి చేయడానికి గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. మేము మినిస్టర్లము, అందరమూ కలిసి కూర్చుని అనేక సమావేశాలలో పరిశీలించాము. డెమోక్రసీలో వెళ్లడం కోసమే కోఆపరేటివ్ సొసైటీలను బ్రతికించుకోవడం కోసం అనేక మార్పులు తీసుకువస్తున్నాము. అయితే మండలానికి ఒకటా రెండా అని నర్సింహయ్య గారడిగేరు. లేక ఓల్డ్ సిస్టం ఉంటుందా అని అడిగేరు. మండలానికి ఒకటా రెండా అనేది ఇంకా నిర్ణయం చేయలేదు. ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేశాము. వారి రిపోర్టు వచ్చేక క్యాబినెట్ సబ్ కమిటీలో కూర్చుని నిర్ణయిస్తాము. తర్వాత

యాక్టు చేస్తాము. ఇంకా విధానాలు నిర్ణయించలేదు. అయినప్పటికీ ఒక టైరు మాత్రం తగ్గించాము. గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చిన వాటికి 9 శాతం ఇవ్వడం కోసం, నాబార్డు 6 నుంచి 7 శాతం అన్నారు, దానిని 9 శాతంకి ఇవ్వాలంటే ఏదో ఒక టైరు తగ్గించాలి తప్పదు. దానికోసం తర్జనభర్జనలు చేస్తున్నాము. చట్టాన్ని సవరించి, రిజిస్ట్రేషను తర్వాత 2 టైర్ సిస్టంకి అవకాశం ఉంది కాబట్టి క్యాబినెట్ సబ్ కమిటి ద్వారా చేస్తాము.

అలాగే ఈ యాక్టు ఎమెండుమెంటు చేసేది 2 సంవత్సరాలకని అన్నారు. మేగ్జిమం 2 సంవత్సరాలు. 6 నెలల కొకసారి పిఏసిఏస్ కమిటీ వేస్తాము. మేగ్జిమం 2 సంవత్సరాలు అడిగేము. ప్రతి 6 నెలలకు పిఏసిఏస్ కమిటి వేస్తాము. 2 సంవత్సరాలూ కంటిన్యూగా ఉండదు. అది తెలుసుకోవాలి.

అలాగే నర్సింహయ్య గారు వసూళ్ల గురించి చెప్పారు. ఒకసారి నిర్బంధంగా వసూళ్లు చేస్తున్నారని బయట అంటారు. మరొక పక్క నష్టాలు వస్తున్నాయి, మీ స్టాఫ్ సరిగా వసూళ్లు చేయడం లేదని అంటారు. రెండు రకాలుగా అంటారు. పాపారావు గారు వడ్డీ రేటు బాగా పెరిగిపోయిందని చెబుతున్నారు. వడ్డీ రేటు తగ్గించడానికే ఈ కార్యక్రమం తీసుకుంటున్నాము. గతంలో అయితే 2001 ఏప్రిల్‌కు ముందు అయితే 15 శాతం ఎస్‌టి లోను, 16 శాతం ఎల్‌టి లోను ఉండేది. డబ్బును బట్టి 16-17 శాతం ఉండేది. దీనిని మేము 2001 ఏప్రిల్ 1 నుంచి 12 శాతానికి తగ్గిస్తున్నాము. గవర్నమెంటు రిబేట్ ఇస్తోంది. చెప్పాలంటే మొట్టమొదటిసారిగా రూ.500 కోట్లు ప్యాకేజి ఇచ్చింది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. దేశంలో ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రం కూడా రైతాంగాన్ని ప్రోత్సహించే విధంగా చేయలేదని తెలియజేస్తున్నాను. రైతులను ఆదుకోవడం కోసం అందరికంటే మేము ముందున్నాం.

(అంతరాయం)

ఓకే. మీరు చెప్పండి. 40 సంవత్సరాలు కాంగ్రెసు పరిపాలించింది. కోఆపరేటివ్ సెక్టారులో రైతుకి ఎప్పుడైనా ఒక్క రూపాయి ఇచ్చారా? న్యాయం చేశారా? మేము చేశాం. రూ.500 కోట్లు ఒకేసారిగా, భారీ మొత్తంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, నష్టాలలో ఉన్నవి మునిగిపోకుండా, సహకార సంఘాలను ఆదుకోవాలని, కోఆపరేటివ్ స్పిరిట్ పాడు చేయకూడదని, అది బ్రతకాలని రిఫారమ్సు చేస్తున్నాం. రీస్ట్రక్చరింగ్ చేస్తున్నాం.

పాపారావు గారు పొలిటికల్ రిహేబిలిటేషన్ అంటున్నారు. అలా అయితే మా పార్టీ వారినే వేసుకునే వాళ్లం కదా? అలా చేయలేదు. ఎగ్జిస్టింగ్ మెంబర్ ఒకరిని వేశాం. ట్రాన్స్‌పెరెన్సీగా, ధర్మంగా, న్యాయంగా ఉండాలని చేశాం. గతంలో అయితే పార్టీ పరంగా అందరినీ వేశాం. డిఫాల్టర్సుని తప్ప, మిస్‌ఎప్రాప్రియేషన్ చేసిన వాళ్లను తప్ప, పార్టీపరంగా చేయలేదు.

సా.6.40

మేము ఆ ఉద్దేశ్యంతో లేము. కో-ఆపరేటీవ్ విధానంలో రాజకీయాలు గత 30 సంవత్సరాల నుండి చూస్తున్నాము. కో-ఆపరేటీవ్ రంగంలో రాజకీయాలు బంధు ప్రీతి ఉన్నాయి. అవి పోవాలనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని తెలియజేస్తున్నాను. రైతులకు న్యాయం చేయాలని, తక్కువ వడ్డీకి ఋణాలు ఇవ్వాలని, సహకార సంఘ సభ్యులకు మంచి సర్వీసులు చేయాలని మేము ప్రయత్నిస్తున్నాము. పది మంది కలిసి పెట్టుకొన్న సంస్థను వారే నడుపుకొనే విధంగా ఉండాలని చేస్తున్నాము. నష్టాలు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ఈనాడు క్యాబినెట్ సబ్ కమిటి, ఎక్స్‌పర్ట్స్ కమిటిలు ఉన్నాయి. వారు ఇచ్చే రిపోర్టు పూర్తైన తరువాత, అన్ని విషయాలు పూర్తి అయిన తరువాత ఎన్నికలు పెడతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బిల్‌ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, term of expiry ని మూడు సంవత్సరాల నుండి 5 సంవత్సరాలు పెంచడానికి ఈనాడు అమెండ్‌మెంట్ బిల్‌ని తెచ్చారు. గౌ. మంత్రి గారు మాట్లాడుతూ, కేంద్రంలో కపూర్ కమిటిని వేయడం జరిగిందని, నేషన్ వైడ్ డిబేట్ జరుగుతోందని, ఈ తరుణంలో ఎన్నికలు జరపడం సబబు కాదని చెపుతున్నారు. నేను అడిగేది ఏమంటే, నేషన్‌వైడ్ డిబేట్ ఇప్పుడే క్రొత్తగా వచ్చిందా? ఎన్.డి.ఎ. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నేషన్‌వైడ్‌గా డిబేట్ జరుగుతోంది. జాతీయ స్థాయిలో చర్చ జరుగుతున్నప్పుడు, ఈ చర్చపై సరైన అవగాహనకు రాకుండా, ఆలోచన చేయకుండా గత సమావేశాల్లో రెండు, మూడు నెలల్లో ఎన్నికలు పెడతామని మంత్రి గారు ఈ సభకి హామిని ఎందుకు ఇచ్చారని, ఖచ్చితమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఇప్పుడున్న సొసైటీల కు టరమ్ ఆఫ్ ఆఫీస్ రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇస్తామని అన్నారు. పర్సన్ ఇన్‌ఛార్జీల పనితీరు ఆరు మాసాలకొక పర్యాయం రెవ్యూ చేస్తామని చెప్పారు. అంటే దీంట్లో ఉన్న అంతరార్థం ఏమిటి? మాగ్జిమం అప్పర్ లిమిట్ రెండు సంవత్సరాలు పెట్టారు. ఈ లోపు ఎన్నికలు పెట్టాలంటే ఈ పర్సన్ ఇన్‌ఛార్జీలు అడ్డుతుగులుతారనే భావం, భయం ప్రభుత్వానికి ఉందా? ఆరు మాసాల చొప్పున ఎక్స్‌టెన్షన్ ఇచ్చే ఈ పీస్ మీల్ కార్యక్రమం ఏమిటి? వారి కళ్లాలు మీ చేతిలో ఉంటాయి కాబట్టి, వారిని ముందుకు పోనీయకుండా వెనక్కి లాగడానికా? అని అడుగుతున్నాను. న్యాయ శాఖ మంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారైనా సహకార మంత్రి గార్కి సలహా ఇస్తే మంచింది. ఈనాడు కో-ఆపరేటివ్ శాఖలో విజిలెన్స్ శాఖ, అపెక్స్ బ్యాంకు అధికారులు ఈ రాష్ట్రంలో ఉన్న కొన్ని ప్రయిమరీ సొసైటీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయి. బ్లాక్ లిస్ట్ చేసిన సొసైటీల్లో, పర్సన్ ఇన్‌ఛార్జీలు ఉన్నప్పుడు, వీరికి ఒక్క లోన్ కూడా ఇవ్వవద్దని ఆర్డర్ పాస్ చేశారు. మీరు ఇచ్చే ఎక్స్‌టెన్షన్ ఈ బ్లాక్‌లిస్ట్ చేసన సొసైటీల్లో ఉన్న పర్సన్ ఇన్‌ఛార్జీ లకు కూడా ఇది వర్తిస్తుందా? నా నియోజక వర్గంలో ని రాపూరు, గుండ్రవోలు ప్రయిమరీ సొసైటీల్లో అపెక్స్ బ్యాంకు ఎం.డి. వచ్చి స్వయంగా బ్లాక్‌లిస్ట్ చేశారు. ఈ బ్లాక్‌లిస్ట్ చేసిన సొసైటీల్లో మీరు పర్సన్ ఇన్‌ఛార్జీలకు టైమ్ ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారా? బ్లాక్‌లిస్ట్ చేసిన డిఫంక్ట్ అయిన సొసైటీల పర్సన్ ఇన్‌ఛార్జీలు ఎన్ని ఉన్నాయి. వాటికి ఏరకమైన ఆదేశాలు ఇవ్వబోతున్నారో మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీమతి కె.పుష్పలీల :- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 'విప్'లు పేర్లను వ్రాసుకొని... నిజంగా అనకూడదు కానీ మహిళగా మాట్లాడతాను. వ్యవసాయ రంగం మహిళలు లేకుండా లేనే లేదు. మహిళలు లేని ఫీల్డే లేదు. సహకారం అన్ని రంగాల్లో ఉండాలి. సహకార రంగానికి నిర్వచనం చెప్పినప్పుడు మాళలను గుర్తించాలి. నాకు మాట్లాడడానికి అవకాశం ఇస్తామని చెప్పి, లాస్ట్ మినిట్ వరకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందుకు నాకు బాధ అనిపించింది. 33 శాతం రిజర్వేషన్ విషయంలో పోరాడే శక్తి ఉన్న దాన్ని కాబట్టే ఇప్పుడు ఈ అవకాశం తీసుకొన్నాను.

ఈ సహకార సంఘానికి సంబంధించినంత వరకు, మహిళలుగా అన్ని రంగాల్లో ఉన్న విషయానికి, ఈ బిల్‌కి దగ్గర సంబంధం ఉంది. ప్రతిపక్షనాయకులు మాట్లాడిన అంశాలపైన, మంత్రి గారు ఇచ్చిన సమాధానం అన్ని పరిశీలించాను. ఈ సబ్జెక్టుపై నేను కూడా చాలా చక్కగా ప్రిపేరై మాట్లాడదామని అనకొన్నాను. కానీ నిస్సహాయ పరిస్థితి ఎదురెంది. భవిష్యత్తులో అటువంటివి జరగకుండా చూస్తారని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

సహకార రంగానికి సంబంధించినపంత వరకు, ఈ సిస్టమ్‌లో ఎన్నో రకాల మార్పులు తీసుకురావడానికి శ్రీకారం చుట్టారు. గతంలో పరిపాలన వ్యవస్థలో కూడా అనేక రకాలైన అభివృద్ధి నిరోధకమైన విషయాలు ఉండేవి. సహకార రంగానికి, సహకార మంత్రి ప్రవేశపెట్టిన బిల్లుని మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో 70 శాతం రైతులు ఉన్నారు. వ్యవసాయం పై ఆధారపడిన వీరు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక

రకాలైన ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వీరిని ఆదోకోవాలన్న ఉద్దేశ్యంతో మూల ధనం లేకుండా, ఉన్నా , అనేక రకాలైన కష్టాలు పడుతున్న వ్యవస్థ నుండి రైతులను ఆదుకోడానికి , వడ్డీ వ్యాపారస్థులు, దళారుల ప్రమేయం లేకుండా ఉండే విధంగా సహకార సంఘం ఏర్పాటు చేసుకోవాలని భావించి, వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. 1964 సహకార చట్టం ప్రకారం, 'ఒకరికి అందరూ, అందరికి ఒకడనే' విధానానికి, అనుగుణంగా సహకారం అనే భావన మానవ సంబంధాలు ఉన్న అన్ని చోట్లా అవసరమని గుర్తించడం జరిగింది. సహకార సంఘాల ప్రగతి నిమిత్తం అనేక మార్పులు తీసుకు వచ్చిన ఘనత గౌరవ నందమూరి తారకరామారావు గారికే దక్కింది. ఈ రోజు దీనికి సంబంధించిన విధానానికి, సంస్కరణల రూపముతో, ఎన్నో రకాలైన కార్యక్రమాలు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి గార్కే దక్కుతుందని తెలియజేస్తున్నాను. మొత్తం మీద ఈ యాక్టులోని సిఫార్సుల ప్రకారం, మూడు సంవత్సరాలు మించిన తరువాత 5 సంవత్సరాల వరకు ఎన్నికల నిర్వహణా అధికారిని పెట్టాలని, పర్సన్ ఇన్‌ఛార్జీని పెట్టాలని భావించిన తరుణంలో ఎన్నికలు ఎందుకు జరపలేదని, జరపకపోవడంలో ఉన్న సమస్యలు ఏమిటి? అన్న విషయాలను మంత్రి గారు తన సమాధానంలో చెప్పిన దానిపై గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, అన్ని సంఘాలకు ఎన్నికలను నిర్వహించి, కేవలం సహకార రంగంలోనే ఎన్నికలు నిర్వహించకపోవడానికి కారణమేమని ప్రశ్నించారు. ఎన్నికల విషయంలో, గత ప్రభుత్వాలతో పోలిస్తే, ఇప్పుడున్న ప్రభుత్వం చాలా చర్యలు గైకొని, మెరుగైన సేవలు అందిస్తోందని తెలియజేస్తున్నాను. వివిధ సంఘాలకు ఎన్నికలు జరపడమే కాకుండా, సంఘాల కార్యనిర్వహణ కోసం మూడు సంవత్సరాలు మించకుండా ఉన్న సిస్టంలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు లాభం చేకూరుతుందనే మంచి ఉద్దేశ్యంతో చట్టంలో సవరణలు చేయడానికి మన ముందు ఈ బిల్‌ని పెట్టడం జరిగింది.

సా.6.50

ఈ మూడు అంచెల వ్యవస్థా విధానాన్ని మార్చి రెండు అంచెల విధానానికి తీసుకు రావాలన్న మంచి ఆలోచన రావడం చాలా మంచి పద్ధతి. ఎందుకంటే గత ప్రభుత్వాలన్నీ కూడా చట్టాలలో మార్పులు చేయాలన్నా, సంస్కరణలు చేయాలన్నా చాలా భయపడేవి. నేడు చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో, ఈ ప్రభుత్వం అటువంటి భయం లేకుండా ప్రతి దానిలో మార్పులు చేయడం, సంస్కరణలు చేయడం ద్వారా మెరుగైన సేవలను అందజేస్తున్నారు. అందుకు రైతులకు సంబంధించిన విషయంలో ఆలోచించి వారికి తక్కువ వడ్డీ ఎలా ఇవ్వాలి, పంట రుణాలు ఏ విధంగా ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పార్లమెంటులో ఏ విధంగా అయితే చట్టాన్ని అంగీకరించారో, రైతులకు సంబంధించి నంతవరకు 12 శాతం ఉన్న వడ్డీ రేటును తగ్గించి 9 శాతానికి తీసుకు రావాలనీ, అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరఫున 5 శాతం రిబేటు ఇవ్వాలన్న ఒక మంచి ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయడం అన్నది , రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధను, వారికి ఇచ్చేటువంటి సహకారాన్ని గురించి తెలియజేస్తున్నది అని సభ ముందు తెలియజేస్తున్నాను.

ఇక్కడ రాజకీయాలు మాట్లాడమంటే రాజకీయ నాయకులు అనేక రకాలుగా మాట్లాడుతారు. రాజకీయ నాయకులకు ఇక్కడ ఉన్న అనేక రకాల విషయాలతో సంబంధం ఉంది. ఇంతకు ముందు గౌరవ సోదరులు మాట్లాడుతూ గతంలో సహకార వ్యవస్థలో చాలా చట్టాలలో చాలా వరకు లొసుగులు ఉన్నాయని అన్నారు. స్వయంగా మంత్రి గారు, మేము అంతా ఆ విషయం ఒప్పుకుంటున్నాము. ఈ పెయిడ్ సెక్రటరీ వ్యవస్థలో చాలా వరకు జీతాలు తీసుకున్న వారికి సంబంధించి మనం చూస్తున్నాము. అక్కడ వారు వారి ఆదాయానికి మించి ఖర్చులు చూపించడం వంటివి చేయడం వల్ల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడటం మనం చూస్తున్నాము. కాబట్టి ఈ రోజు ఎలక్షన్స్ వెనుకకు పోయాయని కాలాన్ని పట్టించుకోకుండా , యాక్టు సంస్కరణలలో భాగంగా ప్రత్యక్షంగా పటిష్టమైన, ప్రత్యేకమైన పరిపాలనా విధానాన్ని సహకార బ్యాంకులలో తీసుకు వచ్చేందుకుగాను ఈ సవరణ తెస్తున్నారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష నాయకులు నరసింహయ్య గారు మాట్లాడుతూ , ఆయన ప్రతి విషయాన్ని వ్యంగ్యంగా చెబుతారు. ప్రతి విషయమూ వ్యతిరేకంగా ఆలోచిస్తారు. ఇప్పటి వరకు ఒక్కటి కూడా మంచి విధానం ఆయనకు కనిపించదు. మంచి చేస్తే ఎందుకు చేశావు? చెడు చేస్తే అలా ఎందుకు చేశావు అనే విధంగా ఆయన ఆలోచిస్తూ, ప్రతి విషయాన్నీ భూతద్దంలో చూస్తున్నారు.

రైతులకు సంబంధించిన విషయాలను కూడా ఆయన ఆ విధంగానే చూస్తున్నారు. వడ్డీ మాఫీ విషయంలో కూడా ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకున్నది. ఆ విషయాలను మనం గమనించాలి. సహకార బ్యాంకులకు సంబంధించి మనం గమనించినట్లయితే ఇక్కడ ఉన్న బడానాయకులు అందరూ కూడా , ఆ బ్యాంకులపై తమకు ఎంతో మమకారం ఉన్నట్లుగా మాట్లాడుతున్నారు. కానీ ఆ బ్యాంకుల పరిస్థితి చూసినట్లయితే అందులో డబ్బును డిపాజిట్ చేసే వారు ఎవరూ కనబడటం లేదు. ఆ విధంగా డిపాజిట్స్ పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. వాణిజ్య, కమర్షియల్ బ్యాంక్స్‌లో తమ డబ్బును దాచుకుంటారు, వారి డబ్బులకు రక్షణ కావాలి . రైతుల పక్షాన వారు మొసలి కన్నీరు మాత్రం కారుస్తారు. ఆ విషయాన్ని గురించి ఒకసారి వారు ఆలోచించాలి. రైతుల గురించి మాట్లాడే ప్రతి నాయకుడు సహకార బ్యాంకులకు తమ అండదండలను అందించాలంటే తప్పకుండా వారి డబ్బును ఆ బ్యాంకులలో డిపాజిట్ చేసి , రైతులకు సంబంధించి అవసరమైన రుణాలు ఇప్పించేందుకు తమ వంతు బాధ్యతను చేపట్టాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ చట్టంలో మార్పులు పరోక్షంగా కొంతవరకు కంటగింపుగా ఉన్నప్పటికీ, ప్రత్యక్షంగా మాత్రం రైతులకు చాలా వరకు ఉపయోగపడుతాయని సభాముఖంగా నేను మనవి చేస్తున్నాను. సహకార రంగంలో ఈ రెండు అంచెల విధానం ద్వారా ఉద్యోగుల వేతనాలు, ఖర్చులు తగ్గించుకుంటే ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా కాపాడటం సాధ్యమనీ, అందుకోసమే ఈ నాడు ప్రభుత్వం ఎన్నికలకు కొంత సమయం అడుగుతున్నట్లుగా నేను భావిస్తున్నాను. కాబట్టి ఎన్నికలు ఆలస్యంగా జరుగుతాయి లేదా అసలు జరుగకుండా ఉంటాయని అనుకోకుండా పరిస్థితులను చక్కదిద్దే పటిష్టమైన విధంగా ప్రభుత్వం ఈ సవరణ చేస్తున్నదని గమనించవలసిందిగా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ బిల్లుకు నేను నా పూర్తి ఆమోదాన్ని తెలియ జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామనారాయణ రెడ్డి గారు గతంలో మేము 3 లేక 4 నెలలో ఎన్నికలు పెడతామని చెప్పామని అంటున్నారు. ఆ విధంగా చెప్పిన మాట వాస్తవం . అయితే కేంద్రంలో గతంలో కపూర్ కమిటీ ద్వారా ఈ రివైవల్ ప్యాకేజ్ కింద దేశ వ్యాప్తంగా రూ. 8 వేల కోట్లు, మన రాష్ట్రానికి రూ. 850 కోట్లు ఇస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పడం జరిగింది. ఆ విధంగా మనకు ఒక అవకాశం వచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆ విధంగా అనౌన్స్ చేసింది. అయితే అందులో వారు కొన్ని కండిషన్స్ పెట్టడం జరిగింది. ఏ రాష్ట్రంలో అయినా సరే , సహకార సంఘాలు గానీ, బ్యాంకులు గానీ ఫైనాన్స్ అసిస్టెన్స్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అంటే కనీసం కండిషన్స్‌కు వయబుల్‌గా ఉండాలి, లేకపోతే పొటెన్షియల్ వైయబుల్ ఉండాలి అన్నారు. వీటిని మేము క్యాబినెట్ సబ్ కమిటీతో సమావేశమై తయారు చేయడం జరిగింది. ఈ లోపు వాళ్లు అక్కడ ప్యాకేజ్ అనౌన్స్ చేశారు. దానిని అనౌన్స్ చేశారు తప్ప ఇంకా ఇంప్లిమెంట్ చేయలేదు. క్యాబినెట్ సబ్ కమిటీ పెట్టారు. కేంద్రంలో , కేంద్ర మంత్రులతో బాటు రాష్ట్రాల మంత్రులను మెంబర్స్‌గా చేశారు. రిపోర్ట్ తయారైంది. కానీ ఇంకా అనౌన్స్ చేయడం జరగ లేదు. కాబట్టి అది ఇంకా పెండింగ్‌లో ఉంది.

భారత ప్రభుత్వం 9 శాతం వడ్డీ రైతులకు ఇవ్వాలని, అందుకోసం ఈ కోపరేటివ్ విధానాన్ని మూడు అంచెల విధానం నుంచి రెండు అంచెల విధానంగా మార్పు చేయాలని చెప్పడం జరిగింది. పార్లమెంట్‌లో, రాజ్య సభలో యాక్ట్ అయింది. దానిని స్టాండింగ్ కమిటీకి ఇచ్చారు. అందుచేత త్వరలో ఈ యాక్ట్ వచ్చే అవకాశం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ

నాడు మేము ఎన్నికలను పోస్ట్‌పోన్ చేస్తున్నాం తప్ప మరొకటి కాదు. అయినప్పటికీ రైతుల శ్రేయస్సును మనం చూడాలి. భారత ప్రభుత్వం 9 శాతం వడ్డీ ఇస్తే, ఇంటర్ స్టేట్ యాక్ట్ ప్యాకేజ్ ఇస్తే, మనం రీ స్ట్రక్చర్ చేస్తే, నాబార్డ్ వడ్డీ తగ్గిస్తే మనం 5 శాతం రిబేట్ ఇస్తున్నాం. అందుచేత మనం రైతులకు 4 శాతం వడ్డీ ఇచ్చే అవకాశం ఉంది. చాలా తక్కువ రేటుకు కమర్షియల్ బ్యాంక్స్ కంటే చాలా తక్కువ రేటుకు మనం ఇచ్చే అవకాశం ఉంది. ఇది చాలా ముఖ్యమైన పాయింట్.

అదీ గాకుండా సభ్యులు రామనారాయణ రెడ్డి గారు పర్సన్ ఇంచార్జ్‌గా 6 నెలల సమయం ఉంటుందని, ఆ తర్వాత రెండు సంవత్సరాలు మాగ్జిమం టైము అని అన్నారు. అందుచేత ప్రస్తుతం వాళ్లను మీరు కంటిన్యూ చేస్తారా, తీసి వేస్తారా అని అడిగారు. నేను మొట్టమొదటే ఈ విషయాన్ని గురించి తెలియజేశాను. మళ్లీ తెలియజేస్తున్నాను. ఈ నాడు ఇప్పుడు పిఎసిఎస్ కమిటీ, అఫిషియల్ కమిటీవేస్తారు. కానీ ఈ సారి మేము నాన్ అఫిషియల్ కమిటీ మొట్టమొదటే వేశాము. అఫిషియల్ కమిటీలో ముగ్గురు మెంబర్స్‌ను వేసి ఒక ప్రెసిడెంట్‌ను మాత్రమే మేము పిఎసిఎస్ మెంబర్‌గా వేశాము. అతనిని కమిటీ ఛైర్మన్‌గా పెట్టి మిగతా ముగ్గురిని అఫిషియల్స్‌గా వేయడం జరిగింది. ఈ నాడు అఫిషియల్, నాన్ అఫిషియల్స్‌ను వేయడం జరిగింది. దీని వల్ల చెక్ అండ్ బ్యాలెన్స్ అవుతుంది. బ్యాలెన్స్ మరియు చెక్ అవుతుంది. పిఎసిఎస్ అంటే పూర్వం ఒక్క అఫిషియల్ కమిటీ మాత్రమే వేసే వారు. కాని మనది ప్రజాస్వామ్యం కాబట్టి దీనిని అఫిషియల్, నాన్ అఫిషియల్ రెంటినీ క్లబ్ చేయాలంటే, కోపరేటివ్ చెక్ అండ్ బ్యాలెన్స్ అవ్వాలన్నా, అది నిలబడాలి అంటే చెక్ అండ్ బ్యాలెన్స్ అవ్వాలని ఈ అఫిషియల్ నాన్ అఫిషియల్స్‌ను మేము వేశాము. అయితే దీనికి టోటల్ రెస్పాన్సిబిలిటీని పెట్టాము. పూర్వం మేనేజింగ్ కమిటీకి ఈ బాధ్యత ఉండేది. ఇప్పుడు వీరికి టోటల్ బాధ్యత పెట్టాము. అందువల్ల యాక్టు రూల్స్‌ను ఫాలో కావలసిన అవసరం ఉంది. దానితో ఏ విధంగానూ, ఎక్కడా తప్పు జరగడానికి అవకాశం ఉండదు. ఈ విధంగా చేయడం మూలంగా చాలా మంచి ఫలితాలు వస్తున్నాయి.

తర్వాత ఆప్‌కాబ్‌లో విజిలెన్స్ గురించి, బదులు ఇవ్వడం గురించి చెప్పారు. నేను మొట్టమొదటే తెలియజేసాను. అందరికీ బదులు ఇవ్వరు. డీ ఫాల్టర్స్‌కు బదులు ఇవ్వరు, సర్చార్జ్ ఉన్న వారికి ఇచ్చే అవకాశం లేదు. స్టాఫ్‌ను ఎవరైనా అప్పాయింట్ చేస్తే వారికి ఇచ్చే అవకాశం లేదు. మిసెప్రాప్రియేషన్ ఉన్నా, సర్చార్జ్ ఉన్నా ఇచ్చే అవకాశం లేదు. ఈ విధంగా ఏదయినా ఉంటే వాళ్లపై లీగల్ యాక్షన్ తీసుకోకుండా ఉంటే మాత్రమే వారికి పర్సన్ చార్జ్ ఇచ్చే అవకాశం ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ నాడు పుష్పలీల గారు చాలా చక్కగా మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. సహకార బ్యాంక్స్‌లో డిపాజిట్స్ వేయాలని చెప్పారు. చాలా మంచిది. మనం అప్పులు ఇవ్వమని అడుగుతున్నాం తప్ప అందులో డిపాజిట్స్ ఉండటం లేదు. జిల్లా కేంద్రంలో, ఆప్కాబ్ మోస్ట్ ఇంపార్టెంట్. డిపాజిట్స్ వేయమని అందరికి చెప్పడం చాలా కరెక్ట్. అప్పులు ఇవ్వమని చెప్పే వారు తప్ప , కోపరేటివ్ బ్యాంక్స్‌లో డిపాజిట్స్ వేసే వారు ఎవరూ లేరు. దానిని దృష్టిలో పెట్టుకుని సెంట్రల్ బ్యాంక్, ఆప్‌కాబ్ బ్యాంకుల్లో డిపాజిట్స్ వేస్తే చాలా మంది రైతాంగానికి మనం అప్పులు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఈ విధంగా అనేక రకాల చర్యలను మేము తీసుకుంటున్నాము. సర్వ విధాలుగానూ చర్యలు తీసుకుంటున్నాము. వాటిలో ఎక్కడైనా లోపాలు జరిగితే మాకు తెలిసిన వెంటనే యాక్షన్ తీసుకుంటున్నాం. ఆల్ రెడీ తీసుకున్నాం. ఎందుకంటే కోపరేటివ్ డిపార్ట్‌మెంట్‌ను మేము గతం కంటే బాగా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం. ప్రజాస్వామ్యం కాబట్టి పరిపాలించడంలో మేనేజింగ్ పవర్స్‌ను మేము ఇచ్చాము. జనరల్ బాడీకి కూడా పవర్స్ ఇచ్చాం . ట్రాన్స్‌పరెన్సీ లెవెల్‌లో పనులు చేయాలని బాధ్యతా యుతంగా పనులు చేయాలని, ఆ విధంగా జరిగేలా చూస్తున్నామని తమ ద్వారా తెలియజేస్తూ, తప్పకుండా ఈ రీస్ట్రక్చర్ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత వడ్డీ రేటు 9 శాతం వచ్చిన తర్వాత , తప్పకుండా ఎన్నికలు పెడతామని తమ ద్వారా మనవి చేస్తూ గౌరవ సభ్యులందరినీ దీనిని ఏకగ్రీవంగాఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

రా.7.00

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.5 of 2003) promulgated by the Governor on the 4th August, 2003"

(PAUSE)

The Motion was adopted and the Resolution was negatived.

The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2003 be taken into consideration"

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2, 3, 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title and they are before the House

(PAUSE)

The Motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI CH.RAMACHANDRA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2003 be passed"

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2003 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు – **2003**కి సబంధించిన ఆర్డినన్సు – **2003**

## నిరాకరణ గురించి

SRI ANAM RAMANARAYANA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Electricity Duty (Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.3 of 2003) promulgated by the Governor on the 16th July, 2003"

CHAIRMAN: The Motion moved.

## ప్రభుత్వ బిల్లు
## ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు - 2003

SRI K. SUBBARAYUDU: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill 2003 be taken into consideration"

CHAIRMAN: The Motion moved. Now salient features by the Minister concerned.

శ్రీ కె.సుబ్బరాయుడు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి యాక్ట్ 1939లో ఉన్నటువంటి 10 సెక్షన్సులో కేవలం 1,2, 3 సెక్షన్సుకు మనం అదనంగా కొద్దిగా యాడ్ చేస్తున్నాము, తప్ప ఈ బిల్లులో పెద్దగా మార్పులు ఏమి చేయడం లేదు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి లైసెన్సుదారుడు వారియొక్క వినియోగంలో యూనిట్‌కి 6 పైసలు చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తున్నటువంటి విషయం మీకు తెలియపరుస్తున్నాను. ఎక్సెప్టు కాప్టివ్ పవర్ ప్రొడక్షన్ తప్ప మిగిలిన వారు అందరు కూడా 6 పైసలు చెల్లిస్తున్నారు. కాప్టివ్ పవర్ యూనిట్సే వారికి భారం కాకుండా కొంతమేరకు వారి దగ్గర నుంచి కూడా కొంత వసూలు చేసే ఉద్దేశ్యంతో ఈ నాడు మనం దీనిని పరిశీలిన చేయడం జరిగింది. ఆ సందర్భంగా మనం చూసినప్పుడు 4874.45 మిలియన్ యూనిట్సే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మీద కాప్టివ్ ప్లాంట్ ద్వారా వాళ్ల సొంత ప్రయోజనానికి ఉపయోగించుకుంటున్నారు. వీళ్ల మీద కొద్దిపాటి డ్యూటిని వేయాలని ప్రభుత్వం ఆలోచన చేసి దానిని డైరక్టుగా డ్యూటి వేయకుండా సంబందిత ఇండస్ట్రీస్ వారితోటి గౌరవ భారీ పరిశ్రమల శాఖా మాత్యులు విద్యాధరరావు అధ్యక్షతన సమావేశాలు ఏర్పాటు చేసి కూలంకషంగా చర్చించిన తరువాత ఒక నిర్ణయానికి ప్రభుత్వం రావడం జరిగింది. ఆ విధంగా యూనిట్ 25 పైసలుచొప్పున డ్యూటి వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా చిన్న యూనిట్సు కాకుండా ఒక స్థాయిని నిర్ణయించే అధికారం ప్రభుత్వం పెట్టుకొని ఎంత కెపాసిటీ కల్గిన వాటికి డ్యూటీ వేయాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. అదే సమయంలో ఉన్నటువంటి ఇండస్ట్రీస్‌కు ఏదన్నా ప్రాబ్లమ్స్ వస్తే, ఫైనాన్షియల్ పరిస్థితులు బాగోని పరిస్థితుల్లో దానికి ఉన్న మూమెంట్సు ఆగిపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వ సహకరించడానికి అన్ని రకాలుగా కూడా ఈ బిల్లులోనే పొందుపర్చడం విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి డ్యూటి ఎమెండుమెంటు ఆర్డినెన్సు తేదీ 16.7.03 గవర్నరుగారు జారీచేశారు. ఆల్‌రెడీ ఫోర్సులోకి వచ్చిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. దీని మూలంగా 4874.45 మిలియన్ యూనిట్సే, యూనిటిక్ 25 పైసలు చొప్పున చూసుకొన్నట్లయితే సంవత్సరానికి 121 కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి రావడానికి అవకాశాలు ఉన్నాయి అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం రూరల్ ఎలక్ట్రిఫికేషన్, అగ్రికల్చర్ సబ్సిడీ, డొమిస్టిక్ సబ్సిడీ, వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వ పరంగా సబ్సిడీ ఇస్తున్న విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ చిన్న ఎమెండుమెంటును పూర్తిగా సహకరించాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:అధ్యక్షా, మంత్రివర్యులు ఇది చిన్న ఎమెండుమెంటు అని 121 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని ఒకే మాటలో చెప్పారు. దీనిలో మేము ప్రత్యేకంగా డ్యూటి అపోజ్ చేయాలన్న ఉద్దేశ్యం మాకు లేదు. ఏ ప్రభుత్వం

అయినా కొంత రెవెన్యూ కలక్టు చేసి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ప్రభుత్వం కూడా చేస్తుందని మేము భావిస్తున్నాము. 4874 మిలియన్ యూనిట్స్ మీద పర్ యూనిట్ 25 పైసలు చొప్పున వేస్తున్నారు. దీనిలో ఫ్లాష్‌బ్యాక్ ఏమంటే 1995లో ఇప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పుడు పారిశ్రామిక వేత్తలను అందరిని పిలిపించుకొని అన్ని విధాల కన్‌సెషన్సు ఇస్తామని చెప్పారు. అప్పుడు గౌరవ విద్యాధరరావుగారు ఇండస్ట్రీస్ మంత్రిగా ఉన్నారో లేదో నాకు తెలియదు. మీరు మా రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెట్టండి మీకు విద్యుత్ రంగంలో కన్‌సెషన్ ఇస్తామని చెప్పారు. అదే విధంగా కమర్షియల్ ట్యాక్సెస్ కన్‌సెషన్సు ఇస్తామని కేవలం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందితేసరిపోదు పారిశ్రామిక రంగంలో కూడా అభిచెందాలని చెప్పడం జరిగింది. అప్పుడు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి క్యాప్టివ్ పవర్ పెడతామని మాకు పర్మిషన్ ఇవ్వమని ఎవరు అడగలేదు. అప్పుడు ప్రభుత్వం పవర్ సప్లయి క్రైసస్‌లో ఉండి పవర్ సప్లయిచేసే పరిస్థితి లేకుండే క్లిష్టమైన పరిస్థితుల్లో క్రైసస్ నుంచి తప్పుకొనడానికి ప్రభుత్వం ఏమి చేసింది, కొంతమంది ఇండస్ట్రీలిస్ట్సుకి క్యాప్టివ్ జనరేషన్ పవర్ పెడతానికి అనుమతి ఇవ్వడం జరిగింది. వాళ్లు కోట్ల రూపాయలు ఇన్‌వెస్టు చేయడం జరిగింది. నేను రాష్ట్రం అంతా ఇండస్ట్రీస్‌ను స్టడీ చేయలేదు. మా జిల్లాలోని కేశవరామ్ సిమెంటు ఫ్యాక్టరీని నేను కొంత స్టడీ చేయడం జరిగింది. దాని గురించి నేను చెబుతా దానిని బట్టి ఒక అంచనా వస్తుంది. రాష్ట్రంలో యూనిటిక్ 25 పైసలు చొప్పున పెంచితే 121.8 కోట్ల రూపాయలు రెవెన్యూ వస్తుందని మంత్రిగారు చెబుతున్నారు. కేశవరామ్ సిమెంటు 30, 35 సంవత్సరాల క్రితం ఎస్టాబ్లిష్ అయినది, ఇప్పుడు లేటెస్టు సోఫిస్టికేటెడ్ టెక్నాలజీ వచ్చింది మాన్‌పవర్ తక్కువ వుంది, టర్నోవర్ ఎక్కువ వుంది. పాత దాంట్లో మ్యాన్‌పవర్ ఎక్కువ వుంది టర్నోవర్ తక్కువ వుంది దానివల్ల ఏమి అవుతుంది అంటే , ఇవాళ 57 కోట్ల రూపాయలు రాయల్టీ అండ్ సెస్ గవర్నమెంటుకు కడుతున్నారు. ఆదే విధంగా 13 కోట్ల రూపాయలు ఎపిజిఎస్‌టి కడుతున్నారు.70 కోట్ల రూపాయలు సేల్సు ట్యాక్సు కడుతున్నారు. 32 కోట్ల రూపాయలు ఎక్స్‌సైజ్ డ్యూటీ కడుతున్నారు. ప్రతి సంవత్సరం 169 కోట్ల రూపాయలు కేశవరామ్ సిమెంటు ఫ్యాక్టరీ వాళ్లు కడుతున్నారని అంచనా. ఆ విధంగా అంచనా వేసినట్లయితే ఎన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయో నాకు అంచనా లేదు. నష్టాలో నడుస్తుందని ఇప్పుడు లాకౌట్ డిక్లేర్ చేశారు. సిమెంటు ఇండస్ట్రీస్ చాలా కాంపిటీషన్‌లో పోతుంది. రాష్ట్రంలో సిమెంటు ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో వుంది. అటువంటి ఇండస్ట్రీ ఇప్పుడు హైలీ కాంపిటీషన్‌లో వుంది . పవర్ ట్యారిఫ్ పెంచి డ్యూటీ పెంచాలి అనగానే వాళ్లు లాక్‌అప్‌కి నోటీసు ఇచ్చివేశారు.

రా.7.10

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్: కం. : దానివల్ల ఏమౌతోందంటే సుమారు1500 మంది డైరెక్ట్ ఎంప్లాయీస్ అధోగతిపాలై రోడ్ల మీద పడుతున్నారు. డీలర్‌షిప్స్ తీసుకున్నవారు, లారీ ఓనర్స్, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ సుమారు 5,000 కుటుంబాలు దానిమీద ఆధారపడి జీవిస్తున్నాయి. మొత్తం సుమారు 6,500 కుటుంబాల వారు నిరాశ్రయులవుతారు. రూ.121 కోట్లు లాభం వస్తే చాలా సంతోషం. మీకు పెద్ద లాభం వస్తుందని నేను అనుకోవటంలేదు.

వ్యవసాయానికి ఫ్రీ సప్లై ఇవ్వమని అంటున్నాము. రిఫామ్స్ పేరిట టారిఫ్ పెంచేశారు. అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయటంలేదు. నాలుగైదు సంవత్సరాలను thousands of rupees కలెక్ట్‌చేసి ఇప్పటివరకు వారి సంగతి పట్టించుకోలేదు. బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ఎ.పి. ట్రాన్స్‌కోవారు జిల్లాకు ఒక విజిలెన్స్ సెల్, పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేయటం జరిగింది. రెగ్యులరైజేషన్ మాటే లేదు. అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నచోట తెఫ్ట్ ఆఫ్ ఎనర్జీక్రింద కేసులు బుక్‌చేస్తున్నారు. ఇది శోచనీయమైన విషయం. రెవెన్యూ వసూలు చేసే అధికారం మీకు ఉన్నది. అది మీ స్వయంప్రయోజనాలకు, గవర్నమెంట్‌యొక్క రెవెన్యూను పెంచటానికీ కాదు.

వెల్ఫేర్ స్టేట్ అన్నప్పుడు ప్రజల సంక్షేమం చూడాలి. ఇక్కడ ఇండస్ట్రీస్ ఎట్లా ప్రమోట్ చేయాలో ఆలోచించాలి. వారికి సేల్స్‌టాక్స్‌లో కన్‌సెషన్స్ ఇవ్వటంలేదు, ఎలక్ట్రిసిటీలో కన్‌సెషన్స్ ఇవ్వటంలేదు. కోట్లాది రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్‌తో వారు క్యాప్టివ్ పవర్ జనరేట్ చేసుకుంటున్నారు. థర్మల్ స్టేషన్స్‌లో అయితే నాకు తెలిసినంతవరకు రాష్ట్రంలో ఎక్కడా లేదు. థర్మల్ స్టేషన్స్‌కు కోల్, వాటర్ రా మెటీరియల్స్. థర్మల్ స్టేషన్స్‌కు కోల్, వాటర్ ఇచ్చే పరిస్థితిలో మనం లేము. వాటికి మనం ఇచ్చే కన్‌సెషన్స్ మాటేమిటి? వారు పెట్టుకున్న రూ.50 కోట్ల లేక రూ.60 కోట్లపై డ్యూటీ పేరిట వసూలుచేస్తున్నారు. ఒకవేళ వారే ముందుకువచ్చి మేమే బాధ్యులుగా ఉంటామంటే తప్పులేదు. రూ.101.89 పైసలకు డిపార్ట్‌మెంట్‌వారు కొంటున్నారు. వీరు అమ్మితే రూ.4.40 పైసలు ఛార్జ్ చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? కొనటానికి, అమ్మటానికి మధ్య ముప్పై, నలభై పైసలు లేక మెయింటెనెన్స్ ఛార్జెస్, ఓ అండ్ ఎమ్. ఉంటే తప్పులేదుగాని 100% తేడా ఉండటం మంచి పద్ధతి కాదు. చాలా ఇండస్ట్రీస్ లాకౌట్ డిక్లేర్ చేసే అవకాశం ఉన్నది. ఇండస్ట్రియల్ ప్రమోషన్ దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితుల్లో ఎక్స్‌ట్రా డ్యూటీవేసి డబ్బు వసూలుచేసేకంటే అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేసి మీటర్స్‌పెట్టి వారివద్దనుండి వసూలుచేయండి. అసలే ప్రజలు కరువుతో బాధపడుతున్నారు. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లు ఛార్జెస్ పెంచిందేకాకుండా విజిలెన్స్ కేసులు, తెఫ్ట్ ఆఫ్ ఎనర్జీ కేసులు పెడుతున్నారు.

మీరేమనుకుంటున్నారంటే మంత్రులు, ఛైర్మన్‌గారు, డైరెక్టర్స్ చాలా గొప్పవారు అనుకుంటున్నారు. కాని వీరు హైదరాబాద్ వరకే, వీరి చేతుల్లో ఏమీలేదు. ఊరికి వెళ్లి అక్కడి లైన్‌మేన్‌ను, లైన్ ఇన్‌స్పెక్టర్‌ను చూస్తే తెలుస్తుంది. వారి అయిదు వేళ్లకు అయిదు ఉంగరాలు ఉంటాయి. వారే అక్కడ రాజులు. సప్లై ఇచ్చేది, తెఫ్ట్ చేసేది, అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఇచ్చేది వారే. With due respect to the department, వారి మీద 1% కంట్రోల్ కూడా మీకు లేదు. దయచేసి మీరు అక్కడ క్వాలిటి కరెంట్ సప్లై చేయండి. అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయండి. ఇక్కడ డ్యూటీ పెంచుదామని అంటున్నారు. రిఫామ్స్ పేరిట అప్పుడు అట్లా ముంచారు. ఇప్పుడు డ్యూటి పేరిట ఇండస్ట్రియలిస్ట్స్‌ను ముంచితే ఎట్లా? వ్యవసాయం బ్రతికేది ఎట్లా? వారి సంక్షేమం ఎట్లా?

మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలోని 8 జిల్లాలకు డ్యూటినుండి ఎగ్జంప్షన్ ఇచ్చారు. మొత్తం తెలంగాణాలో కేశోరామ్ సిమెంట్స్ ఒక్కటే కోల్ బేస్డ్ ఇండస్ట్రీ ఉన్నది. అటువంటి వాటికి ఎగ్జంప్షన్ ఫెసిలిటి ఎక్స్‌టెండ్ చేయండి. ఇంకా ఏవైనా వెనుకబడిన ప్రాంతాలు ఉంటే, అక్కడ ఇండస్ట్రీస్ మూతపడే పరిస్థితికి వస్తే వాటిని ప్రమోట్‌చేసే బాధ్యత, కర్తవ్యం మనపైన ఉన్నది. సి.ఎమ్.గారు దానికి టాప్ ప్రయారిటి ఇస్తున్నారు, చాలా సంతోషం. విద్యుత్ సంస్థను సేవ్ చేయాలి. అదేవిధంగా ప్రజలను కూడా కష్టాలనుండి ఆదుకోవాలి. దీనిపై మీరు ఏవిధంగా స్పందిస్తారు? డ్యూటి కంపల్సరీగా అనుకుంటే కండిషనల్‌గా మిగిలిన వెల్ఫేర్ యాక్టివిటీస్ అమలుచేయాలి. అది చేయలేనప్పుడు తెఫ్ట్, అనాథరైజ్డ్ కనెక్షన్స్, విజిలెన్స్ కేసులు, ఫోర్సిబుల్ కలెక్షన్స్ ఆపుచేయండి. అది చేయకపోతే డ్యూటి ఆపుచేయండి. ఇండస్ట్రియల్‌గా స్టేట్ పెరిగిపోతోంది. భగవంతుని దయలేకపోతే వ్యవసాయ రంగానికి ఎవరూ ఏమీ చేయలేరు. అయితే ఇండస్ట్రీస్‌కు మనం కొంతవరకు చేయగలం. దయచేసి చేయగలిగేదానికి ఎంతో కొంత చేయండి. ట్యాంక్స్, డీసిల్టింగ్ పనులు, వాటర్‌షెడ్ ప్రోగ్రామ్స్, చెక్‌డ్యామ్స్ చేపట్టారు. కొన్నిచోట్ల వరదలు వచ్చి గట్లు తెగిపోయాయి. మావంటి మెట్ట ప్రాంతాల్లో త్రాగునీరు ఇప్పటికి కూడా ట్రాక్టర్స్ మీదే ఆధారపడి ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నారు. దయచేసి సింపథటిక్‌గా ఆలోచిస్తే బాగుంటుంది. మాకు అధికారం ఉంది, మాకు సంఖ్యాబలం ఉందని కాకుండా మానవత్వంతో ఆలోచించి నేను చెప్పిన అంశాలను దృష్టిలో పెట్టుకుని చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు చూడటానికి కొద్దిగానే ఉన్నది. వారు కూడా కొద్దిగానే చెప్పారు. గంభీరంగా కాకుండా పొలైట్‌గానే సబ్‌మిట్ చేశారు. ఎంత పొలైట్‌గా సబ్‌మిట్ చేశారో పర్టిక్యులర్ ప్రజలమీద అంత దగా చేస్తున్నారు. వారంటున్న ప్రజలమీద మాత్రమే దగా జరుగుతోంది. బిల్లులోని క్లాజ్ (2) క్రింద " రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) క్రింద సుంకము విధించదగు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి వినియోగించుకొను ఉత్పాదక ప్లాంటుయొక్క కనీస మొత్తంపు సామర్థ్యమును, ఆయా సమయములందు అధి సూచనద్వారా నిర్దిష్టపరచవచ్చును" అని అన్నారు. కొన్నింటికి మినహాయింపు ఇవ్వవచ్చన్నారు. స్వజాతీయులకే పోతున్నయని ఇప్పటికే డిఫర్మేషన్స్ వేస్తున్నారు. స్వజాతీయులంటే నా అర్థం ఏమంటే మన అడుగులకు మడుగులు ఒత్తేవారు అనే ఒక అపవాదు ఉన్నది. అది ఎంతవరకు నిజమో మీరు తేల్చుకోవాలి.

మీ విశ్లేషణ ఏమిటి? మీరు ఏమి చేయదలచుకున్నారు? మీ విశ్లేషణ హౌస్‌కు సబ్‌మిట్ చేసినప్పుడు ప్రాపర్‌గా ఉండాలి. యాంబిగ్విటీతో వచ్చి ఎక్కడ అవసరమైతే అక్కడ వాడుకుంటామంటే ఎట్లా? సుబ్బరాయుడుగారి కత్తికి రెండు వైపులా పదును ఉంటుంది. రెండు వైపులా పదును ఉంచుకోకండి. ఒకవైపు పదును ఉంటేనే పబ్లిక్ చచ్చిపోతున్నారు. ఈ సభలోకి అడుగుపెట్టిన తరువాత, ఈ ఎమ్.ఎల్.ఎ. టర్స్‌లో పూర్తి అయిన నాలుగు సంవత్సరాల్లో గృహాలకు సంబంధించిన వినియోగదారులపై ఎంత భారం వేశామో ఒకసారి ఆలోచించుకోండి. 25 పైసలు, 55 పైసలు 75 పైసలకు యూనిట్ కాస్ట్ పెరిగినది. నాలుగింతలు పెరిగింది. అరచేతిలోనే వైకుంఠయాత్ర చూపిస్తున్నారు. విద్యుత్‌కు సంబంధించి మిగిలింది ఏమీ లేదు. ఈ విషయంలో మీ విశ్లేషణ ప్రాపర్‌గా ఉంచటం మంచిది. మీరు కరెక్ట్‌గా చెప్పండి. యూనిట్ 25 పైసలు చేస్తే మాకు కొంత అదనంగా వస్తుందని, పర్టిక్యులర్ ఉత్పత్తి కేంద్రంవద్ద మీటర్స్ ఎరక్ట్ చేస్తామని, దానివల్ల ఇంత వసూలు చేసుకోవచ్చని చెప్పండి. ఎట్లా ఎరక్ట్ చేస్తారు, ఎవరికి ఎరక్ట్ చేస్తారు, ఎంత సామర్థ్యం ఉంటే ఎరక్ట్ చేస్తారు అనే వివరాలు చెప్పండి. ఆ వివరాలు ఇవ్వకుండా మీరు బిల్లు పాస్ చేయించుకుని మీ ఇష్టం వచ్చిన పద్ధతుల్లో తరువాత దానిని నిర్వచించుకుంటే అనవసరమైన భారం పడుతుంది. ఇప్పటికే తడిచి మోపడైపోయింది. ఇక మొయ్యలేని పరిస్థితి ఉంది.

మంత్రివర్యులు హౌస్‌లో ఉన్నారు కాబట్టి తమరిద్వారా ఒక చిన్న మనవిచేయదలచాను. మా వద్ద విద్యుత్ అంటేనే నాయనా తీసెయ్యి, మాకు వద్దనే పరిస్థితి ఉంది. నేను పేర్లతో సహా మంత్రిగారికి ఇచ్చాను. విద్యుత్‌ను చూస్తేనే పారిపోయే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఉదహరిస్తూ ఒక చిన్న కథ చెబుతాను. రాజుగారు తెనాలిరామకృష్ణునికి ఒక పిల్లిని, మంత్రివర్యులకు మరొక పిల్లిని ఇచ్చారంట. పిల్లులతోపాటు పాలు బాగా ఇచ్చే గేదెలను చెరొకటి ఇచ్చి పిల్లులను ఎవరు మంచి కండిషన్‌లో తెస్తారో వారికి మంచి బహుమతి ఇస్తానని చెప్పారంట. తెనాలిరామకృష్ణుడు చాలా తెలివైనవాడనేది మనకు తెలుసు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: నీ మాదిరిగా.

శ్రీ నోముల నరసింహయ్య: నా మాదిరిగా కాదు, మీ మాదిరిగా, మీ సర్కారు మాదిరిగా. తెనాలిరామకృష్ణుడు ఏమిచేశాడంటే పాలు బాగా వేడిచేసి తెచ్చి దాని ముందు పెట్టాడు. ఎంతో కొంత ఆశతో పిల్లి వాటిని త్రాగటానికి ముందుకు వచ్చి మూతి పెట్టేసరికి మూతి సుర్రున కాలిపోయినది. అది పాలను చూస్తేనే పారిపోయే పరిస్థితికి వచ్చింది. మంత్రిగారు పిల్లికి బాగా పాలుపోసి పెంచి సభకు తీసుకువచ్చాడు. తెనాలిరామకృష్ణుని పిల్లి బాగా బక్కగా ఉంది. ఎందుకు బక్కగా ఉందని తెనాలి రామకృష్ణుని అడిగితే, అది పాలే త్రాగదని, పాలు చూస్తేనే ఉరుకుతుందని అన్నాడట. పరీక్షించుటకై పాలు తెచ్చి ముందు పెట్టగానే పిల్లి పారిపోయిందట.

అయ్యా, చెన్నారెడ్డిగారు ఎన్నో పాపాలు చేశాడని మీరు చెప్పినా మంచో, చెడో గుడిసెకు ఒక దీపం ఇచ్చారు. మీరు ఈరోజు గుడిసెల మీద పడి విపరీతమైన దాడులుచేస్తుంటే వద్దు మొర్రో అని చెబుతున్నాము. నిన్న నేను నియోజకవర్గానికి వెళ్లాను. 'నోముల' ప్రక్కన 'ఇస్లాంపూర్' ఉన్నది. విద్యుత్‌శాఖవారు వెళ్లి అయ్యా, డి.డి.లు ఎవరెవరు కడుతున్నారో చెప్పండంటూ లిస్ట్ వ్రాసుకుని వెళ్లారు. ఆ లిస్ట్ ప్రకారం వారికి అయిదువేల చొప్పున పెనాల్టీవేసి పంపించారు. ఇది తెనాలిరామకృష్ణుడు పిల్లికి పాలుపోసినట్లు కాదా? దయచేసి ఒకసారి ఆలోచించాలని తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే కాలం దగ్గరకు వచ్చేస్తుంది. కాలం నెత్తిమీదకు వచ్చిందని అంటాము. మృగశిర, చిత్తకార్తెలు రాగానే రైతు కాలం దగ్గరకు వచ్చిందని అంటాడు. మీకు కూడా కాలం దగ్గరకు వచ్చింది. మనం మరలా వెళ్లే పని ఉంది.

రా.7.20

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అందుకే అట్లా మాట్లాడుతున్నావు.

శ్రీ నోముల నరసింహయ్య: అందుకే నేను అనేది ఏమంటే మీకు కాలం నెత్తిమీదకు వచ్చింది. ఈ బంధంలో పడకండి . ఇటువంటి అర్ధరహితమైన పరిస్థితుల్లో బిల్లులు తీసుకురాకండి. ఇకముందు దాడులు చేయకండి. రైతాంగాన్ని, బీదప్రజలను, గుడిసెలవారిని కాపాడండి. మీ ఇష్టం వచ్చిన పద్ధతుల్లో చేస్తే బాగుండదు. బేరం కుదుర్చుకుని తెచ్చారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఎందుకని ఇవన్నీ వస్తున్నాయి? మంత్రిగారు వివరంగా చెప్పాలి. మీరు ఫేస్ చేసిన ట్రబుల్స్ ఏమిటి? ఈ బిల్లు తీసుకురావటంలో మీ ఉద్దేశ్యం ఏమిటి? దీంట్లో యాంబిగ్విటి ఉంది. దీనిని పూర్తిగా నిర్వచించి చేయటం మంచిది. విద్యుత్‌కు సంబంధించిన పరిస్థితి బాగోలేదు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు రైతాంగానికి తొమ్మిది గంటలు విద్యుత్ ఇచ్చేదిపోయి నాలుగైదు గంటలకు వచ్చింది. ఈరోజు వ్యవసాయం చేయాలంటే వారంతా చచ్చిపోతున్నారు. ఎక్కడ చూసినా భారం పెరిగిపోయింది. అందుకనే పరిశ్రమలను కూడా మూసివేసే పరిస్థితి తీసుకురావద్దని కోరుతున్నాము. మనవడిని వదిలి మందికిచేసే పద్ధతి మంచిది కాదు. ఆవిధంగా చేయవద్దు. దీనిని మీరు ప్రాపర్‌గా డిఫైన్ చేయండి. మీ ఇంటర్‌ప్రెటేషన్ ప్రాపర్‌గా ఉంచండి. ఈ పరిస్థితుల్లో మాకు ఈ ఇబ్బందులు వచ్చాయి, కాబట్టి చేయటంలో తప్పులేదని చెప్పండి. మా అడ్మినిస్ట్రేషన్‌లో ఈ ఇబ్బందులు వచ్చాయి కాబట్టి ఇది అనివార్యంగా ఉందని, సభ్యులను యాక్సెప్ట్ చేయమని చెబితే we are ready to accept. అటువంటి ప్రతిపాదనలతో రండి. ఇంత యాంబిగ్విటితో రావటం అన్యాయం. ఇది పూర్తిగా మరుగునపెట్టే పరిస్థితి ఉంది. కాబట్టి ఇట్లా కాకుండా సక్రమమైన పద్ధతిలో వస్తే మంచిది. అప్రజాస్వామ్యకంగా ఉండటం సరికాదని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. పాపారావు: అధ్యక్షా, ప్రభుత్వం క్యాప్టివ్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపైన యూనిట్‌కు 25 పైసలు సుంకం విధించే బిల్లు ప్రవేశపెట్టింది. వాస్తవంగా పరిశ్రమల శాఖామంత్రిగారితో కూడా డిస్కస్‌చేసి, మంచిచెడ్డలన్నీ విచారించుకుని ఈ బిల్లు తీసుకురావటం జరిగిందని విద్యుచ్ఛక్తి మంత్రిగారు చెప్పారు. రూ.121 కోట్లు వస్తాయని చెబుతున్నారు. ఈ 25 పైసల సుంకాన్ని ఆధారంగా చేసుకుని ఆ ఇండస్ట్రీస్ ఉత్పత్తిచేసే వస్తువుల రేట్లు పెంచి ఆ భారాన్ని వినియోగదారులమీద, పేద ప్రజలమీద వేయటం జరుగుతుంది. అసలే బీద ప్రజలు. ఇంటి కిరాయికంటే ఎక్కువ కరెంట్ బిల్లులు వచ్చే పరిస్థితి వచ్చింది. పేదలు, మధ్యతరగతివారు దీనివల్ల నష్టపోతారు. ధనవంతులకు ఎటువంటి భేదం పడదు. క్యాప్టివ్ విద్యుచ్ఛక్తి మీద మాత్రమే 25 పైసలు పెంచుతున్నామని ప్రభుత్వం భావిస్తోంది. రూ.121 కోట్లు ప్రైవేటు పరిశ్రమలనుండి వసూలు చేస్తే వారు రూ.1000 కోట్లు కన్‌జ్యూమర్ గూడ్స్‌మీద వేస్తారు. మా పక్షాన ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

ప్రభుత్వం మరొకసారి దీనిగురించి ఆలోచించాలి. లైన్ లాసెస్‌వల్ల కోట్లాది రూపాయలు నష్టపోతున్నాము. వేరే రకంగా డబ్బు ఆదా చేసుకోవచ్చు. ఒకవైపు మీరే ఇండస్ట్రియల్ పాలసీస్‌పెట్టి ఇండస్ట్రీస్‌ను ఎంకరేజ్ చేస్తూ వారి సొంత ఖర్చుతో మెషినరి నెలకొల్పితే, గింజలువేసి పావురాలను దగ్గరకు పిలిచి తీరా దగ్గరకు వచ్చిన తరువాత పావురాలకు వల వేసినట్లు చేస్తున్నారు. దీనిని పునఃపరిశీలన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి(హుజూరాబాద్): మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఇప్పటివరకు ఆర్డినెన్స్ రూపంలో అమలవుతోన్నది. ఇప్పుడు మాట్లాడిన వెంకన్నగారు, నరసింహయ్యగార్లు పెద్దగా దీనిపై డిఫర్ అయినట్లుగా నాకు అన్పించలేదు. పవర్ అనేది ఈరోజు అతి ముఖ్యమైన అంశం. తెనాలిరామకృష్ణుడు కథ కూడా నరసింహయ్యగారు విన్పించారు. వేడిపాలు ముందుపెట్టటంవల్ల ఆ పాలు త్రాగలేక బక్క చిక్కిన పిల్లిగురించి చెప్పారు. మూలిగే నక్కమీద తాటికాయ పడిందన్నారు. బిల్లుపైన మాట్లాడుతూ పేదవారు ఇప్పుడున్న కరెంట్ ఛార్జెస్ కట్టలేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. వీలున్న చోట్ల, అవసరమున్న చోట్ల కొంత రెవెన్యూ జనరేట్ చేసుకుని భవిష్యత్తులో ఇండస్ట్రియల్‌గాగాని, బిజినెస్‌లోగాని, డొమెస్టిక్‌లోగాని మనం క్వాలిటి పవర్ ఇవ్వటానికి అవకాశం ఉన్నది. క్రాస్ సబ్సిడి మనం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము కాబట్టి ముందుకు వచ్చిన కోల్ బేస్డ్, వాటర్ బేస్డ్, ఫర్నేస్ ఆయిల్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కోసం మనం అనుమతి ఇచ్చాము. ఆవిధంగా చాలా పరిశ్రమలు పవర్ సొంతంగా జనరేట్ చేసుకుని అన్‌ఇంటరప్టెడ్‌గా బాగా నడుస్తున్నాయి. వయబుల్ యూనిట్స్ అయి ఉండి, మంచి ప్రొడక్టివిటీ ఉండి, మంచి లాభాలను ఆర్జిస్తూ 100% ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని మనం సప్లై చేస్తున్న కోల్, వాటర్, ఆయిల్‌ను ఉపయోగించుకుంటున్న వారివద్దనుండి వీలైతే ఈ రాష్ట్రం కొంత ఆదాయాన్ని సమకూర్చుకుంటే భవిష్యత్తులో అది కొంతవరకు ఉపయోగపడుతుందని, క్రాస్ సబ్సిడీకి కొంత తోడవుతుందని, తద్వారా భవిష్యత్తులో క్వాలిటి పవర్‌ను ఇంప్రూవ్ చేసుకోవటానికి, రాయితీలు పెంచుకోవటానికి ఉపయోగపడుతుందనే సదుద్దేశ్యంతో ఇది తీసుకురావటం జరిగింది. గుజరాత్‌లో ఈ సిస్టమ్ ఉంది. ఈ మధ్యకాలంలో తమిళనాడులో కూడా ఇంట్రడ్యూస్ చేశారు. భారతదేశంలో ఈ క్యాప్టివ్ పవర్ జనరేషన్ అమలులోకి వచ్చిన తరువాత ప్రభుత్వపరంగా ఆదాయాన్ని సమకూర్చుకునే విధానాల్లో భాగంగా ఈనాడు ఎంట్రీ టాక్స్, సి.ఎస్.టి., వివిధ రకాలైన వాణిజ్యపరమైన టాక్స్‌లద్వారా ఆదాయం వస్తుంది. యూనిట్‌కు 25 పైసలు నిర్దేశించటంవలన ఆవిధంగా మనకు వచ్చే డబ్బు కూడా సుమారు రూ.120 కోట్లవరకు ఉంటుంది. ఇప్పుడు ఉన్న సప్లై ప్రకారం దీనిని అంచనా వేశారు. ఇది మంచి ఉద్దేశ్యంతో తెచ్చిందే. ముఖ్యంగా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఎక్కడైతే వెసులుబాటు ఉంటుందో, ఎక్కడైతే రెవెన్యూ పూలప్ చేసుకునే అవకాశం ఉంటుందో అటువంటి ఏరియాస్‌లో తప్పకుండా స్ట్రింజెంట్‌గా ఉంటూనే ఆయా యూనిట్ల పరిస్థితులు, మంచిచెడ్డలు అవగాహన చేసుకుని ఆవిధంగా మన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకుంటూనే ఎక్కడైతే అదనంగా వేయబోయే భారంవల్ల డెలాబొరేటెడ్ కండిషన్‌లోకి వెళ్లే యూనిట్లు ఉన్నాయో అటువంటిచోట్ల డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ మెకనైజేషన్ పెట్టుకుని, దానికి కావలసిన సిస్టమ్ ఎవాల్యుయేట్ చేసుకుని ఎలాంటి అనుమానం లేకుండా సరైన విధానాలు పొందుపరచాలి.

రా.7.30

ఈనాడు గుజరాతులో కొత్తగా ఏర్పాటు చేసిన యూనిట్లలలో కొన్నింటికి పది సంవత్సరాల పాటు ఎగ్జంప్షన్ ఇస్తున్నారు, మరి కొన్నింటికి ఐదు సంవత్సరాలు ఇస్తున్న సందర్భాలున్నాయి. గనుక యూనిట్ బేస్‌ను, సామర్థ్యాన్ని బట్టి బరువును అద నంగా మోయగలుగుతుందనుకున్నపుడు, పేరామీటర్స్‌లో ఫిట్ ఇన్ అవుతుందనుకున్నపుడు ఈ సుంకాన్ని మనం తప్పకుండా వసూలు చేయవచ్చు . ఎక్కడైతే సాధ్యం కాదో అక్కడ మనం వేయకుండా కొంత మినహాయింపు ఇస్తే యూనిట్ సఫర్ కాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది గనుక దీన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాలలో ఆలోచించి ఈ బిల్లును అమెండ్ చేసుకుని దాని విశ్లేషణను, స్పష్టతను పూర్తిగా పొందుపరచి దీన్ని అమలులోకి తీసుకొస్తే బాగుంటుందని ప్రభుత్వానికి నేను ఈ సందర్భంగా సూచిస్తున్నాను. ఉదాహరణకు మా జిల్లాలో గల కేశోరామ్ సిమెంట్ యూనిట్ గురించి సభ్యులు చెప్పారు. అది

30 సంవత్సరాల యూనిట్, అది పూర్తిగా హెచ్‌టి పవర్‌మీదే డిపెండ్ అయిన యూనిట్. ఈరోజు వయబిలిటీ లేదనే బాధతో వాళ్లు దాన్ని లే ఆఫ్ చేయాలనే ఆలోచనలో వున్నారు. ఇప్పటికే నష్టాలలో ఉన్న అలాంటి యూనిట్స్ యొక్క బ్యాలెన్స్ షీట్స్, ట్యాక్స్ రిసీట్స్ గురించి మనకు తెలుసు . దాని సామర్థ్యమూ మనకు తెలుసు గనుక, దానిమీద ఎంతోమంది ఎంప్లాయిస్, కార్మికులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆధారపడి యున్నారు గనుక అలాంటి యూనిట్స్‌కు సంబంధించి యూనిట్‌వైజ్‌గా స్టడీ చేసి, వాటికి కొంత వయబిలిటీ వచ్చే వరకు కొన్ని మినహాయింపులు ఇచ్చే ఆలోచన ఇందులో చేస్తే బాగుంటుంది. ఉదాహరణకు ఈ ఒక్క యూనిట్ గురించే చెబుతున్నాను, ఇలాంటివి చాలా వున్నాయి. ఎందుకంటే 100, 124 అనే ఆలోచనతో మనం యూనిఫార్మ్ పాలసీ ద్వారా ఒకేసారి అందరికీ వర్తించేటట్లు చేస్తే, చిన్నచిన్న మార్జినల్ డిస్‌అడ్వాంటేజెస్ వల్ల యూనిట్స్ సఫర్ కాకుండా ఉండే ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈరోజు కోల్ బేస్డ్, వాటర్ బేస్డ్ యూనిట్స్ కు సంబంధించి ఇన్వెస్ట్‌మెంటు కొంతవరకు ఎక్కువే అవుతోంది. ఇందులో ఇంట్రస్ట్ కలిపితే యూనిట్ కాస్ట్ ఒక మార్జినల్ రేటులో ఉంటుంది. ఫర్నేస్ ఆయిల్ ద్వారా పవర్ ప్రొడక్షన్ చేస్తే యూనిట్ కాస్ట్ విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రియలిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి వాళ్ల ఇబ్బందులను తెలుసుకుని, వాళ్ల దగ్గర సిఎస్‌టి గాని ఇంకేదైనా ట్యాక్స్ ఏదైతే 20 శాతం వసూలు చేయబడుతోందో, అవసరమైతే భవిష్యత్తులో అందులో పది శాతం తగ్గించే వెసులుబాటు కల్పిస్తామనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసు కోవడం తెలిసిందే. కాబట్టి ఇండస్ట్రీస్ సఫర్ కాకుండా, అదే సందర్భంలో వయబిలిటీ ఉండే వాళ్ల దగ్గర వీలైనంతవరకు రెవె న్యూస్ జనరేట్ చేసుకుని డౌన్ ట్రాడెన్‌లో ఉన్న వాళ్లకు సహాయం చేసే విధంగా ముందుకు పోవాలన్నది నా అభిప్రాయం . కత్తికి రెండు వైపులా పదును ఉండకూడదు. ఒకవైపు అవ్వాకావాలి, మరొకవైపు బువ్వా కావాలంటే సాధ్యం కాదు. డబ్బులు వచ్చే అవకాశం ఉన్న చోట మనం తప్పకుండా ప్రభుత్వానికి సపోర్టు చేస్తూ, ఎక్కడైతే పేద వాళ్లకు సహాయం చేయాలో అక్కడ రికమెండ్ చేయాలి. రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశం కల్పించకుంటే, రెవెన్యూ లేకపోతే డిస్ట్రిబ్యూషన్ అన్నది ఉండదు, వెల్ఫేర్ యాక్టివి టీస్ దెబ్బతినే అవకాశం ఉంటుంది. పవర్ సెక్టార్ చాలా సున్నితమైన సబ్జెక్ట్, నూరు శాతం ఉత్పత్తిని సాధించుకుని , అన్‌ఇంటర ప్టెడ్ పవర్‌ను మన రాష్ట్రానికి సరిపడినంత ఉత్పత్తి సాధించేంతవరకు అందరమూ యునానిమస్ ఒపీనియన్‌తో ప్రభుత్వానికి సహకరిస్తూ ముందుకు పోవాలని, ఈ బిల్లును నేను చెప్పిన దిశలో ఆలోచించి ఆమోదించవచ్చని దాన్ని సమర్థిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, ఏదైతే ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లును ప్రవేశపెట్టారో అది ఒక విధంగా రాష్ట్రంలోని పారిశ్రామిక రంగానికి విఘాతం కలిగించే విధంగా ఉందని చెప్పక తప్పదు. మన రాష్ట్రంలో మనకు సరిపోయే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోలేకపో తున్నామనే భావనతో మనం వ్యవసాయ రంగానికి సరిపోయేటంత విద్యుత్ సరఫరా చేయలేక దాన్ని రీస్ట్రిక్ట్ చేయడం జరుగు తోంది. అటువంటి పరిస్థితుల్లో, రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యూనిట్లను ఎంకరేజ్ చేయడం కోసం, అన్ని రకాలుగా వాళ్లకు సేల్స్‌ట్యాక్స్ రాయితీలు, ఎక్సైజ్ డ్యూటీ రాయితీలు, ఇతరత్రా రాయితీలు ప్రభుత్వం కల్పించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఎ.పి. ట్రాన్స్‌కో నుంచి విద్యుత్ తీసుకోకుండా స్వయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని వాడుకుంటున్న పరిస్థితుల్లో అది రాష్ట్ర ప్రభుత్వానికి ఏవిధంగానూ అదనపు భారం కాదు. వాళ్లు స్వయంగా ఉత్పత్తి చేసుకుని వాళ్ల ఉత్పాదకతకు అవసరమైన విద్యుత్తును వాడుకోవడమన్నది ఒక విధంగా విద్యుత్ శాఖకు లాభం చేస్తున్నట్లే అవుతుంది. ఎందుకంటే మనకు విద్యుత్ ఉత్పత్తి లేదు, విద్యుత్ కొరత ఉంది. స్వయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే వాళ్ల మీద ప్రతి యూనిట్‌కు ఇరవై ఐదు పైసలు భారం వేయడం వల్ల పారిశ్రామిక రంగం దెబ్బతినే అవకాశం ఉంటుంది. గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా, 1939 యాక్టు ప్రకారం ఎపి ట్రాన్స్‌కో ద్వారా ఏదైతే విద్యుత్ సరఫరా చేయడం జరుగుతోందో, దానికి యూనిట్‌కు ఆరు పైసలు అమ్మకం పన్ను ఛార్జ్ చేయడం జరుగుతోంది. కాని స్వయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్న వారి విషయంలో వాళ్ల విద్యు త్‌కు సంబంధించి యూనిట్‌కు ఇరవై ఐదు పైసలు ట్యాక్స్ వేయడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచన చేయాలి. గౌరవ మంత్రిగారు ఈ ట్యాక్స్ ద్వారా మాకు రూ. 121 కోట్ల ఆదాయం రాబోతోందని చెప్పడం జరిగింది. మీరు కేవలం ఈ డబ్బుల గురించే ఆలోచిస్తున్నారే గాని, ఆ పరిశ్రమల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మకం పన్ను, ఎక్సైజ్ డ్యూటీ ల ద్వారా ఎన్ని వేల

కోట్ల రూపాయల ఆదాయం వస్తోందో ఒకసారి ఆలోచించండి. రాష్ట్రంలో పరిశ్రమలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఏవిధమైన రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తోందో ఒకసారి ఆలోచించండి. ఉదాహరణకు రాష్ట్రంలో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రభుత్వంనుంచి రాయితీలను ఇస్తున్నారు. ఈరోజు నష్టాలలో ఉన్న ఇండియా సిమెంట్స్‌ను రివైవ్ చేయడానికి, అందులో పని చేస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకుని వారికి అమ్మకం పన్ను డెఫర్ చేసి దాదాపు రూ. 300 కోట్ల మేరకు రాయితీలు కల్పించారు. ప్రభుత్వ ఉద్దేశ్యం పరిశ్రమలను ప్రోత్సహించాలని. ఒకవైపు పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలను కల్పిస్తామని చెబుతూనే మరొక వైపు పరిశ్రమలపై అదనపు భారం పడే విధంగా వాటిపై విద్యుత్ డ్యూటీ వేయడమన్నది అసమంజసం . తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం . కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిశ్రమలన్నీ కూడా మూత పడుతున్నాయి. ఫర్టిలైజర్ యూనిట్, అంతర్గావ్ స్పిన్నింగ్ మిల్, సిరిసిల్ల స్పిన్నింగ్ మిల్, మెట్‌పల్లిలోని షుగర్ ఫ్యాక్టరీ అన్నీ కూడా మూత పడుతున్నాయి. చివరికి మిగిలింది బసంత్‌నగర్ కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ . దాన్ని కూడా మీరు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పరిధిలోకి తీసుకరావడంతో, పరిశ్రమపై పడే అదనపు భారంతో వాళ్లు కూడా లే ఆఫ్ నోటీసు జారీ చేయడం జరిగింది. దీన్ని కేవలం ఒక ఉదాహరణకు మాత్రమే కోట్ చేస్తున్నాను. రూ. 121 కోట్లను దృష్టిలో పెట్టుకుని ఏ అమెండ్‌మెంట్ అయితే ప్రతిపాదన చేయడం జరుగుతోందో దీని వల్ల పరిశ్రమలు నష్టాలలో కూరుకపోయి, పన్నుల రూపేణా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే వేలాది కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి రాకుండా పోవడమే గాకుండా ఆ పరిశ్రమలపై ఆధారపడిన వేలాది కార్మికులు నిరుద్యోగులు కాబోతున్నారు. రాష్ట్ర పారిశ్రామిక రంగం తిరోగమనంలోకి పోతుంది. గత పది సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పిన పరిశ్రమలు ఏమీ మనకు కనిపించడం లేదు. ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. కనీసం ఇటువంటి పరిస్థితుల్లోనైనా ఉన్న పరిశ్రమలుకు ఎటువంటి ప్రోత్సాహాలు కల్పించాలి, ఎటువంటి రాయితీలు ఇవ్వాలో ఆలోచించండి. అంతేగాని పరిశ్రమలపై అదనపు భారం పడే విధంగా, స్వయంగా ఉత్పత్తి చేసుకుంటున్న విద్యుత్ మీద యూనిట్‌కు ఇరభై ఐదు పైసలు భారం వేయడం తగదు. మంత్రిగారూ, అసలు మీరు అమెండ్‌మెంట్ చూశారా? చట్టం ప్రకారం ఎపి ట్రాన్స్‌కో ద్వారా సరఫరా చేయబడుతున్న విద్యుత్ మీద మీరు ఆరు పైసలు అమ్మకం పన్ను వేస్తున్నారు , కాని స్వయంగా ఉత్పత్తి చేసుకుంటున్న విద్యుత్ మీద యూనిట్‌కు ఇరభై ఐదు పైసలు భారం వేస్తున్నారు. ఆల్‌రైట్ ఒకవేళ ట్రాన్స్‌కో వీలింగ్ లైన్స్‌ను ఉపయోగించుకుంటుంటే మీరు భారం వేయండి. ఎక్కడైనా విద్యుత్ ఉత్పత్తి చేసే విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కోకు చెందిన వీలింగ్ లైన్స్ ద్వారా విద్యుచ్ఛక్తి వినియోగించుకోవడానికి అంగీకారం కుదుర్చుకున్నపుడు, ఆ విద్యుత్ వినియోగదారుల మీద............ అని అన్నారు. ఆల్‌రైట్, ఎపి ట్రాన్స్‌కో లైన్స్‌ను ఉపయోగించుకున్నట్లయితే మీరు కొంతవరకు అంటే ఆరు పైసల వరకు అమ్మకం పన్ను వేయండి, అంతే గాని There are some units like Basantnagar Kesoram Cement Factory, వీళ్లు ఎపి ట్రాన్స్‌కో వీలింగ్ లైన్స్‌ను ఏవిధంగానూ ఉపయోగించుకోవడం లేదు. They are not touching. They are within their plant. ఫ్యాక్టరీ ప్రిమైసిస్‌లోని పవర్ జనరేషన్ యూనిట్‌ను నెలకొల్పుకుని , పవర్‌ను ఉత్పత్తి చేస్తూ ప్లాంటును నడిపించుకుంటున్నారు. నష్టాలలో నడిచే అటువంటి వాటికి ప్రోత్సాహం కల్పించాలని విద్యుత్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. పారిశ్రామిక రంగాన్ని దృష్టిలో పెట్టుకుని మీరు దయచేసి ఈ బిల్లును ఉపసంహరించుకోండి. మీరు ఉపసంహరించుకున్నట్లయితే ఈరాష్ట్ర పారిశ్రామిక రంగం పురోగతి చెందుతుంది. మీరు నష్టపోయే రూ. 121 కోట్ల గురించి ఆలోచించకండి. ఈరాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఆ పరిశ్రమలలో పని చేస్తున్న వేలాది కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లును ఉపసంహరించుకోండి. ఆవిధంగా చేస్తే మిమ్ములను రాష్ట్ర ప్రజానీకం హర్షిస్తారు. కనీసం ఈ ఒక్క మాటైనా వినండి. మీరెప్పుడూ అంటుంటారు, ప్రతిపక్షాల వారు ఒక మంచి సలహా కూడా ఇవ్వరని. మేము మంచి సలహాలే ఇస్తున్నాం . సుబ్బారాయుడుగారూ, మీరు మంచి మంత్రిగా ఉన్నారు, ఇంత మంచి మంత్రిగా ఉండి ఇంత చెడ్డ బిల్లును హౌస్‌లో ప్రవేశపెడితే ఎలా సార్? చెప్పండి. గౌరవ పెద్దిరెడ్డిగారు చెప్పినట్లు, that exemption is already there. దీనితోటే సరిపోదు. You see Clause - 3: "The State Government, may, by notification exempt either permanently or for a specified period any person or a generating company from payment of the whole or part of the duty payable under sub-section (1) subject to such terms and conditions as may be specified in the said notification." మీకు మినహాయింపు ఇవ్వడానికి స్కోపు వుంది, లేదనడం లేదు. నేను అనేదేమంటే, ఈ క్లాజు-3 ను అడ్డం పెట్టుకుని ఏదో ఒక యూనిట్‌కు ఇస్తే పక్షపాత వైఖరితో చేస్తున్నారని మిమ్ములను అంటారు,

అలాంటిది రాకుండా blanket గా ఎవరైతే స్వయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్న పారిశ్రామిక నేత్తలున్నారో వారందరికీ కూడా ఈ విద్యుత్ డ్యూటీ వేయకుండా చూడండి. ఎక్కడైతే ఎపి ట్రాన్స్‌కో ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ను ఉపయోగించుకోవడం జరుగుతోందో, అటువంటి చోట్ల వాళ్లపై 1939 యాక్ట్ ప్రకారం మీరు ఆరు పైసలు మాత్రమే ట్యాక్స్ వేయండి not 25 paise. దయచేసి మా మంచి మాటను గౌరవిస్తారనే ఉద్దేశ్యంతో ఈ సలహానిస్తూ కూర్చుంటున్నాను.

రా.7.40

చైర్మన్‌: మంత్రిగారూ, ఇక మీరు రిప్లై ఇవ్వండి.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు: అధ్యక్షా, నేను ఈబిల్లును ప్రవేశపెట్టేటపుడే స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ డ్యూటీ యాక్ట్ 1939 లో మొత్తం పది సెక్షన్లు ఉన్నాయి. అందులో సెక్షన్ -3, 3ఎ, ఉండగా మనంఇప్పుడు 3బి ను యాడ్ చేస్తున్నాం . అదే విధంగా సెక్షన్-4లో స్వల్పమైన మార్పులు చేసి 4(i), 4(ii) గా మార్చాం . ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003 అమెండ్‌మెంటు ప్రకారం సెక్షన్ 3ఎ తర్వాత సెక్షన్ 3బి ను చేర్చడం జరిగింది. ముందుగా 17.7.2003 నాడు ఆర్డినెన్స్‌ను జారీ చేయడం జరిగింది. అదే విధంగా సెక్షన్ 3బి చేర్చడంలో పెద్ద ప్రమాదకరమైన విధానాలు ఏమీ లేవు. విద్యుత్పుత్తి చేసి తమ సొంత ప్రయోజనాల కోసం వినియోగించుకునే ప్రతి వ్యక్తి లేక ఉత్పాదక కంపెనీ ప్రతి నెలా అంతకు ముందు నెలలో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్ ఒక్కింటికి 25 పైసల చొప్పున సుంకాన్ని ప్రభుత్వానికి చెల్లించాలి. అయితే ఉత్పాదకతకు, ఏదైతే యూనిట్ పని చేయడానికి కావలసిన కరెంటుకు మళ్లీ ఇది వర్తించదు. అదే విధంగా సుంకం విధించే పరిధిలోకి వచ్చే విద్యుత్పుత్తి ప్లాంటు సామర్థ్యమును ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ధిష్టపరుచుకోవలసి వుంది. మీకందరికీ జనరల్‌గా సందేహాలుంటాయి. సిక్ యూనిట్స్, అంతంత మాత్రంగానే నడుస్తున్న వాటి మీద భారం పడుతుంది, తద్వారా అవి మూతపడే ప్రమాదం ఉందనే అనుమానాలు గౌరవ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ 3బిలో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. నోటిఫికేషన్ ద్వారా ఏ వ్యక్తికి గాని, లేక విద్యుత్పుత్తి చేసే కంపెనీకి గాని డ్యూటీ చెల్లింపులో మొత్తం డ్యూటీ గాని లేకపోతే కొంతభాగం డ్యూటీ గాని శాశ్వతంగా లేక కొంత కాలంగా గాని మినహాయింపు చేయడానికి ప్రభుత్వానికి అధికారం కలదు. ఇక్కడ మెయిన్ ఇంటెన్షన్ ఏమంటే, పరిశ్రమలు మూత పడకుండా, అవసరమైన సందర్భంలో వారికి సహకరించడానికి, అనుకూలంగా ఉండే విధంగా అన్ని రకాలుగా మనం బిల్లులో పొందుపరచిన విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా సెక్షన్-4లో మార్పు చేసింది పెద్దగా ఏమీ లేదు. సెక్షన్ 3బి క్రింద ఉత్పత్తి చేసే కంపెనీలు లైసెన్స్ తదితర వాటికి సంబంధించి అన్ని కూడా ఒక స్పెసిఫిక్ ఫార్మ్‌లో ప్రభుత్వానికి చూపెట్టాలి. వాళ్లు అమ్మే విద్యుత్ గాని, వాడుకుంటున్న విద్యుత్ గాని తదితర విషయాలను ఒక స్పెసిఫిక్ ఫార్మ్‌లో నిర్ధిష్టంగా రిటర్న్స్‌లో సంబంధిత అధికారులకు ఇవ్వాలని చెప్పడం జరిగింది. సెక్షన్-2 ప్రకారం ఉత్పత్తి చేసినా లేక వినియోగించుకున్న లేక వినియోగించని విద్యుత్‌ను మీటర్ల ద్వారా కొలవడం అంటే మెజర్ చేయడం, ఎన్ని యూనిట్లు ఇక్కడ వచ్చింది, ఏవిధంగా వచ్చిందన్నది అంతా పక్కాగా రికార్డు ఉండాలని ఆ ఒక్కటి యాడ్ చేయడం జరిగిందే తప్ప ఈ బిల్లులో పెద్దగా ఏమీ చెప్పలేదు. ముఖ్యంగా వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ చాలావిషయాలు చెప్పారు. మెయిన్‌గా వారు పరిశ్రమల గురించి మాట్లాడారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను ప్రోత్సహించడానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు కట్టుబడి ఉందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ బాగా రావాలి, వాటిని బాగా ఇంప్రూవ్ చేయాలనే తపనతో ఈనాడు ఇతర దేశాల నుంచి కూడా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వచ్చే విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను నేను ఇపుడు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఏవైతే అనాథరైజ్డ్ కనెక్షన్స్ వున్నాయో వాటిని ప్రక్కన బెట్టి ఈవిధంగా టోటల్‌గా ఇండస్ట్రీస్ మీద భారం వేయడం సరైనది కాదనే విధంగా గౌరవ సభ్యులు మాట్లాడారు. దానికి మేము చాలా క్లియర్‌గా చెప్పాం . 2.57 లక్షల అనాథరైజ్డ్ అగ్రికల్చరల్ సర్వీసెస్‌ను ఈనాడు రెగ్యులరైజ్ చేశాం, 19.50 లక్షల డొమెస్టిక్ కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఎక్కడా కూడా ల్యాప్సెస్ లేకుండా, మనకు నష్టం వచ్చే పరిస్థితి లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పడానికి ఇదొక నిదర్శనం . గౌరవ సభ్యులు నరసింహయ్యగారు మాట్లాడుతూ, సామర్థ్యమున్నది ఎక్కడా చెప్పకుండా ప్రభుత్వం చెబు

తున్న దాన్ని బట్టి ఇండస్ట్రీస్‌కు ఇస్తున్నారని చెప్పారు.   ఒక ఇండస్ట్రీకి ఒక సామర్థ్యం, ఇంకొక ఇండస్ట్రీకి మరొక సామర్థ్యం అంటూ ఉండదు.   ఖచ్చితంగా దానికి ఒక నిర్ధిష్ట విధానం పెడుతున్నాం .   1000 కెవిఎ పైన ఉన్న యూనిట్స్‌కు మాత్రమే ఇది వర్తిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.   అన్ని రకాలుగా ఆలోచన చేసి ఈ కార్యక్రమాన్ని పెట్టాం గాని దుందుడుకుగానో లేకపోతే ఇండస్ట్రీస్‌ను పాడు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
రా.7.50

అదే విధంగా ఈ బిల్లు బీదవారిని ఇబ్బంది పెట్టే విధంగా వుందని నోముల నర్సింహయ్య గారు చెప్పారు. పాపారావు గారు కూడా వెయ్యి కోట్ల వరకు అదనంగా భారం పడుతుందని చెప్పారు. ఎంత రెవిన్యూ వస్తుందన్న విషయంపై మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే మనం ఒక్కటి ఆలోచన చేయాలి. పెద్దిరెడ్డి గారు మాట్లాడినప్పుడు కూడా జాగ్రత్తగా ఆలోచన చేసి ఏదైనా సిక్ యూనిట్స్ వున్నటువంటి పరిస్థితులలో వాటిని గురించి ఆలోచన చేయమని చెప్పడం జరిగింది. ఈ బిల్లు మూలంగా వున్నటువంటి పరిశ్రమలకు నష్టం వస్తుందనే ఆలోచనను జీవన్‌రెడ్డి గారు చెప్పడం జరిగింది. దీనిపై నోముల నర్సింహయ్యగారు చిన్న కథ చెప్పారు. నేను కూడా రెండు స్టోరీలు చెప్పాలని అనుకుంటున్నాను. ఏ విధంగా ప్రభుత్వం చేస్తుంది, ఏ విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచన చేస్తుంది, ప్రభుత్వ బాధ్యత ఏమిటి, ఏ విధంగా మనం కార్యక్రమాలు నిర్వహించాలి అనే దాని మీద నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లుగా పేడిపాలు పెట్టి వున్నటువంటి దానిని తాగకుండా చేసే ఉద్దేశ్యముతో, వాటిని ఉపయోగించుకోకుండా చేసే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. వారికి ఆ ఆలోచనలు వుండవచ్చు, మాకు మాత్రం ఆ ఆలోచనలు లేవు. గేదెపాలు ఇంకా ఎక్కువ చేసి వాటిని పిల్లికి పట్టించి, పిల్లి బాగుండాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదు. ప్రజానీకానికి అధికంగా ఉపయోగపడాలనే ఆలోచన చేస్తున్నాము. ఉన్నటువంటి వనరులతో ప్రజలను భయపెట్టి, ప్రజలు భయపడాలి, అక్కడ వున్నటువంటి వనరులన్నీ మనకే దక్కాలి అనే ఆలోచనలు ప్రభుత్వానికి లేవని మనవి చేస్తున్నాను. రెండు చిన్నచిన్న కథలు నేను కూడా చెప్పాలనుకుంటున్నాను. ఒక రైతు మండుటెండాకాలం కొబ్బరితోటకు వెళ్లి బస్తా కొబ్బరికాయలు కొడుకు నెత్తిమీద పెట్టి మండుటెండలో ఇంటికి నడిపిస్తాడు. నాన్నా, దాహంగా వుంది, ఒక కొబ్బరి బోండాం త్రాగుతానని ఆ సందర్భంలో కొడుకు అడుగుతాడు. కాని తండ్రి కొడుకుకు కొబ్బరి బోండాం ఇవ్వకుండా ముందు త్రాగుదువు, ఎదర త్రాగుదువు, నడువు, నడువు అని చెబుతూ కొడుకు త్రాగకుండా మొత్తం నడిపించాలనే ఉద్దేశ్యముతో తొందర పెట్టగా, కొంత దూరం వెళ్లిన తరువాత బస్తా మోయలేక ఎండలో  కొడుకు పడిపోవడం జరిగింది. అప్పుడు తండ్రి కొడుకు ఎందుకు పడిపోయాడా అని పరీక్ష చేస్తే కొడుకు మరణించడం జరిగింది. నాయనా లే, లేచి కొబ్బరి బోండం త్రాగుదువు గాని అని తండ్రి లేపినా లేచే పరిస్థితిలో కొడుకు లేడు. ఇది మొదటి కథ. రెండవ కథ ఏమిటంటే రాజుగారి ఇంట్లో పెండ్లి జరుగుతూ వుంటే పాలు తెమ్మనమని అంటారు. అందరూ పాలు తెస్తారేమోనని ఎవరికి వారు అనుకొని అందరూ నీళ్లు పట్టుకొచ్చి పోస్తారు. తీరా చూస్తే రాజుగారింట్లో అన్నీ నీళ్లే వుంటాయి. ఈ సందర్భంగా నేను చెప్పేదేమిటంటే ప్రభుత్వానికి కొన్ని బాధ్యతలు వున్నాయి. ప్రభుత్వం నడిపేటప్పుడు వనరుల సేకరణ చేసుకోవాలి. వనరుల సేకరణ చేసుకునేటప్పుడు ఎప్పుడో మీ నెత్తిమీద ఏదో పెడతాము, అప్పటి వరకు మేము చూస్తామని ఇబ్బందులు వచ్చే విధంగా కాకుండా, రైతు కొడుకును పోగొట్టుకొనే విధంగా కాకుండా పరిస్థితులను బట్టి, అవకాశాలను బట్టి వీలైనంతవరకు అంటే ఎంత వరకు మనము సహకరించగలుగుతాము అనే ఆలోచన చేయాలి. ఈ నాడు మనం సహాయం చేసినట్లయితే ఈ ఇండస్ట్రీ నిలదొక్కుకోగలుగుతుంది, నిలబడుతుంది అనే ఆలోచనలను పూర్తిగా మేము చెప్పడం జరిగింది. అంతేకాని రాజుగారింట్లో పాలులాగా పరిశ్రమల వారు, డొమెస్టిక్ వారు పైసాకూడా కట్టొద్దు అంటే అది రాజుగారింట్లో పాలులేనప్పుడు నీళ్లతో కాఫీ గాని, ఏమైనా గాని ఏవిధంగా చేస్తారు. ఆ విధంగా ప్రభుత్వ పరిస్థితి కూడా ఏదో రూపేణా కొంత రెవిన్యూ రాకపోతే ఏవిధంగా ప్రభుత్వం కూడా నడపగలుగుతుంది అనే ఆలోచనను చేయాలని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి వున్నటువంటి బాధ్యతలతో ఇండస్ట్రీని ఏవిధంగా థరో చేయాలి, ఏ టైంలో ఏంత సహకారం అందించాలి అనే విషయాలపై మేము పూర్తిగా క్లారిటీ ఇవ్వడం జరిగింది. దీనిలో ఎవరికీ కూడా ఎటువంటి అనుమానాలు లేకుండా సెక్షన్ 3పి, 3లో మేము క్లియర్‌గా పొందుపరచిన విషయాలను మీద్వారా గౌరవసభ్యులకు

తెలియజేస్తున్నాను. వేల,కోట్ల రూపాయలను ఈ పవర్ సెక్టారులో పెట్టి ముందుకు దూసుకువెళుతున్నాము. గత సంవత్సరం 2002-03 చూసినట్లయితే సబ్సిడీగాని, గ్రాస్ సబ్సిడీగాని మొత్తం 4,117 కోట్ల రూపాయలను మనం ఇన్వెస్ట్‌మెంట్ చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 56 సంవత్సరములు గడిచినప్పటికీ ఎస్.సి., కాలనీలకు, బి.సి., కాలనీలకు ముఖ్యంగా ఎస్.టి., కాలనీ వారికి ఇంకనూ శాశ్వితంగా ఇంతవరకూ కరెంటు లేనటువంటి పరిస్థితులు నెలకొనివున్నాయి. వారి కాలనీలలో కరెంటు వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్‌కు సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో వున్నటువంటి పవర్ సరిపోనందున ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండనప్పటికీ ఇతర రాష్ట్రాల నుండి పవర్ కొనుగోలు చేసి ప్రజలకు సప్లయ్ చేస్తున్నటువంటి పరిస్థితిని గౌరవసభ్యులకు తెలియజేస్తూ, ఇది ఒక చక్కటి బిల్లని మనవిచేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో వున్న కేశోరాం సిమెంటు యూనిట్ గురించి గౌరవసభ్యులు మెన్షన్ చేశారు. దీని గురించి చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. సెక్షన్-బి లో వున్న 3 ప్రకారం ఏవిధంగా సహాయం అందించాలనేటటువంటి విషయంలో పరిస్థితుల గురించి ఆలోచన చేసి, ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ బిల్లు ద్వారా ఎవరికీ అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. 1000 కె.వి. పైబడినవారికే ఇది వర్తిస్తుందనే విషయాన్ని మరొకసారి మీ అందరికీ తెలియపరుస్తూ ఈ బిల్లును మీరంతా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : గౌరవ మంత్రిగారు బిల్లు గురించి చెబుతూ, ఇది చాలా సింపుల్ అని చెప్పారు. మేము అడిగిన ఒక్క దానిని కూడా క్లారిఫై చేయలేదు. 1939 చట్టంలోని 3వ పరిచ్ఛేదంనకు అనుగుణంగా అమ్మకం పన్ను ఒక్కొక్క యూనిట్ ఆరు పైసలు వున్నది. అటువంటిది ఏదైతే ఇక్కడ వుందో విద్యుచ్ఛక్తి శాఖపై ఎటువంటి భారం వేయకుండా, ఎవరూ ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఉపయోగించుకోకుండా వారు స్వయం ఉత్పత్తి చేసుకుంటే మీరు వారిపై యూనిట్‌కి 25 పైసలు వేయడం ఎంతవరకు సమంజసంగా వుంటుంది. ఏ యూనిట్ అయితే ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఉపయోగించుకుంటుందో వారిపై ఆరు పైసలు వేయండి. ఎవరైతే వినియోగించుకోరో వాళ్లను ఇందులో నుండి తొలగించండి. మంత్రిగారు ఉదాహరణగా చెప్పిని కేశోరాం సిమెంటు ఫ్యాక్టరీ గురించి ఈ రోజు ఉదయమే ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. కరీంనగర్ జిల్లాకు సంబంధించి పెద్దిరెడ్డి గారిని కూడా కలిశాము. మేము కూడా దాని గురించి వివరించడం జరిగిందినందు వలన వారు కూడా కన్విన్స్ అయినారు. ఈ పరిస్థితులలో కూడా ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ను ఉపయోగించుకోవడం వలన విద్యుచ్ఛక్తి శాఖను వినియోగించుకోవడం జరుగుతుందని, ఎటువంటి పరిస్థితులలో ఎవరిపై ఎటువంటి భారం పడకుండా ఎక్సెమ్ట్ చేయడం జరుగుతుందని చెప్పి, దీని గురించి పరిశీలిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అటువంటి యూనిట్స్ వున్నట్లయితే వాటిని కన్సిడర్ చేస్తామని, ఆదుకుంటామని చెప్పి దయచేసి సభకు మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను బిల్లులోకి పోసే పోను కాని మంత్రిగారు చెప్పిన కొబ్బరి కాయల బస్తా బరువుకు సంబంధించి ఒక మాట చెప్పదలచుకున్నాను. నాలుగు సంవత్సరాల క్రింద ఎత్తిన కొబ్బరికాయల బస్తా బరువు కొడుకుకు బరువుగా వుండి, చనిపోతానేమో అంటే వినకుండా ఇంకొక సంవత్సరం మోస్తాడు అనుకుంటారు. చివరకు చనిపోతాడు కాని ఎన్ని బాధలు పడ్డా రాడు. కొబ్బరికాయల మూటతో చంపకండి, మీరు ఒకసారి ఆలోచించండి అని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు పెద్దిరెడ్డి గారు అవ్వా కావాలి, బువ్వా కావాలి అనే సామెత చెప్పారు. నేను అంతకు ముందే చెప్పాను. చెరువుకు రంధ్రాలు పడితే నీళ్లు పోతాయి. లీకేజెస్‌ను మూసేసినట్లయితే అంతకంటె పది రెట్లు మనం రెవిన్యూ పెంచుకోవచ్చు, అంతేకాని సామాన్యునిపై భారం వేసే విధంగా ఈ బిల్లును తయారుచేయవద్దు అని సలహా ఇవ్వడం జరిగింది. ఏవిధంగా రెవిన్యూ పెంచుకోవాలో చెప్పలేదని చెప్పడం జరిగింది. పెద్ద,పెద్ద ఇండస్ట్రీలు, హోటల్స్ దొంగ కనెక్షన్స్ ద్వారా కరెంటును దొంగిలించడం జరుగుతుంది. ఈ లైన్ లాసెస్‌ను, దొంగ కనెక్షన్‌లను మీరు అరికట్టినట్లయితే మీకు రెవిన్యూ వస్తుందని చెప్పాము.

రా. 8.00

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, పాపారావు గారు చెప్పినట్లుగానే లాసెస్ నాలుగేళ్ల క్రితం 38% ఉంటే ఇప్పుడు 24%కి తీసుకురావడం జరిగింది. ఆ విధంగా ఇండస్ట్రీసే కాదు, థెఫ్ట్ ఎక్కడ ఉంటే అక్కడ అన్ని రకాలుగా కంట్రోల్ చేసి నేషన్‌లో ఎక్కడా చేయని విధంగా కంట్రోల్ చేయడం మూలంగా గడచినటువంటి మూడు సంవత్సరాల నుండి ఒక పైసా కూడా టారీఫ్ పెంచకుండా ఈ లాస్‌ను తగ్గించామని, ఇంటర్నల్ ఎఫీషియెన్సీ పెంచుకొని ఇండస్ట్రీస్‌ని పెంచుకొని రైతుల మీద కాని, డొమెస్టిక్ కన్జ్యూమర్స్ మీద కాని ఏ విధమైన కన్జ్యూమర్స్ మీద కాని భారం పడకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఉండస్ట్రీస్‌ని ఎంకరేజ్ చేయడం గురించి లాస్ట్ ఇయర్ కంటే ఈ సంవత్సరం కొద్దిపాటి టారీఫ్ ఎక్కువ ఇండస్ట్రీస్ మన స్టేట్‌లో రావాలనే ఉద్దేశ్యంతో తద్వారా వేరే రెవెన్యూస్ తీసుకురావడానికి అవకాశం ఉందని ఆలోచన చేసి ఉన్నటువంటి టారీఫ్ కూడా గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మనం తగ్గించినటువంటి విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా గౌరవసభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పినట్లుగా ఆరు పైసల డ్యూటి అనేటువంటిది ఇంతవరకు క్యాప్టీ యూనిట్స్ వీటికి ఒక్క పైసా డ్యూటీ కూడా లేదు. 1939 ప్రకారం దీనికి గతంలో ఎగ్జెంప్షన్ ఉంది. దానిగురించి ఈరోజు మనం అధనంగా బిల్లులో అమెండ్‌మెంట్ తెచ్చెము. అది కూడా డైరక్ట్‌గా మనం వేయలేదు. భారీపరిశ్రమల శాఖామాత్యులు విద్యాధర రావు గారు ఇండస్ట్రియలిస్ట్స్ అందరితో కూడా రెండు మూడు సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి వారి ఆలోచనలు, సలహాలు తీసుకొని వారు మనతో సహకరించడానికి అవకాశాలు ఉండేటువంటి విధానాన్ని ముచ్చటించి, వాళ్లతో ఆలోచించి వాళ్లు చెప్పిన విధానాలలో ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచించి చాలా జాగ్రత్తగా యూనిట్‌కి 25 పైసలు వెయడం జరిగింది ఇంతవరకు ఒక్క పైసా కాని ఆరు పైసలు కాని క్యాప్టీ యూనిట్‌లు లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆరు పైసలు కట్టేటువంటి వారు క్రాస్ సబ్సిడీలో మనకు వేరే రకంగా అధనంగా డబ్బులు వస్తున్నటువంటి విషయాన్ని గౌరవసభ్యులు చిన్నారెడ్డి గారు గమనించాలి. ఆ విధంగా కంపారిషన్ చేసినప్పుడు ఈనాడు ఆరు పైసలు కట్టినటువంటి ఇండస్ట్రీ కన్నా 25 పైసలు చాలా లోయస్ట్‌గా ఉండేటువంటి విషయాన్ని గమనించాలి. 1000 కె.వి పైన ఉన్నటువంటి దానికి దీనిని వర్తింప చేస్తున్నాము. ఏవైతే బ్యాక్‌వార్డ్ ఏరియాస్ ఉన్నాయో, ఏవైతే ఇండస్ట్రీస్ ఇబ్బందికరంగా ఉన్నాయో అటువంటి పరిస్థితులలో వాటిని పరిరక్షించడానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆలోచన చేసి సహకరించి ఆ ఇండస్ట్రీస్ కంటిన్యూ చేయడానికి సెక్షన్ 3లో క్లియర్‌గా పొందుపరచడం జరిగిందని మనవి చేస్తూ గౌరవసభ్యుల ఆలోచన ఏదైతే ఉందో దానికి నూటికి నూరు శాతం అనుగుణంగానే చేస్తామని మనవి చేస్తున్నాను.

CHAIRMAN: The Question is:

"That the Statutory Resolution is before the House."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

"That Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2 to 4, Clause 2, Enacting Formula and Long Title</u>**

CHAIRMAN: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.SUBBARAYUDU, MINISTER FOR ENERGY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ప్రభుత్వ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు ఉద్యోగాలలో పిలుచుటపై పన్నులు (సవరణ) బిల్లు – 2003

శ్రీ కె. విజయరామా రావు: అధ్యక్షా, the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2003ని పరిశీలనార్థం తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

CHAIRMAN: Motion moved. Now, discussion on consideration of the Bill. మినిస్టర్ గారు సాలియంట్ ఫ్యూచర్స్ గురించి చెప్పండి.
రా. 8.10

శ్రీ కె. విజయరామా రావు : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క అమెండ్‌మెంట్ ముఖ్య ఉద్దేశ్యం, హైదరాబాదులో మలక్‌పేట్ రేస్‌కోర్స్ ఉంది. ఆ రేస్ కోర్స్‌లో పనిచేసేటువంటి వారందరూ ప్రొఫెషనల్ ట్రైనర్స్, జాకీలు, ఓనర్లు ఇంకా ఇతరత్రా బుక్‌మేకర్స్ ఆ సీజన్‌లో వచ్చి అక్కడ నిర్వహించి మళ్లీ బెంగుళూరు, మద్రాసులకు వెళ్లిపోతుంటారు. వాళ్ల అడ్రెస్‌లు ఇక్కడ ఉండవు. అందుకని చెప్పి ఈ టాక్స్ రియలైజేషన్‌లో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న మూలంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి ఇవన్నీ కూడా రేస్ క్లబ్ వారు వసూలు చేసి ప్రభుత్వానికి అప్పగించాలని చెప్పి వారికి ఈ బాధ్యతను అప్పగిస్తూ ఈ బిల్లులో చిన్న అమెండ్‌మెంట్ ద్వారా ప్రతిపాదన చేయడం జరిగింది. ఇందులో అధనంగా టాక్సెస్ ఏమి లేవు. వారికి ఇబ్బంది కలిగే పరిస్థితి లేదు, వారికి నష్టం వచ్చే పరస్థితి లేదు. రెవెన్యు ఏదైతే సమర్థవంతంగా కలక్ట్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయో దానిని తొలగించడం వల్ల మాకు ఈ టాక్సెస్ ప్రభుత్వానికి జమ అవుతుందని చెప్పి ఈ బిల్లు యొక్క ప్రతిపాదన. కాబట్టి దీనిని సభవారు ఏకగ్రీవంగా అంగీకరించాలని కోరుతున్నాను.

SRI PONNALA LAKSHMAIAH: Sir, we can see the desperate attempt of the Government to mop up additional revenues by this amendment. దాంట్లో what is the expected revenue అనే ఇన్‌ఫర్మేషన్ ఒకటి కావాలి. రెండవది most of the licensed people are residing outside the State while the races are held in Hyderabad అనేది మెన్షన్ చేశారు. My point is when did the Government ascertain that they are residing

outside the State అనేది ఒకసారి చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఈ యాక్ట్ 87లో వచ్చింది. 87లో దాని గురించి ఆలోచన చేయలేదు. ప్రభుత్వానికి వీళ్లంతా బయట ఉన్నారనే విషయం ఎప్పుడు తెలిసింది అనే విషయం చెబితే బాగుంటుంది.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, ఆలస్యంగా అయినా ప్రభుత్వం కనువిప్పు కలిగించారు. మంచి బిల్లు ప్రభుత్వం వారు పెట్టడం సంతోషకరమైన వార్త. ఇది ఫ్యాన్సీ గూడ్స్‌కి సంబంధించినది, దానికి ప్రైసెస్ కట్టలేము. ఇది ఆడేవాళ్లు, ఆడించేవాళ్లు అంతా బలసిన వాళ్లు ఉంటారు కాబట్టి ఏమి ఫరవా లేదు. ప్రభుత్వం ఇష్టం వచ్చినంత డబ్బు వేసుకోవచ్చు. కాని ఇందులో రెండుమూడు సూచనలున్నాయి. వీళ్లకు ఇమ్మీడియేట్‌గా డబ్బు డిపాజిట్ ప్రభుత్వ ట్రెజరీలో చేయమని అన్నారు. అది మహాసముద్రం. అందులోనుండి తీయడం ఎంత కష్టమో మీ అందరికీ తెలుసు. డబ్బు వేసేటప్పుడు బాగానే తీసుకుంటారు కాని ఇచ్చేడప్పుడు మాత్రం సవా లక్ష ప్రశ్నలు వేస్తారు. కాబట్టి ట్రెజరీ కాకుండా పేమెంట్ చెక్స్ ద్వారా ఏ విధంగా ఎయిడెడ్ టీచర్స్‌కి ఇస్తామో ఆ వోచర్స్ ప్రొడ్యూస్ చేసే వీలు ఏమైనా ఉంటే ఆలోచించమని కోరుతున్నాను. వసూలు చేసే బాధ్యత టర్ఫ్ క్వాలిటీ మీద పెట్టాము వాళ్లు వసూలు చేస్తే చాలా మంచిది. చేయకపోతే వాళ్ల మీద పీనల్ ప్రొవిజన్స్ ఏమి ఉన్నాయో అది ఆలోచించండి. ఎందుకంటే ఇది నెంబర్ 2 బిజినెస్‌కి సంబంధించినది. ప్రభుత్వం ఎంత తలచుకున్నా ఏమి చేయలేరు. Law breakers are more intelligent than law makers. వాళ్లను కొద్దిగా జాగ్రత్తగా డీల్ చేసి డబ్బు ఏ విధంగా గుంజుతారో చూడండి. తరువాత ఆ బిల్ ఇంట్రొడ్యూస్ చేసినా ఏ యనాక్ట్‌మెంట్ చేసినా ఏమంటున్నామంటే టాక్స్ పేయర్స్ మీద, రైతుల మీద, కన్జ్యూమర్స్ మీద రెస్పాన్సిబిలిటీ పెడుతున్నాం, ఆ యాడిట్యూడ్ కూడా మార్చుకోవాలి. ప్రభుత్వ అధికారుల మీద బాధ్యత ఫిక్స్ చేయాలి. ఫారెస్ట్ హెల్త్ దొంగతనం అవుతుంది, డి.ఎఫ్ హోం మీద ఏ విధమైన చర్య లేదు, ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాప్స్ అమ్ముకుంటున్నారు వాళ్ల మీద ఏ విధమైన చర్య లేదు. దొరికిన వాడే దొంగ. దయచేసి అధికారుల మీద బాధ్యత ఫిక్స్ చేస్తే ఎవరూ ఏ బాధ పడరు. మేమైతే అస్సలు బాధ పడం. దీనిని మోనిటర్ చేసే అధికారులు ఎవరు? మంత్రి గారు కమర్షియల్ టాక్స్ కాబట్టి కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌తో అవసరమైతే విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ సాయం తీసుకొని బుక్స్, అకౌంట్స్ రాసే బాధ్యత వాళ్ల మీద పెట్టాము కాబట్టి వాళ్ల దయాదాక్షిణ్యాలు ప్రభుత్వం ఆధారపడనవసరం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్‌ని నేను వెల్‌కమ్ చేస్తున్నాను. మంత్రి గారు మంచి పని చేశారు. ఒక్క అంశం ఏమిటంటే, వచ్చిన నష్టం ఎంత, ఇబ్బందులు ఏమిటి? ఇప్పటి దాకా వాళ్లు ఎగవేయడానికి ఏ రకమైన ప్రయత్నం చేశారు అనేవి చెప్పి ఉంటే బాగుండేది. రెండవ అంశం వెంకటేశ్వర్ గారు చెప్పారు చట్టాన్ని దారి తప్పించి బయటకు వెళ్లాలని వారు ప్రయత్నం చేస్తారు. ఏ విధంగా ఈ క్లబ్ నుండి వసూలు చేశారన్నారు. వాళ్లు ఎంట్రీ అవుతునే అందరి దగ్గర అమెండ్‌మెంట్ కోసం వెళ్లి ప్రతి వాళ్లకు టికెట్స్ ఇస్తున్నారు. ఆ టికెట్స్‌ని బేస్ చేసుకొని జాకీలు ఎన్ని, వాటికి సంబంధించిన నెంబరింగ్ ఎంత అవన్నీ అక్కడ తప్పు చూపిస్తే మీరు ఏమి చేయలేరు. ఆ రకమైన ఇబ్బంది వస్తుందనేది చూడాలి. అంతేకాదు మనం ఎంత చేసినా వాళ్లు ఇసుకలో నీళ్లు పోసినట్లుగా తప్పించుకొనే ప్రయత్నంలో ఉంటారు. అందుకని మీకు వచ్చిన ఇబ్బంది ఒకటి చెప్పండి. మీరు ఈ రకంగా రాబట్టడం సంతోషమే, నేను చెప్పేది ఏమిటంటే, వేల కోట్ల రూపాయలు మనకు కట్టకుండా వినియోగదారుని దగ్గర నుండి వసూలు చేసుకొని కుంభకర్ణుడి నిద్రలో మన అధికారులుంటే, వీరభోజ్యంగా వాణిజ్య వేత్తలున్నారు. దీనిని రాబట్టడానికి మీరు ఏ ప్రయత్నం చేస్తున్నారు? అటువైపు నుండి కూడా దృష్టి సారిస్తే బాగుంటుంది. పి.ఏ.సిలో మేము అనేక సార్లు సూచనలు కూడా చేశాము. వారి తప్పిదం వల్ల, నిర్లక్ష్యం వల్ల, పర్‌శ్యూ చేసుకోకపోవడం వల్ల కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండికడుతుంది. మాకు తెలుసు, అయినా సరే వారి నిర్లక్ష్యానికి కారణం ఏదో ఒకటి ఉంటుంది కదా, అందుకని వెంకటేశ్వర్ గారు చెప్పినట్లుగా What is their responsibility? అని నేను అడుగుతున్నాను. మన యంత్రాంగ రెస్పాన్సిబులిటీ ఏమిటండీ, ఏమి లేదు. మనం చట్టం చేస్తాము, వాడు తప్పుకొని పోతాడు. వాళ్లకు మనం అన్ని రకాలుగా ఇస్తాము. కమర్షియల్ టాక్స్‌లోకి వచ్చేటువంటి వాడు అన్ని రకాలుగా పెరిగిపోతున్నాడు. ప్రపంచ బ్యాంక్ అప్పు ఎట్లా పెరుగుతుందో వాళ్ల

ఆస్తులు కూడా అట్లా పెరుగుతున్నాయి. అందుకని ఈ విషయంలో పకడ్బందీగా ఉండాలి. పకడ్బందీ వ్యూహాన్ని చేసినట్లయితే దీనిని వెల్‌కమ్ చేసినట్లేనని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

SRI PREM SINGH RATHORE: Sir, I welcome this Bill. ఎందుకంటే ఎన్నో సంవత్సరాల నుండి Hyderabad Race Club is collecting betting taxes. ఇక్కడ మార్పు చేసేది ఒకటి ఉందని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి నేను చెబుతున్నాను. 5(ఎ) దగ్గర మూడవ లైన్‌లో బాటమ్‌లో వర్డ్స్ యాడ్ చేశారు, అది చాలా తప్పు. అది "the Tax so collected or due shall be received by the stewards of the club on behalf of the Government" is not correct. Stewards అనేది. ఎలక్షన్ ప్రతిసంవత్సరం అవుతుంది మెంబర్స్‌ని ఎన్నుకుంటారు. "Hyderabad Race Club" is the proper word. గవర్నమెంట్ తరపున కూడా స్టీవర్డ్స్ కూడా నామినేట్ చేస్తాము. ఆ పరిస్థితులలో ఏరకమైన బాధ్యులు ఉంటారు. ఇంతవరకు బెట్టింగ్ టాక్స్ కలెక్ట్ చేసేది Hyderabd Race Club, not the stewards. రెండవది సెక్షన్ 10(డి)లో "shall be paid within a week of commencement of racing" అన్నారు. ఇక్కడ కూడా ఒకటి యాడ్ చేయాలి. ఎందుకంటే ప్రతిసంవత్సరం జూలైలో రేసింగ్ స్టార్ట్ అవుతుంది, ఫిబ్రవరిలో కంప్లీట్ అవుతుంది. విథిన్ ఏ వీక్ అంటే జూలై తరువాత వన్ వీక్‌లోనే. ఒకరు ఆగస్టులో వస్తారు, ఒకరు అక్టోబర్‌లో వస్తారు, ఒకరు డిసెంబర్‌లో వస్తారు వారి గురించి ఏమిటి? It needs to be added "or within a week's time on out-station participation during the year." ఎందుకంటే, ఇప్పుడు కేవలం ప్రొఫెషన్ టాక్స్, ట్రేడ్ టాక్స్ కలెక్ట్ చేస్తున్నాము. హైదరాబాద్ రేస్ క్లబ్ వారు దీనిని ఏ రకంగా మేనేజ్ చేస్తున్నారో సెలక్ట్ కమిటీకి పంపిస్తారా, అమెండ్ చేస్తారా? ఇది ఎంతైనా అవసరం. కరెక్ట్ వర్డ్స్ వాడాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

డా.ఎస్.అరుణ: అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం టాక్స్ ఎవేడర్స్ కోసం తీసుకున్నటువంటి అమెండ్‌మెంట్ ఎంతైనా హర్షనీయం. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారస్తులు, వృత్తుల వారు అందరూ కలసి ఈ పన్నుల చట్టాన్ని 1987లో తీసుకొచ్చారు. దానికనుగుణంగా వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు కూడా వాళ్ల పర్మినెంట్ అడ్రస్ ద్వారా ఇవన్నీ చెల్లించడం జరుగుతుంది. ఒకవేళ చెల్లించనట్లయితే, అక్కడ ఉన్నటువంటి లోకల్‌బాడీస్ కార్పొరేషన్స్ కాని మున్సిపాలిటీస్ కాని వాళ్లు వసూలు చేసే అవకాశాలు ఉన్నాయి. కాని కొంతమంది వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు పర్మినెంట్ అడ్రస్ లేకపోవడం వల్ల ఈ పన్నును ఎగవేస్తున్నారు. దానిని సరిచేసేందుకు ఈ అమెండ్‌మెంట్ తీసుకొనిరావడం ఎంతైనా హర్షనీయం. అటువంటి దాంట్లో వ్యాపారంలో, గుర్రపుపందెంలో కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం టాక్స్ రూపంలో వసూలు చేయలేని పరిస్థితులలో అందులో పనిచేసేటువంటి గుర్రపు స్వంతదారులు, బుక్‌మేకర్స్, జాకీలకు పర్మనెంట్ అడ్రస్ లేకపోవడం వల్ల అటు ప్రభుత్వం కాని ఇటు కార్పొరేషన్స్ కాని పన్నులు వసూలు చేయలేకపోతుంది. రేసులలో ఆ టైంలో వచ్చిన లక్షలాది, కోట్లాది రూపాయల ఆస్తిని గడించి వెళ్లిపోతున్నారు. వీరిని పట్టించడం కోసం ఈ అమెండ్‌మెంట్ తీసుకొనిరావడం హర్షనీయం. కాబట్టి ఈ విషయంలో బాధ్యత హైదరాబాద్ రేస్ క్లబ్‌కి అప్పగించాలనే ఈ అమెండెమెంట్. ఎటువంటి పరిస్థితులలో కట్టనట్లయితే ఆ మొత్తాన్ని కూడా కలిపి వారు బాధ్యతవహించవలసిందిగా చెప్పి మంచి సహాయాన్ని అందించారు. ఇవన్నీ లోకల్‌బాడీస్‌కు చెందవలసినవే, ట్రజరీస్‌లో కట్టవచ్చిని చెబుతున్నారు, లోకల్‌బాడీస్‌కు కట్టినట్లయితే హైదరాబాద్ లాంటి పట్టణాలు ఇంకా అభివృద్ధిలోకి వస్తాయి. ఈ అమెండ్‌మెంట్ పైన సంపూర్ణ మద్దత్తును తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, లక్ష్మయ్య గారు, బొమ్మా వెంకటేశ్వర్ గారు, నోముల నర్సింహయ్య గారు, రాథోడ్ గారు చేసిన సూచనలను నేను నోట్ చేసుకున్నాను.

రా. 8.20

పర్టిక్యులర్‌గా ఇందులో డిఫాల్ట్ అంటూ ఏమి లేదు. ఎందుకంటే వాళ్లు వచ్చి వెళ్లిపోతుంటారు. అందుకోసం వారిని ట్రేస్ చేయడం కష్టంగా ఉంది. డైరక్టుగా ప్రతి వ్యక్తిని గుర్తించాలంటే కష్టంగా ఉంది. బుక్ మేకర్స్ ఇక్కడే ఉంటారు. కాబట్టి వారి దగ్గర నుండి వస్తున్నది. అయితే ఉదాహరణకు హార్స్ ఓనర్స్ దేశమంతా సంచరిస్తుంటారు. ఇక్కడకు వచ్చి వెళ్లిపోతుంటారు. అడ్రస్‌లు ఉంటే ఉండవచ్చు, కాని రికవరీ మాత్రం కష్టమవుతున్నది. ముఖ్యంగా జాకీల విషయంలో కష్టమవుతున్నది, ఎందుకంటే వారు అబ్రాడ్‌కు కూడ వెళ్లుతుంటారు ఒక్కొక్కసారి . అందుకోసమని చెప్పి, ఈ బిల్లును తీసుకొని వస్తున్నాం . గత రెండు మూడు సంవత్సరాలు నుండి ఇబ్బంది అవుతున్నది. ఇప్పటి వరకు రేస్ క్లబ్ మీద బాధ్యత లేదు. I want to make it clear ఇది కేవలం ప్రొఫెషనల్ ట్యాక్స్ మాత్రమే. కమర్షియల్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్ కాదు. 1994 నుండి 1997 వరకు తీసుకొంటే ప్రొఫెషనల్ ట్యాక్స్ కింద మనకు 42 కోట్ల రూ.లు వచ్చింది. అది ఈరోజుకి 152 కోట్లకు చేరుకుంది. ఇదంతా లోకల్ బాడీస్‌కే వెళ్లుతున్నది. ప్రతి మూడు నెలలకు ఒకసారి దాదాపు 95 శాతం వరకు ప్రొఫెషనల్ ట్యాక్స్ లోకల్ బాడీస్‌కు పోతున్నది. Commercial Taxes Department is only administering it. ప్రతి మూడు నెలలకు ఒకసారి 95 శాతం ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను లోకల్ బాడీస్‌కు పంపే నిర్దిష్ట విధానం మన దగ్గర ఉంది. ఇందులో ఎవరూ కంప్లయింట్ చేయడం లేదు. ఆ విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రభుత్వం చాల సరళతరం చేయడం జరిగింది. లోకల్ బాడీస్ యొక్క ఆర్థిక వనరులు పెంచడానికి తీసుకున్న చర్య ఇది. అయితే రేస్ క్లబ్ వారు 18 కోట్ల రూ.లు కడుతున్నారు ప్రతి సంవత్సరం . మన రాష్ట్రంలో ఒకటే రేస్ క్లబ్ ఉంది. కనుక ఈ ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను వారి దగ్గర నుండి కరెక్టుగా వసూలు చేస్తే మా అంచనా ప్రకారం 14 లక్షల రూ.ల వరకు వస్తుంది. ప్రతి జాకీ దగ్గర నుండి సంవత్సరానికి రూ. 550 వసూలు చేయవచ్చు . ఈ విధంగా హార్స్ ఓనర్స్, బుక్ మేకర్స్, జాకీల దగ్గర నుండి సంవత్సరానికి దాదాపు 14 లక్షల రూ.లు వరకు వస్తుంది. దానిని ఎందుకు పోనివ్వాలని చెప్పి ఈ సింపుల్ అమెండ్‌మెంట్ తీసుకొని వచ్చాం . మలక్‌పేట్‌లోని కమర్షియల్ ట్యాక్సెస్ ఆఫీసర్‌కు సంబంధించిన ఇష్యూ ఇది. ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు. కాబట్టి దానిని వెంటనే అమలు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొని రావడం జరిగింది. Otherwise, there is no negligence on the part of the Government.

అదే విధంగా నోముల నర్సింహయ్యగారు చెప్పారు. ఇందులో డిపార్టుమెంట్ పరంగా ఎటువంటి నిర్లక్ష్యం లేదు. ఇది చాల చిన్న మెజర్ . కమర్షియల్ ట్యాక్సెస్ కింద 9 వేల కోట్ల రూపాయలు ... we may reach this year. ఈ రోజు వరకు వచ్చిన దానిని నేను చెపుతున్నాను. ఇది ప్రొఫెషనల్ ట్యాక్స్. లోకల్ బాడీస్‌కు చెందినది. Let that be Rs.14 crores.

CHAIRMAN : Now, the question is :

" The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bil, 2003 " be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

CHAIRMAN : Now, I will put the clauses to vote.

There are no amendments to Clauses-2, 3, 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clauses-2,3,1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2,3,1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister to move the bill for passing.

SRI K. VIJAYARAMA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2003 " be Passed.

CHAIRMAN : Motion moved.
Now, the question is :

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bil, 2003 " be Passed.

(Pause)

The motion was adopted and the bill was Passed.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 8-24 PM to meet again at 8-30 AM on Tuesday, the 30th of September 2003.)**